SIVA PURANA
VIDYESWARA SAMHITHA

1



KAUSIKI

శ్రీ శివ మహా పురాణము

విద్యేశ్వర సంహిత

శ్రీ గణేశాయ నమః

శ్రీ శివ మహాపురాణము

1 – మునిప్రశ్న వర్ణనము

శ్రీ గణేశాయనమః శ్రీ గురుభ్యోనమః ।

శ్రీ సరస్వత్యైనమః ।

అథ శివపురాణే ప్రథమా విద్యేశ్వర సంహితా ప్రారభ్యతే।

ఆద్యంతమంగల మజాత సమాన భావమార్యం తమీశ మజరామర మాత్మదేవమ్।

పంచాననం ప్రబల పంచవినోదశీలం సంభావయే మనసి శంకరమంబికేశమ్॥

వ్యాస ఉవాచ।

ధర్మక్షేత్ర మహాక్షేత్ర గంగాకాలింది సంగమే।

ప్రయాగే పరమే పుణ్యే బ్రహ్మాలో కస్య వర్త్మని॥

మునయశ్శంసితాత్మాన సత్య వ్రత పరాయణాః।

మహౌజసో మహాభాగా మహాసత్రం వితేనిరే॥

శ్రీ గణేశునకు నమస్కారము. శ్రీ గురువులకు నమస్కారము. శ్రీ సరస్వతికి నమస్కారము. ఇపుడు శివ పురాణము నందు మొదటిది యగు విద్యేశ్వర సంహిత ఆరంభింపబడుచున్నది.

శంకరుడు ఆదిలో, అంతములో, మధ్య యందు కూడ మంగళ స్వరూపుడు. ఆయనతో సమమైన తత్త్వము ఎక్కడనూ లేదు. ఆయనకు జనన మరణములు లేవు. జగత్ సృష్టి, స్థితి, లయ, తిరోధాన, అనుగ్రహములనే అయిదు కర్మలను ఆయన సునాయాసముగా చేయును. ఆయన ఐదు ముఖములు గలవాడు. అట్టి సర్వశ్రేష్ఠుడగు, జగదీశుడైన అంబికాపతిని మనస్సులో ధ్యానించెదను.

వ్యాసుడు ఇట్లు పలికెను –

ధర్మమునకు గొప్ప క్షేత్రము, గంగా యమునా సంగమస్థానము, బ్రహ్మలోకమార్గము, పరమ పుణ్య ప్రదము నగు ప్రయాగ క్షేత్రమునందు (2), జితేంద్రియులు, సత్యమును వ్రతముగా పాలించువారు, గొప్ప తేజశ్శాలురు, మహాత్ములు నగు మునులు మహా సత్రయాగమును అనుష్ఠించిరి.

తత్ర సత్రం సమాకర్ణ్య వ్యాస శిష్యో మహామునిః ।
ఆజగామ మునిర్ద్రష్టుం సూతః పౌరాణికోత్తమః ॥
తం దృష్ట్వా సూత మాయాంతం హర్షితా మునయస్తదా ।
చేతసా సుప్రసన్నేన పూజాం చక్రుర్యథావిధి ॥
తతో వినయ సంయుక్తాః ప్రోచుస్సాంజలయశ్చ తే ।
సుప్రసన్నా మహాత్మానః స్తుతిం కృత్వా యథావిధి ॥
రోమహర్షణ సర్వజ్ఞ భవాన్ వై భాగ్య గౌరవాత్ ।
పురాణ విద్యామఖిలాం వ్యాసాత్ ప్రత్యర్థమీయివాన్ ।
తస్మా దాశ్చర్య భూతానాం కథానాం త్వం హి భాజనమ్ ।
రత్నానా మురుసారాణాం రత్నాకర ఇవార్ణవః ॥

వ్యాసుని శిష్యుడు, పురాణవేత్తలలో శ్రేష్ఠుడునగు సూతమహాముని అచట సత్రయాగము జరుగుచున్నదని విని, చూచుటకు విచ్చేసెను (4). సూతమహర్షి వచ్చుచుండగా చూచిన మునులు చాల సంతసించి, మిక్కిలి ప్రసన్నమగు మనస్సుతో, శాస్త్రోక్త విధిగా ఆయనను పూజించిరి (5). తరువాత, ఆ మహాత్ములగు ఋషులు వినయముతో దోసిలి యొగ్గి, మిక్కిలి ప్రసన్నమగు మనస్సుతో ఆయనను స్తుతించి, ఇట్లనిరి (6). ఓ రోమహర్షణా★! నీవు సర్వజ్ఞుడవు. నీ భాగ్యము గొప్పది యగుటచే వ్యాసమహర్షి వద్ద నుండి పురాణ విద్యను సంపూర్ణముగా పొందియుంటివి (7). అందువలననే, గొప్ప విలువైన రత్నములకు సముద్రము ఆధారమైనట్లు, విస్మయమును కలిగించు గాథలకు నీవు నిధివి అయితివి (8).

★ సూతుని పురాణ గాథలను విన్న శ్రోతలకు గగుర్పాటు కలిగెడిది. కాన ఆయనకు రోమహర్షణుడు అను పేరు కలిగెను.

యచ్చ భూతం చ భవ్యం చ యచ్చాన్య ద్వస్తు వర్తతే।
న త్వయాకవిదితం కించిత్ త్రిషు లోకేషు విద్యతే॥
త్వం మద్దిష్ట వశాదస్య దర్శనార్థ మహాగతః।
కుర్వన్ కిమపి నః శ్రేయో న వృథా గంతు మర్హసి॥
తత్త్వం శ్రుతం స నః సర్వం పూర్వమేవ శుభాశుభమ్।
న తృప్తి మధిగచ్ఛామః శ్రవణేచ్ఛా ముహుర్ముహుః॥
ఇదాని మేకమేవాస్తి శ్రోతవ్యం సూత సన్మతే।
తద్రహస్య మపి బ్రూహి యది తేనుగ్రహో భవేత్॥
ప్రాప్తే కలియుగే ఘోరే నరాః పుణ్య వివర్జితాః।
దురాచార రతాస్సర్వే సత్య వార్తా పరాఙ్ముఖాః॥
పరాపవాద నిరతాః పరద్రవ్యాభిలాషిణః।
పరస్త్రీ సక్త మనసః పరహింసా పరాయణాః॥

జరిగినది గాని, జరుగబోయేది గాని నీకు తెలియని వృత్తాంతము, లేక వస్తు◌ువు ముల్లోకములలో ఏదియూ లేదు (9). నీవు నా భాగ్యవశమున యాగమును చూచుటకు ఇచటకు విచ్చేసితివి. మాకు ఏదో ఒక శ్రేయస్సు (శ్రేయస్సు అను పదమునకు మోక్షము అని యర్థము. మోక్షము ఆత్యంతిక శ్రేయస్సు. దాని కంటే తక్కువ ఫలముల యందు కూడ శ్రేయశ్శబ్దము ప్రయోగింపబడవచ్చును.) ను కలిగించకుండగా నీవు వృథాగా మరలిపోరాదు (10). మేమింతకు ముందు శుభాశుభములగు తత్త్వములను గురించి విని యున్ననూ, మాకు తృప్తి కలుగలేదు. మరల మరల వినవలెననే కోరిక కలుగుచున్నది (11). ఓ సూతా! నీవు సద్బుద్ధి (సత్ అనగా పరమాత్మ అను అర్థము కూడ గలదు) గలవాడవు. మేమిప్పుడు వినదగినది ఒక్కటియే గలదు. అది రహస్యమే కావచ్చును. అయిననూ, నీకు మా యందనుగ్రహమున్నచో, దానిని మాకు చెప్పుము (12), భయంకరమగు కలియుగము రాగానే, మానవులు అందరు పుణ్యదూరులగుదురు. వారు దురాచారము లందు ప్రీతి గలవారు, సత్యవాక్యము నందు శ్రద్ధ లేనివారు (13), ఎల్లవేళలా ఇతరులను నిందించువారు, ఇతరుల ధనమున కాశపడువారు, పరస్త్రీల యందు లగ్నమైన మనస్సు గలవారు, ఇతరులను హింసించుటయే ప్రధానకృత్యముగా గలవారు అగుదురు.

దేహాత్మ దృష్టయా మూఢా నాస్తికాః పశుబుద్ధయః।

మాతృపితృ కృత ద్వేషాః స్త్రీ దేవాః కామకింకరాః॥

విప్రా లో భ గ్రహగ్రస్తా వేద విక్రయ జీవినః।

ధనార్జనార్థ మభ్యస్త విద్యా మద విమోహితాః॥

త్యక్త స్వజాతి కర్మాణః ప్రాయశః పరవంచకాః।

త్రికాల సంధ్యయా హీనా బ్రహ్మబోధ వివర్జితాః॥

అదయాః పండితం మన్యా స్వాచార వ్రతలోపకాః।

కృష్యుద్యమరతాః క్రూరస్వభావా మలినాశయాః॥

క్షత్రియాశ్చ తథా సర్వే స్వధర్మత్యాగ శీలినః।

అసత్సంగాః పాపరతా వ్యభిచార పరాయణాః॥

అశూరా అరణ ప్రీతాః పలాయన పరాయణాః।

కుచౌర వృత్తశ్శూ ద్రాః కామకింకర చేత సః॥

మానవులు దేహమే ఆత్మయను మూర్ఖ దృష్టి గలవారై, నాస్తికులగుదురు. పశువుల వలె బుద్ధిహీనులై, తల్లిదండ్రులను ద్వేషించి, స్త్రీలను భోగసాధనములుగా భావించువారై, కామమునకు బానిస లగుదురు (15). బ్రాహ్మణులు లోభము అనే దెయ్యము ఆవేశించుటచే, వేదమును విక్రయించి ధనమును సంపాదింతురు. వారు ధనమును సంపాదించుట కొరకై విద్యను నేర్చి, ఆ గర్వముతో ఒళ్లు తెలియక ఉందురు (16). తమ జాతికి సంబంధించిన కర్మలను వీడి, తరచుగా ఇతరులను మోసగించేదరు. మూడు కాలముల యందు సంధ్యావందనమును ఆచరించరు. వారిలో బ్రహ్మజ్ఞానము శూన్యము (17). వారికి దయాగుణము ఉండదు. తాము పండితులమను అహంకారమును కలిగియుందురు. వారి యందు శీలము,

వ్రతము లోపించును. వ్యవసాయమును చేయుట యందు ప్రీతి కలిగి, క్రూరమగు స్వభావము, దుష్టబుద్ధి కలిగియుందురు (18). అదే విధముగా, క్షత్రియులందరు స్వధర్మమును విడనాడే స్వభావమును కల్గియుందురు. దుష్టుల సహవాసముతో పాపముల నాచరించెదరు. వ్యభిచారము నందు నిమగ్నులగుదురు (19). శౌర్యము లేనివారై, యుద్ధము నందు అభిరుచిని గోల్పోయి, పారిపోవుట యందు ప్రీతి కలిగియుందురు. దుష్టులై, చోరులై, కామమునకు బానిసలై జీవించెదరు.

శస్త్రాస్త్ర విద్యయా హీనా ధేను విప్రావనో జితాః।
శరణ్యావన హీనాశ్చ కామిన్యాతి మృగాస్సదా॥
ప్రజాపాలన సద్ధర్మ విహీనా భోగతత్పరాః।
ప్రజాసంహారకా దుష్టా జీవహింసకరా ముదా॥
వైశ్యాస్సంస్కారహీనాస్తే స్వధర్మత్యాగశీలినః।
కుపథాః-స్వార్జనరతాస్తు లా కర్మకువృత్తయః॥
గురుదేవ ద్విజాతీనాం భక్తిహీనాః కుబుద్ధయః।
అభోజిత ద్విజాః ప్రాయః కృపణా బద్ధ ముష్టయః॥
కామినీ జారభావేషు సురతా మలినాశయాః।
లో భమోహ విచేతస్కాః పూర్తాది సువృషోజితాః॥

మరియు వారు శస్త్రాస్త్ర విద్యల నెరుంగరు. గోవులను, బ్రాహ్మణులను రక్షించే ధర్మమును విడిచెదరు. శరణు జొచ్చిన వానిని రక్షించరు. సర్వకాలములలో పశువుల వలె కామినీ స్త్రీలతో సంభోగించెదరు (21). ప్రజలను రక్షించుట అనే గొప్ప ధర్మమును పాటించరు. భోగలాలసులై, దుష్టులై, ప్రజలను సంహరించెదరు. ఆనందముతో జీవహింసను చేసెదరు (22). వైశ్యులు సంస్కారములు లేనివారై స్వధర్మమును వీడు స్వభావమును కల్గియుందురు. వారు తప్పుదారిలో నడిచెదరు. తూకములో మోసము చేసి ధనమును సంపాదించుటలో ప్రీతిని కలిగి యుందురు (23). దుర్బుద్ధులగు వీరికి గురువుల యందు, దేవతల యందు, బ్రాహ్మణుల యందు భక్తి ఉండదు. వారిలో చాలమంది లో భులై, పిడికిలి బిగించుకొని, బ్రాహ్మణులకు భోజనమును పెట్టరు (24). వేశ్యల చుట్టూ తిరుగు విటులై, మలినహృదయులగుదురు. లోభము చేతను, అజ్ఞానము చేతను చెడిన బుద్ధి గలవారై, నూతులు త్రవ్వించుట, చెట్లను పాతించుట మొదలగు పుణ్య కార్యములను త్యజించెదరు.

తద్వచ్ఛూద్రాశ్చ యే కేచిత్ బ్రాహ్మణాచార తత్పరాః।
ఉజ్జ్వలాకృతయో మూఢాః స్వధర్మ త్యాగశీలినః॥
ప్రతికూల విచారాశ్చ కుటిలా ద్విజదూషకాః।
ధనవంతః కుకర్మాణో విద్యావంతో వివాదినః॥
సుభూషాకృతయే దంభాః సుదోతారో మహామదాః।
విప్రాదీన్ సేవకాన్ మత్వా మన్యమానా నిజం ప్రభుమ్॥
స్వధర్మ రహితా మూఢాస్సంకరాః క్రూరబుద్ధయః।
మహాభిమానినో నిత్యం చతుర్వర్ణవిలోపకాః॥

అదే విధముగా, శూద్రులు కొందరు బ్రాహ్మణుల ఆచారములలో శ్రద్ధను చూపెదరు. మూఢులగు వారు ప్రకాశించే వేషములను ధరించి, స్వధర్మమును వీడు స్వభావమును కలిగియుందురు (26). వారు కుటిలురై, ధర్మ విరుద్ధమగు ఆలోచనాసరళి కలిగి, బ్రాహ్మణులను దూషింతురు. వారిలో ధనవంతులు తప్పు పనులను చేసెదరు. విద్యావంతులు వాదవివాదములలో పాల్గొనుచుందురు (27). వారు విలువైన అలంకారములను ధరించువారై, తాము చేసే ధర్మకార్యములకు విరివిగా ప్రచారమునిచ్చెదరు. వారిలో దానశీలము గలవారు చాల గర్వితులై యుందురు. బ్రాహ్మణులను తమ సేవకులుగను, తమను తాము ప్రభువులు గను భావింతురు (28). వారు మూఢులై, స్వధర్మమును వీడి, క్రూరమగు మనస్సు కలిగియుందురు. మరియు, సర్వదా అహంకారమును కలిగియుందురు. ఈ తీరున నాలుగు వర్ణముల వారు స్వధర్మమును వీడియుందురు.

స్త్రీయశ్చ ప్రాయశో భ్రష్టా భర్త్రవజ్ఞాన కారకాః।

శ్వశురద్రోహ కారిణ్యో నిర్భయా మలినాశనాః॥

కుహావభావనిరతాః కుశీలాః స్మరవిహ్వలాః।

జారసంగరతా నిత్యం స్వస్వామీ విముఖాస్తథా॥

తనయా మాతృపిత్రోశ్చ భక్తిహీనా దురాశయాః।

అవిద్యాపాఠకా నిత్యం రోగగ్రసిత దేహకాః॥

ఏతేషాం నష్టబుద్ధీనాం స్వధర్మ త్యాగశీలినామ్।

పరలోకే పీహ లోకే కథం సూత గతిర్భవేత్॥

ఇతి చింతాకులం చిత్తం జాయతే సతతం హి నః।

పరోపకార సదృశో నాస్తి ధర్మో పరః ఖలు॥

లఘూపాయేన యేనైషాం భవేత్ సద్యోఘ నాశనమ్।

సర్వ సిద్ధాంత విత్త్వం హి కృపయా తద్వదాధునా॥

స్త్రీలలో అధికులు పతితలు అగుదురు. భర్తను అవమానము చేసెదరు. మామకు ద్రోహము తలపెట్టెదరు. భయమును వీడి, దుష్టమగు ఆహారమును స్వీకరించెదరు (30). చెడు హావభావములను ప్రదర్శించెదరు. శీలమును వీడి, కామదాహము గలవారై, నిత్యము పరపురుషులతో భోగించెదరు. తమ భర్త యందు అనురాగము లేకయుందురు (31). కొడుకులు తల్లిదండ్రుల యందు భక్తి లేనివారై, దుష్టబుద్ధి కలిగి, చెడు చదువులు చదివెదరు. వారి దేహములు సర్వదా రోగములతో నిండియుండును (32). ఓ సూతా! వినాశము చెందిన బుద్ధి కలిగి, స్వధర్మమును వీడే స్వభావము గల వీరికి ఈ లోకములో, మరియు పరలోకములో ఏమి గతిపట్టును? (33). మాకు ఈ విషయమై మనస్సులో చింత నిత్యము కలుగుచున్నది. పరోపకారముతో సమమైన మహాధర్మము లేదు గదా! (34). వీరికి శీఘ్రముగా పాపములు తొలగిపోయే తేలిక ఉపాయమేది? నీవు సిద్ధాంతముల నన్నిటినీ యెరింగినవాడవు. కాన దయతో ఇపుడే ఆ ఉపాయమును చెప్పుము.

వ్యాస ఉవాచ।

ఇత్యా కర్ణ్య వచస్తేషాం మునీనాం భావితాత్మనామ్।

మనసా శంకరం స్మృత్వా సూతః ప్రోవాచ తానునీన్॥

ఇతి శ్రీశైవే మహాపురాణే విద్యేశ్వర సంహితాయాం మునీ ప్రశ్న వర్ణనం

సోమ ప్రథమోధ్యాయః॥

వ్యాసుడిట్లు పలికెను -

పవిత్రమగు అంతఃకరణము గల ఆ మునుల ఈ పలుకులను విని, సూతుడు మనస్సులో శంకరుని స్మరించి, ఆ మునులతో నిట్లనెను.

శ్రీ శివ మహాపురాణములోని విద్యేశ్వర సంహిత యందు ముని ప్రశ్న వర్ణనము అను మొదటి అధ్యాయము ముగిసినది.

2 - శివపురాణ పరిచయము

సూత ఉవాచ ।

సాధు పృష్టం సాధవో వస్త్రిలోక్య హితకారకమ్।
గురుం స్మృత్వా భవత్స్నే హాద్వక్ష్యే తచ్ఛృణుతాదరాత్॥
వేదాంత సార సర్వస్వం పురాణం శైవముత్తమమ్।
సర్వాఘా ఘోద్ధారకరం పరత్ర పరమార్థదమ్॥
కలికల్మష విధ్వంసి యస్మిన్ శివయశః పరమ్।
విజృంభతే సదా విప్రాశ్చతుర్వర్గ ఫలప్రదమ్॥
తస్యాధ్యయన మాత్రేణ పురాణస్య ద్విజోత్తమాః।
సర్వోత్తమస్య శైవస్య తే యాస్యంతి సుసద్గతిమ్॥

సూతుడిట్లు పలికెను -

ఓ సాధువులారా! మీకు, ముల్లో కములకు హితమును కలిగించే యుక్తమగు ప్రశ్నను అడిగితిరి. గురువును స్మరించి, మీ యందలి మైత్రివలన చెప్పెదను గాన, ఆదరముతో వినుడు (1). శివ పురాణము నందు ఉపనిషత్సారమంతయూ గలదు. ఇది ఉత్తమమైన పురాణము. సర్వ పాపరాశుల నుండి మానవుల నుద్ధరించి, దేహత్యాగానంతరము పరమ పురుషార్థమగు మోక్షము నిచ్చును (2). ఓ విప్రులారా! దీని యందు కలిదోషములను వినాశము చేయునట్టియు, ధర్మార్థ కామమోక్షములనే నాలుగు పురుషార్థములను ఇచ్చునట్టియు, సర్వోత్కృష్టమైన శివుని కీర్తి అంతటా విజృంభించి యుండును (2). ఓ బ్రాహ్మణోత్తములారా! ఈ పురాణమును అధ్యయనము చేసినంత మాత్రాన, మానవులు సర్వ శ్రేష్ఠుడగు శివభక్తుడు పొందే ఉత్తమగతిని పొందగలరు.

తావద్విజృంభతే పాపం బ్రహ్మహత్యా పురస్సరమ్।
యావచ్ఛివపురాణం హి నోదేష్యతి జగత్యహో॥
తావతిల మహోత్పాతాః సంచరిష్యంతి నిర్భయాః।
యావచ్ఛివ పురాణం హి నోదేష్యతి జగత్యహో॥
తావత్సర్వాణి శాస్త్రాణి వివదంతి పరస్పరమ్।
యావచ్ఛివ పురాణం హి నోదేష్యతి జగత్యహో॥
తావత్స్వరూపం దుర్బోధం శివస్య మహతామపి।
యావచ్ఛివ పురాణం హి నోదేష్యతి జగత్యహో॥

శివ పురాణము లోకములో ప్రచారమును పొందనంతవరకు మాత్రమే బ్రహ్మహత్యాది పాపములు ప్రబలియుండును. ఏమి ఆశ్చర్యము! (5) శివ పురాణము లోకప్రియము కానంతవరకు మాత్రమే, ఘోరవిపత్తులు నిరాటంకముగా సంభవించును (6). శివ పురాణము జనాదరణ పొందనంత వరకు మాత్రమే, శాస్త్రములన్నియూ ఒకదానితో నొకటి పోటీ పడుచుండును (7). అంతవరకు మాత్రమే శివుని తత్త్వము మహాత్ములకు కూడ తెలియ రాకుండ నుండును.

తావద్యమ భటాః క్రూరాః సంచరిష్యంతి నిర్భయాః।

యావచ్ఛివ పురాణం హి నోదేష్యతి జగత్యహో॥

తావత్సర్వ పురాణాని ప్రగర్జంతి మహీతలే।

యావచ్ఛివ పురాణం హి నోదేష్యతి జగత్యహో॥

తావత్సర్వాణి తీర్థాని వివదంతి మహీతలే।

యావచ్ఛివ పురాణం హి నోదేష్యతి జగత్యహో॥

తావత్సర్వాణి మంత్రాణి వివదంతి మహీతలే।

యావచ్ఛివ పురాణం హి నోదేష్యతి మహీతలే॥

తావత్సర్వాణి క్షేత్రాణి వివదంతి మహీతలే।

యావచ్ఛివ పురాణం హి నోదేష్యతి మహీతలే॥

శివ పురాణము లోకములో తన మహిమను చూపనంతవరకు మాత్రమే, ఈ లోకములో క్రూరులగు యమభటులు నిర్భయముగ సంచరించెదరు (9); ఇతర పురాణములన్నియూ గర్జించుచుండును (10); పుణ్యతీర్థము లన్నియూ పరస్పరము తగవులాడును మంత్రములన్నియూ ఒక దానితో మరియొకటి పోటీపడును (12); పుణ్యక్షేత్రము లన్నియూ పరస్పరము స్పర్ధను కలిగియుండును.

తావత్సర్వాణి పీఠాని వివదంతి మహీతలే।

యావచ్ఛివ పురాణం హి నోదేష్యతి మహీతలే॥

తావత్సర్వాణి దానాని వివదంతి మహీతలే।

యావచ్ఛివ పురాణం హి నోదేష్యతి మహీతలే॥

తావత్సర్వే చ తే దేవా వివదంతి మహీతలే।

యావచ్ఛివ పురాణం హి నోదేష్యతి మహీతలే॥

తావత్సర్వే చ సిద్ధాంతా వివదంతి మహీతలే।

యావచ్ఛివ పురాణం హి నోదేష్యతి మహీతలే॥

శివ పురాణము యొక్క మహిమ లోకములో ప్రకటము కానంత వరకు మాత్రమే, సర్వపీఠములు, సర్వదానములు, సర్వదేవతలు మరియు సర్వ సిద్ధాంతములు ఒకదానితో మరియొకటి గొప్పదనము కొరకై తగవులాడును.

అస్య శైవపురాణస్య కీర్తన శ్రవణాత్ ద్విజా:।
ఫలం వక్తుం న శక్నోమి కార్త్స్న్యే న మునిసత్తమాః॥
తథాపి తస్య మాహాత్మ్యం వక్ష్యే కించిత్తు వోకనఘాః।
చిత్తమాధాయ శృణుత వ్యాసేనోక్తం పురా మమ॥
ఏత చ్ఛివ పురాణం హి శ్లోకం శ్లోకార్థమేవ చ యః।
పఠేద్భక్తి సంయుక్తస్స పాపాన్ముచ్యతే క్షణాత్॥
ఏత చ్ఛివ పురాణం మీ యః ప్రత్యహమతంద్రితః।
యథాశక్తి పఠేద్భక్త్యా స జీవన్ముక్త ఉచ్యతే॥
ఏత చ్ఛివ పురాణం ప్రీ యో భక్త్యార్చ యతే సదా।
దినే దినేశ్వమేధస్య ఫలం ప్రాప్నోత్య సంశయమ్॥
ఏత చ్ఛివ పురాణం యస్సాధారణ పదేచ్ఛయా।
అన్యతః శృణుయాతోపీ మర్తో ముచ్యత పాతకాత్॥

ఓ ద్విజులారా! ఈ శివ పురాణమును చెప్పుట వలన, వినుట వలన లభించే ఫలమును నేను పూర్తిగా చెప్పజాలను (18). ఓ ముని శ్రేష్టులారా! అయిననూ, నేను దాని మాహాత్మ్యమును కొంతవరకు చెప్పెదను. ఓ పుణ్యాత్ములారా! మీరు మనస్సును లగ్నము చేసి వినుడు. దీనిని పూర్వము నాకు వ్యాసుడు చెప్పియుండెను (19). ఈ శివ పురాణములోని ఒక శ్లోకమును గాని, దానిలో సగభాగమును గాని ఎవరైతే భక్తితో పఠించునో, అట్టి వ్యక్తి క్షణములో పాపము నుండి విముక్తుడగును (20). ఈ శివ పురాణమును ఎవరైతే ప్రతిదినము సోమరితనమును వీడి శక్తి మేరకు భక్తితో పఠించెదరో, అట్టివాడు జీవన్ముక్తుడనబడును (21). ఈ శివ పురాణమును ఎవరైతే ప్రతిదినము భక్తితో పూజించునో, వానికి అశ్వమేధయాగమును చేసిన ఫలము లభించుననుటలో సందియము లేదు (22). ఈ శివ పురాణమును ఎవరైతే లౌకికమగు పదవిని గోరి, ఇతరుని నుండి వినునో, అట్టి పదవీకాంక్ష గల వ్యక్తి కూడ పాపము నుండి విముక్తుడగును.

ఏత చ్ఛివ పురాణం యో నమస్కుర్యాద దూరతః।
సర్వదేవార్చన ఫలం స ప్రాప్నోతి న సంశయః॥
ఏత చ్ఛివ పురాణం వై లిఖిత్వా పుస్తకం స్వయమ్।
యో దద్యాచ్ఛివభక్తే భ్యస్తస్య పుణ్యఫలం శృణు॥
అధీతేషు చ శాస్త్రేషు వేదేషు వ్యాకృతేషు చ।
యత్ఫలం దుర్లభం లోకే తత్ఫలం తస్య సంభవేత్॥
ఏత చ్ఛివ పురాణం శ్రీ చతుర్దశ్యాముపోషితః।
శివభక్త సభాయాం యో వ్యాకరోతి స ఉత్తమః॥
ప్రత్యక్షరం తు గాయత్రీ పురశ్చర్యాఫలం లభేత్।
ఇహ భుక్త్వా ఖిలాన్ కామానంతే నిర్వాణతాం వ్రజేత్॥
ఉపోషితశ్చతుర్దశ్యాం రాత్రే జాగరణా న్వితః।
యః పఠేచ్ఛృణుయాద్వాపీ తస్య పుణ్యం వదామ్యహమ్॥
కురుక్షేత్రాది నిఖిల పుణ్యతీర్థేష్వనేకశః।
ఆత్మతుల్యధనం సూర్య గ్రహణే సర్వతోముఖే॥
విప్రేభ్యో వ్యాసముఖ్యే భ్యో దత్త్వా యత్ఫలమశ్నుతే।
తత్ఫలం సంభవేత్తస్య సత్యం సత్యం న సంశయః॥

ఎవరైతే ఈ శివ పురాణము దగ్గరకు వచ్చి నమస్కరించునో, వానికి. దేవతల నందరిని పూజించిన ఫలము లభించుననుటలో సందియము లేదు (24). ఈ శివ పురాణమును ఎవరైతే స్వయముగా వ్రాసి, శివభక్తులకు ఇచ్చునో, అట్టివాని పుణ్యఫలమును వినుము (25). శాస్త్రములను, వేదములను అధ్యయనము చేసి, ప్రవచనము చేయుట వలన ఇహలోక దుర్లభమైన ఎట్టి ఫలము లభించునో, వానికి అట్టి ఫలము లభించును (26). ఎవరైతే చతుర్దశినాడు ఉపవాసము చేసి, శివభక్తుల సభలో ఈ శివ పురాణమును ప్రవచనము చేయునో, అట్టి ఉత్తముడు (27) పలికే ప్రతి అక్షరమునకు గాయత్రీ మంత్రపురశ్చరణ (అక్షరలక్షలను జపించుట) యొక్క ఫలమును పొందును. మరియు, ఈ లోకములో కామనల నన్నిటినీ అనుభవించి, దేహపాతము తరువాత మోక్షమును పొందును (28). ఎవరైతే,

చతుర్దశినాడు ఉపవాసముండి, రాత్రి జాగరణము చేసి, దీనిని చదువునో, లేదా విను ఁనో, అట్టి వానికి లభించు పుణ్యమును వివరించెదను (29). కురుక్షేత్రము మొదలగు పుణ్య తీర్థములలో సంపూర్ణ సూర్య గ్రహణము నాడు అనేక పర్యాయములు తన బరువుతో సమానమైన ధనమును (30), వ్యాసుడు మొదలగు బ్రాహ్మణులకు ఇచ్చినచో ఏ ఫలము లభించునో, ఆ ఫలము ఈతనికి లభించును. ఇది ముమ్మాటికీ సత్యము. సందేహము లేదు.

ఏత చ్ఛివ పురాణం పా గాయతే యో హ్యహర్నిశమ్।

ఆజ్ఞాం తస్య ప్రతీక్షేరన్ దేవా ఇంద్రపురోగమాః॥

ఏత చ్ఛివ పురాణం యః పఠన్ శృణ్వన్ హి నిత్యశః।

యద్యత్కరోతి సత్కర్మ తత్కోటి గుణితం భవేత్॥

సమాహితః పఠేద్యస్తు తత్ర శ్రీ రుద్రసంహితామ్।

స బ్రహ్మఘ్నోపి పూతాత్మా త్రిభిరేవ దినైర్భవేత్॥

తాం రుద్రసంహితాం యస్తు భైరవ ప్రతిమాంతికే।

త్రిః పఠేత్ ప్రత్యహం మౌనీ స కామాన ఖిలాన్ లభేత్॥

తాం రుద్రసంహితాం యస్తు స పద్వట బిల్వయోః।

ప్రదక్షిణం ప్రకుర్వాణో బ్రహ్మహత్యా నివర్తతే॥

ఈ శివ పురాణమును రాత్రింబవళ్లు గానము చేయువాని ఆజ్ఞ కొరకు ఇంద్రాది దేవతలు వేచియుందురు (32). ఈ శివ పురాణమును నిత్యము పఠించే, వినే వ్యక్తి ఏ పుణ్యకార్యమును చేసిననూ, దాని ఫలము కోటి రెట్లు అగును (33). దాని యందలి రుద్రసంహితను మనస్సు లగ్నముచేసి పఠించే వ్యక్తి బ్రహ్మహత్యలు చేసిన వాడైననూ మూడురోజులలోనే పవిత్రమైన అంతఃకరణము కలవాడగును (34), ఎవరైతే ఆ రుద్రసంహితను ప్రతిదినము మౌనియై మూడు పర్యాయములు భైరవ (శివుని ఒకానొక రూపము) ప్రతిమ వద్ద పఠించునో, వానికి కామనలన్నియూ లభించును (35). ఎవరైతే మర్రిచెట్టును, మారేడు చెట్టును ప్రదక్షిణము చేస్తూ, ఆ రుద్రసంహితను పఠించునో, అట్టివాని బ్రహ్మహత్యా దోషము తొలగిపోవును.

కైలాస సంహితా తత్ర తతోకపి పరమా స్మృతా।

బ్రహ్మస్వరూపిణి సాక్షాత్ప్రణవార్థ ప్రకాశికా॥

కైలాస సంహితాయాస్తు మాహాత్మ్యం వేత్తి శంకరః।

కృత్స్నం తదర్థం వ్యాసశ్చ తదర్థం వేద్యహం ద్విజాః॥

తత్ర కించిత్ ప్రవక్ష్యామి కృత్స్నం వక్తుం న శక్యతే।

యద్ జ్ఞాత్వా తత్క్షణాల్లో కశ్చిత్త శుద్ధి మవాప్నుయాత్॥

దానిలోని కైలాస సంహిత ఇంకనూ పవిత్రమైనది. సాక్షాత్తుగా వేదము ఆ సంహితగా రూపుదాల్చినది. దానిలో ఓంకారము యొక్క అర్థము నిరూపింపబడినది (37). కైలాస సంహిత యొక్క పూర్ణమాహాత్మ్యమును శంకరుడు యెరుంగును. దానిలో సగము వ్యాసునకు తెలియును. ఓ బ్రాహ్మణులారా! వ్యాసునకు తెలిసిన దానిలో సగము నాకు తెలియును (38). నేను దానిలో కొంత చెప్పెదను. పూర్తిగా చెప్పుట సంభవము కాదు. ఆ సంహితను యెరింగిన మరుక్షణములో మానవుడు చిత్తశుద్ధిని పొందును.

న నాశయతి యత్పాపం సా రౌద్రీ సంహితా ద్విజాః।
తన్న పశ్యామ్యహం లోకే మార్గమాణోఽపి సర్వదా॥
శివేనోపనిషత్సంధు మంథానో త్పాదితాం ముదా।
కుమారాయర్పితాం తాం వై సుధాం పీత్వాఽమరో భవేత్॥
బ్రహ్మహత్యాది పాపానాం నిష్కృతిం కర్తుముద్యతః।
మాసమాత్రం సంహితాం తాం పఠిత్వా ముచ్యతే తతః॥
దుప్రతిగ్రహ దుర్భోజ్య దురాలాపాది సంభవమ్।
పాపం సకృత్ కీర్తనేన సంహితా సా వినాశయేత్॥
శివాలయే బిల్వవనే సంహితాం తాం పఠేత్తు యః।
స తత్ఫల మవాప్నోతి యద్వాచోఽపి న గోచరే॥
సంహితాం తాం పఠన్ భక్త్యా యః శ్రాద్ధ భోజయేత్ ద్విజాన్।
తస్య యే పితరస్సర్వే యాంతి శంభోః పరం పదమ్॥
చతుర్దశ్యాం నిరాహారో యః పఠేత్సంహితాం చ తామ్।
బిల్వమూలే శివస్సాక్షాత్స దేవైశ్చ ప్రపూజ్యతే॥

ఓ బ్రాహ్మణులారా! ఆ రుద్ర సంహిత నాశనము చేయలేని పాపము లోకములో ఎం◌ంత వెదికినా నాకు కనబడలేదు (40). శివుడు ఉపనిషత్తులనే సముద్రమును మథించగా పుట్టిన రుద్రసంహిత అనే అమృతమును కుమారస్వామికి అర్పించెను. ఆ అమృతమును పానము చేసినవాడు (అనగా రుద్రసంహితను పఠించినవాడు) అమరుడగును (4 1). బ్రహ్మహత్య మొదలగు పాపముల నుండి నిష్కృతిని గోరు వ్యక్తి నెలరోజులు ఆ సంహితను పఠించినచో, పాపముల నుండి విముక్తి కలుగును (42). ఈ సంహితను ఒక్కసారి పఠించినచో, దుష్టదానములను స్వీకరించిన పాపము, తినకూడని ఆహారమును తినిన పాపము, పలుకకూడని పలుకులను పలికిన పాపము ఇత్యాది పాపములు నశించును (43). శివాలయములోని మారేడు వనములో ఆ సంహితను పఠించువానికి కలుగు ఫలము మాటలతో వర్ణించుట అసంభవము (44). ఎవరైతే శ్రాద్ధము నందు ఆ సంహితను భక్తితో పఠిస్తూ, బ్రాహ్మణులకు భోజనము పెట్టునో, వాని పితరులందరు శివుని పరమపదమును పొందెదరు (45). ఎవరైతే చతుర్దశినాడు ఉపవాసముండి, మారేడు చెట్టు మూలమునందు ఆ సంహితను పఠించునో, అట్టి వ్యక్తి సాక్షాత్తు శివుడే. దేవతలు కూడ ఆతనిని పూజింతురు.

అన్యాపీ సంహితా తత్ర సర్వకామ ఫలప్రదా।

ఉభే విశిష్ట విఙ్ఞేయ్ లీలావిజ్ఞానపూరితే॥

తద్దం శైవమాఖ్యాతం పురాణం వేదసమ్మితమ్।

నిర్మితం తచ్ఛివేనైవ ప్రథమం బ్రహ్మసంమీతమ్॥

విద్యేశం చ తథా రౌద్రం వైనాయక మణెమికమ్।

మాత్రం రుద్రైకాదశకం కైలాసం శతరుద్రకమ్॥

కోటి రుద్ర సహస్రాద్యం కోటిరుద్రం తథైవ చ।

వాయవీయం ధర్మసంజ్ఞం పురాణమితి భేదతః॥

దాని యందు కోరిన ఫలముల నన్నిటినీ ఇచ్చే మరికొన్ని సంహితలు కూడ గలవు. ముఖ్యముగా శివుని లీలలను వర్ణించిన రెండు సంహితలు చాల గొప్పవి (47). ఈ శివ పురాణము వేదముతో సమానమైనదని చెప్పబడును. వేదతుల్యమగు దీనిని ముందుగా శివుడే నిర్మించెను (48). దీని యందు విద్యేశ్వర, రుద్ర, వినాయక, ఉమా, మాతృ, ఏకాదశ రుద్ర, కైలాస, శతరుద్ర (49), కోటిరుద్ర, సహస్ర కోటిరుద్ర, వాయు, ధర్మసంహితలు అనే ఖండములు గలవు.

సం హితా ద్వాదశ మితా మహాపుణ్య తరా మతి।

తాసాం సంఖ్యాం బ్రువే విప్రాః శృణుతాదరతోక ఖిలమ్॥

విద్యేశం దశసాహస్రం రుద్రం వైనాయకం తథా।

ఔమం మాతృపురాణాఖ్యం ప్రత్యేకాష్టసహస్రకమ్॥

త్రయోదశ సహస్రం హి రుద్రైకాదశకం ద్విజాః।

షట్ సహస్రం చ కైలాసం శతరుద్రం తదర్ధకమ్॥

కోటిరుద్రం త్రిగుణిత మేకాదశ సహస్రకమ్।

సహస్ర కోటి రుద్రాఖ్య ముదితం గ్రంథసంఖ్యయా॥

వాయవీయం భాబ్ధశతం ధర్మం రవి సహస్రకమ్।

తదేవం లక్ష సంఖ్యాకం శైవం సంఖ్యావిభేదతః॥

ఈ పన్నెండు సంహితలు మహాపుణ్య ప్రదములు. ఓ విప్రులారా! వాటిలోని శ్లోకసంఖ్యను చెప్పెదను. ఆదరముతో సంపూర్ణముగా వినుడు (51). విద్యేశ్వర సంహితలో పదివేలు, రుద్ర, వినాయక, ఉమా, మాతృ సంహితలలో ఒక్కొక్కటీ ఎనిమిది వేలు (5 2), ఏకాదశ రుద్ర సంహితలో పదమూడువేలు, కైలాస సంహితలో ఆరువేలు, శతరుద్ర సంహితలో మూడువేలు (53), కోటి రుద్ర సంహితలో తొమ్మిదివేలు, సహస్ర కోటి రుద్రసంహితలో పదకొండువేలు (54), వాయు సంహితలో నాలుగువేలు, ధర్మసంహితలో పన్నెండువేలు, వెరసి లక్షశ్లోకములు ఈ శివ పురాణములో గలవు.

వ్యాసేన తత్తు సంక్షిప్తం చతుర్వింశత్స హస్రకమ్।

శైవం తత్ర చతుర్థం వై పురాణం సప్త సంహితమ్॥

శివే సంకల్పితం పూర్వం పురాణం గ్రంథసంఖ్యయా।

శతకోటి ప్రమాణం హి పురా సృష్టౌ సువిస్తృతమ్॥

వ్యస్తేష్టాదశధా చైవ పురాణే ద్వాపరాదీషు।

చతుర్లక్షేణ సంక్షిప్తే కృతే ద్వైపాయనాదిభిః॥

ప్రోక్తం శివపురాణం హి చతుర్వింశత్సహస్రకమ్।

శ్లోకానాం సంఖ్యయా సప్తసంహితం బ్రహ్మసమ్మితమ్॥

వ్యాసుడు దానిని సంక్షేపము చేసి, ఏడు సంహితలు, ఇరువది నాలుగువేల శ్లో ోకములు గల శివ పురాణమును నిర్మించెను. అది పురాణములలో నాల్గవది (5 6), శివుడు సృష్ట్యాది యందు వందకోట్ల శ్లోకములతో కూడిన, మిక్కిలి విస్తృతమైన ఒకే పురాణమును నిర్మించెను (57). ద్వాపరాది యుగములలో దానిని కృష్ణద్వైపాయనాది మహర్షులు నాలుగు లక్షల శ్లోకములకు కుదించి, పద్దెనిమిది పురాణములుగా విభాగము చేసిరి (58). వేదతుల్యమగు శివ పురాణములో ఏడు సంహితలు, ఇరువది నాలుగువేల శ్లోకములు గలవు.

విద్యేశ్వరా ఖ్యా తత్రాద్యా రౌద్రీ జ్ఞెయా ద్వితీయకా।

తృతీయా శతరుద్రాఖ్యా కోటిరు చతుర్థకా॥

పంచమీ చైవ మౌమాఖ్యా షష్ఠి కైలాస సంక్లికా।

సప్తమీ వాయవీయాఖ్యా సప్తవం సంహితా మతాః॥

స సప్త సంపాతం దివ్యం పురాణం శివసంజ్ఞకమ్।

వరీవర్తి బ్రహ్మతుల్యం సర్వోపరి గతిప్రదమ్॥

ఏత చ్ఛివ పురాణం హి సప్త సంపాతమాదరాత్।

పరిపూర్ణం పఠేద్యస్తు స జీవన్ముక్త ఉచ్యతే॥

శ్రుతిస్మృతి పురాణేతి హాసాగమశతాని చ।

ఏత చ్ఛివ పురాణస్య నార్హంత్య ల్పాం కలామపి॥

దాని యందు మొదటిది విద్యేశ్వర సంహిత. రెండవది రుద్రసంహిత. మూడవది శతరుద్ర సంహిత. నాల్గవది కోటిరుద్ర సంహిత (60). ఐదవది ఉమాసంహిత. ఆరవది కైలాస సంహిత. ఏడవది వాయుసంహిత (6 1). ఏడు సంహితలతో కూడినది, వేదముతో సమానమైనదీ, సర్వశ్రేష్ఠమగు మోక్షరూప సద్గతిని ఇచ్చునది, దివ్యమైనది అగు శివ పురాణము సర్వోత్కర్షగా నున్నది (62). ఏడు సంహితలతో కూడిన ఈ శివ పురాణమును పూర్తిగా పఠించు వ్యక్తి జీవన్ముక్తుడగును (63). శ్రుతులు, స్మృతులు, పురాణములు, ఇతిహాసములు, ఆగమములు వందలాదియైననూ ఈ శివ పురాణము యొక్క మహిమలో చిన్న అంశమునకైననూ సాటిరావు (64).

శైవం పురాణ మమలం శివకీర్తితం తత్ వ్యాసేన శైవప్రవణేన సంగృహీతమ్।
సంక్షేపతః సకల జీవగణోపకారే తాపత్రయఘ్న మతులం శివదం సతాం హి॥
65 విక్రేతవో ధర్మ ఇహ ప్రగీతో వేదాంత విజ్ఞానమయః ప్రధానః।
అమత్సరాంతర్బుధ వేద్య వస్తు సత్ క్లిప్త మత్రైవ త్రివర్గయుక్తమ్॥
శైవం పురాణతిలకం ఖలు సత్పురాణం వేదాంత వేద విలసత్పర వస్తుగీతమ్।
యో వై పఠేచ్చ శృణుయాత్పరమాదరేణ శంభుప్రియస్స హి లభేత్పరమాం గతిం వై॥
ఇతి శ్రీ శివ మహా పురాణే విద్యేశ్వర సంహితాయాం ద్వితీయో వధ్యాయః॥

శివ నిర్మితమైన ఈ పవిత్ర పురాణమును శివభక్తాగ్రగణ్యుడగు వ్యాసుడు గ్రహించి, సర్వమానవాళికి ఉపకారమును చేయగోరి, సంక్షిప్తము చేసెను. సాటిలేని ఈ పురాణము ఆధిదైవిక, ఆధిభౌతిక, ఆధ్యాత్మిక దుఃఖములను పోగొట్టి, సత్పురుషులకు మంగళముల నిచ్చును (65). దీనియందు ప్రధానముగా ఉపనిషచ్ఛ్రుతిపాదితమైన మోక్షధర్మము నిర్దుష్టముగా ప్రతిపాదింపబడినది. మాత్సర్యము లేని బుద్ధితో విద్వాంసులు తెలియదగిన పరమాత్మ తత్త్వము, శ్రేష్ఠమగు మంత్రములు, మరియు ధర్మార్థ కామములనే పురాషార్థములు కూడ దీని యందు వర్ణింపబడినవి (66). పురాణములలో శ్రేష్ఠమైన ఈ శివ పురాణములో, ఉపనిషత్తుల యందు, వేదము నందు ప్రతిపాదింపబడే పరమాత్మ తత్త్వము గానము చేయబడినది. దీనిని గొప్ప ఆదరముతో పఠించువాడు శివుని ప్రీతికి పాత్రుడై పరమగతిని పొందును.

శ్రీ శివ మహా పురాణములో విద్యేశ్వర సంహిత యందు రెండవ అధ్యాయము ముగిసినది.

3 – సాధ్యసాధన విచారము – శ్రవణ మనన కీర్తనములు

వ్యాస ఉవాచ ।

ఇత్యాకర్ణ్య వచ సౌతం ప్రోచుస్తే పరమర్షయః।
వేదాంతసార సర్వస్వం పురాణం శ్రావయాద్భుతమ్॥
ఇతి శ్రుత్వా మునీనాం స వచనం సుప్రహర్షితః।
సంస్మరన్ శంకరం సూతః ప్రోవాచ మునిసత్తమామ్॥

వ్యాసుడు ఇట్లు పలికెను-

సూతుని ఈ పలుకులను విని ఆ మహర్షులు 'ఉపనిషత్సారము నంతనూ తనలో కలిꣿగియున్న ఆ అద్భుతమగు పురాణమును వినిపింపుము' అని కోరిరి (1). మహర్షుల ఈ మాటను వినీ ఎంతయో సంతసిల్లిన సూతుడు శంకరునీ స్మరించుచూ, ఆ ముని శ్రేష్ఠులతో నిట్లనెను.

సూత ఉవాచ।

శృణ్వంతు ఋషయస్సర్వే స్మృత్వా శివమనామయమ్।
పురాణ ప్రవరం శైవం పురాణం వేదసారజమ్॥
యత్ర గీతం త్రికం ప్రీత్యా భక్తి జ్ఞాన విరాగకమ్।
వేదాంత వేద్యం సద్వస్తు విశేషేణ ప్రవర్ణితమ్॥

సూతుడిట్లు పలికెను -

ఋషులందరు మంగళ స్వరూపుడగు శివుని స్మరించి, వేదము యొక్క సారరూపముగా పుట్టిటిన, పురాణ శ్రేష్ఠమైన శివ పురాణమును వినెదరు గాక! (3). దీని యందు భక్తి, జ్ఞానము, వైరాగ్యము, మరియు ఉపనిషత్తుల యందు నిరూపింపబడిన పరబ్రహ్మ స్వరూపము ప్రత్యేకముగా వర్ణింపబడినవి.

పురా కాలేన మహతా కల్పేకతీతే పునః పునః।
అస్మిన్నుపస్థితే కల్పే ప్రవృత్తే సృష్టికర్మణి॥
మునీనాం షట్ కులీనానాం బ్రువతా మీతరే తరమ్।
ఇదం పరమిదం నేతి వివాద స్సుమహానభూత్॥
తుఖి జగ్ముర్విధా తారం బ్రహ్మాణం ప్రష్టు మవ్యయమ్।
వాగిరిజన గర్భాఖి స్సర్వే ప్రాంజలయో బ్రువన్॥
త్వం హి సర్వజగద్ధాతా సర్వకారణ కారణమ్।
కః పుమాన్ సర్వతత్త్వేభ్యః పురాణః పరతః పరః॥

చాలకాలము క్రిందట పూర్వకల్పము గడచి, ప్రస్తుత కల్పము ఆరంభమయ్యెꣿకెను. సృష్టికార్యము ప్రారంభమైన ఆ సమయములో (5), ఆరు సముదాయములకు చెందిన ఋషుల మధ్య ఒకరితో మరియొకరికి "ఇది గొప్పది; ఇది గొప్పది కాదు' అంటూ వివాదము కలిగెను (6). అపుడు వారు

నాశరహితుడగు బ్రహ్మగారిని ప్రశ్నించుటకు ఆయన వద్దకు వెళ్లి, చేతులు జోడించి, వినయముతో నిండిన పలుకులతో నిట్లనిరి (7). "నీవు సర్వజగత్తును సృష్టించినవాడవు. కారణముల కన్నిటికీ కారణమైనవాడవు. అన్ని తత్త్వముల కంటే పూర్వము నందున్నవాడు, సర్వోత్కృష్టమగు అవ్యక్తము కంటే ఉత్కృష్టమైన పురుషుడు ఎవ్వరు?.

బ్రహ్మోవాచ।

యతో వాచో నివర్తంతే అప్రాప్య మనసా సహ।
యస్మాత్సర్వమిదం బ్రహ్మ విష్ణు రుద్రేంద్ర పూర్వకమ్॥
సహ భూతేంద్రియై సర్వే: ప్రథమం సంప్రసూయతే।
ఏష దేవో మహాదేవః సర్వజ్ఞో జగదీశ్వరః॥
అయం తు పరయా భక్త్యా దృశ్యతే నాన్యథా క్వచిత్।
రుద్రో హరిర్హరశ్చైవ తథాన్యే చ సురేశ్వరాః॥
భక్త్యా పరమయా తస్య నిత్యం దర్శనకాంక్షిణః।
బహునాత్ర కిముక్తేన శివే భక్త్యా విముచ్యతే॥

ఎవనిని వర్ణించుటలో విఫలమై వాక్కు వెనుకకు మరలునో; ఎవడు (అసంస్కృతమగు) మనస్సునకు కూడ అందడో; సృష్ట్యాది యందు బ్రహ్మ, విష్ణు, రుద్ర, ఇంద్రాది దేవతలతో (9), పంచభూతములతో, ఇంద్రియములతో కూడిన ఈ సమస్త జగత్తు ఎవని నుండి ఉద్భవించుచున్నదో, అట్టి దైవము మహాదేవుడు. ఆయన సర్వజ్ఞుడు; జగత్ప్రభువు (10). పరా భక్తితో ఆయనను దర్శించుట సంభవమే. ఆయనను దర్శించుటకు మరో మార్గము లేదు. రుద్రుడు, విష్ణువు మొదలగు దేవతలు (11) పరాభక్తిని కలిగి, నిత్యము ఆయన దర్శనమును కోరుచుందురు. ఇన్ని మాటలేల? శివుని యందు భక్తి ఉన్నచో, మోక్షము కలుగును.

ప్రసాదాద్దేవతా భక్తి: ప్రసాద్ భక్తి సంభవః।
యథేహాంకురతో బీజం బీజతో వా యథాంకురః॥
తస్మాదీశ ప్రసాదార్థం యూయం గత్వా భు వం ద్విజాః।
దీర్ఘ సత్రం సమాకృధ్వం యూయం వర్ష సహస్రకమ్॥
అముష్యై వాధ్వరేశస్య శివస్యైవ ప్రసాదతః।
వేదోక్త విద్యాసారం తు జ్ఞాయతే సాధ్యసాధనమ్॥

లోకములో అంకురము నుండి బీజము, బీజము నుండి అంకురము పుట్టుతీరున, దేవానుగ్రహము ు నుండి భక్తి, భక్తి నుండి దేవానుగ్రహము పుట్టును (13). కావున, ఓ ద్విజులారా! మీరు భూలోకమునకు వెళ్లి, ఈశ్వరుని అనుగ్రహము కొరకై, వేయి సంవత్సరముల దీర్ఘ సత్రయాగము ననుష్ఠించుడు (14). యజ్ఞేశ్వరుడగు ఈ శివుని అనుగ్రహము వలన మాత్రమే వేదవిద్య యొక్క సారభూతమైన సాధ్యసాధనములు తెలియబడును.

మునయ ఊచుః।

అథ కిం పరమం సాధ్యం కిం వా తత్సాధనం పరమ్।

సాధకః కీదృశస్తత్ర తదిదం బ్రూహి తత్త్వతః॥

మునులు ఇట్లు పలికిరి -

సర్వ శ్రేష్ఠమగు సాధ్యము ఏది? ఆ సాధ్యమును పొందించే శ్రేష్ఠమగు సాధనము ఏది? ఆ సాధ్యమును గోరు సాధకుడు ఎట్లుండును? మాకీ సాధనా స్వరూపమును చెప్పుము.

బ్రహ్మోవాచ।

సాధ్యం శివపద ప్రాప్తిః సాధనం తస్య సేవనమ్ ।

సాధకస్తత్రసాదాద్యోనిత్యాది ఫల నిస్పృహః ॥

కర్మ కృత్వాతు వేదోక్తం తదర్పిత మహాఫలమ్ ।

పరమేశ పదప్రాప్తః సాలో క్యాది క్రమాత్త తః ॥

తత్త ద్భక్త్యనుసారేణ సర్వేషాం పరమం ఫలమ్ ।

తత్సాధనం బహువిధం సాక్షాదీశేన బోధితమ్ ॥

సంక్షిప్య తత్ర వస్సారం సాధనం ప్రబ్రవీమ్యహమ్ ।

శ్రోత్రేణ శ్రవణం తస్య వచసా కీర్తనం తథా ॥

మనసా మననం తస్య మహాసాధన ముచ్యతే ।

శ్రోతవ్యః కీర్తితవ్యశ్చ మంతవ్యశ్చ మహేశ్వరః ॥

బ్రహ్మ యిట్లు పలికెను -

శివపదమును పొందుట సాధ్యము. శివుని సేవయే సాధనము. శివుని అనుగ్రహముచే అనిత్యములగు ఫలముల యందు కామన లేని వ్యక్తియే సాధకుడు. మానవుడు వేదవిహిత కర్మను ఆచరించి, దాని మహాఫలమును శివునకు అర్పించి, సాలోక్యము, సామీప్యము ఇత్యాది క్రమములో పరమేశ్వరుని పదమును పొందును . మానవులందరికి వారి వారి భక్తిని బట్టి ఆయా గొప్ప ఫలములు లభించును. ఈ భక్తిలో బహువిధ సాధనములు గలవు. వాటిని సాక్షాత్తుగా ఈశ్వరుడే బోధించినాడు. వాటిని కుదించి నేను మీకు సారభూతమైన సాధనమును చెప్పెదను. చెవులతో శివుని మహిమను వినుట, వాక్కుతో శివుని కీర్తించుట, మరియు మనస్సుతో శివుని ధ్యానించుట అను ఈ మూడు కలిసి మహాసాధన మనబడును. మహేశ్వరుని మహిమలను వినాలి; కీర్తించాలి; మరియు ధ్యానించాలి .

ఇతి శ్రుతి ప్రమాణం నః సాధనేమునా పరమ్ ।

సాధ్యం వ్రజత సర్వార్థ సాధనైక పరాయణాః ॥

ప్రత్యక్షం చక్షుషా దృష్ట్వా తత్ర లోకః ప్రవర్తతే ।

అప్రత్యక్షం హి సర్వత్ర జ్ఞాత్వా శ్రోత్రేణ చేష్టతే ॥

తస్మాచ్ఛ్రవణమేవాదౌ శ్రుత్వా గురుముఖద్బుధః ।

తతస్సంసాధయే దన్యత్ కీర్తనం మననం సుధీః ॥

క్రమాన్మనన పర్యంతే సాధనేస్మిన్ సుసాధితే ।

శివయోగో భవేత్తేన సాలో క్యాది క్రమచ్ఛనైః ॥

సర్వాంగవ్యాధయః పశ్చాత్సర్వా నందశ్చ లీయతే ।

అభ్యాసాన్ క్లేశమేతద్వై పశ్చాదాద్యంతమంగలమ్ ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే విద్యేశ్వర సంహితా యాం సాధ్యసాధన ఖండే

తృతీయోధ్యాయః॥

ఈ విషయములో మనకు వేదమే ప్రమాణము. మీరు ఈ సాధనముతో సర్వోత్కృష్టమగు సా◌ాధ్యమును పొందుడు. సర్వపురుషార్థముల నొసగే ఈ ఏకైక సాధనమును తత్పరతతో అనుష్ఠించుడు . మానవుడు ముందుగా ఒక వస్తువును కంటితో చూచి, తరువాత దాని యందు ప్రవర్తించును. కంటికి కనబడని వాటి గురించి చెవితో విని తదనుగుణముగా. చేష్టను చేయును. అదే విధముగా, విద్వాంసుడు ముందుగా గురుముఖము నుండి శ్రవణమును చేసి, తరువాత శ్రద్ధతో కీర్తనమును, మననమును చేయవలెను. ఈ విధముగా మననము వరకు గల ఈ సాధనమును బాగుగా అభ్యసించిన భక్తుడు కొంత కాలము తరువాత సాలోక్య సారూప్యాది వరుసలో శివునితో ఐక్యమును చెందును. ఈ సాధనము వలన దేహములోని అన్ని అవయవముల రోగములు నశించును. లౌకికానందములు లీనమగును. ఈ అభ్యాసము తొలుత కష్టముగ నున్ననూ, ఆది నుండి అంతము వరకు మంగళముల నిచ్చును.

శ్రీ శివ మహా పురాణములోని విద్యేశ్వర సంహిత యందు సాధ్య సాధన ఖండములో మూడవ అధ్యాయము ముగిసినది.

4 – శ్రవణ మనన కీర్తనముల మహిమ

మునయ ఊచుః

మననం ద్కృశం బ్రహ్మన్ శ్రవణం చాపి ద్కృశమ్ ।

కీర్తనం వా కథం తస్య కీర్తయైత ద్యథా యథమ్ ॥

మునులు ఇట్లు పలికిరి –

ఓ బ్రహ్మన్! మనన మనగా నేమి? శ్రవణము యెట్టిది? శివుని కీర్తించుట యెట్లు? ఈ విషయమును యోగ్యమగు క్రమములో వర్ణింపుము.

బ్రహ్మోవాచ।

పూజా జపేశ గుణరూప విలాస నామ్నాం యుక్తి ప్రియేణ మనసా పరిశోధనం యత్ ।

తత్సంతతం మననమీశ్వర దృష్టి లభ్యం సర్వేషు సాధనవరేష్వపి ముఖ్య ముఖ్యమ్॥

గీతాత్మనా శ్రుతిపదేన చ భాషయా వా శంభు ప్రతాప గుణరూప విలాస నామ్నామ్।

వాచా స్ఫుటం తు రసవత్ స్తవనం యదస్య తత్కీర్తనం భవతి సాధన మత్ర మధ్యమ్॥

యేనాపి కేన కరణేన చ శబ్దపుంజం యత్ర క్వచిచ్ఛివపరం శ్రవణేంద్రియేణ ।

శ్రీకేలివత్ దృఢ తరం ప్రణిధీయతే యత్ తద్వై బుధాః శ్రవణమత్ర జగత్ప్రసిద్ధమ్ ॥ సత్సంగమేన భవతి శ్రవణం పురస్తాత్ సంకీర్తనం పశుపతే రథ తత్ దృఢం స్యాత్ । సర్వోత్తమం భవతి తన్మననం తదంతే సర్వం ఏ సంభవతి శంకరదృష్టిపాతే॥

బ్రహ్మగారు ఇట్లు పలికిరి –

శివుని పూజ, శివ మంత్రజపము, శివుని గుణములను, రూపమును, లీలలను, నా◌ామమును, యుక్తి యందు అభిరుచి గల మనస్సుతో సర్వకాలములలో చింతించుట అనునవి మననమగును. గొప్ప సాధనము లన్నింటిలో అతి శ్రేష్ఠమగు ఈ మననము శివుని అనుగ్రహ దృష్టి వలన మాత్రమే లభించును , శివుని ప్రతాపమును, గుణములను, రూపమును, లీలలను, నామమును గానరూపముగా గాని, వేదాధ్యయన రూపముగా గాని, లేక లౌకిక భాషారూపముగా "గాని స్పష్టమగు వాక్కుతో రసవత్తరముగా కీర్తించుట – రెండవసాధనము. కారణము ఏదైనా, స్థలము ఏదైనా శివుని కీర్తించే శబ్దమును శ్రోత్రేంద్రియముతో, ప్రియుడు ప్రియురాలి వచనమును వలె మిక్కిలి శ్రద్ధతో వినుటను శ్రవణమని పండితులు చెప్పెదరు. ఈ శ్రవణము లోకములో ప్రసిద్ధి గాంచినదియే. ముందుగా సత్పురుషుల సంగము వలన శ్రవణము సిద్ధించును. తరువాత శివుని కీర్తనము దృఢమగును. దాని తరువాత సర్వ శ్రేష్ఠమగు శివుని మననము సిద్ధించును. శంకరుని అనుగ్రహ దృష్టి యున్నచో సర్వము సిద్ధించును.

సూత ఉవాచ।

అస్మిన్ సాధనమాహాత్మ్యే పురా వృత్తం మునీశ్వరాః ।
యుష్మదర్థం ప్రవక్ష్యామి శృణుధ్వమవధానతః ॥
పురా మమ గురుర్వ్యాసః పరాశరమునే స్సుతః ।
తపశ్చచార సంభ్రాంతః సరస్వత్యాస్తటే శుభే ॥
గచ్ఛన్ యదృచ్ఛయా తత్ర విమానే నార్కరోచిషా ।
సనత్కుమారో భగవాన్ దదర్శ మమ దేశికమ్ ॥
ధ్యానారూఢః ప్రబుద్ధోసౌ దదర్శ తమజాత్మజమ్ ।
ప్రణిపత్యాహ సంభ్రాంతః పరం కౌతూహలం మునిః ॥

సూతుడిట్లు పలికెను -

ఓ ముని శ్రేష్ఠులారా! ఈ సాధనము యొక్క మహిమను వివరించే ఒక పూర్వగాథను మీకు చెప్పేదను. శ్రద్ధగా వినుడు. పూర్వము నాకు. గురువు, పరాశర మహర్షి యొక్క కుమారుడు నగు వ్యాసమహర్షి ఉత్తేజితుడై, పవిత్రమగు సరస్వతీ నదీ తీరము " నందు తపస్సును చేసెను. అపుడు భగవాన్ సనత్కుమారుడు సూర్యుని వలె ప్రకాశించే విమానములో, అనుకోకుండా అదే దారిలో వెళ్తూ, నా గురువు అగు వ్యాసుని చూచెను. అపుడు ధ్యానములో నున్న వ్యాసుడు తరువాత ధ్యానము నుండి లేచి, ఎదురుగా బ్రహ్మగారి కుమారుడగు ఆ సనత్కుమారుని చూచెను. వెంటనే, వ్యాసమహర్షి కంగారుతో, మిక్కిలి కుతూహలముతో ఆయనకు నమస్కరించెను,

దత్త్వాఽర్ఘ్య మస్మై ప్రదదౌ దేవయోగ్యం చ విష్టరమ్ ।
ప్రసన్నః ప్రాహ తం ప్రహ్వం ప్రభుర్గంభీరయా గిరా ॥

సనత్కుమార ఉవాచ ।

సత్యం వస్తు మునే ధ్యాః సాక్షాత్కరణ గోచరః ।
స శివోఽథా సహో యాత్ర తపశ్చరసి కిం కృతే ॥
ఏవముక్తః కుమారేణ ప్రోవాచ స్వాశయం మునిః ।
ధర్మార్థ కామమోక్షాశ్చ వేదమార్గే కృతాదరాః ॥
బహుధా స్థాపితా లోకే మయా త్వత్కృపయా తథా ।
ఏవం భూతస్య మే ప్యేవం గురుభూతస్య సర్వతః ॥
ముక్తి సాధనకం జ్ఞానం నోచేతి పరమాద్భుతమ్ ।
తపశ్చరామి ముక్త్యర్థం న జానే తత్ర కారణమ్ ॥

వ్యాసుడు ఆయనకు అర్ఘ్యమును, దేవతల కీయదగిన ఆసనమును ఇచ్చెను. సనత్కుకుమారుడు సంతసించి, వినీతుడగు వ్యాసునితో గంభీరమగు వాక్కుతో నిట్లనెను . సనత్కుమారుడిట్లు పలికెను -

ఓ మహర్షీ! సత్యవస్తువును ధ్యానించుము. సులభముగా సాక్షాత్కరించే శివుడే ఆ సత్య వస్తువు. నీ వీచట నిస్పృహాయుడుగా నుండి దేనికొరకై తపస్సును చేయుచున్నావు? . సనత్కుమారుడిట్లు పలుకగా, వేదవ్యాసముని తన మనస్సులోని

మాటను ఇట్లు చెప్పెను: వైదిక జీవనములో ధర్మార్థ కామ మోక్షములను పురుషార్థములకు ప్రత్యేకమగు ఆదరము గలదు. తమరి దయతో నేను వాటిని లోకములో అనేక ప్రకారములుగా స్థాపించగల్గితిని. నేను సర్వత్ర గురువుగా ఆదరింపబడుచున్నాను. అయిననూ, నాకు ముక్తికి సాధనమగు జ్ఞానము కలుగలేదు. ఇది మిక్కిలి ఆశ్చర్యమును కలిగించుచున్నది. నాకు కారణము తెలియకున్నది. నేను ముక్తి కొరకు తపస్సును చేయుచున్నాను.

ఇళం కుమారో భగవాన్ వ్యాసేన మునినార్థితః ।

సమర్థః ప్రాహ విప్రేం నిశ్చయం ముక్తికరణమ్ ॥

శ్రవణం కీర్తనం శంభోర్మననం చ మహత్తరమ్ ।

త్రయం సాధన ముక్తం చ విద్యతే వేద సంమతమ్ ॥

పురాహమథ సంభ్రంతో హ్యన్య సాధన సంభ్రమః ।

అచలే మందరే శైలే తపశ్చరణ మాచరమ్ ॥

శివాజ్ఞయా తతః ప్రాప్తో భగవాన్నందికేశ్వరః ।

స మే దయాలు ర్భగవాన్ సర్వసాక్షీ గణేశ్వరః ॥

ఉవాచ మహ్యాం స స్నేహం ముక్తిసాధన ముత్తమమ్ ।

శ్రవణం కీర్తనం శంభోర్మననం వేదసంమతమ్ ॥

త్రికం చ సాధనం ముక్తి శివేన మమ భాషితమ్ ।

శ్రవణాదిం త్రికం బ్రహ్మన్ కురుష్వేతి ముహుర్ముహుః ॥

ఓ విప్రశ్రేష్ఠులారా! ఈ విధముగా సమర్థుడగు. భగవాన్ సనత్కుమారుడు వ్యాసమహర్షిచే ప్రార్థింపబడినవాడై, ముక్తి సాధనమును నిశ్చయము చేసి చెప్పెను . శివుని శ్రవణము, కీర్తనము, మరియు మననము అను మూడు కలిసి సర్వశ్రేష్ఠమగు, వేద సమ్మతమైన సాధనము అని చెప్పెను. పూర్వము నేను కూడ ఇతరములు సాధనములనే భ్రాంతి కలిగి, మందర పర్వతము నందు తపమును చేసితిని. అపుడు శివుని ఆజ్ఞచే, దయా హృదయుడు, ప్రమథ గణాధిపతి, సర్వసాక్షి యగు భగవాన్ నందికేశ్వరుడు నా వద్దకు వచ్చెను. శివుని శ్రవణ, కీర్తన, మననములు మూడు కలిసి వేద సంమతమగు ఉత్తమ ముక్తి సాధనమగుననీ , శివుడు నాకు చెప్పి యున్నాడు. కావున, ఓ సనత్కుమారా! నీవీ మూడింటిని ఆచరించుమని నాకు నందీశ్వరుడు అనేక పర్యాయములు చెప్పినాడు.

ఏవ ముక్త్వా తతో వ్యాసం సానుగో విధి నందనః ।

జగామ స్వవిమానేన పదం పరమ శోభనమ్ ॥

ఏవ ముక్తం సమాసేన పూర్వ వృత్తాంత ముత్తమమ్ ।

ఋషయ ఊచుః

శ్రవణాదిత్రయం సూత ముక్త్యుపాయస్త్వయేరితః ॥

శ్రవణాది త్రిక్వేశక్తః కిం కృత్వా ముచ్యతే జనః ।

అయత్నే నైవ ముక్తి స్స్యాత్ కర్మణా కేన హేతునా ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ప్రథమాయాం విద్యేశ్వర సంహితాయాం సాధ్య సాధన ఖండే చతుర్థాధ్యాయః॥

ఇట్లు వ్యాసునితో పలికి బ్రహ్మగారి కుమారుడగు సనత్కుమారుడు అనుచరులతో కూడి తన విమానములో పరమ సుందరమగు బ్రహ్మలోకమునకు చనెను. నేనీ ఉత్తమమైన పూర్వగాథను సంగ్రహముగా చెప్పితిని.

ఋషులు ఇట్లు పలికిరి –

ఓ సూతా! శ్రవణ, కీర్తన, మననములనే మూడు, ముక్తికి ఉపాయమని నీవు చెప్పితివి. ఈ మూడింటిని ఆచరించుటకు శక్తి లేని మానవుడు ఏమి చేసినచో ముక్తిని పొందును? ఏ కర్మను సాధనముగా చేసుకొని మానవుడు సులభముగా ముక్తిని పొందును? .

శ్రీ శివ మహా పురాణములో మొదటిదగు విద్యేశ్వర సంహిత యందు సాధ్యసాధన ఖండములో నాల్గవ అధ్యాయము ముగిసినది.

5 – లింగము – మూర్తి

సూత ఉవాచ।

శ్రవణాదీత్రికుశక్తః లింగ బేరం చ శంకరమ్ ।
సంస్థాప్య నిత్యమభ్యర్చ్య తరేత్సంసార సాగరమ్ ॥
అది ద్రవ్యం వహేదేవ యథాబల మవంచయన్ ।
అర్పయేల్లింగ బేరార్థ మర్చయేదపి సంతతమ్ ॥

సూతుడిట్లు పలికెను –

శ్రవణ, కీర్తన, మననములనే మూడింటి యందు శక్తిలేనివాడు శంకరుని లింగము ను నందు, మూర్తి యందు ఆవాహన చేసి, ప్రతిదినము అర్చించి, సంసార సముద్రమును దాటవేయును. శక్తిని మించకుండా, వంచన లేకుండా ధనమును సంపాదించి, నిత్యము శివుని లింగమునకు, మూర్తికి అర్చన కొరకు అర్పించవలెను.

మండపం గోపురం తీర్థం మఠం క్షేత్రం తథోత్సవమ్ ।
వస్త్రం గంధం చ మాల్యం చ ధూపం దీపం చ భక్తితః ॥
వివిధాన్నం చ నైవేద్యంఅపూపవ్యంజనైర్యుతమ్ ।
ఛత్రం ధ్వజం చ వ్యజనం చామరం చాపి సాంగకమ్ ॥
రాజోపచార వత్సర్వం ధారయేల్లింగ బేరయోః ।
ప్రదక్షిణాం నమస్కారం యథాశక్తి జపం తథా ॥
ఆవాహనాది సర్గాంతం నిత్యం కుర్యాత్సు భక్తితః ।
ఇఖ్ల మభ్యర్చయన్ దేవం లింగే బేరే చ శాంకరే ॥
సిద్ధిమేతి శివ ప్రీత్యా హిత్వాది శ్రవణాదికమ్ ।
లింగ బేరార్చనా మాత్రాన్ముక్తాః పూర్వే మహాజనాః ॥

మండపమును, గోపురమును, సమీపములో జలాశయమును, మఠమును, శివక్షేత్రమును నిర్మించి, ఉత్సవమును చేయవలెను. వస్త్రమును, గంధమును, పుష్ప మాలికలను, ధూపదీపములను భక్తితో అర్పించవలెను. అపూపములతో, పచ్చళ్లతో కూడిన వివిధాన్నములను నైవేద్యము చేయవలెను. ఛత్రము, ధ్వజము, వింజామరలను వీచుట ఇత్యాది సేవల నన్నింటినీ, రాజునకు ఉపచారములు చేసిన తీరును చేయవలెను. మరియు, ప్రదక్షిణమును, నమస్కారమును, శక్తిమేరకు జపమును చేయవలెను. ప్రతిదినము ఆవాహనము మొదలుకొని విసర్జనము వరకు భక్తి శ్రద్ధలతో చేయవలెను. ఇట్లు శివుని లింగమును, మూర్తిని అర్చించి, శివుని అనుగ్రహమును పొందిన వ్యక్తి, శ్రవణాదులను విడిచిననూ, సిద్ధిని పొందును. పూర్వము మహాత్ములు లింగమును, మూర్తిని అర్చించుట మాత్రము చేతనే ముక్తిని పొందిరి.

మునయః ఊచుః!

బేర మాత్రే తు సర్వత్ర పూజ్యంతే దేవతాగణాః ।

లింగే బేరే చ సర్వత్ర కథం సంపూజ్యతే శివః ॥

మునులు ఇట్లు పలికిరి -

దేవతలందరు మూర్తి రూపములో మాత్రమే పూజింపబడుచుండగా, శివుడు లింగము నందు, మూర్తి యందు కూడ పూజింపబడుటకు కారణమేమి? .

సూత ఉవాచ।

అహో మునీశ్వరాః పుణ్యం ప్రశ్నమేతన్మహాద్భుతమ్ ।

అత్ర వక్తా మహాదేవో నాన్యోఽస్తి పురుషః క్వచిత్ ॥

శివేనోక్తం ప్రవక్ష్యామి క్రమాదురు ముఖా చ్ఛ్రుతమ్ ।

శివైకో బ్రహ్మరూపత్వాన్నిష్కలః పరికీర్తితః ॥

రూపిత్వా త్సకల స్తద్వత్ తస్మాత్సకల నిష్కలః ।

నిష్కలత్వాన్నిరాకారం లింగం తస్య సమాగతమ్ ॥

సకల త్వాత్తథా బేరం సాకారం తస్య సంగతమ్ ।

సకలాకలరూపత్వా ద్బ్రహ్మ శబ్దా భిధః పరః ॥

సూతుడిట్లు పలికెను -

ముని శ్రేష్ఠులారా! మీరు వేసిన ఈ ప్రశ్న పవిత్రమైనది; విస్మయమును కలిగించునది. దీనికి మహాదేవుడు తక్క సమాధానమును చెప్పగల పురుషుడు మరియొకడు ఎక్కడనూ లేడు , శివునిచేత చెప్పబడి, గురువు నుండి నాచే తెలియబడిన సమాధానమును క్రమబద్ధముగా చెప్పెదను. శివుడు ఒక్కడే పరబ్రహ్మరూపుడు. కావున, ఆయన నిరాకారుడనీ చెప్పబడును. శివునకు రూపము కూడ ఉండుటచే, ఆయన నిరాకారుడు, సాకారుడు కూడా. ఈశ్వరుడు నిరాకారుడు గనుక, ఆయన నిరాకారమగు లింగము నందు పూజింపబడుచున్నాడు. ఆయన సాకారుడు గనుక మూర్తి యందు కూడ ఆరాధింపబడుచున్నాడు. ఇట్లు ఆయన సాకార, నిరాకార రూపుడగుటచే, పరబ్రహ్మ శబ్దవాచ్యుడగుచున్నాడు.

అపి లింగే చ బేరే చ నిత్యమభ్యర్చ్యతే జనైః ।

అబ్రహ్మత్వాత్తదన్యేషాం నిష్కలత్వం న హి క్వచిత్ ॥

తస్మాత్తే నిష్కలే లింగే నారాధ్యంతే సురేశ్వరాః ।

అబ్రహ్మత్వాచ్చ జీవత్వాత్తథాన్యే దేవతాగణాః ॥

తూష్ణీం సకల మాత్రత్వా దర్చ్యంతే బేరమాత్రకే ।

జీవత్వం శంకరాన్యేషాం బ్రహ్మత్వం శంకరస్య చ ॥

వేదాంత సార సంసిద్ధం ప్రణవార్థే ప్రకాశనాత్ ।

ఏవ మేవ పరామృష్టో మందరే నందికేశ్వరః ॥

సనత్కుమార మునీనా బ్రహ్మ పుత్రేణ ధీమతో ।

శివుడు మానవులచే లింగము నందు, మూర్తి యందు కూడ నిత్యము ఆరాధింపబడుచున్నాడు. ఇతర దేవతలు పరబ్రహ్మ రూపులు కాదు గనుక, వారికి నిరాకారత్వము లేదు. కావున, ఇతర దేవతలు బ్రహ్మరూపులు కాక, జీవులగుటచే నిరాకారమగు లింగము నందు ఆరాధింపబడరు. వారు సాకారులు మాత్రమే గనుక, మూర్తి యందు మాత్రమే ఆరాధింపబడుచున్నారు. శంకరుడు పరబ్రహ్మ; శంకరుని కంటే భిన్నులైన దేవతలు జీవులు. శంకరుని బ్రహ్మత్వము ఉపనిషత్తుల సారముగా, ఓంకారము యొక్క అర్థముగా నిరూపింపబడినది. మందర పర్వతము నందు బ్రహ్మ పుత్రుడు, బుద్ధిమంతుడు నగు సనత్కుమార మహర్షి నందికేశ్వరుని ఇదే తీరున ప్రశ్నించెను.

సనత్కుమార ఉవాచ !

శివాన్య దేవ వశ్యానాం సర్వేషామపి సర్వతః ॥

బేరమాత్రం చ పూజార్థం శ్రుతం దృష్టం చ భూరిశః ।

శివమాత్రస్య పూజాయాం లింగం బేరం చ దృశ్యతే ॥

అతస్త ద్బ్రూహి కల్యాణ తత్త్వం మే సాధు బోధనమ్ ।

సనత్కుమారుడిట్లు పలికెను –

శివుని కంటే భిన్నమైన దేవతలను భక్తులు సర్వత్ర, మూర్తి యందు చేయు ఆరాధనను గురించి మాత్రమే వినుచున్నాము; కనుచున్నాము. కేవలము శివార్చన యందు మాత్రమే లింగము, మూర్తి కనబడును. కావున, ఓ మంగళ స్వరూపా! నాకు బాగుగా అర్థమగునట్లు ఈ తత్త్వమును వివరింపుము,

నందికేశ్వర ఉవాచ।

అనుత్తర మిమం ప్రశ్నం రహస్యం బ్రహ్మలక్షణమ్ ॥

కథయామి శివేనోక్తం భక్తి యుక్తస్య తే నఘ ।

శివస్య బ్రహ్మరూపత్వాన్నిష్కలత్వాచ్చ నిష్కలమ్ ॥

లింగం తస్యైవ పూజాయాం సర్వవేదేషు సంమతమ్ ।

తస్యైవ సకలత్వాచ్చ తథా సకలనిష్కలమ్ ॥

సకలం చ తథా బేరం పూజయాం లోక సంమతమ్ ।

శివాన్యేషాం చ జీవత్వాత్ సకలత్వాచ్చ సర్వతః ॥

బేరమాత్రం చ పూజాయాం సంమతం వేద నిర్ణయే ।

స్వావిర్భావే చ దేవానాం సకలం రూపమేవ హి ॥

శివస్య లింగం బేరం చ దర్శనే దృశ్యతే ఖలు ।

నందికేశ్వరుడిట్లు పలికెను –

ఈ ప్రశ్నకు సమాధానము అసంభవము. ఇది రహస్యమగు బ్రహ్మ విద్య. పాపము◌లు లేనివాడా! భక్తుడవగు నీకు శివుడు చెప్పిన ఈ రహస్యమును చెప్పెదను. శివుడు పరబ్రహ్మ స్వరూపుడు. నిరాకారుడు, శివునికి మాత్రమే లింగము నందు అర్చన వేదములన్నిటి యందు నిర్ణీతమై యున్నది. శివుడు సాకారుడు కూడా. కావున, లోకములో శివుడు మూర్తి రూపములో కూడ పూజల నందుకొనును. శివుని కంటే భిన్నమైన దేవతలు జీవులు, సారులు. కనుక, వారికి మూర్తి యందు మాత్రమే అర్చన వేదముచే నిర్ణయింపబడినది. దేవతలు ఆవిర్భవించినప్పుడు సాకారముగనే ఆవిర్భవింతురు. కాని, శివుడు లింగముగను, మూర్తిగను కూడ దర్శనమిచ్చును.

సనత్కుమార ఉవాచ ।

ఉక్తం త్వయా మహాభాగ లింగబేర ప్రచారణమ్ ॥

శివస్య చ తదన్యేషాం విభజ్య పరమార్థతః ।

తస్మాత్తదేవ పరమం లింగబేరాది సంభవమ్ ॥

శ్రోతుమిచ్ఛామి యోగీంద్ర లింగావిర్భావ లక్షణమ్ ।

సనత్కుమారు డిట్లు పలికెను –

ఓ మహానుభావా!, శివునకు లింగము నందు, మూర్తి యందు అర్చన, ఇతర దేవతలకు మూర్తి యందు మాత్రమే అర్చన ప్రచారములో నుండుటకు గల కారణములను విభాగము చేసి, నీవు పరమార్థ దృష్టితో వివరించితివి. కావున, ఓ యోగి శ్రేష్టా! నేను శ్రేష్ఠమైన లింగము, మూర్తి ఇత్యాదుల ఆవిర్భావమును గూర్చి వినగోరుచున్నాను. ఓ యోగీశ్రేష్టా! లింగము ఆవిర్భవించిన విధమును తెలుపుడు.

నందికేశ్వర ఉవాచ !

శృణు వత్స భవతీత్యై వక్ష్యామి పరమార్థతః ॥

పురాకల్పే మహాకాలే ప్రపన్నే లోకవిశ్రుతే ।

అయుధ్యే తాం మహాత్మానో బ్రహ్మ విష్ణు పరస్పరమ్ ॥

తయోర్మానం నిరాకర్తుం తన్మధ్యే పరమేశ్వరః ।

నిష్కలస్తంభ రూపేణ స్వరూపం సమదర్శయత్ ॥

తతః స్వలింగ చిహ్నత్వాత్ స్తంభతో నిష్కలం శివః ।

స్వలింగం దర్శయా మాస జగతాం హితకామ్యయా ॥

తదా ప్రభృతి లోకేషు నీష్కలం లింగమేశ్వరమ్ ।

సకలం చ తథా బేరం శివస్యేవ ప్రకల్పితమ్ ॥

శివాన్యేషాం తు దేవానాం బేరమాత్రం ప్రకల్పితమ్ ।

తత్తద్బేరం తు దేవానాం తత్తద్భోగప్రదం శుభమ్ ।

శివస్య లింగబేరత్వం భోగమోక్షప్రదం శుభమ్ ॥

ఇతి శ్రీ శివ మహా పురాణే విద్యేశ్వర సంహితాయాం పంచమోక

ధ్యాయః॥

నందికేశ్వరుడు ఇట్లు పలికెను –

ఓ వత్సా! నీ ప్రీతి కొరకు పరమార్థమును చెప్పెదను. వినుము. పూర్వకల్పము నందు ప్రళయకాలము సంప్రాప్తము కాగా, మహాత్ములగు బ్రహ్మ విష్ణువులు ఒకరితో నొకరు పోట్లాడుకొనిరి. వారి అహంకారమును తొలగించుటకై, పరమేశ్వరుడు వారి మధ్యలో నిరాకారమగు స్తంభరూపముగా తన రూపమును ప్రదర్శించెను. అపుడు శివుడు లోకముల క్షేమమును గోరి, ఆ స్తంభము నుండి నిరాకారమగు లింగరూపముగా ఆవిర్భవించెను. అప్పటి నుండియు, లోకములో శివునకు మాత్రమే నిరాకారమగు లింగము నందు, సాకారమగు మూర్తి యందు అర్చనలు చేయబడుచున్నవి, శివుని కంటే భిన్నమగు దేవతలకు మూర్తి అర్చన మాత్రమే విహితమైనది. దేవతల ఆయా మూర్తులను అర్చించినచో, ఆ యా భోగములు, శుభములు కలుగును. శివుని లింగమును, మూర్తిని అర్చించినచో భోగములు, శుభము, మోక్షము కూడ లభించును .

శ్రీ శివ మహా పురాణములో విద్యేశ్వర సంహిత యందు ఐదవ అధ్యాయము ముగిసినది.

6 – బ్రహ్మ విష్ణు సంగ్రామము

నందికేశ్వర ఉవాచ ।

పురా కదాచిద్యోగీంద్ర విష్ణుర్విషధరాసనః ।
సుష్వాప పరయా భూత్యా స్వానుగైరపి సంవృతః ॥
యదృచ్ఛయా గతస్తత్ర బ్రహ్మా బ్రహ్మ విదాం వరః ।
అపృచ్ఛత్పుండరీకాక్షం శయానం సర్వసుందరమ్ ॥
కస్త్వం పురుషవచ్ఛేషే దృష్ట్వా మామపి దృప్తవత్ ।
ఉత్తిష్ఠ వత్స మాం పశ్య తవ నాథమహాగతమ్ ॥
ఆగతం గురు మారాధ్యం దృష్ట్వా యో దృప్తవచ్చరేత్ ।
ద్రోహిణస్తస్య మూఢస్య ప్రాయశ్చిత్తం విధీయతే ॥

నందికేశ్వరుడిట్లు పలికెను –

ఓ యోగీశ్రేష్టా! పూర్వము ఒకనాడు విష్ణువు గొప్ప వైభవముతో శేషశయనముపై నిద్రించెను. అనుచరులు ఆయనను చుట్టువారి యుండిరి. వేదవేత్తలలో శ్రేష్ఠుడగు బ్రహ్మ అచటకు అనుకోకుండా వెళ్లి, పద్మము వంటి నేత్రములు గలవాడు, సర్వాంగసుందరుడు నగు విష్ణువు పరుండియుండగా, ఇట్లు ప్రశ్నించెను. "నీవెవరవు? నన్ను చూసి కూడా గర్వముతో శేషునిపై పరుండియున్నావు. ఓ వత్సా! లెమ్ము, నేను నీ ప్రభువును వచ్చియున్నాను. నన్ను చూడుము. ఆరాధనీయుడైన గురువు వచ్చినప్పుడు చూచి కూడా ఎవడైతే గర్వించి ప్రవర్తించునో, అట్టి ద్రోహబుద్ధి గల మూర్ఖునకు ప్రాయశ్చిత్తము విధింపబడును".

ఇతి శ్రుత్వా వచః క్రుద్ధో బహిశ్శాంతవదాచరత్ ।
స్వస్తి తే స్వాగతం వత్స తిష్ఠ పీఠమితో విశ ॥
కిము తే వ్యగ్రవద్వక్త్రం విభాతి విషమేక్షణమ్ ।

ఈ మాటలను విన్న విష్ణువు,' కోపమును పొందియూ, బాహ్యముగా శాంతుని వలెనే ఆచరించి, ఇట్లు పలికెను. "ఓ వత్సా! నీకు మంగళమగు గాక. నీకు స్వాగతము. ప్రక్కకు జరుగుము. ఇదిగో ఆసనము. కూర్చుండుము. నీ ముఖము చింతా గ్రస్తమై యున్నదేల? నీ చూపులు ప్రసన్నముగా లేవు'.

బ్రహ్మోవాచ।

వత్స విష్ణో మహామాన మాగతం కాలవేగతః ॥
పితామహశ్చ జగతః పాతా చ తవ వత్సక ।

బ్రహ్మ ఇట్లు పలికెను –

వత్సా! విష్ణో! గొప్ప అభిమానము గల నేను కాలముతో సమమైన వేగముతో వచ్చినాను పితామహుడను. వత్సా! జగత్తును, నిన్ను కూడా రక్షించువాడను.

విష్ణురువాచ ।

మతం జగదిదం వత్స మనుషే త్వం హి చౌరవత్ ॥

మన్నాభి కమలా జాతః పుత్రస్త్వం భాషసే వృథా ।

విష్ణువు ఇట్లు పలికెను –

వత్సా! ఈ జగత్తు నా యందు ఉన్నది. నీవు చోరుని వలె ప్రవర్తించుచున్నావు . నీవు నా ా నాభిలోని పద్మము నుండి జన్మించిన నా పుత్రుడవు. నీవు వ్యర్ధముగా పలుకుచున్నావు. **నందికేశ్వర ఉవాచ ।**

ఏవం హి వదతోస్తత్ర ముగ్ధర జయోస్తదా ॥

అహమేవ వరో న త్వమహం ప్రభు రహం ప్రభుః ।

పరస్పరం హంతు కామౌ చక్రతుస్సమరోద్యమమ్ ॥

యుయుధాతే మరో వీరౌ హంస పక్షీంద్రవాహ నౌ ।

వైరంచ్యా వైష్ణవాశ్చైవ మిథో యుయుధిరే తదా ॥

తావద్విమానగతయః సర్వా వై దేవజాతయః ।

దిదృక్షవస్సమాజగ్ముః సమరం తం మహాద్భుతమ్ ॥

నందికేశ్వరు డిట్లనెను –

అజులగు వారిద్దరు అపుడీ తీరున మోహమును పొంది మాటలాడ జొచ్చిరి . “నేనే గొప్పవాడను; నీవు కాదు; నేను ప్రభుడను; నేనే ప్రభుడను’ అంటూ వారిద్దరు ఒకరినొకరు హింసించగోరి, యుద్ధమునకు సన్నద్ధులు కాజొచ్చిరి. క్రమముగా హంస, గరుడుడు వాహనములు గాగల ఆ దేవతా వీరులిద్దరూ యుద్ధమును చేయుచుండగా, వారి వారి అనుయాయులు కూడా పరస్పరము యుద్ధము చేయ మొదలిడిరి . అపుడు దేవజాతుల వారందరూ విమానముల నధిరోహించి, ఆ మహాద్భుత యుద్ధమును చూచు ఉత్కంఠతో అచటకు విచ్చేసిరి.

క్షిపంతః పుష్పవర్షాణి పశ్యంతః స్వైరమంబరే ।

సుపర్ణ వాహనస్తత్ర క్రుధో వై బ్రహ్మావక్షసి ॥

ముమోచ బాణాన సహో నస్త్రాంశ్చ వివిధాన్ బహూన్ ।

ముమోచాథ విధిః క్రుధో విష్ణోరురసి దుస్సహాన్ ॥

బాణాననల సంకాశాన్ అస్త్రాంశ్చ బహుశస్తదా ।

తదాశ్చర్యమితి స్పష్టం తయోస్సమరగోచరమ్ ॥

సమీక్ష్య దైవతగణా శృశంసుర్భృ శమాకులాః ।

తతో విష్ణు సుసంక్రుద్ధః శ్వసన్ వ్యసన కర్శితః ॥

మాహేశ్వరాస్త్రం మతిమాన్ సందధే బ్రహ్మణోపరి ।

తతో బ్రహ్మా భృశం క్రుద్ధః కంపయన్ విశ్వమేవ హి ॥

అస్త్రం. పాశుపతం ఘోరం సందధీ విష్ణు వక్షసి ।

వారు ఆకసము నుండి చూచుచూ, యథేచ్ఛగా పుష్పవృష్టిని కురిపించిరి. అపుడు గరుడ వాహనుడు కోపించి, బ్రహ్మ యొక్క వక్షస్థలము నందు, సహింప శక్యము. కానీ బాణములను, వివిధ అస్త్రములను ప్రయోగించెను. అపుడు బ్రహ్మ కోపించి, విష్ణువు యొక్క వక్షస్థలము నందు , అగ్నిహోత్రము వలె సహింప శక్యము కాని బాణములను, వివిధ అస్త్రములను ప్రయోగించెను. వారి ఆ యుద్ధము ఆశ్చర్యమును కలిగించెను. దేవతా గణములు ఆ యుద్ధమును చూచీ, చాల కంగారుపడిరి. అపుడు విష్ణువు మిక్కిలి కోపించి, గాయములచే పీడితుడై, దీర్ఘ నిశ్వాసములను విడిచిపెట్టుచూ, మాహేశ్వరాస్త్రమును స్మరించి బ్రహ్మపై సంధానము చేసెను. అపుడు బ్రహ్మ ఇంకనూ కోపించి, జగత్తును వణికింప జేయుచూ, విష్ణువు యొక్క వక్షస్తలముపై భయంకరమగు పాశుపతాస్త్రమును సంధానము చేసెను.

తతస్తదుస్థితం వ్యోమ్ని తపనాయుత సన్నిభమ్ ॥

సహస్ర ముఖ మత్యు గ్రం చండవాత భయంకరమ్ ।

అస్త్ర ద్వయమిదం తత్ర బ్రహ్మ విష్ణోర్భయంకరమ్ ॥

ఇతం బభూవ సమరో బ్రహ్మ విష్ణోః పరస్పరమ్ ।

తతో దేవగణా స్సర్వే విషణ్ణ భృశమాకులాః ॥

ఊచుః పరస్పరం తాత రాజక్షోభే యథా ద్విజాః ।

సృష్టిః స్థితిశ్చ సంహారః తిరో భావోకప్యనుగ్రహః ॥

యస్మాత్ప్రవర్తతే తస్మై బ్రహ్మణే చ త్రిశూలినే ।

అశక్య మన్యైర్యదనుగ్రహం వినా తృణక్షయోప్యత్ర యదృచ్ఛయా క్వచిత్ ॥

ఆ పాశుపతాస్త్రము ఆకసము నందు లేచి, కోటి సూర్యుల ప్రకాశముతో, వేయి ముఖములు గలదై చండవాయువు వలె మిక్కిలి భయమును గొల్పుచుండెను. బ్రహ్మ విష్ణువుల ఈ రెండు అస్త్రములు చాల భీతినీ గొల్పుచుండెను . ఈ విధముగా బ్రహ్మ విష్ణువుల ద్వంద్వయుద్ధము కొనసాగుచుండగా, దేవగణముల వారందరూ మిక్కిలి కంగారుపడిరి . వత్సా! రాజ ప్రాసాదములో సంక్షోభము ఏర్పడినప్పటి బ్రాహ్మణుల వలె, ఆ దేవతలు పరస్పరము ఇట్లు పలుకుచుండిరి : 'సృష్టి, స్థితి, సంహారము (జగత్తు ప్రకృతి యందు లయమగుట), తిరోభావము (ప్రకృతి పరమాత్మ యందు లయమగుట), మరియు అనుగ్రహము (పునస్సృష్టికి అనుజ్ఞ) అనునవి ఏ పరబ్రహ్మ నుండి ప్రవర్తిల్లునో, అట్టి త్రిశూలి యగు శివునకు నమస్కారము. ఆయన అనుగ్రహము లేనిదే ఈ లోకములో ఎక్కడైననూ ఇతరులు గడ్డిపోచను కూడ త్రుంచలేరు.

ఇతి దేవా భయం కృత్వా విచిన్వంతః శివక్షయమ్ ।

జగ్ముః కైలాసశిఖరం యత్రాస్తే చంద్రశేఖరః ॥

దృష్ట్వివమమరో హృష్టాః పదం తత్పరమేశ్వరమ్ ।

ప్రణీముః ప్రణవాకారం ప్రవిష్టాస్తత్ర సద్మని ॥

తేపి తత్ర సభామధ్యే మండపే మణి వీష్టరే ।

విరాజమానముమయా దదృశుర్దేవపుంగవమ్ ॥

సవ్యోత్తరేతర పదం తదర్పిత కరాంబుజమ్ ।

స్వగబై స్సర్వతో జుష్టం సర్వలక్షణ లక్షితమ్ ॥

వీజ్యమానం విశేషజ్ఞః స్త్రీ జనై స్త్రీవభావనైః ।

శస్యమానం సదా వేదైరనుగృధ్ధాంత మీశ్వరమ్ ॥

దృష్ట్వైవ మీ శమమరాస్సంతోష సలిలేక్షణాః ।

దండవద్దూరతో వత్స నమశ్చ క్రుర్మహోగణాః ॥

తాన వేక్ష్య పతిర్దేవాన్ సమీపే చాహ్వాయగ్గజైః ।

అథ సంహ్లాదయన్ దేవాన్దేవో దేవశిఖామణిః ।

అవోచ దర్థ గంభీరం వచనం మధు మంగలమ్ ॥

ఇతి శ్రీ శివ మహా పురాణే విద్యేశ్వర సంహితాయాం షషోర్ ధ్యాయః॥

ఇట్లు భీతిల్లిన దేవతలు శివుని నివాసమును వెదుకుతూ కైలాస శిఖరమునకు వెళ్లిరి. చంద్రశేఖరుడు నివసించు స్థానమదియే. దేవతలు పరమేశ్వరుని ఆ స్థానమును చూచి, సంతసించిన వారై, ఆ నివాసము లోపల ప్రవేశించి, ఓంకార స్వరూపుడగు శివునకు ప్రణమిల్లిరి . అచట సభామధ్యములో మణులు పొదిగిన మంటపము నందు ఉమాదేవితో కూడి విరాజిల్లుచున్న మహాదేవుని గాంచిరి. ఆయన ఎడమ కాలిపై కుడికాలిని ఉంచి, దానిపై పద్మము వంటి చేతిని ఉంచి కూర్చుండెను. సర్వ కల్యాణ గుణములతో విరాజిల్లే శివుని ప్రమథ గణములు చుట్టు పారి యుండిరి. పరిచారికలు శ్రద్ధతో, వింజామరలను వీచుచుండిరి. వేదములు సంతతము ఆయనను స్తుతించుచుండెను. ఓ వత్సా! ఈ విధముగా నున్న ఈశ్వరుని చూచిన దేవతా గణములు ఆనందముతో కన్నుల నీరు గౌర్చుచూ, సాష్టాంగ ప్రణామముల నాచరించిరి. అపుడు శివుడు ప్రమథ గణముల చేత ఆ దేవతలను దగ్గరకు పిలిపించెను. దేవ దేవుడగు శివుడు అపుడు దేవతల నానందపరచుచూ, తియ్యని, అర్థ గాంభీర్యము గల, మంగళకరమైన మాటలను పలికెను.

శ్రీ శివ మహా పురాణములో విద్యేశ్వర సంహిత యందు ఆరవ అధ్యాయము ముగిసినది.

7 – కూట సాక్ష్యము

ఈశ్వర ఉవాచ ।

వత్సాః స్వస్తి వః కచ్చిద్వర్తతే మమ శాసనాత్ ।
జగచ్చ దేవతా వంశః స్వస్వకర్మణి కిం న వా ॥
ప్రాగేవ విదితం యుద్ధం బ్రహ్మ విష్ణ్వోర్మయా సురాః ।
భవతా మభితాపేన పౌనరుక్తేన భాషితమ్ ॥
ఇతి సస్మితయా మాధ్వా కుమార పరిభాషయా ।
సమతోషయదంబాయాః స పతిస్తత్సుర వ్రజమ్ ॥
అథ యుద్ధాంగణం గంతుం హరిధాత్రో రథీశ్వరః ।
ఆజ్ఞాపయద్గణేశానాం శతం తత్ర వై సంసది ॥

ఈశ్వరుడిట్లు పలికెను –

ప్రియమైన దేవతలారా! నా శాసనము వలన మీకు మంగళకరముగనున్నదో? జగత్తు, దేవ వంశములు తమ తమ కర్మల యందు నిమగ్నమై యున్నవా, లేవా? ఓ దేవతలారా! బ్రహ్మ విష్ణువుల యుద్ధము నాకు ముందుగనే తెలియును. మీ కలవరమును చూచిన నాకు మరల చెప్పినట్లైనది. అంబికాపతి ఈ విధముగా చిరునవ్వుతో కూడిన తేనె పలుకులతో కుమారులను లాలించిన తీరున పలికి ఆ దేవతలను సంతోషపెట్టెను. తరువాత, బ్రహ్మ విష్ణువులకు ప్రభువు అగు శివుడు ఆ సభలో వంద ప్రమథ గణాధిపతులను యుద్ధరంగమునకు వెళ్లుడని ఆజ్ఞాపించెను.

తతో వాద్యం బహువిధం ప్రయాణాయ పరేశితుః ।
గణేశ్వరాశ్చ సన్నద్ధా నానావాహన భూషణాః ॥
ప్రణవాకార మాద్యం తం పంచమండల మండితమ్ ।
ఆరురోహ రథం భద్ర మంబికాపతి రీశ్వరః ॥
ససూను గణ మింద్రాద్యాః సర్వేప్యను యయుస్సు రాః ।
చిత్రధ్వజ వ్యజన చామర పుష్ప వర్ష
సంగీత నృత్య నివహైరపి వాద్యవర్గైః ।
సమ్మానితః పశుపతిః పరయా చ దేవ్యా సాకం తయోస్సమర భూమి
మగాత్స సైన్యః ॥

అపుడు శివుని ప్రయాణము కొరకు అనేక విధముల వాద్యములు, అలంకారములతో కూడిన అనేక వాహనములు సిద్ధము చేయబడెను. ప్రమథ గణాధిపతులు కూడా సిద్ధమైనారు. ఓంకారాకారము కల్గిన, అయిదు మండలములచే అలంకరింపబడిన, మంగళకరమగు మొట్టమొదటి రథమును అంబికాపతి యగు శివుడు అధిష్ఠించెను, కుమారులతో, గణములతో కూడి యున్న శివుని ఇంద్రాది దేవతలందరు అనుసరించిరి. రంగు రంగుల ధ్వజములతో, వింజామరలతో, పుష్పవర్షముతో, సంగీతముతో, నాట్యమాడే గుంపులతో, వాద్య సమూహములతో అలరారుచున్న పశుపతి పరాదేవితో గూడి సైన్య సమేతుడై వారిద్దరి యుద్ధరంగమునకు వెళ్లాను.

సమీక్ష్య తు తయా ర్యుద్ధం నిగూఢ5 భం సమస్థితః ।

సమాప్త వాద్య నిర్ఘోషః శాంతో రుగణనిః స్వనః ॥

అథ బ్రహ్మాచ్యుతా వీరో హంతుకమౌ పరస్పరమ్ ।

మాహేశ్వరేణ చాస్త్రేణ తథా పాశుపతేన చ ॥

అస్త్ర జ్వాలైరథో దగ్ధం బ్రహ్మావిష్ణ్వోర్జగత్రయమ్ ।

ఈశోపి తం నిరీక్ష్యాథ హ్యకాలప్రలయం భృశమ్ ॥

మహానలస్తంభ విభీషణాకృతిర్బభూవ తన్మధ్యతలే స నిష్కలః ॥

శివుడు ఆకాశము నందు రహస్యముగా నుండి వారి యుద్ధమును తిలకించెను. వాద్యముల ఘోష ఆపివేయబడెను. గణములు చేయు పెద్ద ధ్వని చల్లారెను. ఇంతలో, వీరులగు బ్రహ్మ విష్ణువులు పరస్పరము సంహరించే ఉద్దేశ్యముతో మాహేశ్వర, పాశుపతాస్త్రములను ప్రయోగించియుండిరి. బ్రహ్మ విష్ణువుల ఈ అస్త్రముల జ్వాలలచే ముల్లోకములు తగులబడుచుండెను. ఆ నిరాకారుడగు శివుడు ఈ భీకరమగు అకాల ప్రళయమును చూసి, అతి భయంకరమగు ఆకారము గల పెద్ద అగ్ని స్తంభము యొక్క ఆకృతిని దాల్చి వారిద్దరి మధ్య నిలచెను.

తే అస్త్రే చాపి స జ్వాలే లో కసంహరణ క్షమే ।

నిపేతతుః క్షణేనైవ హ్యావిర్భూతే మహానలే ॥

దృష్ట్వా తదద్భుతం చిత్ర మస్త్ర శాంతికరం శుభమ్ ।

కమే త దద్భుతాకార మిత్యూచుశ్చ పరస్పరమ్ ॥

అతీంద్రియమిదం స్తంభమగ్నిరూపం కిముత్థితమ్ ।

అస్యోర్ధ్వ మపి చాధశ్చ ఆవయోర్లక్ష్యమేవ హి ॥

ఇతి వ్యవసితా వీరా మిలితో వీరమానినౌ ।

తత్పరో తత్పరీక్షార్థం ప్రతస్థాతథ సత్వరమ్ ॥

లోకములను తగులబెట్టే విధముగా మండుచున్న ఆ రెండు అస్త్రములు అచట ఆవిర్భవించిన మహాగ్ని స్తంభములో పడి క్షణకాలములో దానిలో కలిసిపోయెను. ఈ విధముగా అస్త్రములను శాంతింపజేసి, శుభమును కలిగించిన ఆ విస్మయావహమగు విచిత్ర అగ్ని స్తంభమును చూచి, దేవతలు తమలో తాము "ఏమి ఈ అద్భుతమగు ఆకారము!" అని మాటలాడ జొచ్చిరి. "ఇచట ఆవిర్భవించిన ఈ అగ్ని స్తంభము దుర్నిరీక్ష్యముగా నున్నది. ఇది ఏమై ఉండును? మనమిద్దరము దీని ఆద్యంతమును కనుగొనవలెను అని ఆ వీరులగు బ్రహ్మ విష్ణువులు నిశ్చయించుకొని, తమ పరాక్రమమునందు అతిశయించిన గర్వము గలవారై, ఆ స్తంభమును పరీక్షించుట యందు లగ్నమైన మనస్సు గలవారై, వెనువెంటనే బయలుదేరిరి .

ఆవయోర్మిశ్రయోస్తత్ర కార్యమేకం న సంభవేత్ ।

ఇత్యుక్త్వా సూకరతనుః విష్ణు స్తస్యాది మీయివాన్ ॥

తథా బ్రహ్మా హంస తనుస్తదంతం వీక్షితుం యయౌ ।

భిత్త్వా పాతాల నిలయం గత్వా దూరతరం హరిః ॥

నాపశ్యత్తస్య సంస్థానం స్తంభస్యానలవర్చసః ।
శ్రాంతస్స సూకరహరిః ప్రాప పూర్వం రణాంగణమ్ ॥

'మనమిద్దరము కలిసి వెళ్లినచో, ఒక అగ్రమును చూడలేకపోతాము' అని పలికి విష్ణువు వరాహరూపమును దాల్చి, దాని ఆదిని చేరుటకు బయలుదేరి వెళ్లాను. అదే విధముగా, బ్రహ్మ హంసరూపమును దాల్చి, దాని అంతమును చూచుటకు వెళ్లెను. వరాహరూపుడగు విష్ణువు ఆ అగ్ని స్తంభము యొక్క ఆదిని కనుగొనలేక, అలసి, మరల యుద్ధస్థానమునకు బ్రహ్మ కంటే ముందుగా తిరిగివచ్చెను.

అథ గచ్ఛంస్తు వ్యోమ్నా చ విధిస్తాత పితా తవ ।
దదర్శ కేతకీపుష్పం కించిద్విచ్యుత మద్భుతమ్ ॥
అతి సౌరభ్య మమ్లానం బహువర్షచ్యుతం తథా ।
అన్వీక్ష్య చ తయోః కృత్యం భగవాన్ పరమేశ్వరః ॥
పరిహాసం తు కృతవాన్ కంపనాచ్చలితం శిరః ।
తస్మాత్తా వనుగృహ్ణీతుం చ్యుతం కేతకముత్తమమ్ ॥
కిం త్వం పతసి పుష్పేశ పుష్పరాట్ కేన వా ధృతమ్ ।
ఆది మస్యా ప్రమేయస్య స్తంభమధ్యాచ్చు. తశ్చిరమ్ ॥
న సంపశ్యామి తస్మాత్త్వం జహ్యాశామంత దర్శనే ।
అస్యాంతస్య చ సేవార్థం హంసమూర్తి రిహాగతః ॥
ఇతః పరం సఖే మేద్య త్వయా కర్తవ్యమీప్సితమ్ ।
మయా సహ త్వయా వాచ్య మేత ద్విష్ణోశ్చ సన్నిధౌ ॥
స్తంభాంతో వీక్షితో ధాత్రా తత్ర సాక్ష్యహమచ్యుత ।
ఇత్యుక్త్వా కేతకం తత్ర ప్రణనామ పునః పునః ॥

ఓ వత్సా! నీ తండ్రి యగు బ్రహ్మ ఆకాశములో వెళ్లుచూ, కొంచెము ప్రక్క నుండి జారుచున్న అద్భుతమగు మొగలిపువ్వును చూచెను . అది వాడనిదై, మిక్కిలి సుగంధము కలిగియుండెను. అది జారి చాల కాలము గడచెను. వారిద్దరి ఘర్షణను చూచి, భగవానుడగు పరమేశ్వరుడు నవ్వగా, ఆ కదలిక వలన శిరస్సు నుండి ఉత్తమ మగు మొగలిపువ్వు జారెను. ఈ విధముగా శివుడు వారినిద్దరిని అనుగ్రహించెను. 'ఓ పుష్పరాజమా! నీవు ఏల పడుచుంటివి? నిన్ను ధరించినది ఎవరు?' అని బ్రహ్మ ప్రశ్నించెను. "నేను దుర్నిరీక్ష్యమగు ఈ స్తంభము యొక్క ఆదిని చూడలేదు. నేను చిరకాలము క్రిందట స్తంభము యొక్క మధ్య భాగమునుండి జారితిని. కావున దీని అగ్రమును చూచే ఆశను నీవు వదలుకొనుము' అని పుష్పము బదులిడెను. "నేను దీని అగ్రమును సేవించుటకై హంసరూపముతో ఇచటకు వచ్చితిని. ఓ మిత్రమా! నీవు ఇపుడు నాకు ఒక కోరికను నెరవేర్చాలి. నీవు నాతో విష్ణువు వద్దకు వచ్చి, 'బ్రహ్మ స్తంభము యొక్క అగ్రమును చూచినాడు; ఓ అచ్యుతా! నేను సాక్ష్యము' అని చెప్పవలెను అని పలికి, బ్రహ్మ ఆ పుష్పమునకు అనేక పర్యాయములు ప్రణమిల్లెను.

అసత్యమపి శస్తం స్యాదాపదీత్యనుశాసనమ్ ।

సమీక్ష్య తత్రా చ్యుత మాయత శ్రమం ప్రణష్ట హర్షం తు ననర్త హర్షాత్ ।

ఉవాచ వైనం పరమార్థ మచ్యుతం షండెత్తవాద స్స విధిస్తతోకచ్యుతమ్ ॥

స్తంభాగ్రమేతత్సము దీక్షితం హరే తత్రైవ సాక్షి నను కేతకం త్విదమ్ ।

తతోకవదత్తత్ర హీ కేతకం మృషా తథేతి తద్ధాతృ వచస్తదంతికే ॥

హరిశ్చ తత్సత్యమితీవ చింత యన్ చకార తస్మై విధయే నమః స్వయమ్

। షోడశైరుపచారైశ్చ పూజయామాస తం విధిమ్ ॥

ఆపత్కాలములో అసత్యమాడుట శాస్త్ర సమ్మతమేనని బ్రహ్మ ఆ పుష్పమును ఒప్పించెను. విష్ణువు మిక్కిలి శ్రమను జెంది, హర్షము తొలగినవాడై, యుద్ధరంగమునందు ఉండుటను గాంచిన బ్రహ్మ ఆనందముతో నృత్యము చేసెను. అపుడు అసత్యమును ఆసరాగా చేసుకొనిన బ్రహ్మ సత్యమునకు కట్టుబడిన విష్ణువును ఉద్దేశించి ఇట్లు పలికెను (26). ఓ హరీ! నేను ఈ స్తంభము యొక్క అగ్రభాగమును చక్కగా చూచితిని. దీనికి ఈ కేతకపుష్పమే సాక్షి అని పలికెను. అపుడా కేతకపుష్పము విష్ణువుతో " అవును' అని అసత్యమును పలికెను. విష్ణువు ఆ మాట సత్యమేనని భావించి, బ్రహ్మకు నమస్కరించి, షోడశోపచారములతో పూజించెను .

విధిం ప్రహర్తుం శఠమగ్ని లింగతః స ఈశ్వరస్తత్ర బభూవ సాకృతిః ।

సముత్థితః స్వామీ విలో కనాత్మనః ప్రకంపపాణిః పరిగృహ్య తత్పదమ్ ॥

ఆద్యంతహీనవపుషి త్వయి మోహ బుద్ధ్యా ।

భూయాద్విమర్శ ఇహ నవతి కామనోళః ॥

స త్వం ప్రసీద కరుణాకర కశ్మలం నౌ ।

మృష్టం క్షమస్వ విహితం భవతైవ కేల్యా ॥

మోసము చేసిన బ్రహ్మను శిక్షించుటకై ఈశ్వరుడు అగ్నిలింగము నుండి అచట సాకారముగా ఆవిర్భవించెను. విష్ణువు ఈశ్వరుని చూచి, లేచి, వణకుతున్న చేతులతో ఆయన పాదములకు నమస్కరించి ఇట్లు పలికెను . నీ ఈ దేహము ఆది, అంతములు లేనిది. కానీ, మేమిద్దరము మోహముతో నిండిన బుద్ధి గలవారమై, నీ యీ అగ్నిలింగమును పరీక్ష చేయవలెనని తలంచితిమి. దయకు నిలయమైనవాడా! నీవు ప్రసన్నుడవై, మా యీ దోషమును క్షమించుము. ఇదీ అంతయూ నీ లీలయే గదా! . **ఈశ్వర ఉవాచ ।**

వత్స ప్రసన్నోస్మి హరే యతస్త్వం ఈశత్వమిచ్ఛన్నది సత్యవాక్యమ్ ।

బ్రూయాస్తతస్తే భవితా జనేషు సామ్యం మయా సత్కృతి రప్య లష్టాః ॥

ఇతః పరం తే పృథగాత్మన శ్చ ।

క్షేత్ర ప్రతిష్ఠోత్సవ పూజనం చ ॥

ఇతి దేవః పురా ప్రీతః సత్యేన హరయే పరమ్ ।

దదౌ స్వసామ్యమత్యర్థం దేవ సంఘు చ పశ్యతి ॥

ఇతి శ్రీ శివ మహా పురాణే విద్యేశ్వర సంహితాయాం సప్తమో ధ్యాయః॥

ఈశ్వరుడిట్లు పలికెను -

వత్స! విష్ణో! నీవు ఈశ్వరత్వమును కోరువాడవే అయిననూ, సత్యమగు మాటను పలి ికితివి. అందువలన, నేను చాల ప్రసన్నుడనైతిని. నీకు మానవులలో నాతో సమమైన పూజా సత్కారములు లభించగలవు . ఈ పైన నా కంటే వేరుగా నీకు కూడ క్షేత్రము, ప్రతిష్ఠ ఉత్సవము, పూజ ఉండగలవు ,శివుడు ఈ తీరున విష్ణువు యొక్క సత్యవాక్య పాలనమునకు మిక్కిలి సంతసించి, దేవతాగణములు చూచుచుండగా, తనతో సమమగు స్థాయిని ఇచ్చేను .

శ్రీ శివ మహా పురాణములోని విద్యేశ్వర సంహిత యందు ఏడవ అధ్యాయము ముగిసినది.

8 – అసత్యము పలికిన తల తెగినది

నందికేశ్వర ఉవాచ ।

ససర్జాథ మహాదేవః పురుషం కంచి దద్భుతమ్ ।
భైరవాఖ్యం భ్రువోర్మధ్యా ద్బ్రహ్మదర్పజిఘాంసయా ॥
సవై తదా తత్ర పతిం ప్రణమ్య శివమంగణే ।
కిం కార్యం కరవా ణ్య త్ర శీఘ్ర మాజ్ఞాపయ ప్రభో ॥
వత్స యోయం విధి స్సాక్షాజ్జగతా మాద్యదైవతమ్ ।
నూనమర్చయ ఖడ్గ తిస్మేన జవసా పరమ్ ॥
సవై గృహీత్వైక కరేణ కేశం తత్పంచమం దృప్త మసత్య భాషణమ్ ।
ఛిత్వా శిరాంస్యస్య నిహంతు ముద్యతః ప్రకంపయన్ ఖడ్గమతి స్ఫుటం కరైః ॥

నందికేశ్వరుడిట్లు పలికెను –

అపుడు మహాదేవుడు బ్రహ్మదేవుని గర్వము నడంచు కోరికతో కనుబొమల మధ్య నుండి భైరవుడనబడే అద్భుతమగు ఒకానొక పురుషుని సృష్టించెను . అపుడా పురుషుడు ఆ రణాంగణములో ప్రభువగు శివునకు నమస్కరించి, ప్రభో! నేను చేయదగిన పని యేది? వెనువెంటనే ఆజ్ఞాపించుడు' అనీ పలికెను. "వత్సా! ఈ బ్రహ్మ లోకములకు మొదటి దైవము. కావున, ఈతనిని వేగముగా పదునైన కత్తితో నిశ్చయముగా బాగుగా అర్చించుము' అనీ శివుడు పలికెను. ఆ భైరవుడు ఒక చేతితో జుట్టును పట్టి, గర్వించిన బ్రహ్మ యొక్క అసత్యమును పలికిన ఐదవ శిరస్సును ఖండించి, ప్రకాశించే కత్తిని చేతులతో త్రిప్పుతూ, మిగిలిన శిరస్సులను కూడ ఖండించుటకు సిద్ధపడుచుండెను,

పితా తవోత్సృష్ట విభూషణాంబర స్రగుత్తరీయామలకేశ సంహతిః ।
ప్రవాత రంభేవ లతేవ చంచలః పపాత పై భైరవపాద పంకజే ॥
తావద్విధీం తాత దిదృక్షురచ్యుతః కృపాలురస్మత్పతి పాదపల్లవమ్ ।
నిషిద్య బాష్పై రవదత్ కృతాంజలిః యథా శిశుస్స్వం పితరం కలాక్షరమ్ ॥

నీ తండ్రి అలంకారములను, ఉత్తరీయమును, మాలను, స్వచ్ఛమగు కేశముల ముడిని ి జారవిడచి, తుఫానులో అరటిచెట్టు వలె, తీగ వలె వణకుచూ, భైరవుని పద్మముల వంటి పాదములపై పడెను. ఇంతలో, బ్రహ్మను రక్షించు ఉద్దేశ్యముతో, దయగల విష్ణువు, మన ప్రభువు అగు శివుని చిగురుటాకు వంటి పాదమును కన్నీటితో అభిషేకించి, దోసిలి యొగ్గి, పిల్లవాడు తన తండ్రిని వేడుకొన్న తీరున, మధురమగు స్వరముతో ఇట్లు పలికెను.

అచ్యుత ఉవాచ ।

త్వయా ప్రయత్నేన పురా పా దత్తం యదస్య పంచానన మీశ చిహ్నమ్ ।

తస్మాత్ క్షమస్వాద్య మనుగ్రహార్హం కురు ప్రసాదం విధయే హ్యముష్మై ॥

ఇత్యర్థితోకచ్యుతే నేశః తుష్టసురగణాంగణీ ।

నివర్తయామాస తదా భైరవం బ్రహ్మదండతః ॥

అహో దేవః కితవం విధిం విగతకంధరమ్ ।

బ్రహ్మంస్త్య మర్హణాకాంక్షీ శఠమీశత్వ మాస్థితః ॥

నాతస్తే సత్కృతిర్లోకే భూయాత్ స్థానోత్సవాదికమ్ ।

విష్ణువు ఇట్లు పలికెను –

పూర్వము నీవు ఈ బ్రహ్మకు ఈశ్వర చిహ్నముగా ఐదు ముఖములను ప్రయత్నపూర్వకముగా నిచ్చియుంటివి. అందువలన, ఈ మొదటి దైవమగు బ్రహ్మను క్షమింపుము. ఈతడు నీ అనుగ్రహమునకు యోగ్యుడు. నీవు ఈ బ్రహ్మ యందు ప్రసన్నతను చూపుము, విష్ణువుచే దేవతల సమక్షములో ఈ విధముగా ప్రార్థింపబడిన శివుడు బ్రహ్మను దండించవద్దని భైరవుని అపుడు వెనుకకు పిలిచెను. అపుడు శివుడు, మోసము చేసి తలను పోగొట్టుకున్న బ్రహ్మతో నిట్లనెను: ఓ బ్రహ్మన్! నీవు ఈశ్వరత్వమునకు అర్హతను సంపాదించగోరి, మోసమునకు తలపడితివి గాన లోకములో నీకు స్థానము, ఉత్సవము, పూజ మొదలగునవి లేకుండుగాక!

బ్రహ్మోవాచ

స్వామిన్ ప్రసీదాద్య మహావిభూతే ।

మన్యే వరం వరద మే శిరసః ప్రమోక్షమ్ ॥

నమస్తుభ్యం భగవతే బంధవే విశ్వయోనయే ।

సహిష్ణవే సర్వదోషాణాం శంభవే శైలధన్వనే ॥

బ్రహ్మ ఇట్లు పలికెను –

స్వామీ! నీవు మహా మహిమాన్వితుడవు. ప్రసన్నుడవు కమ్ము, వరముల నిచ్చువాడా! శిరస్సు తెగుటను నేను వరముగనే భావించుచున్నాను. భగవంతుడు, బంధువు, జగత్కారణుడు, దోషముల నన్నిటిని సహించువాడు, మేరు పర్వతము ధనస్సుగా గలవాడు, మంగళస్వరూపుడు నగు నీ కొరకు నమస్కారము.

ఈశ్వర ఉవాచ ।

అరాజ భయమేతద్వై జగత్సర్వం నశిష్యతి ।
తతస్త్వం జహి దండార్హ్వం వహ లో కధురం శిశో ॥
వరం దదామి తే తత్ర గృహాణ దుర్లభం పరమ్ ।
వైతానికేషు గృహ్యేషు యజ్ఞేషు చ భవాన్గురుః ॥
నిష్ఫలస్త్వదృతే యజ్ఞః సాంగశ్చ సహ దక్షిణః ।
అథాహ దేవః కేతవం కేతకం కూటసాక్షిణమ్ ॥

ఈశ్వరుడిట్లు పలికెను –

నీవు నశించినచో, పాలకుని భయములేని ఈ జగత్తు పూర్తిగా నశించగలదు. అందువలన, దండార్హుడవగు'నిన్ను విడిచిపెట్టినాను. ఓ బాలుడా! నీవు లోకము యొక్క భారమును వహించుము . నీకు దుర్లభమగు గొప్ప వరమును ఇచ్చెదను. అగ్నిష్టోమము, దర్శ మొదలగు యజ్ఞములలో నీది గురుస్థానము. అంగము లన్నియూ ఉన్నా, దక్షిణల నిచ్చినా, నీవు లేని యజ్ఞము వ్యర్థమగును. అపుడు శివుడు, మోసబుద్ధితో కూట సాక్ష్యమును పలికిన మొగలి పువ్వుతో నిట్లనెను .

రే రే కేతక దుష్టస్త్వం శఠ దూరమితో వ్రజ ।
మమాపి ప్రేమ తే పుష్పే మాభూత్పూజాస్వితః పరమ్ ॥
ఇత్యుక్తే తత్ర దేవేన కేతకం దేవజాతయః ।
సర్వా నివారయామాసుః తత్పార్శ్వా దన్యతస్తదా ॥

ఓసీ దుష్టకేతకమా! నీవు మోసమును చేసితివి. ఆవలకు పొమ్ము, ఇకపైన నాకు పూజాదులలో నీ యందు ప్రేమ ఉండకుండు గాక! శివుడిట్లు పలుకగా, దేవతలా పుష్పమును శివుని పార్శ్వము నుండి దూరముగా తొలగించిరి.

కేతక ఉవాచ!

నమస్తే నాథ మే జన్మ నిష్ఫలం భవదాజ్ఞయా ।

సఫలం క్రియతాం తాత క్షమ్యతాం మమ కిల్బిషమ్ ॥

జోనా జ్ఞానకృతం పాపం నాశయత్యేవ తే స్మృతిః ।

తాదృశే త్వయి దృష్టి మే మిథ్యా దోషః కుతో భవేత్ ।

తథా స్తుతస్తు భగవాన్ కేతకేన సభాతలే ।

న మే త్వద్ధారణం యోగ్యం సత్యవాగహ మీశ్వరః ॥

మదీయాస్త్వాం ధరిష్యంతి జన్మ తే సఫలం తతః ।

త్వం వై వితాన వ్యాజేన మమోపరి భవిష్యసి ॥

ఇత్యనుగృహ్య భగవాన్ కేతకం విధి మాధవా ।

విరరాజ సభామధ్యే సర్వదేవైరభిష్టుతః ॥

ఇతి శ్రీ శివ మహా పురాణే విద్యేశ్వర సంహితాయా మష్టమోర్ ధ్యాయః॥

మొగలిపువ్వు ఇట్లు పలికెను –

ఓ నాథా! నీకు నమస్కారము. నీ ఆజ్ఞచే నా జన్మ వ్యర్థమగును. తండ్రీ! నా తప్పును క్షమించి, నా జన్మను సఫలము చేయుము. తెలిసి గాని, తెలియక గాని చేసిన పాపము నిన్ను స్మరించుట చేతనే నశించును. అట్టి నిన్ను నేను దర్శించితిని. నాలో అసత్య దోషము ఇంకనూ ఎట్లుండును?. సభా మధ్యములో ఇట్లు కేతకము చేత స్తుతింపబడిన భగవానుడు ఇట్లనెను:

ఈశ్వరుడనగు నేను పలికినది సత్యమై తీరును. కాన, నేను నిన్ను ధరించుట తగదు . కానీ, నా భక్తులు నిన్ను ధరించెదరు. దాని వలన, నీ జన్మ సఫలమగును. నీవు ఛత్రరూపమున నాపై ఉండగలవు . భగవానుడు ఈ విధముగా కేతకమును, బ్రహ్మను, మాధవుని అనుగ్రహించి, సభామధ్యములో దేవతలందరిచే స్తుతింపబడుచున్నవాడై విరాజిల్లెను.

శ్రీ శివ మహా పురాణములోని విద్యేశ్వర సంహిత యందు ఎనిమిదవ అధ్యాయము ముగిసినది.

9 – శివరాత్రి – అరుణాచలము

నందికేశ్వర ఉవాచ।

తత్రాంతరే తౌ చ నాథం ప్రణమ్య విధిమాధవౌ ।

బద్ధాంజలిపుటౌ తూష్ణీం తస్థతుర్దక్షవామగౌ ॥

తత్ర సంస్థాప్య తౌ దేవం సకుటుంబం వరాసనే ।

పూజయామాసతుః పూజ్యం పుణ్యైః పురుషవస్తుభిః ॥

పౌరుషం ప్రాకృతం వస్తు జ్ఞేయం దీర్ఘాల్పకాలికమ్ ।

హారనూపుర కేయూర కిరీట మణికుండలైః ॥

యజ్ఞ సూత్రోత్తరీయ స్రక్ క్షౌమ మాల్యాంగులీయకైః ।

పుష్పతాంబూల కర్పూర చందనాగురు లేపనైః ॥

ధూప దీప సితచ్ఛత్ర వ్యజన ధ్వజచామరైః ।

అన్యైర్ది వ్యోపహారైశ్చ వాఙ్మనో తీతవైభవైః ॥

పతియోగ్యైః పశ్వలభ్యైస్తౌ సమర్చయతాం పతిమ్ ।

యద్య చ్ఛ్రేష్ఠతమం వస్తు పతియోగ్యం హి తత్ ద్విజాః ॥

నందికేశ్వరుడిట్లు పలికెను –

ఆ సమయములో బ్రహ్మ విష్ణువులు ప్రభువగు శివునకు దోసిలి యొగ్గి నమస్కరించి, నిశ్శబ్దముగా కుడి ఎడమల యందు నిలబడిరి. మరియు, శ్రేష్ఠమగు. ఆసనముపై పూజనీయుడగు శివుని దేవితో సహా కూర్చుండబెట్టి, పవిత్రమగు పురుషవస్తువులతో పూజించిరి. దీర్ఘకాలము స్థిరముగ నుండునవి పురుష వస్తువులనియు, కొద్దికాలము మాత్రమే మనగలునవి ప్రాకృతములనియు తెలియవలెను. హారములు, నూపురములు, కేయూరములు, కిరీటము, మణికుండలములు, యజ్ఞోపవీతము, ఉత్తరీయము, పట్టు వస్త్రములు, పుష్పమాలలు, ఉంగరములు, పుష్పములు, తాంబూలము, కర్పూరము, గంధము, అగరుపూత, ధూపము, దీపము, తెల్లని గొడుగు, వింజామరలు, ధ్వజము మొదలగు దివ్యములగు వస్తువులతో, వారిద్దరు పశుపతిని పూజించిరి. ఆ వస్తువుల వైభవము వాక్కునకు, మనస్సునకు కూడ అందదు. పశుపతికి అర్హములైన ఆ వస్తువులు జీవులకు పొంద శక్యము కానివి. ఓ ద్విజులారా! సర్వ శ్రేష్ఠమగు వస్తువు లన్నియూ పశుపతికి సమర్పింపదగినవి గదా!.

తద్వస్త్వఖిల మీశోకపి పారంపర్య చికీర్షయా ।

సభ్యానాం ప్రదదౌ హృష్టః పృథక్ తత్ర యథాక్రమమ్ ॥

కోలాహలో మహానాసీత్తత్ర తద్వస్తు గృష్ణతామ్ ।

తత్రేవం బ్రహ్మ విష్ణుభ్యాం చార్చితశ్శంకరః పురా ॥

ప్రసన్నః ప్రాహ తౌ నమౌ సస్మితం భక్తి వర్ధనః ।

ఈశ్వరుడు సంతసించి పరంపరను నిర్మించు కోరికతో ఆ వస్తువులనన్నిటినీ సభ్యులకు క్రమముగా ఇచ్చివేసెను. వాటిని దేవతలు స్వీకరించుచుండగా పెద్ద కోలాహలము చెలరేగెను. ఈ విధముగా ఆనాడు ఆ సభలో బ్రహ్మ విష్ణువులచే పూజింపబడిన శివుడు, ప్రసన్నుడై, భక్తిని పెంపొందించుచూ, వినీతులగు వారిద్దరినీ ఉద్దేశించి, చిరునవ్వుతో నిట్లనెను.

ఈశ్వర ఉవాచ

తుష్టాహ మద్య వాం వత్సా పూజయాకస్మిన్మహాదినే ॥

దినమేతత్తతః పుణ్యం భవిష్యతి మహత్తరమ్ ।

శివరాత్రిరితి ఖ్యాతా తిథిరోషా మమ ప్రియా ॥

ఏతత్కాలే తు యః కుర్యాత్పూజాం మల్లింగ బేరయోః ।

కుర్యాత్తు జగతః కృత్యం స్థితి సర్గాదికం పుమాన్ ॥

శివరాత్రివహోరాత్రం నిరాహారో జితేంద్రియః ।

అర్చయేద్వా యథాన్యాయం యథాబల మవంచకః ॥

ఈశ్వరుడిట్లు పలికెను –

కుమారులారా! మీరీనాడు చేసిన పూజకు సంతసించితిని. ఈ దినము చాల గొప్పది. పవిత్రమైనది. ఈ దినము శివరాత్రి యని పేరు గాంచగలదు. ఈ తిథి నాకు ప్రియమైనది. ఈ తిథినాడు నా మూర్తిని, లింగమును పూజించు వ్యక్తి జగత్తు యొక్క సృష్టిస్థితి లయములను చేయగలునంతటి సమర్థుడగును. శివరాత్రినాడు మానవుడు ఉపవసించి, జితేంద్రియుడై, యథాశాస్త్రముగా, యథాశక్తిగా, శక్తివంచన లేకుండగా నన్ను ఆరాధించవలెను.

యత్ఫలం మమ పూజాయాం వర్షమేకం నిరంతరమ్ ।

తత్ఫలం లభతే సద్య శివరాత్రౌ మదర్చనాత్ ॥

మధర్మవృద్ధి కాలేయం చంద్రకాల ఇవాంబుధేః ।

ప్రతిష్ఠిద్యుత్సవో యత్ర మామకో మంగలాయనః ॥

యత్పునః స్తంభరూపేణ స్వావిరాసమహం పురా ।

స కాలో మార్గశీర్షే తు స్యాదార్ద్రా ఋక్ష మర్భకౌ ॥

ఆరాయాం మార్గశీర్షే తు యః పశ్యేన్మాముమా సఖమ్ ।

మదేరమపి వా లింగం స గుహాదపి మే ప్రియః ॥

అలం దర్శనమాత్రేణ ఫలం తస్మిన్ దినే శుభే ।

అభ్యర్చనం చేదధికం ఫలం వాచామగోచరమ్ ॥

శివరాత్రినాడు నన్ను అర్చించుట వలన, ఒక సంవత్సరకాలము నిరంతరముగా నన్ను అర్చించిన ఫలము లభించును. చంద్రోదయ వేళ సముద్రము ఉప్పొంగినట్లు, శివరాత్రి నాడు నా ధర్మము వర్ధిల్లును. ఆ సమయములో నా ప్రతిష్ఠ మొదలగు ఉత్సవముల వలన సమస్త మంగళములు కలుగును. మరియు, ఓ కుమారులారా! నేను పూర్వము ఆర్ద్ర నక్షత్రయుక్త మార్గశీర్ష పూర్ణిమ నాడు స్తంభాకారముగా ఆవిర్భవించితిని . మార్గశీర్ష మాసములో ఆర్ద్రా నక్షత్రము నాడు పార్వతీ సమేతుడనగు నా మూర్తిని, మరియు లింగమును దర్శించువాడు నాకు కుమారస్వామీ కంటే అధికప్రీతి పాత్రుడగును. ఆ శుభదినమున దర్శన మాత్రము చేతనే మహాఫలము లభించును. ఆనాడు అర్చన కూడ చేసినచో లభించు అధికఫలమును వర్ణించుటకు మాటలు చాలవు.

రణరంగతలేముష్మిన్ యదహం లింగవర్ష్మణా ।

జృంభితో లింగవత్తస్మాల్లింగ స్థానమిదం భవేత్ ॥

అనాద్యంతమిదం స్తంభమణు మాత్రం భవిష్యతి ।

దర్శనార్థం హి జగతాం పూజనార్థం హి పుత్రకే ॥

భోగావహమిదం లింగం భుక్తి ముక్త్యేకసాధనమ్ ।

దర్శన స్పర్శన ధ్యానాజ్జంతూనాం జన్మమోచనమ్ ॥

అనలాచల సంకాశం యదిదం లింగముత్థితమ్ ।

అరుణాచలమిత్యేవ తదిదం ఖ్యాతి మేష్యతి ॥

అత్ర తీర్థం చ బహుధా భవిష్యతి మహత్తరమ్ ।

ముక్తి రష్యత్ర జంతూనాం వాసేన మరణేన చ ॥

నేనీ యుద్ధ స్థలము నందు లింగాకారముగా ఆవిర్భవించినాను గనుక, ఈ స్థానము లిం ంగస్థానము అని ప్రసిద్ధి గాంచును. ఓ పుత్రులారా! ఆద్యంతములు లేని ఈ స్తంభము లోకుల దర్శనమునకు, పూజకు అనుకూలముగ నుండుటకై చిన్నది కాగలదు . ఈ లింగము మానవులకు భోగముల నిచ్చును. భుక్తికి, ముక్తికి ఇదియే ఏకైక సాధనము. దీనిని దర్శించి, స్పృశించి, ధ్యానించు వారలకు పునర్జన్మ ఉండదు. ఈ లింగము అగ్ని పర్వతము వలె ఉద్భవించుట వలన, దీనికి అరుణాచలము అను పేరు ఖ్యాతిగాంచును . ఇచట గొప్ప తీర్థము నిర్మాణమగును. ఇచట నివసించి, మరణించు మానవులకు ముక్తి లభించును.

రథోత్సవాది కల్యాణం జనవాసం తు సర్వతః ।

అత్ర దత్తం హుతం జప్తం సర్వం కోటిగుణం భవేత్ ॥

మత్ క్షేత్రాదపి సర్వస్మాత్ క్షేత్రమేతన్మహత్తరమ్ ।

అత్ర సంస్కృతి మాత్రేణ ముక్తిర్భవతి దేహినామ్ ॥

తస్మాత్మహత్తర మిదం క్షేత్ర మత్యంతశోభనమ్ ।

సర్వ కల్యాణ సంపూర్ణం సర్వ ముక్తి కరం శుభమ్ ॥

అర్చయిత్వాత్ర మామేవ లింగే లింగిన మీశ్వరమ్ ।

సాలో క్యం చైవ సామీప్యం సారూప్యం సార్ష్టి రేవ చ ॥

సాయుజ్యమితి పంచైతే క్రియాదీనాం ఫలం మతమ్ ।

సర్వేపీ యూయం సకలం ప్రాప్యథాశు మనోరథమ్ ॥

ఇచట రథోత్సవము మొదలగు మంగళకార్యములు జరుగును.ఇచట అంతటా జనులు నివసింతురు. మరియు, ఇచట చేసిన దాన, హోమ, జపములకు కోటి రెట్లు ఫలము లభించును. నా క్షేత్రములలో కెల్లా ఇది గొప్పది కాగలదు. ఇచట నన్ను స్మరించినంత మాత్రాన మానవుడు ముక్తిని పొందును. కావున, ఈ అతి సుందరమగు క్షేత్రము మిక్కిలి శ్రేష్టమైనది; సర్వ మంగళములతో నిండినది; సర్వులకు శుభములను, ముక్తిని ఒసగునది. ఇచట లింగాకారముగా ఆవిర్భవించిన నన్ను అర్చించినచో, సాలోక్యము (కైలాసప్రాప్తి), సామీప్యము (ఈశ్వరుని సమీప ము నందుండుట), సారూప్యము (ఈశ్వరుని పోలిన రూపమును కలిగియుండుట), సార్ష్టి (ఈశ్వరునితో సమమగు శక్తిని కలిగియుండుట) , మరియు సాయుజ్యము, (ఈశ్వరునిలో ఐక్యమగుట) అనే ఐదు విధముల కర్మఫలము లభించును. మీరందరు మీకు నచ్చిన మనోరథములను వెనువెంటనే పొందెదరు గాక!.

నందికేశ్వర ఉవాచ।

ఇత్యనుగృహ్య భగవాన్ వినీతా విధి మాధవో ।

యత్పూర్వ ప్రహతం యుద్ధ తయోస్సైన్యం పరస్పరమ్ ॥

తదుత్థాపయదత్యర్థం స్వశక్త్యామృతధారయా ।

తయోరౌఢ్యం చ వైరం చ వ్యపనేతుమువాచ తో ॥

సకలం నిష్కలం చేతి స్వరూప ద్వయమస్తీ మే ।

నాన్యస్య కస్య చిత్త స్మాదన్య సర్వోప్యనీశ్వరః ॥

పురస్తాత్ స్తంభరూపేణ పశ్చాద్రూపేణ చార్భకౌ ।

బ్రహ్మత్వం నిష్కలం ప్రోక్తమీశత్వం సకలం తథా ॥

ద్వయం మమైవ సంసిద్ధం న మదన్యస్య కస్యచిత్ ।

తస్మాదీశత్వమన్యేషాం యువయోరపి న క్వచిత్ ॥

నందికేశ్వరుడిట్లు పలికెను -

భగవాన్ శంకరుడు బ్రహ్మ విష్ణువుల నీ విధముగా అనుగ్రహించి, అంతకు ం ముందు జరిగిన యుద్ధములో ప్రాణములను కోల్పోయిన వారిద్దరి సైనికులను , అమృతధారా రూపమగు తన శక్తితో లేచి నిలబడునట్లు చేసెను. శంకరుడు వారిద్దరి మూర్ఖత్వమును, శత్రుత్వమును తొలగింపబూని, వారితో నిట్లనెను. నాకు రెండు రూపములు గలవు. ఒకటి సాకారము కాగా, మరియొకటి నిరాకారము. ఇట్టి రెండు రూపములు మరెవ్వరికీ లేవు. కాన, వేరెవ్వరూ ఈశ్వరులు కారు. ఓ కుమారులారా! నేను ముందుగా స్తంభరూపముగను, తరువాత సాక్షాద్రూపముగను ఆవిర్భవించితిని. బ్రహ్మభావము నిరాకారము. ఈశ్వర తత్త్వము సాకారము . ఈ రెండు నాకు మాత్రమే సిద్ధించి యున్నవి. నా కంటే వేరుగా మరియొకనికి ఈ రెండు స్వరూపములు లేవు. కనుక, ఇతరులకు గాని, మీ ఇద్దరికి గాని ఈశ్వరత్వము లేదు .

తదజ్ఞానేన వాం వృత్తం ఈశమానం మహోద్భుతమ్ ।
తన్నిరా కర్తు మత్రైవముత్తితోకహం రణక్షితా ॥
త్య జతం మానమత్మీయం మయీశే కురు తం మతిమ్ ।
మత్ప్రసాదేన లోకేషు సర్వోప్యర్థః ప్రకాశతే ॥
గురూక్తి ర్వ్యంజకం తత్ర ప్రమాణం వా పునః పునః ।
బ్రహ్మ తత్త్వమిదం గూడం భవతీత్యా భజామ్యహమ్ ॥
అహమేవ పరం బ్రహ్మ మత్స్వరూపం కలాకలమ్ ।
బ్రహ్మత్వా దీశ్వరశ్చాహం కృత్యం మేనుగ్రహాదికమ్ ॥
బృహత్త్వద్బృంహణత్వాచ్చ బ్రహ్మాహం బ్రహ్మకేశవో ।
సమత్వా ద్వ్యాపకత్వాచ్చ తథైవాత్మాహ మర్భకో ॥

కాన మీ ప్రవర్తన అజ్ఞాన జనితము. 'నేను ఈశుడను' అను గర్వము మీకు కలుగు ుటయే గొప్ప ఆశ్చర్యము. ఈ గర్వమును తొలగించుట కొరకై నేనిచట రణరంగము నందు ఆవిర్భవించితిని. మీరీ. గర్వమును వీడి, ఈశుడనగు నన్ను ధ్యానించుడు. ఈ లోకములో సర్వ పదార్థములు నా అనుగ్రహము చేతనే ప్రకాశించుచున్నవి. గురువచనము ఈ సత్యమునే బోధించుచున్నది. ఇదియే ప్రామాణిక వచనము. ఈ బ్రహ్మతత్త్వము రహస్యము. నేను దీనిని మీ యందలి ప్రీతి వలన చెప్పుచున్నాను. పరబ్రహ్మ నేనే. నా స్వరూపము సాకారము, నిరాకారము కూడా. పరబ్రహ్మను నేనే; ఈశ్వరుడను నేనే. అనుగ్రహము, సృష్టి ఇత్యాది జగత్కార్యమును చేయునది నేనే . బ్రహ్మ విష్ణువులారా! సర్వము కంటే పెద్దవాడను అగుటచేతను, సర్వమును వ్యాపించుట చేతను, నాకు

బ్రహ్మ అని పేరు. కుమారులారా! సర్వులలో ఏకరూపముగ వ్యాపించియుండుటచే నాకు ఆత్మ యని పేరు .

అనాత్మానః పరే సర్వే జీవా ఏవ న సంశయః ।
అనుగ్రహాంతం సర్గాద్యం జగత్ కృత్యం చ పంచకమ్ ॥
ఈ శత్వాదేవ మే నిత్యం న మ దన్యస్య కస్య చిత్ ।
ఆదౌ బ్రహ్మత్వ బుద్ధ్యర్థం నిష్కలం లింగముత్థితమ్ ॥
తస్మాదజ్ఞాతమీశత్వం వ్యక్తం ద్యోతయితుం పా వామ్ ।
సకలోకహమతో జాతస్సాక్షాదేశస్తు తత్ క్షణాత్ ॥
సకలత్వమతో ప్లేయ మీశత్వం మయి సత్వరమ్ ।
యదిదం నిష్కలం స్తంభం మమ బ్రహ్మత్వ బోధకమ్ ॥

ఇతరులందరు అనాత్మలు, జీవులు అనుటలో సందియము లేదు. సృష్టి మొదలు అనుగ్రహము వరకు గల పంచ విధ జగత్కార్యము ఈశుడనగు నా యందు నిత్యముగ నుండును. నా కంటే వేరుగా మరియొకనికి ఈ ఐదు కర్మలే లేవు. ముందుగా బ్రహ్మభావనను బుద్ధియందు కలిగించుటకై నేను నిరాకార లింగరూపముగా ఆవిర్భవించితిని . కాని, లింగదర్శనము వలన మీకు నా ఈశ్వరభావము తెలియకుండును గాన, సాక్షాత్తుగా ఈశుడనగు నేను వెనువెంటనే మీ ముందు సాకారముగా ప్రత్యక్షమైతిని . సాకారుడనగు నేను ఈశుడనని తెలియుడు. ఈ నిరాకారస్తంభము నా బ్రహ్మభావమును బోధించును.

లింగలక్షణ యుక్తత్వాన్మమ లింగం భవేదిదమ్ ।

తదిదం నిత్యమభ్యర్చ్యం యువాభ్యామత్ర పుత్రకే ॥

మదాత్మక మిదం నిత్యం మమ సాన్నిధ్య కారణమ్ ।

మహత్పూజ్య మిదం నిత్యమభేదాల్లింగలింగినోః ॥

యత్ర ప్రతిష్ఠితం యేన మదీయం లింగమీదృశమ్ ।

తత్ర ప్రతిష్ఠితస్సోహ మప్రతిష్ఠోపి వత్సకౌ ॥

మత్సామ్యమేక లింగస్య స్థాపనే ఫలమీరితమ్ ।

ద్వితీయ స్థాపితే లింగే మదైక్యం ఫలమేవ హి ॥

లింగం ప్రాధాన్యతః స్థాప్యం తథా బేరం తు గౌణకమ్ ।

లింగా భావే న తత్ క్షేత్రం సబేరమపి సర్వతః ॥

ఇతి శ్రీ శివ మహా పురాణే విద్యేశ్వర సంహితాయాం నవమోఽ ధ్యాయః ॥

ఈ స్తంభము లింగాకారముగా నున్నది గనుక, లింగమే యగును.

పుత్రులారా! మీరిద్దరు దీనిని నిత్యము అర్చించుడు. లింగము నా స్వరూపమే. లింగ సన్నిధి నా సన్నిధియే. ఈ మహాలింగమును నిత్యము పూజించవలెను. నాకు, లింగమునకు భేదము లేదు. వత్సలారా! నేను నిరాశ్రయుడనే. అయిననూ, ఇట్టి లింగము ప్రతిష్ఠింపబడిన చోట నేను కూడ స్థిరముగ నుందును. ఒక లింగమును స్థాపించిన వానికీ సారూప్యము అను మోక్షము ఫలము. అదే వ్యక్తి రెండవ లింగమును కూడ స్థాపించినచో, సాయుజ్యమను మోక్షమును పొందును. సర్వత్రా లింగమును ప్రధానముగను, మూర్తిని అప్రధానముగను స్థాపించవలెను. మూర్తి ఉన్ననూ, లింగము లేనిచో, అది క్షేత్రము కానేరదు .

శ్రీ శివ మహా పురాణములోని విద్యేశ్వర సంహిత యందు తొమ్మిదవ అధ్యాయము ముగిసినది.

10 – పంచకృత్యములు – ప్రణవము – పంచాక్షరి

బ్రహ్మ విష్ణూ ఊచతుః

సర్గాది పంచకృత్యస్య లక్షణం బ్రూహి నౌ ప్రభో ।

శివ ఉవాచ ।

మత్ కృత్య బోధనం గుహ్యం కృపయా ప్రబ్రవీమి వామ్ ॥

సృష్టిః స్థితిశ్చ సంహారస్తిరో భావోఽప్యనుగ్రహః ।

పంచైవ మే జగత్ కృత్యం నిత్యం సిద్ధమజాచ్యుతే ॥

సర్గస్సంసార సంరంభస్తత్రతిష్ఠా స్థితిర్మతా ।

సంహారో మర్దనం తస్య తిరో భావస్త దుత్రయః ॥

తన్మోక్షోఽనుగ్రహస్తన్మే కృత్యమేవం హి పంచకమ్ ।

కృత్యమేతద్వహత్య న్యస్తూష్ణీం గోపురబింబవత్ ॥

బ్రహ్మావిష్ణువులిట్లు పలికిరి –

ప్రభో! మాకు సృష్టి మొదలగు ఐదు జగత్కార్యముల లక్షణమును చెప్పుము. శివుడిట్లు పలికెను –

ఈ నా కర్తవ్యముల జ్ఞానము రహస్యమైనది. అయిననూ, మీకు కృపతో చెప్పెదను . ఓ బ్రహ్మ విష్ణువులారా! సృష్టి, స్థితి, సంహార, తిరో భావ, అనుగ్రహములను ఐదు జగత్కార్యములు నాకు నిత్యసిద్ధములు. సంసారము యొక్క ఆరంభము సర్గము. ఆరంభింపబడిన జగత్తు స్థిరముగా మనుట స్థితి. జగత్తు యొక్క వినాశము సంహారము. జీవుల ప్రాణో త్క్రమణము తిరో భావము. జీవుల మోక్షము అనుగ్రహము. ఈ ఐదు నా కార్యములు. ఇతరులు ఈ కార్యముల ననుష్ఠించుట, గోపురము మీది బొమ్మ గోపురమును మోయుట వంటిది.

సర్గాది యచ్చతుష్కృత్యం సంసార పరిజృంభణమ్ ।

పంచమం ముక్తి హేతుర్వే నిత్యం మయి చ సుస్థిరమ్ ॥

తద్దం పంచ భూతేషు దృశ్యతే మామకైర్జనైః ।

సృష్టిర్భూమౌ స్థితిస్తోయే సంహారః పావకే తథా ॥

తిరో భావోకానిలే తద్వదనుగ్రహ ఇహాంబరే ।

సృజ్యతే ధరయా సర్వమద్భిస్సర్వం ప్రవర్ధతే ॥

అర్ద్యతే తేజసా సర్వం వాయునా చాపనీయతే ।

వ్యోమ్నానుగృహ్యతే జ్ఞేయమేవం హి సూరిభిః ॥

సర్గము మొదలుకొని నాలుగు కృత్యములు సంసారమును విస్తరింపజేయును. మోక్ష హేతువగు ఐదవ కార్యము నా యందు నిత్యము స్థిరముగ నుండును. సా భక్తులీ ఐదు కార్యములను పంచభూతములలో దర్శింతురు. భూమి యందు సృష్టి, నీటి యందు స్థితి, అగ్ని యందు సంహారము, వాయువు నందు తీరో భావము, ఆకాశము నందు అనుగ్రహము గలవు. సర్వమును భూమి సృష్టించును. సర్వమును జలము వర్ధిల్లజేయును , అగ్ని సర్వమును నశింపజేయును. వాయువు ప్రాణములను గొనిపోవును. ఆకాశము అనుగ్రహరూపము అని పండితులు తెలియనగును.

పంచకృత్యమిదం వోఢుం మమాస్తి ముఖపంచకమ్ ।

చతుర్దిక్షు చతుర్వక్త్రం తన్మధ్యే పంచమం ముఖమ్ ॥

యువాభ్యాం తపసా లబ్ధమే తత్ కృత్యద్వయం సుతా ।

సృష్టి స్థిత్యభిధం భాగ్యం మత్తః ప్రీతాదతి ప్రియమ్ ॥

తథా రుద్రమహేశాభ్యామన్యత్ కృత్య ద్వయం పరమ్ ।

అనుగ్రహాఖ్యం కేనాపి లబ్ధుం నైవ హి శక్యతే ॥

తత్సర్వం పౌర్వికం కర్మ యువాభ్యాం కాలవిస్మృతమ్ ।

న తద్రుద్ర మహేశా భ్యాం విస్మృతం కర్మ తాదృశమ్ ॥

రూపే వేశే చ కృత్యే చ వాహనే చాసనే తథా ।

ఆయుధాదౌ చ మత్సామ్య మస్మాభిస్తత్కృతే కృతమ్ ॥

ఈ ఐదు కార్యముల భారమును వహించుటకై నాకు ఐదు ముఖములు గలవు. నాలుగు ు దిక్కులలో నాలుగు ముఖములు, వాటి మధ్యలో ఐదవ ముఖము గలవు, కుమారులారా! మీరు తపస్సు చేసి, సంప్రీతుడనైన నా నుండి సృష్టి స్థితులనే రెండు కార్యములను నిర్వర్తించు భాగ్యమును పొందియున్నారు. అదే విధముగా, రుద్ర మహేశులు తరువాతి రెండు కృత్యములను నిర్వహించుచున్నారు. అనుగ్రహమనే ఐదవ కృత్యము నాకు తక్క మరియొకనికి పొంద శక్యము కాదు . ఈ. పూర్వకాలీన వృత్తమును అంతయూ మీరిద్దరు కాలక్రమములో విస్మరించినారు. కాని, రుద్రమహేశులు ఈ సత్యమును విస్మరించలేదు. వారిద్దరికి రూప, వేష కార్య, వాహన, ఆసన, ఆయుధాదులలో నాతోటి సామ్యమును కల్పించినాము .

మద్ధ్యాన విరహోద్భూతా మౌఢ్యం వామేవమాగతమ్ ।

మద్ జ్ఞానే సతి నైవం స్యాత్ మానం రూపే మహేశవత్ ॥

తస్మాత్మద్ జ్ఞాన సిద్ధ్యర్థం మంత్రమోంకారనామకమ్ ।

ఇతః పరం ప్రజపతం మామకం మానభంజనమ్ ॥

ఉపాదిశం నిజం మంత్రమోంకార మురుమంగలమ్ ।

ఓంకారో మన్ముఖాజ్జజే ప్రథమం మతబోధకః ॥

వాచకోయమహం వాచ్యో మంత్రోస్యం హి మదాత్మకః ।

తదనుస్మరణం నిత్యం మమానుస్మరణం భవేత్ ॥

వత్సలారా! నా ధ్యానమును వీడుట వలన మీకీ అజ్ఞానము కలిగినది. నా జ్ఞానము ఉన్నచో ఇట్టి గర్వము కలుగకపోగా, మహేశుని వంటి రూపము కలుగును . కావున మీరీ పైన నా జ్ఞానము సిద్ధించుట కొరకై, ఓంకారమనే పేరు గల, గర్వమును పోగొట్టే, నా మంత్రమును జపించుడు. నేను పూర్వము సర్వమంగళ ప్రదమగు, ఓంకారమనే నా మంత్రమును ఉపదేశించియుంటిని. ఓంకారము మున్ముందు నా ముఖము నుండి పుట్టెను. అది నన్ను బోధించును. ఈ ఓంకారము వాచకము. నేను వాచ్యుడను. ఈ మంత్రము నా స్వరూపమే. దానిని నిత్యము స్మరించుట నన్ను స్మరించుట యగును.

అకార ఉత్తరాత్పూర్వ ముకారః పశ్చిమాననాత్ ।

మరో దక్షిణముఖాద్బిందుః ప్రాఙ్ముఖతస్తథా ॥

నాదో మధ్యముఖాదేవం పంచధాసౌ విజృంభితః ।

ఏకీభూతః పునస్తద్వదోమిత్యేకాక్షరో భవత్ ॥

నామరూపాత్మకం సర్వం వేదభూత కులద్వయమ్ ।

వ్యాప్తమేతేన మంత్రేణ శివశక్త్యాశ్చ బోధకః ॥

ముందుగా ఉత్తర ముఖము నుండి అకారము, పశ్చిమ ముఖము నుండి ఉకారము, దక్షిణముఖము నుండి మకారము, మరియు తూర్పు ముఖము నుండి బిందువు , మధ్య ముఖము నుండి నాదము పుట్టి ఈ మంత్రము ఐదు విధములుగా విస్తరించి, మరల ఐదు కలిసి ఒక్కటియై, ఓం అనే ఏకాక్షర మంత్రము ఆయెను. నామరూపాత్మక మగు సకల జగత్తు, వేదము నుండి పుట్టిన స్త్రీ పురుష అనే రెండు కులములు ఈ మంత్రముచే వ్యాపించబడియున్నవి. ఈ మంత్రము శివశక్తులను కూడ బోధించును .

అస్మాత్పంచాక్షరం జజ్ఞె బోధకం సకలస్య తత్ ।

ఆకారాది క్రమేణేవ నకారాది యథాక్రమమ్ ॥

అస్మాత్పంచాక్షరా జ్ఞాతా మాతృకాః పంచభేదతః ।

తస్మాచ్ఛిరశ్చతుర్వక్రాత్ త్రిపాద్గాయత్రి దేవ హి ॥

వేదస్సర్వస్తతో జజ్ఞే తతో వై మంత్రకోటయః ।

తత్తన్మంత్రేణ తత్సిద్ధి స్సర్వసిద్ధిరితో భవేత్ ॥

అనేన మంత్ర కందేన భోగో మోక్షశ్చ సిధ్యతి ।

సకలా మంత్ర రాజానః సాక్షాద్భోగ ప్రదాశ్శుభాః ॥

దీని నుండి అకారాది వరుస, మరియు నకారాది వరుసలో పంచాక్షర మంత్రము ు పుట్టెను. ఈ పంచాక్షరి సాకారుడగు భగవానుని బోధించును.ఈ పంచాక్షరి నుండి ఐదైదు వర్ణములు గల ఐదు వర్గములతో కూడిన వర్ణమాల పుట్టెను. మరియు, శిరోమంత్రము అనే నాల్గవ పాదముతో సహా, మూడు పాదములు గల గాయత్రీ మంత్రము పుట్టెను . దాని నుండి సమస్త వేదములు, వాటి నుండి కోట్లాది మంత్రములు పుట్టెను. ఆయా మంత్రముల వలన ఆయా సిద్ధులు మాత్రమే లభించును. కానీ, ఈ ప్రణవము వలన సర్వసిద్ధులు కలుగును. మంత్రసారమగు ఈ ప్రణవము వలన భోగమే గాక, మోక్షము కూడ సిద్ధించును. సాకారుడగు శివుని బోధించు శ్రేష్ఠ మంత్రములు ప్రత్యక్ష భోగములనే గాక, మోక్షమును కూడ నిచ్చును.

నందికేశ్వర ఉవాచ ।

పునస్త యోస్తత్ర తిరః పటం గురుః ప్రకల్ప్య మంత్రం చ సమాదిశత్పరమ్ ।

నిధాయ తచ్ఛీ కరాంబుజం శనై రుదఙ్ముఖం సంస్థితయో స్సహాంబికః ॥

త్రిరుచ్చార్యా గ్రహీన్మంత్రం యంత్రం తంత్రోక్తి పూర్వకమ్ ।

శిష్యా చ తే దక్షిణాయా మాత్మానం చ సమర్పయత్ ॥

ప్రబద్ధ హస్తా కిల తౌ తదంతికే తమేవ దేవం జగతుర్జగద్గురుమ్ ॥

నందికేశ్వరు డిట్లు పలికెను –

అంబికతో కూడియున్న శివగురువు తిరోధాన వస్త్రము వెనుక ఉత్తరముఖముగా కూర్చున్న వారిద్దరి శిరస్సులపై పద్మము వంటి తన హస్తమును మెల్లగా నుంచి, వారికి మరల ఆ మహా మంత్రము నుపదేశించెను. వారిద్దరు మంత్రమును మూడుసార్లు ఉచ్చరించి, యంత్ర తంత్రపూర్వకముగా స్వీకరించి, గురుదక్షిణగా తమను తాము సమర్పించుకొనిరి.వారిద్దరు చేతులు జోడించి, జగద్గురువగు మహాదేవుని ఇట్లు స్తుతించిరి.

బ్రహ్మాచ్యుతా ఊచతుః ।

నమో నిష్కలరూపాయ నమో నిష్కల తేజసే ।
నమస్సకల నాథాయ నమస్తే సకలాత్మనే ॥
నమః ప్రణవవాచ్యాయ నమః ప్రణవలింగినే ।
నమస్సృష్ట్యాది కర్త్రే చ నమః పంచముఖాయ తే ॥
పంచ బ్రహ్మ స్వరూపాయ పంచకృత్యాయ తే నమః ।
ఆత్మనే బ్రహ్మణే తుభ్యమనంత గుణశక్తయే ॥
సకలా కల రూపాయ శంభవే గురవే నమః ।
ఇతి స్తుత్వా గురుం పద్యైర్బ్రహ్మా విష్ణుశ్చ నేమతుః ॥

బ్రహ్మాచ్యుతులిట్లు పలికిరి –

నిరాకారుడవగు నీకు నమస్కారము. తేజోరూపుడవగు నీకు నమస్కారము. సాకారుడవగు ఈశునకు నమస్కారము. ఓంకార వాచ్యుడవగు నీకు నమస్కారము. ఓంకారము నీ చిహ్నము. సృష్ట్యాది పంచకృత్యములను చేయు, ఐదు ముఖములు గల నీకు నమస్కారము. సృష్ట్యాది ఐదు కృత్యములను చేయు పంచబ్రహ్మ స్వరూపుడవగు నీకు నమస్కారము. ఆత్మరూపుడు, పరబ్రహ్మ స్వరూపుడు, అనంత గుణములు, శక్తి గలవాడు నగు నీకు నమస్కారము. సాకార, నిరాకార రూపుడగు శివగురువునకు నమస్కారము. బ్రహ్మ విష్ణువులు ఇట్లు గురువును శ్లోకములతో స్తుతించి నమస్కరించిరి .

ఈశ్వర ఉవాచ ।

వత్సకౌ సర్వతత్త్వం చ కథితం దర్శితం చ వామ్ ।
జపతం ప్రణవం మంత్రం దేవీదిష్టం మదాత్మకమ్ ॥
జ్ఞానం చ సుస్థిరం భాగ్యం సర్వం భవతి శాశ్వతమ్ ।
ఆర్ద్రాయాం చ చతుర్దశ్యాం తజ్జాప్యం త్వక్షయం భవేత్ ॥
సూర్య గత్యా మహార్ద్రాయా మేకం కోటిగుణం భవేత్ ।
మృగశీర్షాంతిమో భాగః పునర్వస్వాదిమస్తథా ॥
ఆర్ద్రా సమస్సదా ఙ్ఞేయః పూజాహో మాది తర్పణే ।
దర్శనం తు ప్రభాతే చ ప్రాతః సంగవ కాలయోః ॥
చతుర్దశీ తథా గ్రాహ్యా నిశీథ వ్యాపినీ భవేత్ ।
ప్రదోష వ్యాపినీ చైవ పరయుక్తా ప్రశస్యతే ॥

ఈశ్వరుడిట్లు పలికెను –

వత్సలారా! నేను మీకు తత్త్వము నంతనూ బోధించి, నా స్వరూపమును చూపించితిని. మీరు దేవీకృప వలన లభించిన, నా స్వరూపమైన ఓంకార మంత్రమును జపించుడు . ఓంకార జపము వలన సుస్థిరమగు జ్ఞానము, శాశ్వతమగు సర్వభాగ్యములు కలుగును. ఆర్ద్ర నక్షత్ర యుక్త చతుర్దశి నాడు జపించినచో, అక్షయఫలము కలుగును. సూర్యుడు మహా ఆర్ద్ర నక్షత్రములో ప్రవేశించినపుడు చేసిన ఒక ప్రణవ జపమునకు కోటి రెట్లు ఫలము లభించును. మృగశీర్ష యొక్క అంతిమ సమయము, పునర్వసు యొక్క ఆదిమకాలము పూజా, హోమ, తర్పణాదులకు ఆర్ధతో సమమైన శ్రేష్ఠత కలవియని తెలియవలెను. ప్రాతః కాలము నందు, మధ్యాహ్నమునకు ముందు నన్ను దర్శించవలెను. రాత్రి యందు గాని, లేక ప్రదోషము నందు గాని వ్యాపించి యున్న చతుర్దశి తరువాతి తిథితో కలిసియున్న కాలము నన్ను దర్శించుటకు శ్రేష్ఠమగు కాలము.

లింగం బేరం చ మే తుల్యం యజతాం లింగముత్తమమ్ ।

తస్మాల్లింగం పరం పూజ్యం బేరాదపి ముముక్షుభిః ॥

లింగమోంకార మంత్రేణ బేరం పంచాక్షరేణ తు ।

స్వయమేవ హి ద్రవ్యైః ప్రతిష్టాప్యం పరైరపి ॥

పూజయే దుపచారైశ్చ మత్పదం సులభం భవేత్ ।

ఇతి శాస్య తదా శిష్యా తత్రైవాంతర్హిత శ్శివః ॥

ఇతి శ్రీ శివ మహా పురాణే విద్యేశ్వర సంహితాయాం దశమో ధ్యాయః॥

నా మూర్తి లింగములు సమానమైనవే. అయిననూ, సాధకులకు లింగార్చన శ్రేష్టమైనది. మోక్షమును కోరువారికి మూర్తి పూజ కంటె లింగార్చన శ్రేష్ఠతరము. సాధకుడు లింగమును ఓంకార మంత్రముతోను, మూర్తిని పంచాక్షరితోను పూజించవలెను. సాధకుడు స్వయముగా లింగమును ప్రతిష్ఠించి, లేదా ఇతరులచే ప్రతిష్టింపజేసి, వివిధ వస్తువులతో, ఉపచారములతో అర్చించినచో, నా ధామమును పొందుట సులభమగును. ఈ విధముగా శిష్యులకు ఉపదేశించి, శివుడచటనే అంతర్ధానమందెను .

శ్రీ శివ మహా పురాణములోని విద్యేశ్వర సంహిత యందు పదవ అధ్యాయము ముగిసినది.

11 – లింగ ప్రతిష్ఠ – ప్రణవము – పంచాక్షరి

ఋషయ ఊచుః ।

కథం లింగం ప్రతిష్ఠాప్యం కథం వా తస్య లక్షణమ్ ।
కథం వా తత్సమభ్యర్చ్యం దేశే కాలే చ కేన హీ ॥

ఋషులిట్లు పలికిరి –

లింగమును ఎట్లు ప్రతిష్ఠించవలెను? లింగము యొక్క లక్షణములేవి? దానిని అర్చించు విధమెట్టిది? ఏ దేశ కాలములలో ఏ పదార్ధముతో లింగమును నిర్మించవలెను?.

సూత ఉవాచ ।

యుష్మదర్థం ప్రవక్ష్యామీ బుద్ధ్యంతా మవధానతః ।
అనుకూలే శుభే కాలే పుణ్యే తీర్థ తటే తథా ॥
యథేష్టం లింగమారోప్యం యత్ర సాన్నిత్యమర్చనమ్ ।
పార్థివేన తథా ప్యేన తైజసేన యథారుచి ॥
కల్పలక్షణ సంయుక్తం లింగం పూజాఫలం లభేత్ ।
సర్వలక్షణ సంయుక్తం సద్యః పూజాఫలప్రదమ్ ॥

సూతుడిట్లు పలికెను –

మీకీ విషయములను చెప్పెదను. సావధానముగా వినుడు. అనుకూలమైన శుభముహూర్తము నందు పుణ్యక్షేత్రములో నదీతీరమున, పార్థివ, జలమయ, తేజోమయ లింగములలో మనస్సునకు నచ్చిన లింగమును ప్రతిష్ఠించి నిత్యము అర్చించవలెను. కల్పోక్త లక్షణములతో కూడిన లింగమును అర్చించినచో, పూజాఫలము లభించును. అన్ని మంచి లక్షణములతో కూడిన లింగమును అర్చించినచో, పూజాఫలము వెనువెంటనే లభించును.

చరే విశిష్యతే సూక్ష్మం స్థావరే స్థూలమేవ హి ।
సలక్షణం సపీఠం చ స్థాపయేచ్ఛివ నిర్మితమ్ ॥
మండలం చతురస్రం వా త్రికోణ మథవా తథా ।
ఖట్వాంగ వన్మధ్యసూక్ష్మం లింగపీఠం మహాఫలమ్ ॥
ప్రథమం మృచ్ఛిలాదిభ్యో లింగం లోహాదిభిః కృతమ్ ।
యేన లింగం తేన పీఠం స్థావరే హి విశిష్యతే ॥
లింగం పీఠం చరే త్వేకం లింగం బాణకృతం వినా ।
లింగ ప్రమాణం కర్తృణాం ద్వాదశాంగుల ముత్తమమ్ ॥
న్యూనం చేత్ఫలమల్పం స్యాదధికం నైవ దూష్యతే ।
కర్తురేకాంగుల న్యూనం చరేపి చ తథైవ హి ॥

చల ప్రతిష్ఠ యందు చిన్న లింగము, అచల ప్రతిష్ఠ యందు పెద్ద లింగము శ్రేష్ఠము. సర్వ సల్లక్షణములతో కూడిన లింగమును పీఠముతో సహా స్థాపించవలెను . లింగపీఠము మండలాకారముగా గాని, చతుర్భుజాకారముగా గాని, త్రికోణాకారముగా గాని, లేదా ఖట్వాంగము (ఒకానొక ఆయుధ విశేషము) వలె మధ్యలో పలుచగా గాని యున్నచో మహాఫలము కలుగును. లింగమును మట్టి, రాయి, లోహము మొదలగు పదార్థములతో చేయవలెను. అచల ప్రతిష్ఠలో లింగము, పీఠము ఒకే పదార్థముతో చేయబడుట శ్రేష్ఠము. చల ప్రతిష్ఠలో కూడ లింగ, పీఠములను ఒకే పదార్థముతో చేయవలెను. బాణలింగమునకీ నియమము వర్తించదు. లింగము దానిని ప్రతిష్టించు యజమాని యొక్క పన్నెండు వ్రేళ్ల పరిమాణమున్నచో ఉత్తమము. అంతకంటే తక్కువయైనచో, ఫలము తగ్గును. కాని, అధికమున్నచో దోషము లేదు. చల ప్రతిష్టలో లింగ పరిమాణము యజమాని యొక్క ఒక వేలు అంత తక్కువ యుండవచ్చును.

ఆదౌ విమానం శిల్పేన కార్యం దేవగణైర్యుతమ్ ।
తత్ర గర్భ గృహే రమ్యే దృఢ దర్పణ సన్నిభే ॥
భూషితే నవరత్నైశ్చ దిగ్ద్వారే చ ప్రధానకైః ।
నీలం రక్తం చ వైడూర్యం శ్యామం మారకతం తథా ॥
ముక్తి ప్రవాల గోమేధ వజ్రాణి నవరత్నమ్ ।
మధ్యే లింగం మహత్ ద్రవ్యం నిక్షిపేత్సహ వేదికే ॥

ముందుగా శిల్ప శాస్త్రానుసారముగా దేవాలయమును నిర్మించవలెను. దానిపై దేవతల మూర్తులు ఉండవలెను. దానిలో సుందరము, దృఢము, అద్దము వలె స్వచ్ఛము అయిన గర్భగుడి ఉండవలెను. దానికి నాలుగు దిక్కులలో అలంకరింపబడిన ద్వారము లుండవలెను. లింగమును ప్రతిష్ఠించు స్థానములో నీల, రక్త, వైడూర్య, శ్యామ, మరకత, ముక్తా (ముత్యము),ప్రవాల (పగడము), గోమేధ, వజ్రములనే తొమ్మిది రత్నములను, ఇతరములగు గొప్ప ద్రవ్యములను వేదమంత్ర పురస్సరముగా నుంచవలయును.

సంపూజ్య లింగం సద్యాద్యైః పంచస్థానే యథాక్రమమ్ ।
అగ్నౌ చ హుత్వా బహుధా హవిషా సకలం చ మామ్ ॥
అభ్యర్చ్య గురుమాచార్య మర్ఘైః కామైశ్చ బాంధవమ్ ।
దద్యాదైశ్వర్యమర్థిభ్యో జడమప్య జడం తథా ॥
స్థావరం జంగమం జీవం సర్వం సంతోష్య యత్నతః ।
సువర్ణ పూరితే శ్వభ్రే నవరత్నైశ్చ పూరితే ॥
సద్యాది బ్రహ్మ చోచ్చార్య ధ్యాత్వా దేవం పరం శుభమ్ ।
దీర్య చ మహామంత్ర మోంకారం నాదఘోషితమ్ ॥
లింగం తత్ర ప్రతిష్ఠాప్య లింగం పీఠేన యోజయేత్ ।
లింగం సపీఠం నిక్షిప్య నిత్య లేపేన బంధయేత్ ॥

సద్యో జాతాది మంత్రములచే లింగమును వరుసగా అయిదు స్థానముల యం ందు పూజించవలెను. హవిస్సుతో అగ్నిహోత్రములో సర్వదేవతలకు, సాకారుడనగు నాకు హోమమును చేయవలెను . పురోహితునీ, ఆచార్యుని దక్షిణలతో అర్చించవలెను. బంధు జనుల కోర్కెలను తీర్చి, యాచకులకు జడ సంపద (ధనధాన్యాదులు) ను, చేతన సంపద (పశువులు) ను దానమీయవలెను. చరాచర ప్రాణుల నన్నిటినీ ప్రయత్నపూర్వకముగా సంతోష పెట్టవలెను. బంగారముతో, నవరత్నములతో లింగగర్తమును పూరించవలెను. సద్యోజాతాది మంత్రములను పఠించి, మంగళకరుడగు మహాదేవుని ధ్యానించి, ఓంకార మహామంత్రమును జపించి, శంఖనాదమును చేయుచూ, దాని యందు లింగమును ప్రతిష్ఠించి, పీఠముతో జతగూర్చవలెను. పీఠసహితముగా లింగమును దాని యందుంచి, ఆపై దృఢమగు లేపముతో లింగపీఠములు సుస్థిరమగునట్లు చేయవలెను.

ఏవం బేరం చ సంస్థాప్య తత్రైవ పరమం శుభమ్ ।
పంచాక్షరేణ బేరం తు ఉత్సవార్థం బహిస్తథా ॥
బేరం గురుభ్యో గృహ్ణీయాత్సాధుభిః పూజితం తు వా ।
ఏవం లింగే చ బేరే చ పూజా శివపదప్రదా ॥
పునశ్చ ద్వివిధం ప్రోక్తం స్థావరం జంగమం తథా ।
స్థావరం లింగమిత్యాహుస్తరు గుల్మాదికం తథా ॥
జంగమం లింగమిత్యాహుః క్రిమికీటాదికం తథా ।
స్థావరస్య చ శుశ్రూషా జంగమస్య చ తర్పణమ్ ॥
తత్తత్సుఖానురాగేణ శివపూజాం విదుర్బుధాః ।

అదే దేవళములో ఉత్సవముల కొరకై పరమ మంగళమయమగు శివమూర్తిని బయట పంచాక్షరితో స్థాపించవలెను . ఈ మూర్తిని ఆచార్యుల నుండి తెచ్చుకొనవలెను. లేదా, సాధుపురుషులచే పూజింపబడిన మూర్తిని ప్రతిష్ఠించవలెను. ఈ విధముగా లింగబేరముల నర్చించినచో, శివపదము లభించును . ఇంతేగాక, లింగము ద్వివిధమని చెప్పబడినది. ఒకటి స్థావరము; రెండవది జంగమము. చెట్లు, లతలు మొదలగు వాటికి స్థావర లింగమని పేరు. క్రిమికీటకాదులకు జంగమలింగమని పేరు. స్థావర లింగమును నీరుపోయుట మొదలగు సేవలతో, జంగమ లింగమును ఆహారాదులతో, అనురాగపూర్వకముగా సంతోషపెట్టవలెను. వాటికి ఇట్లు సుఖమును కల్గించుట శివపూజ యగునని పండితులు చెప్పెదరు.

పీఠమంబామయం సర్వం శివలింగం చ చిన్మయమ్ ॥
యథా దేవీ ముమాయంకే ధృత్వా తిష్ఠతి శంకరః ।
తథా లింగమిదం పీఠం ధృత్వా తిష్ఠతి సంతతమ్ ॥
ఏవం స్థాప్య మహాలింగం పూజయేదుపచారకైః ।
నిత్య పూజా యథాశక్తి ధ్వజాదికరణం తథా ॥
ఇతి సంస్థాపయే లింగం సాక్షాచ్ఛివపదప్రదమ్ ।
అథవా చర లింగం తు షోడశైరుపచారకైః ॥
పూజయేచ్చ యథా న్యాయం క్రమాచ్ఛివ పద ప్రదమ్ ।

సర్వత్ర పీఠము దేవీ స్వరూపము. శివలింగము చేతనాత్మకము. శంకరుడు ఉమాదేవిని అంకముపై ధరించి యుండు తీరున, ఈ లింగము సర్వదా పీఠమును ధరించియుండును.ఈ విధముగా గొప్ప లింగమును స్థాపించి, ఉపచారములతో నిత్యపూజను చేయవలెను. మరియు యథాశక్తిగా ధ్వజారోహణము మొదలగు ఉత్సవములను చేయవలెను. మానవుడు ఇట్లే అచల ప్రతిష్ఠ వలన సాక్షాత్తుగా శివుని ధామమును పొందగలుగును. లేదా, చల ప్రతిష్ఠను చేసి, యథాశాస్త్రముగా షోడశోపచారములతో వరుసగా పూజించినచో, శివపదము లభించును.

ఆవాహనం చాసనం చ అర్ఘ్యం పాద్యం తథైవ చ ॥
తదంగాచమనం చైవ స్నానమభ్యంగ పూర్వకమ్ ।
వస్త్రం గంధం తథా పుష్పం ధూపం దీపం నివేదనమ్ ॥
నీరాజనం చ తాంబూలం నమస్కారో విసర్జనమ్ ।
అథవార్ఘ్యాదికం కృత్వా నైవేద్యాంతం యథావిధి ॥
అథాభిషేకం నైవేద్యం నమస్కారం చ తర్పణమ్ ।
యథాశక్తి సదా కుర్యాత్ క్రమాచ్ఛివ పదప్రదమ్ ॥

ఆవాహనము, ఆసనము, అర్ఘ్యము, పాద్యము, ఆచమనము, అభ్యంగన స్నానము, వస్త్రము, గంధము, పుష్పము, ధూపము, దీపము, నైవేద్యము, నీరాజనము, తాంబూలము, నమస్కారము, ఉద్వాసన అనునవి షోడశోపచారములు. లేదా, అర్ఘ్యముతో మొదలిడి, నైవేద్యము వరకు విధివత్ చేయవలెను. అభిషేక, నైవేద్య, నమస్కార, తర్పణములను ప్రతిదినము యథాశక్తి చేసినచో, కాలక్రమములో శివపదము లభించును.

అథావా మానుషే లింగే ప్యారే దైవే స్వయంభువి ।
స్థాపితేపూర్వకే లింగే సోపచారం యథా తథా ॥
పూజోపకరణే దత్తే యత్ కించిత్ఫలమశ్నుతే ।
ప్రదక్షిణ నమస్కారైః క్రమాచ్ఛివ పదప్రదమ్ ॥
లింగదర్శన మాత్రం వా నియమేన శివప్రదమ్ ।

మరియు, ఇతర మానవులచే, లేక ఋషులచే, లేదా దేవతలచే ప్రతిష్ఠింపబడిన లిం◌ంగమును, లేదా స్వయముగా ప్రకటమైన లింగమును, లేదా సాధకుడు తాను ప్రతిష్టించిన నూతన లింగమును షోడశోపచారములతో యథావిధిగా అర్చించిననూ, లేదా పూజాద్రవ్యములను దానము చేసిననూ పూర్వోక్తఫలము సిద్ధించును. వరుసగా ప్రదక్షిణములను, నమస్కారములను చేసినచో శివపదము లభించును. "ప్రతి నిత్యము లింగమును దర్శించుట మాత్రము చేతనే శివసాయుజ్యము లభించును.

మృతిష్ట గోశకృత్ పుష్పైః కరవీరేణ వా ఫలైః ॥

గుడేన నవనీతేన భస్మ నాన్నైర్యథారుచి ।

లింగం యత్నేన కృత్వాంతే యజేత్తదనుసారతః ।

అంగుష్టాదోవపి తథా పూజామిచ్ఛంతి కేచన ।

లింగ కర్మణి సర్వత్ర నిషేధోస్తి న కర్హిచిత్ ॥

సర్వత్ర ఫలదాతా పా ప్రయాసానుగుణం శివః ।

మట్టి, పిండి, గోమయము, పుష్పములు, గన్నేరు పువ్వులు, ఫలములు, బెల్లము, వె◌న్న, విభూతి, అన్నము అను వాటిలో మనస్సునకు నచ్చిన వస్తువుతో లింగమును చేసి యథావిధిగా ప్రయత్నపూర్వకముగా అర్చించవలెను. అంగుష్ఠము మొదలగు లింగాకార వస్తువుల యందు పూజను చేయవచ్చునని కొందరి అభిప్రాయము. లింగపూజ యందు అంగుష్టాది రూపములు ఉపాద్యములగును. నిషేధమేమియు లేదు. అన్ని సందర్భములలో సాధకుల శ్రమకు తగు ఫలము నిచ్చువాడు శివుడే గదా!

అథవా లింగదానం వా లింగ మౌల్యమథాపి పో ॥

శ్రద్ధయా శివభక్తాయ దత్తం శివ పదప్రదమ్ ।

అథవా ప్రణవం నిత్యం జపేద్దశ సహస్రకమ్ ॥

సంధ్యయోశ్చ సహస్రం వా జ్ఞేయం శివ పద ప్రదమ్ ।

జపకాలే మకారాంతం మనశ్శుద్ధికరం భజేత్ ॥

సమాధే మానసం ప్రోక్తముపాంశు సార్వకాలికమ్ ।

సమాన ప్రణవం చేమం బిందు నాదయుతం విదుః ॥

లింగమును గానీ, లింగము యొక్క వెలను గాని, శ్రద్ధతో శివభక్తున కిచ్చి◌నచో, శివపదము లభించును. లేదా, నిత్యము పదివేలు ఓంకార జపమును చేసినచో, లేదా ఉభయ సంధ్యల యందు వేయి చొప్పున జపించినచో, శివపదము లభించును. ఓంకారమును జపము చేయునప్పుడు దీర్ఘ మకారాంతముగా చేసినచో, మనశ్శుద్ధి కలుగును. ఓంకార జపమును సమాధిలో మానసికముగాను, ఇతర కాలములలో మెల్లగాను (ఇతరులకు వినబడని విధముగా) చేయవలెను. బిందు (అనుస్వారం), నాదములతో కూడిన ఓంకారమును సమాన ప్రణవమని యందురు .

అథ పంచాక్షరం నిత్యం జపేదయుత మాదరాత్ ।
సంధ్యయోశ్చ సహస్రం వా జ్ఞేయం శివపద ప్రదమ్ ॥
ప్రణవేనాది సంయుక్తం బ్రాహ్మణానాం విశిష్యతే ।
దీక్షాయుక్తం గురోర్ గ్రాహ్యం మంత్రం హ్యథ ఫలాప్తయే ॥
కుంభస్నానం మంత్రదీక్షా మాతృకాన్యాస మేవ చ ।
బ్రాహ్మణస్సత్యపూతాత్మా గురుర్ జ్ఞానీ విశిష్యతే ॥
ద్విజానాం చ నమః పూర్వమన్యేషాం చ నమోంతకమ్ ।
స్త్రీణాం చ క్వచిదిచ్ఛంతి నమోంతం చ యథావిధి ॥
విప్రస్త్రీణాం నమః పూర్వమిద మిచ్ఛంతి కేచన ।
పంచకోటి జపం కృత్వా సదాశివ సమో భవేత్ ॥

మరియు పంచాక్షరిని నిత్యము పదివేలు శ్రద్ధతో జపించవలెను. ఉభయ సంధ్యయలలో వేయి చొప్పున జపించినచో, శివపదము లభించును. బ్రాహ్మణులు పంచాక్షరిని ఆది యందు ఓంకారముతో కలిపి జపించిన శ్రేష్ఠము. మంత్రమును దీక్షాపూర్వకముగా గురువు నుండి స్వీకరించినచో, ఫలము సిద్ధించును. కడవతో స్నానము, మంత్రదీక్ష, మంత్రవర్ణములతో అంగాది న్యాసము, సత్యముచే పవిత్రమైన అంతఃకరణము గల బ్రాహ్మణుడు, జ్ఞాని యగు గురువు శ్రేష్ఠములు . పంచాక్షరిని ద్విజులు నమఃపూర్వకముగను"(నమశ్శివాయ), ఇతరులు నమః అంతముగను (శివాయ నమః) జపించవలెను. స్త్రీలు కూడ నమః అంతముగా జపించవలెనని కొందరు ఋషుల అభిప్రాయము. బ్రాహ్మణస్త్రీలు నమః పూర్వకముగ జపించవలెనని మరికొందరి మతము. ఐదుకోట్లు జపించినచో, సదాశివునిలో ఐక్యమగును.

ఏకద్విత్రిచతుః కోట్యా బ్రహ్మాదీనాం పదం వ్రజేత్ ।
జపే దక్షరలక్షం వా అక్షరాణాం పృథక్ పృథక్ ॥
అథవాక్షరలక్షం వా జ్ఞేయం శివపద ప్రదమ్ ।
సహస్రం తు సహస్రాణాం సహస్రేణ దినేన వా ॥
జపేన్మంత్రాదిష్ట సిద్ధిర్నిత్యం బ్రాహ్మణ భోజనాత్ ।
అష్టోత్తర సహస్రం వై గాయత్రీం ప్రాతరేవ వా ॥
బ్రాహ్మణస్తు జపేన్నిత్యం క్రమాచ్ఛివ పదప్రదాన్ ।
వేద మంత్రాంస్తు సూక్తాని జపేన్నియమ మాస్థితః ॥

ఒకటి, రెండు, మూడు, నాల్గు కోట్లు జపించినచో, క్రమముగా బ్రహ్మ, విష్ణు, రుద్ర, మహేశుల పదములు లభించును. ఒక్కొక్క అక్షరమును వేర్వేరుగా అక్షరలక్షలు (5 లక్షలు) జపించవలెను . లేదా, మంత్రమును అక్షరలక్షలు జపించినచో శివపదము లభించును. ప్రతిదినము వేయి చొప్పున వేయి దినములు జపించి, నిత్యము బ్రాహ్మణులకు భోజనము పెట్టినచో, ఇష్టసిద్ధి కలుగును. ప్రతిదినము ఉదయమే బ్రాహ్మణుడు నూట యెనిమిది గాయత్రిని చేసి, శివపదము నొసంగు వేదమంత్రములను, సూక్తములను నియమముగా జపించవలెను .

ఏకం దశార్ణం మంత్రం శత్నం చ తదూర్ధ్వకమ్ ।

అయుతం చ సహస్రం చ శతమేకం వినా భవేత్ ॥

వేదపారాయణం చైవ జ్ఞేయం శివపద ప్రదమ్ ।

అన్యాన్ బహుతరాన్మంత్రాన్ జపేదక్షర లక్షతః ॥

ఏకాక్షరాంస్తథా మంత్రాన్ జపేదక్షర కోటితః ।

తతః పరం జపే చ్చైవ సహస్రం భక్తి పూర్వకమ్ ॥

ఏవం కుర్యాద్యథా శక్తి క్రమాచ్ఛివపదం లభేత్ ।

నిత్యం రుచికరం త్వేకం మంత్రమమరణాంతికమ్ ॥

జపేత్సహస్ర మోమితి సర్వాభీష్టం శివాజ్ఞయా ।

ఒక అక్షరము కలిగినట్టియు, పది అక్షరములు కలిగినట్టియు, వందకు కొద్ది ది తక్కువ అక్షరములు కలిగినట్టియు, వందకు అధికమగు అక్షరములు కలిగినట్టియు, తొమ్మిదివేల తొమ్మిది వందల తొంభై తొమ్మిది అక్షరములు కలిగినట్టియు, తొమ్మిది వందల తొంభై తొమ్మిది అక్షరములు కలిగినట్టియు, తొంభై తొమ్మిది అక్షరములు కలిగిన మంత్రములు గలవు . వేద పారాయణము వలన శివపదము లభించుననీ తెలియవలెను. ఇంకనూ అనేక మంత్రములను అక్షరలక్షలు జపించవలెను. ఒకే అక్షరము గల మంత్రములను ఒక కోటి జపము చేయవలెను. ఆ తరువాత భక్తితో ప్రతిదినము వేయి జపమును చేయవలెను. ఇట్లు యథాశక్తి చేసినచో, కాలక్రమములో శివపదము లభించును. మనస్సునకు అభీష్టమైన ఒక మంత్రమును ఓంకారపూర్వకముగా మరణించు వరకు ప్రతిదినము, వేయి జపము చేసినచో, శివుని యాజ్ఞతో అభీష్టము లన్నియు నెరవేరును.

పుష్పారామాదికం వాపి తథా సంమార్జనాదికమ్ ॥

శివాయ శివకార్యాయ కృత్వా శివపదం లభేత్ ।

శివక్షేత్రే తథా వాసం నిత్యం కుర్యాచ్చ భక్తితః ॥

జడానామజడానాం చ సర్వేషాం భుక్తి ముక్తిదమ్ ।

తస్మాద్వాసం శివక్షేత్రే కుర్యాదామరణం బుధః ॥

శివుని కొరకు పుష్పముల తోటను పెంచుట వలన, శివాలయములో తుడిచి, కడిగి శుభ్రము చేయుట వలన, సాధకునకు శివపదము లభించును. సాధకులు శివక్షేత్రములో భక్తితో నిత్యనివాసము చేయవలెను. శివక్షేత్రము నందు నివసించుట వలన వృక్ష లతాది స్థావరములకు, పశు మనుష్యాది జంగమములకు భుక్తి, ముక్తి కూడ లభించును. కావున, పండితుడు మరణించువరకు శివక్షేత్రములో నివసించవలెను .

లింగార్హస్తశతం పుణ్యం క్షేత్రే మానుషకే విదుః ।

సహస్రారత్ని మాత్రం తు పుణ్యక్షేత్రే తథార్షకే ॥

దైవ లింగే తథా ఙ్లేయం సహస్రారత్ని మానతః ।

ధనుప్రమాణ సాహస్రం పుణ్యం క్షేత్రే స్వయం భువి ॥

మానవ ప్రతిష్ఠిత శివక్షేత్రములో లింగము నుండి వంద బారల దూరము వరకు, ఋషి ప్రతిష్ఠిత క్షేత్రములో వేయి మూరలం దూరము వరకు , దేవతా ప్రతిష్ఠిత క్షేత్రములో కూడ వేయి మూరల వరకు, స్వయం భూ క్షేత్రములో వేయి ధనస్సుల దూరము వరకు పవిత్ర భూమి యని ఋషులు చెప్పెదరు .

పుణ్యక్షేత్ర స్థితా వాపీకూపాద్యాః పుష్కరాణి చ ।

శివగంగేతి విజ్ఞేయం శివస్య వచనం యథా ॥

తత్ర స్నాత్వా తథా దత్వా జప్త్వా పా శివం వ్రజేత్ ।

శివక్షేత్రం సమాశ్రిత్య వసేదా మరణం తథా ॥

దాహం దశాహం మాస్యం వా సపిండీకరణం తు వా ।

ఆబ్దికం వా శివక్షేత్ర క్షేత్ర పిండమథా ఏ వా ॥

సర్వ పాప వినిర్ముక్త స్సద్య శ్శివపదల లభేత్ ।

పుణ్యక్షేత్రములో బావులు, సరస్సులు మొదలగునవి శివగంగ యని తెలియవలెను. శివుడు అట్లు చెప్పినాడు. వాటి యందు స్నానము చేసి, దానము చేసి, జపము చేసిన వ్యక్తి శివుని పొందును. మానవుడు మరణించు వరకు శివక్షేత్రము నాశ్రయించి జీవించవలెను . మరణించిన వ్యక్తి దేహమును శివక్షేత్రములో దహించుట, లేక పదవరోజు కర్మను చేయుట, లేదా మాసికమును పెట్టుట, లేక సపిండీకరణము, లేక ఆబ్దికమును పెట్టుట, లేక పిండదానమును చేయుట వలన , ఆ జీవుడు. వెనువెంటనే పాపములన్నిటి నుండి విముక్తుడై, శివపదమును పొందును.

అథవా సప్త రాత్రం వా వసేద్వా పంచరాత్రకమ్ ॥

త్రిరాత్రమేకరాత్రం వా క్రమాచ్ఛివపదం లభేత్ ।

స్వవర్ణానుగుణం లోకే స్వా చరాత్ర్సాప్నుతే నరః ॥

వర్ణోద్ధారేణ భక్త్యా చ తత్ఫలాతిశయం నరః ।

సర్వం కృతం కామనయా సద్యః ఫలమవాప్నుయాత్ ॥

సర్వం కృతమకామేన సాక్షాచ్ఛివ పద ప్రదమ్ ।

శివక్షేత్రములో ఏడు రాత్రులు గాని, ఐదు రాత్రులు గాని , మూడు రాత్రురులు గాని, ఒక రాత్రి గాని నివసించినచో, కాలక్రమములో శివపదము లభించును. మానవుడు లోకములో స్వవర్ణానురూపముగా స్వధర్మమును భక్తితో పాటించినచో, అతిశయించిన ఫలమును పొందును. కామనతో శివపూజాదికమును చేసినచో, వెనువెంటనే ఫలము లభించును . కాని నిష్కామముగా చేసినచో శివుని పదము లభించును.

ప్రాతర్మధ్యాహ్న సాయాహ్న మహష్షేకతః క్రమాత్ ॥

ప్రాతర్విధికరం జేయం మధ్యాహ్నాం కామికం తథా ।

సాయహ్నాం శాంతికం జ్ఞేయం రాత్రివపి తథైవ హి ॥

కాలో నిశీథో వై ప్రోక్తో మధ్యయామ ద్వయం నిశి ।

శివపూజా విశేషేణ తత్కాలే భీష్ట సిద్ధి దా ॥

ఏవం జ్ఞాత్వా నరః కుర్వన్ యథోక్త ఫల భాగ్భవేత్ ।

కలౌ యుగే విశేషేణ ఫలసిద్ధిస్తు కర్మణా ॥

ఉక్తేన కేన చిద్వాపి అధికార విభేదతః ।

సద్వృత్తిః పాప భీరుశ్చే త్తత్తత్ఫల మవాప్నుయాత్ ॥

ఉదయము, మధ్యాహ్నాము, సాయంకాలము అని దినము మూడు విభాగములుగా నున్ననది . ఉదయము నిత్య కర్మలకు, మధ్యాహ్నాము కామ్య కర్మలకు, సాయంకాలము శాంతి కర్మలకు తగిన కాలము అని తెలియవలెను. రాత్రి యందు కూడ ఇట్టి విభాగము కలదు . రాత్రి యందలి మధ్య భాగములో గల రెండు యామముల కాలమునకు నిశీథమని పేరు. ఆ కాలమందు శివపూజ చేసినచో, విశేషించి అభీష్టములు సిద్ధించును . ఈ విషయము నెరింగి ఆచరించిన వ్యక్తి పైన వివరించిన ఫలమును పొందును. కలియుగములో విశేషించి కర్మ చేత ఫలసిద్ధి కలుగును. మానవుడు ధార్మిక ప్రవృత్తి, పాపభీతి కలిగి, అధికార భేదమును బట్టి పైన చెప్పిన వాటిలో ఏదో ఒక పద్ధతిని అవలంబించినచో, ఆయా ఫలములను పొందును .

ఋషయ ఊచుః ।

అథ క్షేత్రాణి పుణ్యాని సమాసాత్కథయస్వ నః ।

సర్వాః స్త్రియశ్చ పురుషా యాన్యాశ్రిత్య పదం లభేత్ ॥

సూత యోగి వర శ్రేష్ఠ శివక్షేత్రాగమాంస్తథా ।

సూత ఉవాచ ।

శృణుతః శ్రద్ధయా సర్వక్షేత్రాణి చ తదాగమాన్ ॥

ఇతి శ్రీ శివమహా పురాణే విద్యేశ్వర సంహితాయాం ఏకాదశోధ్యాయః॥

ఋషులిట్లు పలికిరి –

ఓ సూతా! నీవు యోగులలో శ్రేష్ఠుడవు. మాకు పుణ్యక్షేత్రములను గురించి సంగ్రహముగా చెప్పుము. స్త్రీ పురుషులందరు వాటిని సేవించి శివపదమును పొందెదరు . శివక్షేత్రములను, శివాగమములను కూడ వివరింపుము.

సూతుడిట్లు పలికెను –

శివ క్షేత్రములను గురించి, వాటి ఆగమముల గురించి శ్రద్ధగా వినుడు .

శ్రీ శివ మహా పురాణములోని విద్యేశ్వర సంహిత యందు పదకొండవ అధ్యాయము ముగిసినది.

12 – తీర్థములు – క్షేత్రములు

సూత ఉవాచ ।

శృణుధ్వ మృషయః ప్రాజ్ఞా శివక్షేత్రం విముక్తిదమ్ ।
తదాగమాం స్తతో వక్ష్యే లోకరక్షార్థ మేవ ॥
పంచాశత్కోటి విస్తీర్ణా సశైల వన కాననా ।
శివాజ్ఞయా సా పృథివీ లో కం ధృత్వా చ తిష్ఠతి ॥
తత్ర తత్ర శివక్షేత్రం తత్ర తత్ర నివాసినమ్ ।
మోక్షార్థం కృపయా దేవః క్షేత్రం కల్పితవాన్ ప్రభుః ॥
పరిగ్రహాదృషీణాం చ దేవానాం చ పరిగ్రహాత్ ।
స్వయం భూతాన్యథాన్యాని లోకరక్షార్థమేవ హి ॥

సూతుడిట్లు పలికెను –

ఓ ప్రాజ్ఞులగు ఋషులారా! నేను మోక్షము నిచ్చే శివక్షేత్రములను, తదుపరి శివాగమమును మానవ కల్యాణము కొరకు వివరించెదను వినుడు, ఏభై కోట్ల (యోజనముల) విస్తారము కలిగి, పర్వతములతో అడవులతో విలసిల్లే పృథివి శివుని యాజ్ఞచే ప్రాణులను ధరించియున్నది. జగన్నాథుడగు మహాదేవుడు వివిధ ప్రాంతములలో నివసించు జనుల మోక్షము కొరకై ఆయా స్థలములలో పుణ్యక్షేత్రములను నిర్మించెను. ఋషులు నివసించుట వలన కొన్ని స్థలములు, దేవతలు అనుగ్రహించుట వలన మరికొన్ని స్థలములు, స్వయం భూలింగముల ఆవిర్భావము వలన ఇంకొన్ని స్థలములు క్షేత్రములై, మానవులకు కల్యాణమును చేయుచున్నవి.

తీర్థ క్షేత్రే సదా కార్యం స్నానదాన జపాదికమ్ ।
అన్యథా రోగ దారిద్ర్యమూ కత్వా ద్యాప్నుయాన్నరః ॥
అథాస్మిన్ భారతే వర్ష ప్రాప్నోతి మరణం నరః. ।
స్వయం భూస్థాన వాసే న పునర్మానుష్య మాప్నుయాత్ ॥
క్షేత్ర పాపస్య కరణం దృఢం భవతి భూసురాః ।
పుణ్యక్షేత్రే నివాసే హి పాపమణ్వపి నాచరేత్ ॥
యేన నా ప్యుపాయేన పుణ్యక్షేత్రే వసేన్నరః ।
సింధోశ్శతనదీ తీరే సంతి క్షేత్రా ణ్యనే కశః ॥

పుణ్యక్షేత్రములోని తీర్థము నందు నిత్యము స్నాన, దాన, జపాదులను చేయవలెను. అట్లు చేయని మానవుడు రోగమును, దారిద్ర్యమును, మూగదనము మొదలగు లోపములను పొందును . ఈ భరత ఖండములో స్వయం భూ లింగము గల క్షేత్రములో మరణించిన వ్యక్తికి పునర్జన్మ లేదు. ఓ బ్రాహ్మణులారా! పుణ్యక్షేత్రములో చేసిన పాపము అధికదోషము నిచ్చును. కావున, పుణ్యక్షేత్రములో నివసించు వ్యక్తి లేశమైననూ పాపమును చేయరాదు . మానవుడు ఏదో ఒక ఉపాయమును చేసి, పుణ్యక్షేత్రము నందు నివసించవలెను. సింధునది ఒడ్డున, శతద్రునది ఒడ్డున అనేక పుణ్యక్షేత్రములు గలవు.

సరస్వతీ నదీ పుణ్యా ప్రోక్తా షష్టిముఖా తథా ।

తత్తత్తీరే వసే త్తాజ్ఞః క్రమాద్బ్రహ్మ పదం లభేత్ ॥

హిమవద్గిరిజా గంగా పుణ్యా శతముఖి నదీ ।

తత్తీరే చైవ కాశ్యాది పుణ్యక్షేత్రా ణ్యనేక శః ॥

తత్ర తీరం ప్రశస్తం హి మృగే మృగబృహస్పతే ।

శోణ భద్రో దశముఖః పుణ్యో భీష్ట ఫలప్రదః ॥

తత్ర స్నానో పవాసేన పదం వైనాయకం లభేత్ ।

చతుర్వింశముఖా పుణ్యా నర్మదా చ మహానదీ ॥

అరువది ముఖములు (ధారలు) గల సరస్వతీ నదీ పవిత్రమైనది. వివేకి ఆయా నదీతీరముల యందు నివసించినచో, క్రమముగా బ్రహ్మలోకమును పొందును. పవిత్రమగు గంగానది హిమవత్పర్వతము నుండి పుట్టినది. అదీ 'వంద ముఖములు గల నది. దాని తీరము నందు కాశీ మొదలగు అనేక పుణ్యక్షేత్రములు గలవు . "సూర్యుడు మృగరాశి యందుండగా అచట నివాసము ప్రశస్తము. గురువు మృగరాశి యందుండగా శోణ భద్రానది కోరిన ఫలముల నిచ్చును. పవిత్రమగు ఆ నదికి పది ముఖములు గలవు. అచట స్నానము చేసి, ఉపవాసమున్నచో, వినాయక పదము లభించును. నర్మద యను మహానది పవిత్రమైనది; ఇరువది నాలుగు ముఖములు గలది .

తస్యాం స్నానేన వాసేన పదం వైష్ణవమాప్నుయాత్ ।

తమసా ద్వాదశముఖా రేవా దశముఖి నదీ ॥

గోదావరీ మహా పుణ్యా బ్రహ్మ గోవధనాశినీ ।

ఏక వింశముఖా ప్రోక్తో రుద్రలోక ప్రదాయినీ ॥

కృష్ణవేణా పుణ్యనదీ సర్వపాపక్షయ వహా ।

సాష్టా దశముఖా ప్రోక్తా విష్ణులోక ప్రదాయినీ ॥

తుంగభద్రా దశముఖా బ్రహ్మలోక ప్రదాయినీ ।

సువర్ణముఖరీ పుణ్యా ప్రోక్తా నవముఖా తథా ॥

తత్రైవ సుప్రజాయంతే బ్రహ్మలోక చ్యుతా స్తథా ।

సరస్వతీ చ పంపా చ కన్యా శ్వేతనదీ శుభా ॥

ఏతాసాం తీరవాసేన ఇంద్రలోక మవాప్నుయాత్ ।

దాని తీరమునందు నివసించి దాని యందు స్నానము చేసినచో, విష్ణుపదము లభించును. తమసా నదికి పన్నెండు ముఖములు, రేవా నదికి పదిముఖములు గలవు, మహా పవిత్రమగు గోదావరీ నది బ్రహ్మహత్యా గోహత్యా దోషములను పోగొట్టును. ఇరవై ఒక్క ముఖములు గల గోదావరి రుద్రపదమును ఇచ్చును. పవిత్రమగు కృష్ణవేణి సర్వపాపములను పోగొట్టును. పద్దెనిమిది ముఖములు గల కృష్ణవేణి 'విష్ణులోకము నొసంగును.పది ముఖములు గల తుంగభద్ర బ్రహ్మలోకము నిచ్చును. పవిత్రమగు సువర్ణముఖీ నదికి తొమ్మిది ముఖములు గలవు. బ్రహ్మలోకము నుండి చ్యుతులగు జీవులు సువర్ణముఖీ తీరము నందు జన్మింతురు. సరస్వతీ నది, పంపా సరస్సు, స్వచ్ఛ జలములను కలిగి

యుండి మంగళముల నిచ్చు కన్యానది అనే నదుల తీరమున నివసించు వ్యక్తి ఇంద్రలోకమును పొందును.

సహ్యాద్రిజా మహా పుణ్యా కావేరీతి మహానదీ ॥

సప్తవింశ ముఖా ప్రోక్తా సర్వాభీష్ట ప్రదాయినీ ।

తత్తీరాః స్వర్గదాశ్చైవ బ్రహ్మ విష్ణు పదప్రదాః ॥

శివలోక ప్రదాన్నైవాస్తథాన్ భీష్ట ఫల ప్రదాః ।

నైమిషే బదరే స్నాయాన్మేషగే చ గురౌ రవౌ ॥

బ్రహ్మలోక ప్రదం విద్యాత్తతః పూజాదికం తథా ।

సింధునద్యాం తథా స్నానం సింహే కర్కటగే రవౌ ॥

కేదారో దకపానం చ స్నానం చ జ్ఞానదం విదుః ।

సహ్యా పర్వతము నుండి పుట్టిన కావేరి యను గొప్ప నది మిక్కిలి పవిత్రమైనది. కోర్కె్కల నన్నిటినీ తీర్చే కావేరికి ఇరువది యేడు ముఖములు గలవని చెప్పుదురు. దాని తీరములు స్వర్గలోకమును, మరియు బ్రహ్మపదమును, విష్ణుపదమును ఇచ్చును. కోరిన ఫలముల నిచ్చి, శివలోకమునిచ్చే శైవక్షేత్రములు కావేరీ తీరమున గలవు. గురువు, సూర్యుడు మేషరాశి యందున్నప్పుడు నైమిషము నందు, బదరి యందు స్నానము చేయవలెను . అపుడు సలిపిన పూజాదుల వలన బ్రహ్మలోక ప్రాప్తి కలుగును. సూర్యుడు సింహరాశి యందు, కర్కాటక రాశి యందు ఉన్నప్పుడు సింధునదీ స్నానము, కేదారస్నానము, కేదారములోని జలమును త్రాగుట చేసినచో, జ్ఞానము కలుగును.

గోదావర్యాం సింహమాసే స్నాయాత్సింహ బృహస్పతా ॥

శివలోకప్రదమితి శివేనోక్తం తథా పురా ।

యమునా శోణ యోస్స్నాయాదురా కన్యాగతే రవౌ ॥

ధర్మలోకే దంతి లోకే మహాభోగప్రదం విదుః ।

కావేర్యాం తు తథా స్నాయాత్ తులాగే తు రవౌ గురౌ ॥

విష్ణోర్వచన మాహాత్మ్యా త్సర్వాభీష్ట ప్రదం విదుః ।

వృశ్చికే మాసి సంప్రాప్తే తథార్కే గురువృశ్చికే ॥

నర్మదాయాం నదీస్నానా ద్విష్ణులోక మవాప్నుయాత్ ।

భాద్రపదమాసములో గురువు సింహరాశిలో నుండగా గోదావరిలో స్నానము చేసినచో, శివలోకము లభించునని పూర్వము శివుడు చెప్పినాడు. గురువు, రవి కన్యా రాశి యందుండగా యమునా, శోణా నదులలో స్నానము చేసినచో, ధర్మలో కము నందు, వినాయకలోకము నందు మహాభోగములు లభించునని ఋషులు చెప్పెదరు. రవి, గురువు తులారాశి యందుండగా, కావేరి యందు స్నానమాచరించినచో, విష్ణువు వచనము యొక్క మహిమ వలన కోరికలన్నియు సిద్ధించునని ఋషులు చెప్పెదరు. మార్గశీర్ష మాసము నందు రవి, గురువు వృశ్చిక రాశి యందుండగా, నర్మదా నది యందు స్నానము చేసినచో, విష్ణులో కములభించును.

సువర్ణ ముఖరీ స్నానం చాపగే చ గురౌ రవౌ ॥

శివలోక ప్రదమితి బ్రహ్మణో వచనం యథా ।

మృగమాసి తథా స్నాయా జాహ్నవ్యాం మృగరే గురౌ ॥

శివలోక ప్రదమితి బ్రహ్మణో వచనం యథా ।

బ్రహ్మ విష్ణోః పదే భుక్త్వా తదంతే జ్ఞాన మాప్నుయాత్ ॥

గంగాయాం మాఘమాసే తు తథా కుంభగతే రవౌ ।

శ్రాద్ధం వా పిండదానం వా తిలో దకమథాపి వా ॥

వంశద్వయ పితౄణాం చ కులకోట్యుద్ధరం విదుః ।

కృష్ణవేణ్యాం ప్రశంసంతి మీనగే చ గురౌ రవౌ ॥

గురువు, రవి ధనూరాశి యందుండగా సువర్ణముఖి యందు స్నానము చేసినచో , శి◌ివలోకము లభించునని బ్రహ్మ చెప్పెను. మాఘమాసములో గురువు మకరరాశి యందుండగా గంగానదీ యందు స్నానము చేసినచో , శివలోకము లభించునని బ్రహ్మ – చెప్పెను. మరియు, అట్టి మానవుడు బ్రహ్మలోక, విష్ణులోకములను కూడ అనుభవించి, తరువాత జ్ఞానమును పొందును. మాఘమాసములో రవి కుంభరాశి యందుండగా గంగలో శ్రాద్ధము గాని, పిండదానమును గాని, తిలోదక సమర్పణమును గాని చేసినచో, రెండు వంశముల పితరులు కోటి తరముల వరకు ఉద్ధరింపబడుదురని ఋషులు చెప్పెదరు. గురువు, రవి మీనరాశి యందుండగా కృష్ణవేణిలో స్నానము ప్రశస్తమని ఋషులు చెప్పెదరు .

తత్తత్తీర్థే చ తన్మాసి స్నానమింద్ర పదప్రదమ్ ।

గంగాం వా సహ్యజాం వాపి సమాశ్రిత్య వసేద్బుధః ॥

తత్కాల కృతపాపస్య క్షయో భవతి నిశ్చితమ్ ।

రుద్రలోక ప్రదాన్యేవ సంతి క్షేత్రాణ్యనేకశః ॥

తామ్రపర్ణీ వేగవతీ బ్రహ్మలోక ఫలప్రదే ।

తయోస్తీరే మా సంత్యేవ క్షేత్రాణి స్వర్గదాని చ ॥

సంతి క్షేత్రాణి తన్మధ్యే పుణ్య దాని చ భూరిశః ।

తత్ర తత్ర వసన్ ప్రాజ్ఞస్తా దృశం చ ఫలం లభేత్ ॥

ఆయా తీర్థములలో ఆయా మాసములలో స్నానము చేసినచో, ఇంద్రపదము లభించును. పండితుడు గంగా తీరమున గాని, కావేరీ తీరమున గాని నివసించవలెను . అట్లు చేసిన యెడల, ఆ కాలము నందు చేసిన పాము నశించుననుటలో సందియము లేదు. రుద్రలో కము నిచ్చు క్షేత్రము లనేకము గలవు . తామ్రపర్ణీ, వేగవతీ అను నదులు బ్రహ్మలో కఫలము నిచ్చును. వాటి తీరము నందు స్వర్గము నిచ్చు క్షేత్రములు గలవు. ఆ రెండు నదుల మధ్యలో మహాపుణ్యము నిచ్చు క్షేత్రములు గలవు. వివేకి ఆయా క్షేత్రములలో నివసించి, ఆయా ఫలములను పొందును.

సదాచారేణ సద్వృత్త్యా సదా భావనయాపి చ ।

వసేద్దయాలు: ప్రాజ్ఞో వై నాన్యథా తత్ఫలం లభేత్ ॥

పుణ్యక్షేత్రే కృతం పుణ్యం బహుధా ఋద్ధి మిచ్ఛతి ।

పుణ్యక్షేత్రే కృతం పాపం మహదణ్వపి జాయతే ॥

తత్కాలం జీవనార్థ శ్చేత్పుణ్యేన క్షయమేష్యతి ।

పుణ్యమైశ్వర్య దం ప్రాహుః కాయికం వాచికం తథా ॥

మానసం చ తథా పాపం తాదృశం నాశయేత్ ద్విజాః ।।

మానవుడు సర్వకాలములలో సచ్ఛీలము, సత్ప్రవర్తన, సద్భావన, దయాగుణము గలవాడై, క్షేత్రములో నివసించవలెను. అట్లు గానిచో, ఆ ఫలము లభించదు. పుణ్యక్షేత్రములో చేసిన పుణ్యము అనేక రెట్లు వృద్ధి పొందును. పుణ్యక్షేత్రములో చేసిన పాపము లేశమంతైననూ మహాపాపము అగును. పుణ్యక్షేత్ర నివాసము వలన లభించే పుణ్యముచే పాపము వెనువెంటనే నశించును. పుణ్యము ఐశ్వర్యము నిచ్చునని ఋషులు చెప్పెదరు. ఓ ద్విజులారా! ఆ పుణ్యము శరీరముతో చేసిన, వాక్కుతో చేసిన, మరియు మనస్సుతో చేసిన పాపమును నశింపజేయును.

మానసం వజ్రలేపం తు కల్ప కల్పానుగం తథా ॥

ధ్యానాదేవ హి తన్నశ్యేనాన్యథా నాశమృచ్ఛతి ।

వాచికం జపజాలేన కాయికం కాయశోషణాత్ ॥

దానార్ధనకృతం నశ్యేనాన్యథా కల్ప కోటిభిః ।

క్వచిత్పా పేన పుణ్యం చ వృద్ధిపూర్వే నశ్యతి ॥

బీజాంశశ్చైవ వృద్ధ్యంతో భోగాంశః పుణ్యపాపయోః ।

జ్ఞాననాశ్యో హి బీజాంశో వృద్ధిరుక్తప్రకారతః ॥

మనస్సుతో చేసిన పాపము వజ్రలేపము వలె మనస్సును పట్టుకొని కల్పకల్పాంతరముల వరకు వెంటాడును . అది ధ్యానము వలన మాత్రమే నశించును; మరో మార్గము లేదు. అధికమగు జపముచే వాచిక పాపము, శరీరమును కృశింపజేయు తపస్సుచే కాయిక పాపము, ధనముతో చేసిన పాపము దానము వలన నశించును. ఈ పాపములు కోటి కల్పముల తరువాత నైననూ నశించుటకు మరియొక మార్గము లేదు. ఒకప్పుడు అధికమగు పాపముచే పుణ్యము కూడ నశించును. పుణ్యపాపములు రెండింటికీ బీజాంశము, వృద్ధ్యంశము, భోగాంశము అను మూడు భాగములుండును. పాపము యొక్క బీజాంశము జ్ఞానము చేతను, వృద్ధ్యంశము పైన చెప్పిన విధముగను నశించును.

భోగాంశో భోగనాశ్యస్తు నాన్యథా పుణ్యకోటిభిః ।

బీజప్రరోహే నష్ట తు శేషో భోగాయ కల్పతే ॥

దేవానాం పూజయా చైవ బ్రాహ్మణానాం చ దానతః ।

తపోధిక్యాచ్చ కాలేన భోగః సహ్యో భవేత్ నృణామ్ ॥

తస్మాతాపమకృత్వైవ వస్తవ్యం సుఖమిచ్ఛతా ॥

ఇతి శ్రీ శివమహాపురాణే విద్యేశ్వర సంహితాయాం ద్వాదశోऽధ్యాయః.

పాపము యొక్క భోగాంశము అనుభవించుట చేతనే నశించును; కోటి పుణ్యా్యములను చేసినా నశించదు. పాపము యొక్క బీజాంశము నశించిన తరువాత, భోగాంశము మిగిలియుండును. దేవతల నారాధించుట చేత, బ్రాహ్మణులకు దానము చేయుట చేత, చిరకాలము తపస్సును చేయుట చేత మానవులకు పాపము యొక్క భోగాంశము సహనీయమగును. కావున, సుఖమును కోరు మానవుడు పాపమును చేయకుండగనే జీవించవలెను.

శ్రీ శివ మహాపురాణములోని విద్యేశ్వర సంహిత యందు పన్నెండవ అధ్యాయము ముగిసినది.

13 – సదాచారము – శౌచము – ధర్మానుష్ఠానము

ఋషయ ఊచుః।

సదాచారం శ్రావయాశు యేన లోకాన్ జయద్బుధః ।
ధర్మాధర్మమయాన్ బ్రూహి స్వర్గనరకదాం స్తథా ॥

ఋషులిట్లు పలికిరి –

సదాచారము వలన వివేకి పుణ్యలోకములను జయించగల్గును. అట్టి సదాచారమును మాకు ◌ు వెంటనే వినిపింపుము. స్వర్గము నిచ్చు ధర్మకార్యములను, నరకమును కల్గించు అధర్మకార్యములను కూడ చెప్పుము.

సూత ఉవాచ ।

సదాచార యుతో విద్వాన్ బ్రహ్మణో నామ నామతః ।
వేదాచార యుతో విప్రో హ్యేతే రేకైక వాన్ ద్విజః ॥
అల్పాచారోకల్ప వేదశ్చ క్షత్రియో రాజసేవకః ।
కించిదాచారవాన్ వైశ్య : కృషివాణిజ్య కృత్తయా ॥
శూద్ర బ్రాహ్మణ ఇత్యుక్తః స్వయమేవ హి కర్షకః ।
అసూయాలుః పరద్రోహీ చండాలద్విజ ఉచ్యతే ॥
పృథివీపాలకో రాజా ఇతరే క్షత్రియా మతాః ।
ధాన్యాది క్రయవాన్ వైశ్య ఇతరో వణిగుచ్యతే ॥

సూతుడిట్లు పలికెను –

సదాచారము కలిగిన విద్వాంసుడు బ్రాహ్మణుడనియు, వేదోక్త కర్మలను అనుష్ఠించువాడు విప్రుడనియు నామమును పొందుదురు. సదాచారము, విద్య, వేదోక్త కర్మానుష్ఠానము అనువాటిలో ఏదో ఒక గుణము గలవాడు ద్విజుడనబడును. తక్కువ ఆచారము, తక్కువ వేదాధ్యయనము కలిగి, రాజసేవ చేయు బ్రాహ్మణుడు క్షత్రియ బ్రాహ్మణుడనబడును. కొద్ది ఆచారము కలిగి, వ్యవసాయ వ్యాపారములను చేయు బ్రాహ్మణుడు వైశ్య బ్రాహ్మణు డనబడును. స్వయముగా భూమిని దున్ను బ్రాహ్మణుడు శూద్ర బ్రాహ్మణుడనబడును. ఇతరుల యందు అసూయ కలిగి, వారికి ద్రోహము చేయు బ్రాహ్మణుడు చండాల బ్రాహ్మణు డనబడును. భూమిని పాలించువాడు రాజు అనియు, ఇతర రాజవంశీయులు క్షత్రియులనియు అనబడుదురు. ధాన్యాదులను అమ్మువాడు వైశ్యుడనియు, ఇతర వైశ్యవంశీయులు వణిక్ అనియు పిలువబడుదురు.

బ్రహ్మ క్షత్రియ వైశ్యానాం శుశ్రూషు శ్శూద్ర ఉచ్యతే ।
కర్షకో వృషలో జేయ ఇతరే చైవ దస్యవః ॥
సర్వో హ్యుషః ప్రాచీముఖశ్చింతయే ద్దేవపూర్వకాన్ ।
ధర్మానర్థాంశ్చ తత్ క్లేశానాయం చ వ్యయమేవ చ ॥
ఆయుర్ద్వేషశ్చ మరణం పాపం భాగ్యం తథైవ చ ।
వ్యాధిః పుష్టిస్తథా శక్తిః ప్రాతరుత్థాన దిక్ ఫలమ్ ॥
నిశాంత్యా యా ఘోషా జేయా యామార్ధం సంధిరుచ్యతే ।
తత్కాలే తు సముత్థాయ విణ్మూత్రే విస్పృజేద్ద్విజః ॥
గృహాదూరతో గత్వా బాహ్యతః ప్రవృతస్తథా ।
ఉదఙ్ముఖః సమావిశ్య ప్రతిబంధన్య దిఙ్ముఖః ॥

బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకు సేవచేయువాడు శూద్రుడు అనియు, వ్యయవసాయము చేయు ఇతరులు కర్షకులనియు, మిగిలినవారు దస్యులనియు తెలియవలెను. వీరందరు ఉషఃకాలము నందు తూర్పువైపు తిరిగి పరమేశ్వరుని ధ్యానించి, ధర్మార్థములను, వాటిలోని క్లేశములను, ఆదాయ వ్యయములను గూర్చి ఆలోచించవలెను. ప్రాతః కాలము నందు నిద్రను వీడే సమయమును, పద్ధతిని బట్టి, మానవులకు ఆయుర్దాయము, ద్వేషము, మరణము, పాపము, సంపద, వ్యాధి, పుష్టి మరియు శక్తి అను ఫలములు కలుగును. రాత్రిలోని ఆఖరి యామమునకు ఉషస్సు అనియు, దానిలోని సగభాగమునకు సంధి అనియు పేరు. ద్విజుడు ఆ సమయములో లేచి, కాలకృత్యములను తీర్చుకొనవలెను, ఇంటికి దూరముగా బయటకు వెళ్లి ఉత్తరముఖముగా కూర్చుండవలెను. దానికి ఇబ్బంది ఉన్నచో ఇతర దిక్కునకు అభిముఖముగా కూర్చుండవలెను.

జలాగ్ని బ్రాహ్మణాదీనాం దేవానాం నాభిముఖ్యతః ।
లింగం పిధాయ వామేన ముఖమన్యేన పాణినా ॥
మలముత్సృజ్య చోత్థాయ న పశ్యేచ్చైవ తన్మలమ్ ।
ఉద్ధృతేన జలేనైవ శౌచం కుర్యాలాద్భహిః ॥
అథవా దేవపిత్రార్ష తీర్థావతరణం వినా ।
సప్త వా పంచ వా తీన్ వా గుదం సంశో ధయేన్మృదా ॥
లింగే కర్కోట మాత్రం తు గుదే ప్రస్పతి రిష్యతే ।
తత ఉత్థాయ పద్ధస్త శౌచం గండూషమష్టకమ్ ॥

జలము, అగ్ని, బ్రాహ్మణుడు మొదలగు వాటికీ, దేవతలకు ఎదురుగ కూర్చుంచుండరాదు. ఎడమచేతితో గుహ్యమును, కుడిచేతితో నోటిని మూసి, మలవిసర్జన చేసి, పైకిలేచి, దానిని చూడరాదు. జలాశయము నుండి బయటకు తీసుకువచ్చిన జలముతో మాత్రమే శౌచము నాచరించవలెను. దేవ, పితృ, ఋషి తీర్థములలో దిగకుండగా, ఏడు, ఐదు, లేక మూడుసార్లు మట్టితో గుదమును శుద్ధి చేయవలెను. కొద్ది మట్టితో గుహ్యమును, చేతినిండా మట్టితో గుదమును శుద్ధి చేయవలెను. తరువాత లేచి, కాళ్లను చేతులను కడుగుకొని ఎనిమిది సార్లు నీటిని పుక్కిలించి ఉమ్మి వేయవలెను.

యేన కేన చ పత్రణ కాషేన చ జలాద్బహిః ।

కార్యం సంతర్జనీం త్యజ్య దంతధావన మీరితమ్ ॥

జలదేవాన్నమస్కృత్య మంత్రేణ స్నానమాచరేత్ ।

అశక్తః కంఠదఘ్నం వా కటి దఘ్న మథావి వా ॥

ఆజాను జల మావిశ్య మంత్రస్నానం సమాచరేత్ ।

దేవాదీం సర్పయేద్విద్వాంస్తత్ర తీర్థ జలేన చ ॥

ధౌతవస్త్రం సమాదాయ పంచకచ్చేన ధారయేత్ ।

ఉత్తరీయం చ కిం చైవ ధార్యం సర్వేషు కర్మసు ॥

ఏదో ఒక ఆకుతో గాని, పుల్లతో గాని జలాశయమునకు బయట చూపుడు వేలిని ఉపయోగించకుండగా దంతధావనమును చేయాలి. జలాధిష్టాన దేవతలకు నమస్కరించి మంత్రపూర్వకముగా స్నానమును చేయవలెను. కంఠము వరకు నీటిలో దిగి, అట్లు చేయ శక్తి లేనిచో, నడుము వరకు, లేదా మోకాళ్ల వరకు గాని నీటిలో దిగి, మంత్రపూర్వక స్నానమును చేయవలెను. విద్వాంసుడచటనే తీర్థజలముతో దేవ పితృ తర్పణములను చేయవలెను. తెల్లని వస్త్రమును తీసుకొని, అయిదు కచ్చలతో ధరించవలెను. సర్వ కర్మల యందు ఉత్తరీయమును తప్పక ధరించవలెను.

నద్యాది తీర్థస్నానే తు స్నానవస్త్రం న శోధయేత్ ।

వాపీకూప గృహారౌతు స్నానాదూర్ధ్వం న యేద్బుధః ॥

శిలాదార్వాదికే వాపి జలే వాపి స్థలేపి వా ।

సంశోధ్య పీడయేద్వస్త్రం పితృణాం తృప్తయే ద్విజాః ॥

జాబాలకోక్త మంత్రేణ భస్మనా చ త్రిపుండ్రకమ్ ।

అన్యథా చేజలే పాత ఇతస్తన్నరకమృచ్ఛతి ॥

ఆపోహిస్టేతి శిరసి ప్రోక్షయే త్పాపశాంతయే ।

య స్యేతి మంత్రం పాదే తు సంధిప్రోక్షణ ముచ్యతే ॥

నదుల యందు, ఇతర తీర్థముల యందు స్నానము చేసినప్పుడు స్నానవస్త్రమును అచట ఉతకరాదు. విద్వాంసుడు స్నానానంతరము దానిని బావి వద్దకు గాని, ఇంటికి గాని తీసుకువెళ్లి, రాతిపై గాని, దుంగపై గాని, గట్టి నేలపై గాని, లేదా నీటి యందు గాని ఉతికి పిండవలెను. ఓ ద్విజులారా! ఆ వస్త్ర జలము పితృదేవతలకు తృప్తినిచ్చును. జాబాలోపనిషత్తులోని 'అగ్నిరితి భస్మ' అను మంత్రమును ఉచ్చరించి, భస్మతో త్రిపుండ్రమును ధరించవలెను. అట్లు గాక, భస్మను నీట పారవేసినచో, ఆ వ్యక్తి దేహ త్యాగానంతరము నరకమును పొందును. పాపమును తొలగించుట కొరకై 'ఆపో హిష్ఠా' అను మంత్రముతో జలమును శిరస్సుపై చల్లుకొనవలెను. "యస్య క్షయాయ' అను మంత్రముతో పాదములపై చల్లుకొనవలెను. దీనికి సంధ్యా ప్రోక్షణమని పేరు.

పాదే మూర్ధి హృది చైవ మూర్ధి హృత్పాద ఏవ చ ।

హృత్పాదమూర్ని సంప్రోక్ష్య మంత్రస్నానం విదుర్బుధాః ॥

ఈషత్ స్పర్శేచ దౌః స్వాల్యే రాజ రాష్ట్ర భయేవ చ ।

అత్యాగతి కాలే చ మంత్రస్నానం సమాచరేత్ ॥

ప్రాతస్సూర్యానువాకేన సాయ మగ్న్యనువాకతః ।

అపః పీత్వా తథా మధ్యే పునః ప్రోక్షణమాచరేత్ ॥

గాయత్ర్యా జప మంత్రాంతే త్రిరూర్ధ్వం ప్రాగ్వినిక్షిపేత్ ।

మంత్రేణ సహ చైకం వై మధ్యేసర్ఘ్యం తు రవేర్ద్విజాః ॥

ఆపోహిష్ఠత్యాది మంత్రములతో పాదమును, శిరస్సును, హృదయమును, ఆ తరువాత, శిరస్సును, హృదయమును, పాదమును, మరియు హృదయమును, పాదమును, శిరస్సును సంప్రోక్షణ చేయవలెను. పండితులు దీనిని మంత్ర స్నానమందురు. అపవిత్ర స్పర్శ కొద్దిగా కలిగినప్పుడు గాని, ఆరోగ్యము లేనప్పుడు గాని రాజునకు, రాష్ట్రమునకు భయము కలిగినప్పుడు గాని, యాత్రాకాలము నందు గాని మంత్రస్నానము చేయవలెను. ఉదయము 'సూర్యశ్చ' అను మంత్రముతో, సాయంకాలము 'అగ్నిశ్చ' అను మంత్రముతో నీటిని త్రాగి, మరల మంత్ర ప్రోక్షణమును చేయవలెను. ఓ బ్రాహ్మణులారా! ఉదయము గాయత్రితో అభిమంత్రించిన జలమును తూర్పున కభిముఖముగా సూర్యునకు అర్ఘ్యము నీయవలెను. మధ్యాహ్నము మంత్రపూర్వకముగా ఒకే అర్ఘ్యము నీయవలెను.

అథ జాతే చ సాయాహ్నే భువి పశ్చిమ దిఙ్ముఖః ।

ఉధృత్య దద్యాత్రాతస్తు మధ్యాహేం గులిభిస్తథా ॥

అంగులీనాం చ రంధ్రేణ లంబం పశ్యేదివాకరమ్ ।

ఆత్మ ప్రదక్షిణం కృత్వా శుద్ధాచమన, మాచరేత్ ॥

సాయం ముహూర్తా దర్వాక్తు కృతా సంధ్యా వృథా భవేత్ ।

అకాలాత్కాల ఇత్యుక్తా దినే తీతే యథాక్రమమ్ ॥

దివాన్ తీతే చ గాయత్రీం శతం నిత్యే క్రమాజపేత్ ।

ఆదశాహాత్పరాతీతే గాయత్రీం లక్షమభ్య సేత్ ॥

మాసాతీతే తు నిత్యే పా పునశ్చోపనయం చరేత్ ।

సాయం సంధ్యలో భూమిపై కూర్చుండి పడమర వైపుకు తిరిగి అర్ఘ్యము నీయవలెను. ఉదయము తూర్పువైపుకు తిరిగి నీటిని కొద్దిగా పైకి విసిరి అర్ఘ్యము నీయవలెను. మధ్యాహ్నము వ్రేళ్లనుండి అర్ఘ్యము నిచ్చి, వేళ్ల మధ్య గుండా లంబముగా సూర్యుని చూడవలెను. తరువాత ఆత్మ ప్రదక్షిణము చేసి, శుద్ధాచమనమును చేయవలెను . సాయంకాల సంధ్య నుండి గంట దాటిన తరువాత సంధ్యను ఉపాసించుట వ్యర్థము. కాలాతిక్రమము కాకుండా సంధ్యోపాసనమును చేయవలెను. నిత్య కర్మలేకుండా ఒక దినము గడచినచో, వంద గాయత్రిని జపించవలెను. నిత్యకర్మ పది దినములు లుప్తమైనచో లక్ష గాయత్రిని చేయవలెను. నిత్య కర్మ అయిన సంధ్యావందనము మాసము దాటి లుప్తమైనచో, మరల ఉపనయనమును చేయవలెను.

ఈశో గౌరీ గుహో విష్ణుర్బ్రహ్మా చేంద్రశ్చ వై యమః ॥
ఏవం రూపాంశ్చ వై దేవాంస్తర్పయే దర్థ సిద్ధయే ।
బ్రహ్మార్పణం తతః కృత్వా శుద్ధా చమన మాచరేత్ ॥
తీర్థ దక్షిణ తశ్శస్తే మఠే మంత్రాలయే బుధః ।
తత్ర దేవాలయే వాపీ గృహే వా నియతస్థలే ॥
సర్వాన్ దేవాన్నమస్కృత్య స్థిరబుద్ధిః స్థిరాసనః ।
ప్రణవం పూర్వమధ్యస్య గాయత్రీమభ్య సేత్తతః ॥
జీవబ్రహ్మైక్య విషయం బుద్ధ్వా ప్రణవమభ్యసేత్ ।

శివుడు, గౌరి, గుహుడు, విష్ణువు, బ్రహ్మ, ఇంద్రుడు, మరియు యముడు మొదలగు దేవతల నుద్దేశించి కార్య సిద్ధి కొరకు తర్పణముల నీయవలెను. తరువాత బ్రహ్మార్పణమును, శుద్ధాచమనమును చేయవలెను (32). విద్వాంసుడు తీర్థమునకు దక్షిణముగా నుండే ప్రశస్తమైన మఠములో గాని, మంత్రాలయములో గాని, దేవాలయములో గాని, గృహము నందు గాని, ఒక నియమిత స్థలము నందు గాని (33), స్థిరమగు ఆసనము నందున్నవాడై, నిశ్చలమగు మనస్సు గలవాడై, దేవతలందరికీ నమస్కరించి, ముందుగా ఓంకారమును, తరువాత గాయత్రిని జపించవలెను (34). జీవ బ్రహ్మల అభేదమును అనుసంధానము చేయుచూ, ఓంకారమును జపించవలెను.

త్రైలోక్య సృష్టి కర్తారం స్థితి కర్తారమచ్యుతమ్ ॥
సంహర్తారం తథా రుద్రం స్వప్రకాశముపాస్మహే ।
జ్ఞాన కర్మేంద్రియాణాం మనో వృత్తీర్ధియస్తథా ॥
భోగమోక్ష ప్రదే ధర్మే జ్ఞానే చ ప్రేరయేత్సదా ।
ఇత్థామర్థం ధియా ధ్యాయన్ బ్రహ్మ ప్రాప్నోతి నిశ్చయః ॥
కేవలం వా జపేన్నిత్యం బ్రాహ్మణ్యస్య చ పూర్తయే ।
సహస్రమభ్య సేన్నిత్యం ప్రాతర్బ్రాహ్మణ పుంగవః ॥
అన్యేషాం చ యథాశక్తి మధ్యాహ్నే చ శతం జపేత్ ।
సాయం ద్విదశకం జ్ఞేయం శిఖాష్టక సమన్వితమ్ ॥

'ముల్లోకములను సృష్టించిన బ్రహ్మను, స్థితికర్త యగు విష్ణువును (35), సంహారకర్త యగు రుద్రుని ఆత్మ ప్రకాశరూపముగా ఉపాసించెదము. ఓంకారము మా యొక్క జ్ఞానేంద్రియములను, కర్మేంద్రియములను, మనోవృత్తులను, ధీవృత్తులను (36), సర్వకాలముల యందు, భోగమోక్షముల నిచ్చు ధర్మము నందు, మరియు జ్ఞానము నందు ప్రేరేపించుగాక!' ఈ తీరున ఓంకారము యొక్క అర్థమును బుద్ధితో ధ్యానించువాడు నిశ్చయముగా మోక్షమును పొందును (37). ఈ అర్థము తెలియకున్ననూ బ్రాహ్మణ్యము పరిపూర్తి చెందుటకై నిత్యము ఓంకారమును జపించవలెను. బ్రాహ్మణుడు ప్రతిదినము గాయత్రిని ఉదయము వేయి జపించి (38), యథాశక్తి ఇతర మంత్రములను కూడ జపించవలెను. మధ్యాహ్నము గాయత్రిని వందసార్లు, సాయంకాలము నందు ఇరువది ఎనిమిది సార్లు జపించవలెనని తెలియవలెను (39).

మూలాధారం సమారభ్య ద్వాదశాంత స్థితాంస్తథా ।

విద్యేశ బ్రహ్మ విష్ణీ శ జీవాత్మ పరమేశ్వరాన్ ॥

బ్రహ్మ బుద్ధ్యా తదైక్యం చ సోహం భావనయా జపేత్ ।

తానేవ బ్రహ్మరంధ్రాదౌ కాయాద్బా హ్యే చ భావయేత్ ॥

మహత్తత్త్వం సమారభ్య శరీరం తు సహస్రకమ్ ।

ఏకైక స్మాజ్జపాదేక మతిక్రమ్య శనైశ్శనైః ॥

పరస్మిన్ యోజయేజ్జీవం జపతత్త్వ ముదాహృతమ్ ।

మూలాధారము నుండి సహస్రారము వరకు గల ఆరు చక్రములలో విద్యేశ్వర, బ్రహ్మ, విష్ణువు, ఈశ, జీవాత్మ, పరమాత్మలను ధ్యానించవలెను (40). 'సోహం (అది నేనే)' అను పరబ్రహ్మ బుద్ధితో ఆ దేవతలతో ఐక్యమును భావన చేయుచూ, గాయత్రిని జపించవలెను. మరియు, ఆ దేవతలను బ్రహ్మ రంధ్రము నందు, దేహమునకు బయట కూడ భావన చేయవలెను (41). మహత్తత్త్వము నుండి ఈ వేలాది శరీరములు బయల్వెడలినవి. ఒక్కొక్క గాయత్రీ జపముచే ఒక్కొక్క శరీరమును మెల్లమెల్లగా అతిక్రమించి (42), జీవుని పరమాత్మ యందు లీనము చేయవలెను. ఇదియే జపము యొక్క తత్త్వము అని చెప్పబడినది.

శతద్వి దశకం దేహం శిఖాష్టక సమన్వితమ్ ॥

మంత్రాణాం జప ఏవం హి జపమాదిక్రమాద్విదుః ।

సహస్రం బ్రాహ్మదం విద్యాచ్ఛతమైంద్రప్రదం విదుః ॥

ఇతరస్యాత్మరక్షార్థం బ్రహ్మయోనిష జాయతే ।

దివాకర ముపస్థాయ నిత్యమిత్థం సమాచరేత్ ॥

లక్ష ద్వాదశయుక్తస్తు పూర్ణ బ్రాహ్మణ ఈరితః ।

గాయత్ర్యా లక్షహీనం తు వేదకార్యే న యోజయేత్ ॥

గాయత్రిని వందగాని, ఇరువది ఎనిమిది గాని జపించవలెను (43). ఈ విధముగా భావనలో శరీరమును అధిగమించి (తాదాత్మ్యమును వీడి) జపించవలెను. వేయి జపము వలన బ్రహ్మలోకము, వంద జపించినచో ఇంద్రలోకము లభించును (44). ఇతరులు గాయత్రిని జపించి ఉత్తమ జన్మను పొంది ఆత్మోద్ధారమును గాంచెదరు. ఈ తీరున జపము చేసి సూర్యున కభిముఖముగా ఉపస్థానమును చెప్పవలెను (45). పన్నెండు లక్షల గాయత్రిని జపించినవాడు పూర్ణ బ్రాహ్మణు డనబడును. లక్షకు తక్కువ గాయత్రిని జపించిన వాడు వైదిక కర్మలకు అర్హుడు కాడు (46).

ఆ సప్తతేస్తు నియమం పశ్చాత్రప్రజనం చరేత్ ।

ప్రాతర్ద్వాదశ సాహస్రం ప్రవాజీ ప్రణవం జపేత్ ॥

దినే దినే త్వతిక్రాంతే నిత్యమేవం క్రమాజ్జపేత్ ।

మాసాదౌ క్రమశోతీతే సార్ధలక్ష జపేన హి ॥

అత ఊర్ధ్వ మతిక్రాంతే పునః ప్రైషం సమాచరేత్ ।

ఏవం కృత్వా దోషశాంతి రన్యథా రౌరవం వ్రజేత్ ॥

డెబ్బది ఏండ్ల వరకు నియమములను పాటించి, తరువాత సన్న్యసించవలెను. సన్న్యాసి ఉదయమే పన్నెండు వేలు ఓంకారమును జపించవలెను (47). ఒక రోజు జపమును వీడినచో, మరునాడు రెండురోజుల జపమును పూర్తి చేయవలెను. నెలరోజులు జపమును మానినచో, ఏభై వేలు జపించిన ఆ దోషము తొలగును (48). అంతకు మించి జపమును వీడినచో, మరల గురువు వద్ద దీక్షను పొందవలెను. అట్లు చేసినచో, దోషము శాంతించును. లేదా, రౌరవ నరకమును పొందును (49).

ధర్మార్థయోస్తతో యత్నం కుర్యాత్కామీ న చేతరః ।

బ్రాహ్మణో ముక్తి కామస్స్యాద్బ్రహ్మజ్ఞానం సదాభ్యసేత్ ॥

ధర్మా దర్థోర్థతో భోగో భోగాద్వైరాగ్య సంభవః ।

ధర్మార్జితార్థ భోగేన వైరాగ్యముపజాయతే ॥

విపరీతార్థ భోగేన రాగ ఏవ ప్రజాయతే ।

ధర్మశ్చ ద్వివిధః ప్రోక్తో ద్రవ్య దేహద్వయేన చ ॥

ద్రవ్య మిజ్యాది రూపం స్యాతీర్థ స్నానాది దైహికమ్ ।

ధనేన ధన మాప్నోతి తపసా దివ్య రూపతామ్ ॥

నిష్కామశ్శుద్ధి మాప్నోతి శుద్ధ్యా జ్ఞానం న సంశయః ।

కామనలు గలవాడు ఆ కామనలను సిద్ధింపజేసే వేదోక్త కర్మలను ఆచరించుటకు యత్నించవలెను. వాటి కొరకు ధనమును సంపాదించవలెను. కామనలు లేనివానికి ఈ ప్రయత్నము అనావశ్యకము. బ్రాహ్మణుడు ముముక్షువు అయి, సర్వదా బ్రహ్మజ్ఞానమును అభ్యసించవలెను (50). ధర్మము వలన ధనము, ధనము వలన భోగము లభించును. ధర్మముగా సంపాదించిన ధనముతో లభించిన భోగము వైరాగ్యమునకు హేతువు అగును (51). అధర్మార్జితమైన ధనముతో అనుభవించే భోగములు రాగమును కలిగించును. ధర్మము ద్రవ్య ధర్మము, దేహధర్మము అని రెండు రకములు (52). యజ్ఞము మొదలగునవి ద్రవ్య ధర్మములు. తీర్థములలో స్నానము చేయుట మొదలగునవి దేహధర్మములు. ధనము వలన మరింత ధనము పుట్టును. తపస్సు వలన దివ్యరూపము లభించును (53). నిష్కామముగా ధర్మము నాచరించినచో, అంతఃకరణ శుద్ధి కలుగును. శుద్ధి వలన జ్ఞానము కలుగుననుటలో సందియము లేదు.

కృతాదౌ హి తపః శ్లాఘ్యం ద్రవ్యధర్మః కలౌయుగే ॥

కృతే ధ్యానాత్ జ్ఞాన సిద్ధిః త్రేతాయాం తపసా తథా ।

ద్వాపర యజనాత్ జ్ఞానం ప్రతిమాపూజయా కలౌ ॥

యాదృశం పుణ్యపాపం వా తాదృశం ఫలమేవ హి ।

ద్రవ్య దేహాంగభేదేన న్యూనవృద్ధి క్షయాదికమ్ ॥

అధర్మో హింసికారూపో ధర్మస్తు సుఖరూపకః ।

అధర్మాద్దుఖ మాప్నోతి ధర్మాద్వై సుఖమేధతే ॥

విద్యా దుర్వృత్తితో దుఃఖం సుఖం విద్యాత్సువృత్తితః ।

ధర్మార్జన మతః కుర్యాత్ భోగమోక్ష ప్రసిద్ధయే ॥

కృతము మొదలగు యుగములలో తపస్సు ప్రశస్తమైనది కాగా, కలియుగములో ద్రవ్య్య ధర్మము (దానము) ప్రశస్తమైనది (54). కృతయుగములో ధ్యానము వలన, త్రేతా యుగములో తపస్సు వలన, ద్వాపరములో యజ్ఞానుష్టానము వలన, కలియుగములో మూర్తిపూజ వలన జ్ఞానము కలుగును (55). పుణ్యపాపములు ఎట్టివియో, వాటి ఫలము కూడ అట్టిదిగనే యుండును. దానాదులలో ద్రవ్యమును బట్టి, తపస్సులో కాయక్లేశమును బట్టి పుణ్యఫలములో హెచ్చుతగ్గులు ఉండును (56). అధర్మము పీడను, ధర్మము సుఖమును వర్ధిల్లజేయును (57). మంచి ప్రవర్తన వలన దుఃఖము, సత్ప్రవర్తన వలన సుఖము కలుగును. కావున, భోగ మోక్షములు సిద్ధించుట కొరకై ధర్మమును సంపాదించవలెను (58).

సకుటుంబస్య విప్రస్య చతుర్జన యుతస్య చ ।

శతవర్షస్య వృత్తిం తు దద్యాత్తద్బ్రహ్మలోకదమ్ ॥

చాంద్రాయణ సహస్రం తు బ్రహ్మలోకప్రదం విదుః ।

సహస్రస్య కుటుంబస్య ప్రతిష్టాం క్షత్రియశ్చరేత్ ॥

ఇంద్రలోకప్రదం విద్యాదయుతం బ్రహ్మలో కదమ్ ।

యాం దేవతాం పురస్కృత్య దాన మాచరతే నరః ॥

తత్తల్లోక మవాప్నోతి ఇతి వేద విదో విదుః ।

అర్థ హీనస్సదా కుర్యాత్తపసా మార్జనం తథా ॥

తీర్థాచ్చ తపసా ప్రాప్యం సుఖమక్షయ్య మశ్నుతే ।

నల్గురు వ్యక్తులతో కూడిన కుటుంబము గల బ్రాహ్మణునకు వంద సంవత్సరముల వరకు జీవికను సమకూర్చినచో, అట్టి దానము వలన బ్రహ్మలోకము లభించును (59). వేయి చాంద్రాయణ వ్రతములను చేసినచో, బ్రహ్మలోకము లభించునని చెప్పుదురు. వేయి కుటుంబములకు జీవికను సమకూర్చిన క్షత్రియుడు (60) ఇంద్రలోకమును పొందును. పదివేల మందికి జీవికను కలుగజేసినచో, .బ్రహ్మలోకము లభించును. మానవుడు ఏ దేవతను ఉద్దేశించి దానము చేయునో (61), ఆ లోకమును పొందునని వేదవేత్తలు చెప్పుదురు. ధనము లేనివాడు అన్నివేళలా తపస్సును ఆర్జించవలెను (62). తీర్థసేవనము వలన, తపస్సు వలన అక్షయ సుఖము లభించును.

అర్థార్జనమథో వక్ష్యే న్యాయతః సుసమాహితః ॥

కృతాత్ప్రతిగ్రహాచ్చైవ యాజనాచ్చ విశుద్ధితః ।

అదైన్యాదనతి క్లేశాత్ బ్రాహ్మణో ధనమర్జయేత్ ॥

క్షత్రియో బాహువీర్యేణ కృషిగోరక్షణా ద్విశః ।

న్యాయార్జితస్య విత్తస్య దానాత్సిద్ధిం సమశ్నుతే ॥

జ్ఞాన సిద్ధ్యా మోక్షసిద్ధిః సర్వేషాం గుర్వనుగ్రహాత్ ।

మోక్షాత్స్వరూప సిద్ధి స్స్యాత్పరానందం సమశ్నుతే ॥

సత్సంగా త్సర్వమేతద్వై నరాణాం జాయతే ద్విజాః ।

ధన ధాన్యాదికం సర్వం దేయం పై గృహమేధినా ॥

ఇపుడు న్యాయముగా ధనము నార్జించు విధమును చెప్పెదను (63). బ్రాహ్మణుడు సమాహిత చిత్తము గలవాడై పవిత్రమగు ప్రతిగ్రహము వలన, పవిత్రమగు యాజనము (యజ్ఞాదులను చేయించుట) వలన ధనమును సంపాదించవలెను. ధనార్జనలో దైన్యమునకు, అత్యధిక శ్రమకు తావీయరాదు (64). క్షత్రియుడు భుజబలముతోను, వైశ్యులు వ్యవసాయము చేత, గోపాలన చేత ధనార్జన చేయవలెను. న్యాయముగా సంపాదించిన ధనమును దానము చేయుట వలన జ్ఞానము సిద్ధించును (65). గురువు యొక్క అనుగ్రహముచే జ్ఞానము ఉదయించిన సర్వులకు మోక్షము సిద్ధించును. మోక్షము వలన ఆత్మ సాక్షాత్కారము కలిగి, పరమానందము లభించును (66). ఓ ద్విజులారా! ఇది అంతయూ మానవులకు సత్సంగము వలన లభించును. గృహస్థు ధనధాన్యాదులను ఇతరులకు దానము చేయవలెను (67).

యద్యత్కాలే వస్తుజాతం ఫలం వా ధాన్యమేవ చ ।

తద్యత్సర్వం బ్రాహ్మణేభ్యో దేయం వై హిత మిచ్ఛతా ॥

జలం చైవ సదా దేయమన్నం క్షుద్వ్యాధిశాంతయే ।

క్షేత్రం ధాన్యం తథాకమాన్న మన్నమేవం చతుర్విధమ్ ॥

యావత్కాలం యదన్నం వై భుక్త్వా శ్రవణమేధతే ।

తావత్ కృతస్య పుణ్యస్య త్వర్ధం దాతుర్న సంశయః ॥

గ్రహీతా హి గృహీతస్య దానాద్వై తపసా తథా ।

పాపసంశోధనం కుర్యాదన్యథా రౌరవం వ్రజేత్ ॥

ఏయే కాలముల యందు ఏయే వస్తువులు, ఫలములు, మరియు ధాన్యములు లభించునో, వాటి◌ినన్నిటినీ, హితము గోరు మానవుడు బ్రాహ్మణులకు ఈయవలెను (68). ఇత రులకు త్రాగునీటిని సర్వదా ఈయవలెను. ఆకలి అను రోగమును శాంతింపజేయుటకై అన్నము నీయవలెను. భూమిని, ధాన్యమును, బియ్యమును, భక్ష్య భోజ్య లేహ్య చోష్యములను నాలుగు విధముల అన్నమును దానము చేయవలెను (69). దాత పెట్టిన అన్నమును తినిన వ్యక్తి ఆ శక్తితో ఎంతవరకు శ్రవణాదులచే పుణ్యమును సంపాదించునో, దానిలో సగము పుణ్యము ఆ దాతకు లభించు ననుటలో సందేహము లేదు (70). దానమును స్వీకరించిన వ్యక్తి దానిలో కొంత భాగమును మరల దానము చేసి, మరియు తపస్సును చేసి, ఆ

పాపమును పోగొట్టుకొనవలెను. అట్లు గానిచో, రౌరవనరకమును పొందెదరు (71).

ఆత్మ విత్తం త్రిధా కుర్యాత్ ధర్మ వృద్ధ్యాత్మ భోగతః ।

నిత్యం నైమిత్తికం కామ్యం కర్మ కుర్యాత్తు ధర్మతః ॥

విత్తస్య వర్ధనం కుర్యాత్ వృద్ధ్యం శేన హి సాధకః ।

పాతేన మిత మేధ్యేన భోగం భాగాంశతశ్చరేత్ ॥

కృష్యర్జితే దశాంశం హి దేయం పాపస్య శుద్ధయే ।

శేషేణ కుర్యాద్ధర్మాది అన్యథా రౌరవం వ్రజేత్ ॥

అథవా పాపబుద్ధి స్స్యాత్ క్షయం వా సత్యమేష్యతి ।

వృద్ధి వాణిజ్యకే దేయః షడంశో హి విచక్షణైః ॥

మానవుడు తన వద్దనున్న ధనమును, ధర్మ, వృద్ధి, భోగముల కొరకు మూడు భాగములు చేసి, ధర్మ భాగముతో నిత్య, నైమిత్తిక, కామ్య కర్మలను చేయవలెను (72). వృద్ధి భాగముతో ధనమును వృద్ధి చేసుకొనవలెను. సాధకుడు భోగభాగముతో హితము, పవిత్రము నగు భోగమును మితముగా. సేవించవలేను (73). వ్యవసాయము వలన లభించే ధనములో పదవ వంతును పాప నిర్మూలన కొరకు దానము చేయవలెను.. మిగిలిన ధనముతో ధర్మ, వృద్ధి, భోగములను చేయవలెను. అట్లు గానిచో రౌరవ నరకమును పొందును (74); లేదా, పాపముతో నిండిన బుద్ధి కలవాడగును; లేదా నిశ్చితముగా వినాశమును పొందును. వివేకులైన వారు వ్యాపారములో లభించిన ధనములో ఆరవ భాగమును దానము చేయవలెను (75).

శుద్ధ ప్రతిగ్రహే దేయ శ్చతుర్థాంశో ద్విజోత్తమైః ।

అకస్మాదుత్థితేర్థ హి దేయమర్ధం ద్విజోత్తమైః ॥

అసత్ప్రతిగ్రహం సర్వం దుర్దానం సాగరే క్షిపేత్ ।

ఆహూయ దానం కర్తవ్య మాత్మభోగ సమృద్ధయే ॥

పృష్టం సర్వం సదా దేయ మాత్మ శక్త్యనుసారతః ।

జన్మాంతరే ఋణీ హి స్యాదదత్తే పృష్ట వస్తుని ॥

పరేషాం చ తథా దోషం న ప్రశంసే ద్విచక్షణః ।

విశేషేణ తథా బ్రహ్మాన్ శ్రుతం దృష్టం చ నో వదేత్ ॥

బ్రాహ్మణులు తాము పొందిన పవిత్రమగు ప్రతిగ్రహములో నాల్గవ వంతును, అకస్మాత్తుగా లభించన ధనములో సగమును దానము చేయవలెను (76). అపవిత్రమగు ప్రతి గ్రహము వలన లభించిన సర్వమును సముద్రములో పడవేయవలెను. మానవుడు తనకు భోగభాగ్యములు కలుగుట కొరకై విద్వాంసులను ఆహ్వానించి, దానము చేయవలెను (77). యాచకుడు అడిగిన వాటిని సర్వమును తన శక్తి మీరకుండగా దానము చేయవలెను. కోరిన వస్తువును దానము చేయనిచో, కోరబడినవాడు ఆ ఋణమును మరుజన్మలో తీర్చవలయును (78). వివేకులు ఇతరుల దోషమును వర్ణించరాదు. ఓ బ్రాహ్మణులారా! మనము కనిన, లేక వినిన పరదోషములను ప్రకటించరాదు (79).

న వదేత్సర్వ జంతూనాం హృది రోషకరం బుధః ।

సంధ్యయో రగ్ని కార్యం చ కుర్యా దైశ్వర్య సిద్ధయే ॥

అశక్తస్త్వేకకాలే వా సూర్యాగ్నీ చ యథావిధి ।

తండులం ధాన్యమాజ్యం వా ఫలం కందం హవిస్తథా ॥

స్థాలీపాకం తథా కుర్యా ద్య థాన్యాయం యథావిధి ।

ప్రధానహోమ మాత్రం వా హవ్యాభావే సమాచరేత్ ॥

నిత్య సంధాన ముక్తం తమజస్రం విదుర్బుధాః ।

అథవా జపమాత్రం వా సూర్యవందనమేవ చ ॥

వివేకి ఇతరుల హృదయమునకు దుఃఖమును కలిగించే విధంగా పలుకరాదు. ఐశ్వ్వర్య ప్రాప్తి కొరకై ఉభయసంధ్యలలో అగ్నిహోత్రమును అనుష్ఠించవలెను (80). రెండుసార్లు అగ్నిహోత్రమును చేయుటకు శక్తి లేనిచో ఏకకాలము నందైననూ సూర్యాగ్నులకు బియ్యము, ధాన్యము, నేయి, పండు, దుంప ఇత్యాది హవిస్సును యథాశాస్త్రముగా అర్పించవలెను (81). మరియు, యథావిధిగా స్థాలీపాకమును చేయవలెను. హవిస్సు లేనిచో ప్రధాన హోమమునైననూ చేయవలెను (82). ఏనాడూ ఆరిపోని అగ్నిని విద్వాంసులు అజస్రమని పిలుతురు. అట్లు అగ్నిని ఉపాసించలేనివాడు జపమునైననూ, కనీసము సూర్యునకు నమస్కారమునైననూ చేయవలెను (83).

ఏవమాత్మార్థినః కుర్యునర్థార్థీ చ యథావిధి।

బ్రహ్మయజ్ఞరతా నిత్యం దేవపూజారతాస్తథా ॥

అగ్ని పూజా పరా నిత్యం గురుపూజా రతాస్తథా ।

బ్రాహ్మణానాం తృప్తి కరాస్సర్వే స్వర్గస్య భాగినః ॥

ఇతి శ్రీ శివ మహా పురాణే విద్యేశ్వర సంహితాయాం త్రయోదశోధ్యాయః ॥

ఆత్మ జ్ఞానమును గోరువారు, మరియు ధనమును కోరువారు ఈ విధముగా యథాశాస్త్రముగా ఉపాసించవలెను. బ్రహ్మయజ్ఞమును శ్రద్ధతో అనుష్ఠించువారు, ప్రతిదినము ఈశ్వరుని పూజించువారు (84), అగ్ని ఉపాసనాపరులు, గురు శుశ్రూషను శ్రద్ధగా చేయువారు, బ్రాహ్మణులకు తృప్తిని కలిగించువారు వీరందరు స్వర్గమును పొందెదరు (85).

శ్రీ శివ మహా పురాణములోని విద్యేశ్వర సంహిత యందు పదమూడవ అధ్యాయము ముగిసినది.

14 – మూడు యజ్ఞములు – ఏడు వారములు

ఋషయ ఊచుః ।

అగ్ని యజ్ఞం దేవయజ్ఞం బ్రహ్మయజ్ఞం తథైవ చ ।
గురుపూజాం బ్రహ్మతృప్తిం క్రమేణ బ్రూహి నః ప్రభో ॥

ఋషులు ఇట్లు పలికిరి –

ఓ మహానుభావా! అగ్ని యజ్ఞ, దేవయజ్ఞ, బ్రహ్మ యజ్ఞములను, గురుపూజను, బ్రహ్మ తృప్తిని గురించి మాకు క్రమముగా వివరింపుము (1).

సూత ఉవాచ ।

అగ్నౌ జుహోతి యద్ద్రవ్యమగ్ని యజ్ఞస్స ఉచ్యతే ।
బ్రహ్మచర్యాశ్రమస్థానాం సమిదాధాన మేవ హి ॥
సమిదగ్నౌ వ్రతాద్యం చ విశేషయజనాదికమ్ ।
ప్రథమా శ్రమిణా మేవం యావదౌపాసనం ద్విజాః ॥
ఆత్మ న్యారోపితాగ్నీనాం వనినాం యతినాం ద్విజాః ।
హితం చ మితమే ధ్యాన్నం స్వకాలే భోజనం హుతిః ॥
ఔపాసనాగ్ని సంధానం సమారభ్య సురక్షితమ్ ।
కుండే వాప్యథ భాండే వా తదజస్రం సమీరితమ్ ॥

సూతుడిట్లు పలికెను –

అగ్ని యందు హోమద్రవ్యమును సమర్పించే కర్మకు అగ్ని యజ్ఞమని పేరు. ఓ ద్విజులారా! బ్రహ్మ చర్యము అనే మొదటి ఆశ్రమము నందు ఉండువారు అగ్ని యందు సమిధలను హోమము చేయవలెను (2). వ్రతములను పాలించవలెను. గృహస్థాశ్రమమును స్వీకరించి, ఔపాసన కర్మను చేయునంతవరకు విశేష యజ్ఞములను చేయవలెను (3). ఓ ద్విజులారా! ఆత్మ యందు ఆవాహన చేయబడిన అగ్నులు గల వానప్రస్థులకు, యతులకు హితకరము, పవిత్రమునగు ఆహారమును మితముగా సకాలములో భుజించుటయే అగ్ని యజ్ఞము అగును (4). ఔపాసనాగ్నిని స్థాపించిన నాటి నుండి ఒక భాండములో గాని, గర్తములో గాని ఆరిపోకుండా సురక్షితముగా నుంచినచో, దానికి అజస్రము అని పేరు (5).

అగ్ని మాత్మన్యరణ్యాం వా రాజదైవవశాత్ ధ్రువమ్ ।

అగ్ని త్యాగ భయాదుక్తం సమారోహితముచ్యతే ॥

సంపత్కరీ తథా జ్ఞేయా సాయమగ్న్యాహుతిర్ద్విజాః ।

ఆయుష్క రీతి విజ్ఞేయా ప్రాతస్సూర్యా హుతి స్తథా ॥

అగ్ని యజ్ఞో హ్యయం ప్రోక్తా దివా సూర్యనివేశనాత్ ।

ఇంద్రా దీన్సకలాన్దేవా నుద్ది శ్యాగ్నౌ జహోతి యత్ ॥

దేవయజ్ఞం హి తం విద్యాత్ స్థాలీపాకాదికాన్ క్రతూన్ ।

చౌలాదికం తథా జ్ఞేయం లౌకికాగ్నౌ ప్రతిష్ఠితమ్ ॥

రాజ భయము వలన గానీ, దైవము ప్రతికూలమగుట వలన గాని, అగ్నిని సంరక్షించలేని పరిస్థితిలో ఆత్మ యందు, లేక అరణి యందు న్యాసము చేయబడిన అగ్నికి సమారోపితమని పేరు (6). ఓ ద్విజులారా! సాయంకాలమందు అగ్ని యందీయబడిన ఆహుతి సంపత్తును కలిగించును. ఉదయము ఈయబడిన ఆహుతి ఆయుర్వృద్ధిని కలిగించును (7). పగలు అగ్ని సూర్యుని యందు ఉంచబడును. కావున, ఈ ఆహుతులకు అగ్ని యజ్ఞము అని పేరు వచ్చినది. స్థాలీపాకాది క్రతువులలో ఇంద్రాది దేవతల. నుద్దేశించి అగ్ని యందు హోమము చేయుదురు (8). అది దేవయజ్ఞ మనబడును. చూడా కరణాది సంస్కారములలో లౌకికాగ్ని యందు చేయబడే హోమము కూడ దేవయజ్ఞమనబడును (9).

బ్రహ్మ యజ్ఞం ద్విజః కుర్యాత్ దేవానాం తృప్తయేసకృత్ ।

బ్రహ్మయజ్ఞ ఇతి ప్రోక్తో వేదస్యాధ్యయనం భవేత్ ॥

నిత్యానంతరమాసాయం తతస్తు న విధీయతే ।

అనగ్నౌ దేవయజనం శృణుత శ్రద్ధయాదరాత్ ॥

బ్రాహ్మణుడు దేవతల తృప్తి కొరకు నిత్యము బ్రహ్మయజ్ఞమును చేయవలెను. వేదాధ్యయనమునకు బ్రహ్మయజ్ఞమనీ పేరు (10). ఉదయము నిత్యకర్మను ఆచరించి, తరువాత సాయంకాలము వరకు వేదమును పఠించవలెను. రాత్రి యందు వేదపఠనమునకు విధి లేదు. అగ్ని లేకుండగనే చేయు దేవయజ్ఞమును సాదరముగా వినిపించెదను. శ్రద్ధగా వినుడు.

ఆది సృష్టౌ మహాదేవః సర్వజ్ఞః కరుణాకరః।

సర్వ లోకోపకారార్థం వారాన్ కల్పితవాన్ ప్రభుః ॥

సంసారవైద్య స్సర్వజ్ఞ స్సర్వ భేషజ భేషజమ్ ।

ఆదావారోగ్య దం వారం స్వవారం కృతవాన్ ప్రభుః ॥

సంపత్కరం స్వమాయాయా వారం చ కృతవాంస్తతః ।

జననే దుర్గతి క్రాంత్యై కుమారస్య తతః పరమ్ ॥

ఆలస్య దురతి క్రాంత్యై వారం కల్పితవాన్ ప్రభుః ।

రక్షకస్య తథా విష్ణోర్లో కానాం హిత కామ్యయా ॥

పుష్ట్యర్థం చైవ రక్షార్థం వారం కల్పి తవాన్ ప్రభుః ।

ఆయుష్కరం తతో వార మాయుషాం కర్తురేవ హి ॥

త్రైలో క్య సృష్టి కర్తుర్హి బ్రహ్మణః పరమేష్ఠినః ।

జగదాయుష్య సిద్ధ్యర్థం వారం కల్పితవాన్ ప్రభుః ॥

సర్వజ్ఞుడు, కరుణా సముద్రుడు, సర్వ సమర్థుడు నగు మహాదేవుడు సృష్ట్యాది యందు సర్వప్రాణుల క్షేమము కొరకై వారములను కల్పించెను (12). సంసారమనే రోగమునకు వైద్యుడు, సర్వజ్ఞుడు, సర్వ సమర్థుడు నగు శివుడు ఔషధములలో కెల్ల ఔషధమై ఆరోగ్యము నిచ్చు తన వారమును ముందుగా చేసెను (13). తరువాత సంపత్తుల నిచ్చే, తన మాయ యొక్క వారమును, ఆ తరువాత జన్మ సమయములో శిశువు యొక్క కష్టములను దాటుట కొరకై కుమారవారమును చేసెను (14). లోక కల్యాణమును చేయగోరి సర్వ సమర్థుడగు శివుడు, సోమరితనమును పోగొట్టే, రక్షకుడగు విష్ణువు యొక్క వారమును మానవుల పుష్టి కొరకు, రక్షణ కొరకు కల్పించెను (15). జగన్నాథుడగు శివుడు తరువాత, ముల్లో కములను సృష్టించి ప్రాణుల ఆయుష్షులను నిర్ణయించే (16) పరమేష్ఠియగు బ్రహ్మ యొక్క ఆయుర్వృద్ధికరమగు వారమును మానవులకు ఆయుషు లభించుట కొరకై కల్పించెను (17).

ఆదౌ త్రైలోక్య వృద్ధ్యర్థం పుణ్యపాపే ప్రకల్పితే ।

తయోః కర్త్రోస్తతో వార మింద్రస్య చ యమస్య చ ॥

భోగప్రదం మృత్యుహరం లోకానాం చ ప్రకల్పితమ్ ।

ఆదిత్యాదీన్ స్వస్వరూపాన్ సుఖదుఃఖస్య సూచకాన్ ॥

వారేశాన్ కల్ప యిత్వాదౌ జ్యోతిశ్చక్రే ప్రతిష్ఠితాన్ ।

స్వస్వవారే తు తేషాం తు పూజా స్వస్వ ఫలప్రదా ॥

ఆరోగ్యం సంపదశ్చైవ వ్యాధీనాం శాంతిరేవ చ ।

పుష్టిరాయుస్తథా భోగో మృతేర్హాని ర్యథాక్రమమ్॥

సృష్ట్యాది యందు ముల్లోకముల అభివృద్ధి కొరకు పుణ్యపాపములు కల్పిం్ప్రింపబడెను. తరువాత, వాటి పాలకులగు ఇంద్ర, యములకు వారములు కల్పింపబడెను (18). ఈ రెండు వారములు మానవులకు భోగముల నిచ్చి, మృత్యువును హరించును. మానవులకు సుఖదుఃఖములను సూచించునట్టియు, శివస్వరూపులైనట్టియు, వారములకు ప్రభువులైన ఆదిత్యాది దేవతలను (19) శివుడు సృష్ట్యాది యందు గ్రహమండలము నందు ప్రతిష్ఠించెను. ఆయా దేవతల వారములలో వారిని పూజించుట వలన ఆయా ఫలములు కలుగును (20). ఆరోగ్యము, సంపదలు, వ్యాధి నాశము, పుష్టి ఆయుర్దాయము, భోగము, అమృతత్వము అను ఫలములు క్రమముగా కలుగును (21).

వారక్రమఫలం ప్రాహుర్దేవప్రీతి పురస్సరమ్ ।

అన్యేషామపి దేవానాం పూజాయాః ఫలదశ్శివః ॥

దేవానాం ప్రీతయే పూజా పంచధైవ ప్రకల్పితా ।

తత్తన్మంత్ర జపో హోమో దానం చైవ తపస్తథా ॥

స్థండిలే ప్రతిమాయాం చ హ్యగ్నౌ బ్రాహ్మణ విగ్రహే ।

సమారాధన మిత్యేవం షోడశైరుపచారకైః ॥

ఉత్తరోత్తర వైశిష్ట్యా త్పూర్వా భావే తథోత్తరమ్ ।

ఆయా దేవతలు,సంతసించినచో, క్రమముగా ఆయా వారఫలములు కలుగును. ఇతర దేవతలను పూజించిననూ, ఫలము నిచ్చువాడు శివుడు మాత్రమే (22). దేవతల ప్రీతి కొరకు ఐదు విధముల పూజ కల్పించబడినది. ఆయా మంత్రముల జపము, హోమము, దానము, తపస్సు (23), మరియు సమారాధనము అనునవి ఐదు విధములు. సమారాధన మనగా వేదిని, ప్రతిమను, అగ్నిని, లేక బ్రాహ్మణుని షోడశోపచారములతో పూజించవలెను (24). ఈ నాలుగింటిలో ముందు దాని కంటే తరువాతది గొప్పది గనుక, పూర్వము లేకున్ననూ ఉత్తరమును పూజించవలెను.

నేత్రయో శ్శిరసో రోగే తథా కుష్ఠస్య శాంతయే ॥

ఆదిత్యం పూజయిత్వా బ్రాహ్మణాన్ భోజయేత్తతః ।

దినం మాసం తథా వర్షం వర్షత్రయ మథాపి వా ॥

ప్రారబ్ధం ప్రబలం చేత్ స్యాన్నశ్యే ద్రో గజరాదికమ్ ।

జపాద్యమిష్టదేవస్య వారాదీనాం ఫలం విదుః ॥

పాపశాంతి ర్విశేషేణ హ్యాదివారే నివేదయేత్ ।

ఆదిత్య స్యైవ దేవానాం బ్రాహ్మణానాం విశిష్టదమ్ ॥

నేత్రరోగము, శిరోరోగము, మరియు కుష్టురోగము తగ్గుట కొరకై (25) ఆదిత్యుని పూజించి, బ్రాహ్మణులకు భోజనమిడవలేను. ఈ విధముగా ఒక దినము, మాసము, సంవత్సరము, లేక మూడు సంవత్సరములు చేయవలెను (26). అపుడు రోగము నిచ్చిన ప్రారబ్ధము బలీయమైననూ, రోగము, వృద్ధాప్యము మొదలగునవి తొలగిపోవును. ఆయా వారములలో ఇష్టదేవత నుద్దేశించి జపాదులను చేసినచో, ఆయా ఫలములు లభించును (27). ఆదివారమునాడు ఆదిత్యుని, ఇతర దేవతలను, బ్రాహ్మణులను పూజించినచో, పాపములు తొలగి గొప్ప ఫలము లభించును (28).

సోమవారే చ లక్ష్మ్యాదీన్ సంపదర్థే యజేద్బుధః ।
ఆజ్యాన్నేన తథా విప్రాన్ సపత్నీ కాంశ్చ భోజయేత్ ॥
కాల్యాదీన్ భౌమవారే తు యజేద్రోగ ప్రశాంతయే ।
మాషముద్గాఢకాన్నేన బ్రాహ్మణాంశ్చైవ భోజయేత్ ॥
సౌమ్యవారే తథా విష్ణుం దధ్యన్నేన యజేద్బుధః ।
పుత్ర మిత్ర కలత్రాది పుష్టిర్భవతి సర్వదా ॥
ఆయుష్కామో గురో ర్వారే దేవానాం పుష్టిసిద్ధయే ।
ఉపవీతేన వస్త్రేణ క్షీరాజ్యేన యజేదుధః ॥
భోగార్థం భృగువారే తు యజేద్దేవాన్ సమాహితః ।
షడ్రసోపేతమన్నం చ దద్యా బ్రాహ్మణ తృప్తయే ॥
స్త్రీణాం చ తృప్తయే తద్వత్ దేయం వస్త్రాదికం శుభమ్ ।

వివేకి సోమవారము నాడు సంపద కొరకై లక్ష్మి మొదలగు దేవతలను ఆరాధించి, బ్రాహ్మణ దంపతులకు నేయి అన్నమును భోజనము పెట్టవలెను (29). మంగల వారము నాడు రోగములు తగ్గుట కొరకై కాళి మొదలగు దేవతలను పూజించి, మినుము, కంది, పెసర పప్పులతో బ్రాహ్మణులకు భోజనము పెట్టవలెను (30). బుధవారమునాడు పండితుడు పెరుగు అన్నమును నైవేద్యమిడి విష్ణువును ఆరాధించవలెను. అట్లు చేసినచో, కుమారులు, మిత్రులు, భార్య మొదలగు వారికి అన్ని కాలముల యందు ఆరో గ్యము కలుగును (31). ఆయుష్షును, ఆరో గ్యమును కోరే వివేకి గురువారమునాడు దేవతలను ఉపవీతముతో, వస్త్రములతో, పాలతో, నేయితో అర్చించవలెను (32). శుక్రవారమునాడు శ్రద్ధ గలవాడై దేవతలను పూజించినచో, భోగములు కలుగును. బ్రాహ్మణుల తృప్తి కొరకు షడ్రుచులతో కూడిన అన్నమును ఇచ్చుటయే గాక (33), స్త్రీల తృప్తి కొరకు శుభమగు వస్త్రములు మొదలగు వాటిని ఈయవలెను.

అపమృత్యుహరం మందే రుద్రాదీంశ్చ యజేద్బుధః ॥
తిలహోమేన దానేన తిలాన్నేన చ భోజయేత్ ।
ఇత్థం యజేచ్చ విబుధానారోగ్యాది ఫలం లభేత్ ॥
దేవానాం నిత్య యజనే విశేష యజమేవ చ ।
స్నానే దానే జపే హోమే బ్రాహ్మణానాం చ తర్పణే ॥
తిథి నక్షత్ర యోగే చ తత్తద్దేవ ప్రపూజనే ।
ఆదివారాది వారేషు సర్వజ్ఞో జగదీశ్వరః ॥
తత్తద్రూపేణ సర్వేషా మారోగ్యాది ఫలప్రదః ।

శనివారము నాడు రుద్రాది దేవతల నారాధించు వివేకి అపమృత్యువు నుం ండి తప్పించుకొనును (34). ఆనాడు తిలలతో హోమము చేసి, తిలలను దానమిచ్చి, తిలాన్నముతో పండితులకు భోజనము నిడినచో, ఆరోగ్యము మొదలగు ఫలములు లభించును (35). దేవతలను నిత్యము ఆరాధించవలెను. తీర్థములో స్నానమాడి, జప హోమ దానములను చేయవలెను. బ్రాహ్మణులను సంతోషపెట్టవలెను (36), ఆది మొదలగు వారములలో తిథి నక్షత్రములు కలిసి వచ్చినప్పుడు ఆయా దేవతలను పూజించవలెను. సర్వజ్ఞుడు, జగత్ప్రభువు నగు శివుడు (37) ఆయా దేవతల రూపములో భక్తులందరికీ ఆరోగ్యము మొదలగు ఫలముల నిచ్చును.

దేశకాలానుసారేణ తథా పాత్రానుసారతః ॥
ద్రవ్య శ్రద్ధానుసారేణ తథా లోకానుసారతః ।
తారతమ్య క్రమాద్దేవస్త్వారో గ్యాదీన్ ప్రయచ్ఛతి ॥
శుభాదావశుభంతే చ జన్మర్ క్షేషు గృహే గృహే ।
ఆరో గ్యాది సమృధ్యర్థ మాదిత్యా దీన్ గ్రహాన్ యజేత్ ॥
తస్మాద్వై దేవ యజనం సర్వాభీష్ట ఫలప్రదమ్ ।
సమంత్రకం బ్రాహ్మణానాం అన్యేషాం చైవ తాంత్రికమ్ ॥
యథా శక్త్యను రూపేణ కర్తవ్యం సర్వదా నరైః ।
సప్తస్వపి చ వారేషు నరై శ్శుభఫలేప్సుభిః ॥

దేశము, కాలము, పాత్రల కనుగుణముగా (38), ద్రవ్యము, శ్రద్ధ, మరియు లోకములకు, తారతమ్యములకు అనురూపముగా మహాదేవుడు ఆరోగ్యము మొదలగు ఫలముల నిచ్చును (39). గృహస్థుడు తన గృహములో శుభకర్మలకు ఆదియందు, అశుభ కర్మలకు అంతము నందు, జన్మ నక్షత్రము నాడు ఆరోగ్యాది సమృద్ధులు సిద్ధించుట కొరకు ఆదిత్యాది గ్రహములను పూజించవలెను (40). దేవతారాధనము కోరిన ఫలముల నన్నిటినీ ఇచ్చును. బ్రాహ్మణులు మంత్రయుక్తముగను, ఇతరులు తంత్రయుక్తముగను దేవయజ్ఞమును చేయవలెను (41). శుభ ఫలమును గోరు మానవులు ఏడు వారములలో తమ శక్తికి అనురూపముగా దేవపూజను చేయవలెను (42).

దరిద్రస్తపసా దేవాన్ యజే దాఢ్యో ధనేన హి ।
పునశ్చైవం వీధం ధర్మం కురుతే శ్రద్ధయా సహ ॥
పునశ్చ భోగాన్వివిధాన్ భుక్త్వా భూమౌ ప్రజాయతే ।
ఛాయాం జలాశయం బ్రహ్మ ప్రతిష్ఠాం ధర్మ సంచయమ్ ॥
సర్వం చ విత్తవాన్ కుర్యాత్సదా భోగప్రసిద్ధయే ।
కాలాచ్చ పుణ్యపాకేన జ్ఞానసిద్ధిః ప్రజాయతే ॥
య ఇమం శృణుతే ధ్యాయం పఠతే వా నరో ద్విజాః ।
శ్రవణ స్యోపకర్తా చ దేవయజ్ఞ ఫలం లభేత్ ॥
ఇతి శ్రీ శివ మహా పురాణే విద్యేశ్వర సంహితాయాం చతుర్దశోధ్యాయః ॥

దరిద్రుడు తపస్సుతో దేవతల నారాధించవలెను. ధనికుడు ధనమును వినియోగించి, శ్రద్ధతో దేవపూజనము మొదలగు ధర్మముల ననుష్ఠించినచో (43) పరలోకములో వివిధ భోగముల ననుభవించి, మరల భూలోకములో జన్మించును. నీడనిచ్చే చెట్లను పాతుట, చెరువులను తవ్వించుట, వేద పాఠశాలలను స్థాపించుట ఇత్యాది అనేక ధర్మ కార్యములను (44) ధనవంతుడు చేసినచో, అనేక భోగములను పొందును. అట్టి దాత కాలక్రమములో పుణ్య ప్రభావముచే జ్ఞానసిద్ధిని కూడ పొందును (45). ఓ ద్విజులారా! ఏ మానవుడైతే ఈ అధ్యాయమును వినునో, పఠించునో, వినుటకు సహకరించునో, అతడు దేవయజ్ఞ ఫలమును పొందును (46).

శ్రీ శివ మహా పురాణములోని విద్యేశ్వర సంహిత యందు పదునాలుగవ అధ్యాయము ముగిసినది.

15 – దానము – దేశ కాల పాత్రలు

ఋషయ ఊచుః ।

దేశాదీన్ క్రమశో బ్రూహి సూత సర్వార్థ విత్తమ ।

సూత ఉవాచ ।

శుద్ధం గృహం సమఫలం దేవయజ్ఞాది కర్మసు ॥

తతో దశగుణం గోష్ఠం జలతీరం తతో దశ ।

తతో దశగుణం బిల్వతులస్యశ్వత్థ మూలకమ్ ॥

తతో దేవాలయం విద్యాతీర్థ తీరం తతో దశ ।

తతో దశగుణం నద్యాస్తీర్ద నద్యాస్తతో దశ ॥

సప్త గంగానదీ తీరం తస్యా దశగుణం భవేత్ ।

ఋషులు ఇట్లు పలికిరి –

సర్వ విషయములు తెలిసిన వారిలో శ్రేష్టుడవగు ఓ సూతా! మాకు దేశము, కాలము మొదలగు వాటిని క్రమముగా చెప్పుము.

సూతుడు ఇట్లు పలికెను –

దేవయజ్ఞము మొదలగు కర్మల యందు శుద్ధ గృహము సమఫలమును ఇచ్చును (1), గోశాల దాని కంటే పదింతల ఫలమును, జలాశయతీరము దాని కంటే పదిరెట్లు ఫలమును, మారేడు, తులసి, రావిచెట్ల మూలము దాని కంటే పది రెట్లు ఫలమును ఇచ్చును (2). దేవాలయము దాని కంటే పదిరెట్లు ఫలమును, తీర్థము యొక్క తీరము దాని కంటే పదిరెట్లు ఫలమును, నదీతీరము దాని కంటే పదిరెట్లు ఫలమును ఇచ్చును (3). సప్త గంగలనే నదుల తీరములు దాని కంటే పదిరెట్లు ఫలము నిచ్చును.

గంగా గోదావరీ చైవ కావేరీ తామ్రపర్ణికా ॥

సింధుశ్చ సరయూ రేవా సప్తగంగాః ప్రకీర్తితాః ।

తతోఽబ్ధితీరం దశ చ పర్వతాగ్రే తతో దశ ॥

సర్వస్మా దధికం జ్ఞేయం యత్ర వా రోచతే మనః ।

కృతే పూర్ణఫలం జ్ఞేయం యజ్ఞదానాదికం తథా ॥

త్రేతాయుగే త్రిపాదం చ ద్వాపరర్ధం సదా స్మృతమ్ ।

కలౌ పాదం తు విజ్ఞేయం తత్పాదోనం తతోర్ధకే ॥

గంగ, గోదావరి, కావేరి, తామ్రపర్ణి (4), సింధు, సరయూ, రేవా నదులకు సప్తగంగలని పేరు. సముద్రతీరము వాటి కంటే పదిరెట్లు ఫలమును, దాని కంటే పదిరెట్లు ఫలమును పర్వత శిఖరము ఇచ్చును (5). మనస్సునకు నచ్చిన స్థలము అన్నిటికంటే అధికమగు ఫలము నిచ్చును. యజ్ఞదానాది కర్మలకు కృతయుగములో సంపూర్ణఫలము (6), త్రేతాయుగములో నాల్గింట మూడువంతుల ఫలము, ద్వాపరములో సగము ఫలము లభించునని చెప్పబడినది. కలియుగములో నాల్గవ వంతు ఫలము లభించును. కలియుగములో సగకాలము పూర్తి అయిన పిదప నాల్గవ వంతు కంటే కూడ తక్కువ ఫలము లభించునని తెలియవలెను (7).

శుద్ధాత్మన శ్శుద్ధదినం పుణ్యం సమఫలం విదుః ।
తస్మాద్దశగుణం జ్ఞేయం రవి సంక్రమణే బుధాః ॥
విషువే తద్దశగుణమయనే తద్దశ స్మృతమ్ ।
తద్దశ మృగ సంక్రాంతౌ తచ్చంద్రగ్రహణే దశ ॥
తతశ్చ సూర్య గ్రహణే పూర్ణకాలోత్తమే విదుః ।
జగద్రూపస్య సూర్యస్య విషయోగాచ్చ రోగదమ్ ॥
అత ద్విషశాంత్యర్థం స్నానదాన జపాంశ్చరేత్ ।
విషశాంత్యర్థకాలత్వాత్స కాలః పుణ్యదః స్మృతః ॥

శుద్ధమైన మనస్సుతో పవిత్రమైన దినమున పుణ్య కర్మను చేసినచో, సమ (శాస్త్రోక్తత) ఫలము లభించునని చెప్పెదరు. ఓ విద్వాంసులారా! రవి సంక్రమణము నాడు చేసినచో, దానికి పదిరెట్లు ఫలము లభించును (8). సూర్యుడు విషువరేఖపై నుండగా చేసినచో దానికి పదిరెట్లు ఫలము లభించును. దక్షిణాయన ఆరంభదినమున చేసినచో, దానికి పదిరెట్లు ఫలము లభించును. మకర సంక్రాంతినాడైనచో దాని కంటే పదిరెట్లు, చంద్ర గ్రహణము నాడు దాని కంటే కూడ పదిరెట్లు ఫలము లభించును (9). దాని కంటే ఉత్తమమైనది, పూర్ణ ఫలము నిచ్చునది సూర్య గ్రహణకాలమని పెద్దలు చెప్పుదురు. జగత్తునకు రూపము నను గ్రహించు సూర్యుడు రాహుగ్రస్తుడగుటచే (10), ఆ దోషము శాంతించుట కొరకై స్నాన, దాన, జపములను చేయవలెను. ఆ కాలము దోషశాంతిని చేయు కాలము గనుక, పుణ్యకాలమని చెప్పబడినది (11).

జన్మర్ క్షే చ వ్రతాంతే చ సూర్య రాగోపమం విదుః ।
మహతాం సంగకాలశ్చ కోట్యర్క గ్రహణం విదుః ॥
తపో నిషా జ్ఞాన నిషా యోగినో యత యస్తథా।
పూజాయాః పాత్రవేతే హి పాపసంక్షయ కారణమ్ ॥
చతుర్వింశతి లక్షం వా గాయత్ర్యా జపసంయుతః ।
బ్రాహ్మణస్తు భవేతా త్రం సంపూర్ణఫల భోగదమ్ ॥
పతనాత్త్రాయత ఇతి పాత్రం శాస్త్రే ప్రయుజ్యతే ।
దాతుశ్చ పాతకాత్త్రాణ త్పాత్ర మిత్య భిధీయతే ॥

జన్మ నక్షత్రము వచ్చిన దినము, వ్రతము పూర్తి అయిన దినము సూర్య గ్రహణ కాలముతో సమమైనవని చెప్పుదురు. మహా పురుషుల సంగమము కోటి సూర్య గ్రహణములతో సమానమైనదని చెప్పుదురు (12). తపోనిష్ఠులు, జ్ఞాన నిష్ఠులు, యోగులు మరియు యతులు పూజకు అర్హులు. వీరిని పూజించినచో, పాపములు నాశము చెందును (13). గాయత్రిని ఇరవై నాలుగు లక్షలు జపము చేసిన బ్రాహ్మణుడు సంపూర్ణ ఫలమును, భోగములను ఇచ్చు పాత్ర (దానమునకు అర్హుడు) అని చెప్పబడును (14). మానవుడు పతితుడు కాకుండా రక్షించే శాస్త్రమునకు పాత్రము అను పేరు గలదు. మరియు దాతను పాపముల నుండి రక్షించువాడు గనుక, యోగ్యుడగు ప్రతిగ్రహీత పాత్రము అనబడును (15).

గాయకం త్రాయతే పాతా ద్గాయత్రీత్యుచ్యతే హి సా ।
యథార్థ హీనో లోకేస్మిన్ పరస్యార్థం న యచ్ఛతి ॥
అర్థవానిహ యో లోకే పరస్యార్థం ప్రయచ్ఛతి ।
స్వయం శుద్ధో హి పూతాత్మా నరాన్ స త్రాతు మర్హతి ॥
గాయత్రీ జప శుద్ధో హి శుద్ధ బ్రాహ్మణ ఉచ్యతే ।
తస్మాదానే జపే హోమే పూజాయాం సర్వకర్మణి ।।
దానం కర్తుం తథా త్రాతుం పాత్రం తు బ్రాహ్మణోకర్హతి ।
అన్నయ్య క్షుధితం పాత్రం నారీనరమయాత్మకమ్ ॥

గానము (జపము) చేయువానిని పతితుడు కాకుండా రక్షించునది గాన గాయత్రీ ీ మంత్రమునకు ఆ పేరు వచ్చినది. ఈ లోకములో ధనములేని వాడు ఇతరులకు ధనము నీయజాలడు (16). ధనము గలవాడే ఇతరులకు ధనము నీయగల్గును. అటులనే, శుద్ధుడు, పవిత్రమైన అంతఃకరణ గలవాడు మాత్రమే ఇతర మానవులను రక్షించగలును (17). గాయత్రీ జపముచే శుద్ధిని పొందినవాడు శుద్ధ. బ్రాహ్మణుడనబడును. కావున, జప, హోమ, పూజాది సర్వ కర్మల యందు (18), మరియు దానమును చేయుటకు, స్వీకరించుటకు ఇట్టి బ్రాహ్మణుడు మాత్రమే అర్హుడగును. స్త్రీగాని, పురుషుడు గానీ, ఆకలిగొన్న వ్యక్తి అన్నమునకు పాత్రుడగును (19).

బ్రాహ్మణం శ్రేష్ఠమాహూయ యత్కాలే సుసమాహితమ్ ।
తదర్థం శబ్దమర్థంవా సద్బోధకమభీష్టదమ్ ॥
ఇచ్ఛావతః ప్రదానం చ సంపూర్ణ ఫలదం విదుః ।
యత్రశ్చానంతరం దత్తం తదర్థ ఫలదం విదుః ॥
యత్సేవకాయ దత్తం స్యాత్తత్పాద ఫలదం విదుః ।
జాతి మాత్రస్య విప్రస్య దీనవృత్తే ర్ద్విజర్షభాః ॥
దత్తమర్థం హి భోగాయ భూర్లోకే దశవార్షికమ్ ।
వేదయుక్తస్య విప్రస్య స్వర్గే హి దశవార్షికమ్ ॥
గాయత్రీ జపయుక్తస్య సత్యే హి దశవార్షికమ్ ।
విష్ణుభక్తస్య విప్రస్య దత్తం వైకుంఠదం విదుః ॥
శివభక్తస్య విప్రస్య దత్తం కైలాసదం విదుః ।
తత్తల్లోకోప భోగార్థం సర్వేషాం దానమిష్యతే ॥

శ్రేష్టుడు, నియత మనస్కుడు, మంచి ఆచార్యుడు నగు బ్రాహ్మణుని పిలిచి, గాయత్రీరీ మంత్రమును పూర్తిగా గాని, లేదా సగము గాని తెలుసుకున్నచో, కోర్కెలన్నియు ఈడేరును (20). ఒక వస్తువుపై ఇచ్ఛ గల వ్యక్తికి దానిని అడుగకుండగనే ఇచ్చినచో, సంపూర్ణ ఫలము లభించుననియు, అడిగిన తరువాత ఇచ్చినచో, సగము ఫలము లభించుననియు ఋషుల అభిప్రాయము (21). సేవకునకు ఇచ్చినచో, నాల్గవ వంతు ఫలము లభించును. ఓ ద్విజ శ్రేష్టులారా! పుట్టుకతో బ్రాహ్మణుడై దీనముగా జీవించుచున్న వానికి (22), ధనము నిచ్చినచో,

భూలోకములో పది సంవత్సరములు భోగములు దాతకు లభించును. అదే ధనమును, వేద వేత్తయగు విప్రున కిచ్చినచో, స్వర్గములో పది సంవత్సరములు భోగములు లభించును (23). గాయత్రీ జపము చేయువానికి ఇచ్చిన పది సంవత్సరములు సత్యలోకములో భోగములు కలుగును. విష్ణుభక్తుడగు విప్రున కిచ్చినచో, వైకుంఠము (24), శివభక్తుడగు విప్రునకిచ్చినచో కైలాసము లభించునని చెప్పెదరు. వీరందరికీ దానము చేసినచో, ఆయా లోకములన్నింటి యందు భోగములు లభించును (25).

దశాంగమన్నం విప్రస్య భానువారే దదన్నరః ।

పరజన్మని చారోగ్యం దశవర్షం సమశ్నుతే ॥

బహుమాన మథాహ్వాన మభ్యంగం పాదసేవనమ్ ।

వాసో గంధాద్యర్చనం చ ఘృతాపూప రసోత్తరమ్ ॥

షడ్రసం వ్యంజనం చైవ తాంబూలం దక్షిణోత్తరమ్ ।

నమశ్చానుగమశ్చైవ స్వన్నదానం దశాంగకమ్ ॥

దశాంగమన్నం విప్రేభ్యో దశభ్యో వై దదన్నరః ।

అర్కవారే తథాకర్ రోగ్యం శతవర్షం సమశ్నుతే ॥

సోమవారాది వారేషు తత్తద్వారగుణం ఫలమ్ ।

అన్నదానస్య విజ్ఞేయం భూర్లోకపరజన్మని ॥

బ్రాహ్మణునకు ఆదివారము నాడు పది అంగములతో కూడిన అన్నమును పెట్టినచో ో, దాతకు మరుజన్మలో పది సంవత్సరములు . ఆరోగ్యము లభించును (26). ఆదరము, ఆహ్వానము, అభ్యంగన స్నానము, పాదసేవ, వస్త్రము, గంధాదులతో పూజ, నేతి అప్పములతో (27) పచ్చళ్లతో కూడిన షడ్రసోపేత భోజనము మరియు తాంబూలము, దక్షిణ, నమస్కారము, కొంతదూరము వెళ్లి సాగనంపుట అను పది అంగములతో కూడిన, యోగ్యమగు అన్నమును పెట్టవలెను (28). దశాంగములతో కూడిన అన్నమును ఆదివారమునాడు పదిమంది బ్రాహ్మణులకు పెట్టిన వ్యక్తి వంద సంవత్సరములు ఆరోగ్యముతో జీవించును (29). సోమ మొదలగు వారములలో . అన్నదానము చేసినచో ఇహలోక పరలో కములలో, దాని ఫలము వారసంఖ్యను బట్టి అన్ని రెట్లు అగునని తెలియవలెను (30).

సప్తస్వపి చ వారేషు దశభ్యశ్చ దశాంగకమ్ ।

అన్నం దత్త్వా శతం వర్షమారో గ్యాదిక మశ్నుతే ॥

ఏవం శతేభ్యో విప్రేభ్యో భానువారే దదన్నరః ।

సహస్ర వర్ష మారోగ్యం శర్వలోకే సమశ్నుతే ॥

సహస్రభ్యస్తథా దత్త్వా యుతవర్షం సమశ్నుతే ।

ఏవం సోమాది వారేషు విజ్ఞేయం ఏ విపశ్చితా ॥

భానువారే సహస్రాణాం గాయత్రీ పూత చేతసామ్ ।

అన్నం దత్త్వా సత్యలోకే హ్యారో గ్యాది సమశ్నుతే ॥

అయుతానాం తథా దత్వా విష్ణులోకే సమశ్నుతే ।

అన్నం దత్వా తు లక్షాణాం రుద్రలోకే సమశ్నుతే ॥

ఏడు వారముల యందు పదిమందికి దశాంగములతో కూడిన అన్నము నిడినచో, వంద సంవత్సరములు ఆరోగ్యము మొదలగు ఫలములను పొందును (31). ఇదే విధముగా ఆదివారము నాడు వందమంది బ్రాహ్మణులకు అన్నము నిడినచో, శివలోకము నందు వేయి సంవత్సరములు ఆరోగ్యమును పొందును (32). వేయి మందికి అన్నము నిడినచో, పదివేల సంవత్సరములు శివలోకములో భోగములను పొందును, సోమ మొదలగు వారములలో కూడ ఇట్టి ఫలము లభించునని విద్వాంసులు తెలియవలెను (33). గాయత్రీ జపముచే పవిత్రమైన అంతఃకరణము గల వేయిమందికి ఆదివారము నాడు అన్నదానము చేసిన వ్యక్తి సత్యలోకములో ఆరోగ్యాది భోగములను పొందును (34). పదివేల మందికి పెట్టినచో విష్ణులోకము నందు, లక్షమందికి పెట్టినచో రుద్రలో కము నందు భోగములను పొందును (35).

బాలానాం బ్రహ్మ బుద్ధ్యా హి దేయం విద్యార్థి భిర్నరైః ।

యూనాం చ విష్ణు బుద్ధ్యా హి పుత్ర కామార్థి భిర్నరైః ॥

వృద్ధానాం రుద్రబుద్ధ్యా పా దేయం జ్ఞానార్థి భిర్నరైః ।

బాలస్త్రీ భారతీబుద్ధ్యా బుద్ధి కామైర్నరోత్తమైః ॥

లక్ష్మీ బుద్ధ్యా యువశ్రీషు భోగకామైర్నరోత్తమైః ।

వృద్ధాసు పార్వతీ బుద్ధ్యా దేయ మాత్మార్థి భిర్జనైః ॥

శిలావృత్త్యం చ వృత్యా చ గురుదక్షిణ యార్జితమ్ ।

శుద్ధ ద్రవ్యమితి ప్రాహుస్తత్పూర్ణ ఫలదం విదుః ॥

శుక్ల ప్రతి గ్రహాద్దత్తం మధ్యమం ద్రవ్యముచ్యతే ।

కృషి వాణిజ్య కోపేత మధమం ద్రవ్యముచ్యతే ॥

విద్యను గోరు మానవులు బాలుర యందు బ్రహ్మ భావన చేసి అన్నదానము చేయవలెను. పుత్రసంతానమును గోరువారు యువకుల యందు విష్ణుబుద్ధితో దానము చేయవలెను (36). జ్ఞానమును గోరువారు వృద్ధుల యందు రుద్రబుద్ధితో దానము చేయవలెను. బుద్ధిశక్తిని గోరు మానవశ్రేష్ఠులు కన్యల యందు సరస్వతిని భావన చేసి దానము చేయవలెను (37). భోగములను కోరు నరశ్రేష్ఠులు యువతుల యందు లక్ష్మీబుద్ధితో, ఆత్మ జ్ఞానమును గోరు జనులు వృద్ధస్త్రీల యందు పార్వతీ భావనతో దానములు చేయవలెను (38). శిలావృత్తి (పొలములో పడిన వరి, గోధుమ వెన్నులను ఏరుకొనుట), ఉంఛవృత్తులతో (పొలములో క్రిందపడిన గింజలను ఏరుకొనుట) లభించిన ద్రవ్యము, గురుదక్షిణ రూపముగా లభించిన ధనము శుద్ధమనీయు, దానిని దానము చేసినచో పూర్ణఫలము కలుగుననియు చెప్పుదురు (39). శుద్ధమగు ప్రతి గ్రహము వలన లభించిన ధనము మధ్యమమనియు, వ్యవసాయ వ్యాపారముల వలన లభించిన ధనము అధమమనియు చెప్పబడును (40).

క్షత్రియాణాం విశాం చైవ శౌర్యవాణిజ్య కార్జితమ్ ।
ఉత్తమం ద్రవ్య మిత్యాహు శ్శూ ద్రాణాం భృతకార్జితమ్ ॥
స్త్రీణాం ధర్మార్థినాం ద్రవ్యం పైతృకం భర్తృకం తథా ।
గవాదీనాం ద్వాదశీనాం చైత్రాదీషు యథాక్రమమ్ ॥
సంభూయ వా పుణ్యకాలే దద్యాదిష్ట సమృద్ధయే ।
గోభూతిల హిరణ్యాజ్యవాసో ధాన్య గుడాని చ ॥
రౌప్యం లవణ కూష్మాండే కన్యా ద్వాదశకం తథా ।
గోదానాద్దత్త గన్యేన గోమయేనోపకారిణా ॥
ధన ధాన్యాద్యా శ్రితానాం దురితానాం నివారణమ్ ।
జలస్నేహా శ్రితానాం దురితానాం తు గో జలైః ॥

క్షత్రియులకు పరాక్రమార్జితమైన ధనము, వైశ్యులకు వాణిజ్యము వలన ఆర్జితమైన ధనము, శూద్రులకు శ్రమతో ఆర్జించిన ధనము ఉత్తమము (41). ధర్మమును గోరు స్త్రీలకు తండ్రి, భర్త ఇచ్చిన ధనము ఉత్తమము. చైత్రాది పన్నెండు మాసములలో గోవు మొదలగు పన్నెండు వస్తువులను క్రమముగా దానము చేయవలెను (42), లేదా, వాటి నన్నిటినీ కలిపి పుణ్యకాలములో దానము చేసినచో అభీష్టములు సిద్ధించును. గోవు, భూమి, తిలలు, బంగారము, నేయి, వస్త్రములు, ధాన్యము, బెల్లము (43), వెండి, లవణము, గుమ్మడికాయ, కన్య అనునవి ఈ పన్నెండు వస్తువులు. గోవును, గోవుపాలను, నేయినీ దానము చేసినచో, ధన ధాన్యాదులను ఆశ్రయించి యున్న దురితములు నివారణ యగును. గోమయము కూడా ధాన్యాదుల రక్షణలో ఉపకరించును (44), గోవు స్పృశించిన జలమును ప్రోక్షించినచో, జలము, తైలము మొదలగు వాటిని ఆశ్రయించి ఉన్న దోషము తొలగిపోవును (45).

కాయికాది త్రయాణాం తు క్షీరదధ్య జ్యకేస్తథా ।
తథా తేషాం చ పుష్టిశ్చ విజ్ఞేయో హి విపశ్చితా ॥
భూదానం తు ప్రతిష్ఠార్థ మిహ చాముత్ర చ ద్విజాః ।
తిలదానం బలార్థం హి సదా మృత్యుంజయం విదుః ॥
హిరణ్యం జఠరాగ్నేస్తు వృద్ధిదం వీర్యదం తథా ।
ఆజ్యం పుష్టికరం విద్యా ద్వస్త్ర మాయుష్కరం విదుః ॥
ధాన్యమన్న సమృద్ధ్యర్థం మధురాహారదం గుడమ్ ।
రౌప్యం రేతో ఽభివృద్ధ్యర్థం షడ్రసార్థం తు లావణమ్ ॥
సర్వం సర్వ సమృద్ధ్యర్థం కూష్మాండం పుష్టిదం విదుః ।
ప్రాప్తిదం సర్వభోగానా మిహ చాముత్ర చ ద్విజాః ॥
యావజ్జీవన ముక్తం హి కన్యాదానం తు భోగదమ్ ।

గోక్షీరము, పెరుగు, నేయిలను దానము చేసినచో కాయిక, వాచిక, మానసికములగు మూడు విధముల దోషములు తొలగి, దేహము, వాక్కు, మనస్సు కూడ పుష్టము లగునని విద్వాంసుడు తెలియవలెను (46). ఓ ద్విజులారా! భూదానము వలన ఇహ పరములలో ప్రతిష్ఠ (స్థిరత్వము) కలుగును. తిలదానము వలన బలము, మృత్యుంజయత్వము కలుగును (47). బంగారమును దానము చేసినచో జఠరాగ్ని వృద్ధి పొంది బలము పెరుగును. నేతిని దానము చేసినచో పుష్టి, వస్త్రములను ఇచ్చినచో ఆయుషు కలుగునని తెలియవలెను (48). ధాన్య దానము వలన అన్న సమృద్ధి, గుడదానము వలన మధురమగు ఆహారము లభించుట, వెండిని దానము చేయుట వలన వీర్యాభివృద్ధి, లవణ దానము వలన షడ్రసోపేతమగు ఆహారము లభించును (49). అన్నిటిని దానము చేసినచో సర్వసమృద్ధులు కలుగును. ఓ ద్విజులారా! గుమ్మడికాయను దానము చేసినచో పుష్టి కలుగును. కన్యాదానము వలన జీవించియున్నంత. కాలము భోగములు లభించును (50). పరలోకము నందు సర్వభోగములు కలుగును.

పనసామ్ర కపిత్థానాం వృక్షాణాం ఫలమేవ చ ॥
కదల్యాద్యోషధీనాం చ ఫలం గుల్మోద్భవం తథా ।
మాషాదీనాం చ ముద్గానాం ఫలం శాకాదికం తథా ॥
మరీచసర్షపాద్యానాం శాకోపకరణం తథా ।
యదృతౌ యత్ఫలం సిద్ధం తద్దేయం హి విపశ్చితా ॥
శ్రోత్రాదీంద్రియ తృప్తిశ్చ సదా దేయా విపశ్చితా ।
శబ్దాది దశ భోగార్థం దిగాదీనాం చ తుష్టిదా ॥

పనస, మామిడి, యాపిలు (51), అరటి మొదలగు పళ్లను, మినుములను, పెసలను, కూరలను (52), మిరియాలు, ఆవాలు మొదలగు కూరకు అవసరమగు వస్తువులను, ఆయా ఋతువుల యందు లభించు పండ్లను వివేకి దానము చేయవలెను (53). విద్వాంసుడు ఇతరులకు శ్రోత్రాది ఇంద్రియములకు ఆనందము నిచ్చే శబ్దాది పది విషయములను సమకూర్చి దిశా మొదలగు ఇంద్రియాధిష్ఠాన దేవతలకు సంతోషమును కలిగించవలెను (54).

వేదశాస్త్రం సమాదాయ బుద్ధ్వా గురుముఖాత్స్వయమ్ ।

కర్మణాం ఫలమస్తీతి బుద్ధిరాస్తిక్య ముచ్యతే ॥

బంధురాజ భయాద్బుద్ధి శ్రద్ధా సా చ కనీయసీ ।

సర్వాభావే దరిద్రస్తు వాచా చా కర్మణా యజేత్ ॥

వాచికం యజనం విద్యాన్మంత్ర స్తోత్ర జపాదికమ్ ।

తీర్థ యాత్రా వ్రతాద్యం హి కాయికం యజనం విదుః ॥

యేన కేనాప్యుపాయేన హ్యల్పం వా యది వా బహు ।

దేవతార్పణ బుద్ధ్యా చ కృతం భోగాయ కల్పతే ॥

గురుముఖము నుండి వేదశాస్త్రములను స్వీకరించి, వాటిని తెలుసుకొని, కర్మలకు ఫలము గలదను నిశ్చయబుద్ధిని పొందుట ఆస్తిక్యమనబడును (5 5). బంధువుల భయమువలన, లేక రాజభయము వలన శ్రద్ధా బుద్ధిని కలిగియున్నచో, అది అధమమగు శ్రద్ధ యగును. దరిద్రుడు వస్తువులు ఏవియూ లేనివాడే అయిననూ, వాచికముగా గాని, కాయికముగా గాని యజ్ఞమును చేయవలెను (56). మంత్రస్తోత్ర పాఠము, జపము మొదలగునవి వాచికయజ్ఞ మనియు, తీర్థయాత్ర, వ్రతములను చేయుట మొదలగునవి కాయిక యజ్ఞ మనియు తెలియవలెను (57). ఏదో ఒక ఉపాయమును చేసి, కొద్దిగాని, ఎక్కువగానీ దానమును, లేక కర్మను దేవతార్పణ బుద్ధితో చేసినచో, అట్టి మానవుడు భోగములను పొందును (58).

తపశ్చర్యా చ దానం చ కర్తవ్యముభయం సదా ।

ప్రతిశ్రయం ప్రదాతవ్యం స్వవర్ణ గుణశోభితమ్ ॥

దేవానాం తృప్తయేత్యర్థం సర్వభోగప్రదం బుధైః ।

ఇహాముత్రోత్తమం జన్మ సదా భోగం లభేద్బుధః ॥

ఈశ్వరార్పణ బుద్ధ్యా హి కృత్వా మోక్షఫలం లభేత్ ।

య ఇమం పఠతే ధ్యాయం యః శృణోతి సదా నరః ॥

తస్యైవ ధర్మబుద్ధిశ్చ జ్ఞానసిద్ధిః ప్రజాయతే ॥

ఇతి శ్రీ శివ మహా పురాణే విద్యేశ్వర సంహితాయాం పంచదశోధ్యాయః ॥

తపస్సు, దానము అను రెండింటినీ సర్వకాలముల యందు చేయుచుండవలెను. చక్కని రంగులతో, సౌకర్యములతో శోభిల్లే గృహమును దేవతల ప్రీతికొరకు దానము చేయవలెను (59). అట్టి దానము దాతకు సకల భోగముల నిచ్చును. దాత ఇహలోకములో ఉత్తమ జన్మను, పరలోకములో ఉత్తమగతిని పొందును (60). ఈశ్వరార్పణ బుద్ధితో కర్మను, దానమును చేయు వ్యక్తి మోక్షమును పొందును. ఈ అధ్యాయమును నిత్యము శ్రద్ధతో పఠించువానికి (61), ధర్మబుద్ధి కలిగి జ్ఞానము సిద్ధించును (6 2).

శ్రీ శివ మహా పురాణములోని విద్యేశ్వర సంహిత యందు పదునైదవ అధ్యాయము ముగిసినది (15).

16 - పూజావిధానము - పూజాఫలము

ఋషయ ఊచుః ।

పార్థివ ప్రతిమాపూజా విధానం బ్రూహి సత్తమ ।

యేన పూజావిధానేన సర్వాభీష్టమవాప్యతే ॥

సూత ఉవాచ ।

సుసాధు పృష్టం యుష్మాభిః సదా సర్వార్థదాయకమ్ ।

సద్యో దుఃఖస్య శమనం శృణుత ప్రబ్రవీమి వః ॥

అపమృత్యుహరం కాలమృత్యోశ్చాపి వినాశనమ్ ।

సద్యః కలత్ర పుత్రాది ధన ధాన్య ప్రదం ద్విజాః ॥

అన్నాది భోజ్యం వస్త్రాది సర్వముత్పద్యతే యతః।

తతో మృదాది ప్రతిమాపూజాభీష్ట ప్రదా భువి ॥

పురుషాణాం చ నారీణా మధికారోత్ర నిశ్చితమ్ ।

ఋషులిట్లు పలికిరి -

ఓ మహానుభావా! ఏ పూజావిధానముచే కోర్కెలన్నియూ నేరవేరునో, అట్టి మట్టి ప్రతిమను పూజించు విధానమును చెప్పుము (1).

సూతుడిట్లు పలికెను -

మీరు చాలా చక్కగా ప్రశ్నించితిరి. సర్వకాలములలో సర్వఫలములను ఇచ్చి, వెను వెం◌ంటనే దుఃఖములను పోగొట్టే పూజావిధిని మీకు చెప్పెదను. వినుడు (2). ఓ ద్విజులారా! ఈ పూజావిధానము వలన అపమృత్యువు మాత్రమే గాక, కాలమృత్యువు కూడ వినాశమును పొందును. వెనువెంటనే భార్య, పుత్రుడు, ధన ధాన్యములు లభించును (3). మట్టి మొదలగు వాటితో చేసిన ప్రతిమలను పూజించుట వలన భూలోకములో అన్నాది భోజ్యములు, వస్త్రాదులు, సర్వాభీష్టములు సిద్ధించును (4). ఈ పూజ యందు పురుషులకు, స్త్రీలకు కూడ అధికారము గలదనుటలో సందేహము లేదు.

నద్యాం తడాగే కూపే వా జలాంతర్మృదమాహరేత్ ॥

సంశోధ్య గంధచూర్ణేన పేషయిత్వా సుమండపే ।

హస్తేన ప్రతిమాం కుర్యాత్ క్షీరేణ చ సుసంస్కృతామ్ ॥

అంగ ప్రత్యంగకోపేతా మాయుధైశ్చ సమన్వితామ్ ।

పద్మాసనస్థితాం కృత్వా పూజయే దాదరేణ హి ॥

విఘ్నేశాదిత్య విష్ణూనామంబాయాశ్చ శివస్య చ ।

శివస్య శివలింగం చ సర్వదా పూజయే ద్విజాః ॥

నదిలో గాని, చెరువులో గాని, నూతిలో గాని, నీటిలోపల నున్న మట్టిని తీసుకువచ్చి◌ి (5), శుద్ధి చేసి, గంధపుపొడితో కలిపి, చేతితో ప్రతిమను చేసి, అందమగు మండపము నందుంచి, పాలతో సంస్కరించవలెను (6).

అంగప్రత్యంగములతో, ఆయుధములతో కూడియున్న ఆ ప్రతిమను పద్మాసనము నందు స్థాపించి, శ్రద్ధతో పూజించవలెను (7). ఓ బ్రాహ్మణులారా! విఘ్నేశ్వర, ఆదిత్య, విష్ణువుల ప్రతిమలను, పార్వతీ పరమేశ్వరుల ప్రతిమలను, శివలింగమును కూడ నిత్యము పూజించవలెను (8).

షోడ శైరుపచారైశ్చ కుర్యాత్తత్ఫలసిద్ధయే ।

పుష్పేణ ప్రోక్షణం కుర్యాదభిషేకం సమంత్రకమ్ ॥

శాల్యన్నేనైవ నైవేద్యం సర్వం కుడవమానతః ।

గృహేతు కుడవం జ్ఞేయం మానుషే ప్రస్థమిష్యతే ॥

దైవే ప్రస్థత్రయం యోగ్యం స్వయంభోః ప్రస్థపంచకమ్ ।

ఏవం పూర్ణఫలం విద్యాదధికం వై ద్వయం త్రయమ్ ॥

సహస్ర పూజయా సత్యం సత్యలోకం లభేద్ద్విజః ।

పూజాఫలము సిద్ధించుట కొరకు షోడశోపచారములతో పూజించవలెను. పుష్పముతో నీటిని జల్లుతూ సమంత్రకముగా అభిషేకమును చేయవలెను (9). పావు బియ్యముతో వండిన అన్నమును నైవేద్యమిడవలెను. ఇంటిలోని ప్రతిమకు పావు; మనుష్య ప్రతిష్ఠయగు దేవళములో పూజ చేసినపుడు శేరు బియ్యముతో అన్నమును వండి నైవేద్యమిడవలెను (10). దేవాలయము దైవప్రతిష్ఠ అయినచో మూడు శేరులు, స్వయంభూలింగమైనచో ఐదు శేరులు బియ్యమును వండి నైవేద్యమిడినచో పూర్ణ ఫలము లభించును. ఇట్లు పూజను రెండు, లేక మూడుసార్లు చేసినచో అధికఫలము లభించును (11). ద్విజుడు వేయిసార్లు పూజ చేసినచో నిశ్చితముగా సత్యలోకమును పొందును.

ద్వాదశాంగుల మాయామం ద్విగుణం చ తతోధికమ్ ॥

ప్రమాణమంగులస్యైకం తదూర్ధ్వం పంచకత్రయమ్ ।

అయోదారు కృతం పాత్రం శివమిత్యుచ్యతే బుధైః ॥

తదష్టభాగః ప్రస్థస్స్యాత్ తచ్చతుః కుడవం మతమ్ ।

దశ ప్రస్థం శతప్రస్థం సహస్ర ప్రస్థమేవ చ ॥

జల తైలాది గంధానాం యథాయోగ్యం చ మానతః ।

మానుషార్ష స్వయంభూనాం మహాపూజేతి కథ్యతే ॥

పన్నెండు అంగుళముల వెడల్పు, ఇరవై అయిదు అంగుళముల పొడవు (12), పదిహేను అంగుళముల ఎత్తు గల చెక్క పాత్రను, లేదా లోహపాత్రను పండితులు 'శివము' అని అందురు (13). దానిలో ఎనిమిదవ భాగము. ప్రస్థము (శేరు). దానిలో నాల్గవ భాగము కుడవము (పావు). మానవ ప్రతిష్ఠిత శివలింగమునకు పదిశేర్లు, ఋషి ప్రతిష్ఠిత లింగమునకు వందశేర్లు, స్వయం భూలింగమునకు వేయి శేర్లు (14) బియ్యమును వండి నైవేద్యమిడి, జలాభిషేకము, తైలాభిషేకము, గంధము మొదలగు ఉపచారములను కూడ తగిన పరిమాణములో చేసినచో, ఆ పూజకు మహా పూజ యని పేరు (15).

అభిషేకాదాత్మ శుద్ధి ర్గంధాత్పుణ్యమవాప్యతే ।
ఆయుస్తృప్తి శ్చ నైవేద్యాత్ ధూపాదర్థ మవాప్యతే ॥
దీపాత్ జ్ఞానమవాప్నోతి తాంబూలాద్భోగ మాప్నుయాత్ ।
తస్మాత్ స్నానాదికం షట్కం ప్రయత్నేన ప్రసాధయేత్ ॥
నమస్కారో జపశ్చైవ సర్వాభీష్ట ప్రదానుభౌ ।
పూజాంతే చ సదాకార్యో భోగమోక్షార్థి భిర్నరైః ॥
సంపూజ్య మనసా పూర్వం కుర్యాత్తత్తత్సదా నరః ।
దేవానాం పూజయా చైవ తత్తల్లో కమవాప్నుయాత్ ॥
తదవాంతర లోకే చ యథేష్టం భోగ్య మాప్యతే ।
తద్విశేషాన వక్ష్యామి శృణుత శ్రద్ధయా ద్విజాః ॥

శివునకు అభిషేకమును చేయుట వలన చిత్తశుద్ధి కలుగును. గంధము నర్పించుట వలన పుణ్యము, నైవేద్యము చేయుట. వలన ఆయుర్దాయము, తృప్తి, ధూపము నర్పించుట వలన ధనము లభించును (16). దీపమును చూపుట వలన జ్ఞానమును, తాంబూలము నిచ్చుట వలన భోగమును పొందును. కావున, స్నానముతో మొదలిడి ఈ ఆరు ఉపచారములను శ్రద్ధతో అర్పించవలెను (17). భోగ మోక్షములను గోరు మానవులు నిత్యపూజ అయిన తరువాత కోర్కెల నన్నిటినీ తీర్చే నమస్కార జపములను రెండింటినీ చేయవలెను (18). ముందుగా మనస్సులో భగవానుని ధ్యానించి, తరువాత ఆయా ఉపచారములను అర్పించవలెను. మానవుడు దేవతలను పూజించుట వలన ఆయా లోకములను పొందుటయే గాక (19), అవాంతర లోకముల యందు గూడ స్వేచ్ఛగా భోగముల ననుభవించగలును. ఓ ద్విజులారా! ఆ విశేషములను చెప్పెదను. శ్రద్ధగా వినుడు (20).

విఘ్నేశ పూజయా సమ్యగ్ భూర్లోకేభీష్టమాప్నుయాత్ ।
శుక్రవారే చతుర్థ్యాం చ సితే శ్రావణ భాద్రకే ॥
భిషగృక్షే ధనుర్మాసే విఘ్నేశం విధివద్య జేత్ ।
శతం పూజా సహస్రం వా తత్సంఖ్యాక దినైర్యజేత్ ॥
దేవాగ్ని శ్రద్ధయా నిత్యం పుత్రదం చేష్టదం నృణామ్ ।
సర్వ పాప ప్రశమనం తత్తద్దురిత నాశనమ్ ॥
వారపూజాం శివా దీనా మాత్మ శుద్ధి ప్రదాం వీదుః ।
తిథి నక్షత్ర యోగానా మాధారం సార్వకామికమ్ ॥
తథా వృద్ధి క్షయాభావాత్ పూర్ణ బ్రహ్మాత్మకం విదుః ।
ఉదయాదుదయం వారో బ్రహ్మ ప్రభృతి కర్మణామ్ ॥

విఘ్నేశ్వరుని పూజించుట వలన భూలోకము నందు కోర్కెలను పూర్తిగా పొం◌ొందును. శుక్రవారము నాడు, శ్రావణ భాద్రపద మాసములలో శుక్లపక్ష చతుర్థినాడు (21), ధనుర్మాసములో శతభిషక్ నక్షత్రము నాడు విఘ్నేశుని యథావిధిగా అర్చించవలెను. వంద, లేక వేయి రోజులు వరుసగా పూజించవలెను (22). దేవతల యందు, అగ్ని యందు శ్రద్ధ కలిగి నిత్యము పూజను, హోమమును

చేసిన మానవులకు సంతానము కలుగును; కోర్కె లీడేరును; పాపము లన్నియు తొలగును; పాపకర్మలు దూరమగును (23). శివాది దేవతలను ఆయా వారముల యందు ఆరాధించుట వలన అంతఃకరణ శుద్ధి కలుగునని పెద్దలు చెప్పుదురు. తిథి, నక్షత్ర, యోగములకు వారమే ఆధారము. కోర్కెల నన్నిటినీ వారపూజ ఈడేర్చును (24). మరియు, వారమునకు పెరుగుదల, తగ్గుదల లేవు గనుక, వారము పూర్ణ బ్రహ్మ స్వరూపమని చెప్పుదురు. బ్రాహ్మణాదుల కర్మలకు సూర్యోదయము నుండి మరల సూర్యోదయము వరకు ఒక వారముగా పరిగణించవలెను (25).

తిథ్యా దౌ దేవపూజా హి పూర్ణ భోగప్రదా నృణామ్ ।

పూర్వభాగః పితౄణాం తు నిశియుక్తః ప్రశస్యతే ॥

పరభాగస్తు దేవానాం దివాయుక్తః ప్రశస్యతే ।

ఉదయ వ్యాపినీ గ్రాహ్యా మధ్యాహ్నే యది సా తిథిః ॥

దేవకార్యే తథా గ్రాహ్యా స్తిథి ఋక్షాదికాశ్శుభాః ।

సమ్యగ్విచార్య వారాదీన్ కుర్యా త్పూజా జపాదికమ్ ॥

పూర్ణాయతే హ్యనేనేతి వేదేష్వర్థస్య యోజనా ।

పూర్ణ భోగఫల సిద్ధిశ్చ జాయతే తేన కర్మణా ॥

మనో భావాంస్తథా జ్ఞానమిష్టభోగార్థ యోజనాత్ ।

పూజాశబ్దార్థ ఏవం హి విశ్రుతో లోకవేదయోః ॥

తిథి యొక్క ఆది యందు దేవపూజ చేయు మానవులకు పూర్ణ భోగములు లభించును. రాత్రితో కూడిన తిథి యొక్క పూర్వభాగము పితృదేవతల అర్చనకు ప్రశస్తమైనది (26). తిథి యొక్క ద్వితీయార్ధము పగటితో కూడియున్నచో దేవపూజకు ప్రశస్తము. తిథి ఉదయమును వ్యాపించి మధ్యాహ్నము వరకు ఉన్నచో అదియే శ్రేష్ఠము (27). ఈ తీరున చక్కగా విచారణ చేసి, శుభమగు తిథి నక్షత్రాదులలో దేవపూజ, జపము ఇత్యాదులను చేయవలెను (28). వేదముల యందు పూజాశబ్దమునకు వ్యుత్పత్తి ఈయబడినది. పూః జాయతే అనేన. అనేన = ఈ కర్మచేత; పూః = పూర్ణమగు భోగముల, ఫలముల సిద్ధి, జాయతే = కలుగును (29). అభీష్టమగు భోగము అనగా మనస్సునకు నచ్చిన వస్తువులు కావచ్చును. మరియు, పరమార్థ జ్ఞానము కావచ్చును. లోకము నందు, వేదములో పూజాశబ్దమునకు ఈ అర్థము ప్రసిద్ధమై యున్నది (30).

నిత్య నైమిత్తికం కాలాత్సద్యః కామ్యే స్వనుష్ఠితే ।

నిత్యం మాసం చ పక్షం చ వర్షం చైవ యథాక్రమమ్ ॥

తత్తత్కర్మ ఫల ప్రాప్తి సాదృక్షపక్షయః క్రమాత్ ।

మహాగణపతేః పూజా చతుర్థ్యాం కృష్ణపక్షకే ॥

పక్ష పాపక్షయ కరీ పక్ష భోగఫల ప్రదా ।

చైత్ర చతుర్థ్యాం పూజా చ కృతా మాసఫల ప్రదా ॥

వర్ష భోగ ప్రదా జేయా కృతా వై సింహభాద్రకే ।

శ్రావణ్యా దిత్యవారే చ సప్తమ్యాం హస్తభే దినే ॥

మాఘ శుక్ల చ సప్తమ్యామాదిత్య యజనం చరేత్ ।

నిత్య నైమిత్తిక కర్మలు కాలాంతరము నందు ఫలము నిచ్చును. చక్కగా అనుష్ఠింపబడిన కామ్యకర్మ వెనువెంటనే ఫలము నిచ్చును. పక్షము గాని, మాసముగాని, సంవత్సరము గాని వరుసగా ప్రతి నిత్యము పూజాదికర్మను చేసినచో (31), ఆయా కాలములకు చెందిన ఫలము. నిచ్చి, ఆయా కాలములలో పాపములను పోగొట్టును. కృష్ణపక్ష చతుర్థి నాడు మహాగణపతిని పూజించినచో (32), పదిహేను రోజులు పాపములు తొలగి, భోగములు, ఫలములు, సిద్ధించును. చైత్ర చతుర్థి నాడు పూజించినచో, మాస పూజాఫలము లభించును (33). భాద్రపద మాసములో సూర్యుడు సింహరాశి యందుండగా పూజించినచో, సంవత్సర కాలము భోగములు లభించును. శ్రావణ మాసములో ఆదివారము, హస్తా నక్షత్ర యుక్త సప్తమి నాడు (34), మాఘ శుక్ల సప్తమి నాడు ఆదిత్యుని పూజించవలయును.

జ్యేష్ఠ భద్రక సౌమ్యే చ ద్వాదశ్యాం శ్రవణ ర్ క్షకే ॥

ద్వాదశ్యాం విష్ణుయజన మిష్ట సంపత్కరం విదుః ।

శ్రావణీ విష్ణుయ జనమేష్టారోగ్య ప్రదం భవేత్ ॥

గవాదీన్ ద్వాదశానర్థాన్ సాంగాన్ దత్వా తు యత్ ఫలమ్ ।

తత్ఫలం సమవాప్నోతి ద్వాదశ్యాం విష్ణుతర్పణాత్ ॥

ద్వాదశ్యాం ద్వాదశాన్ వీప్రాన్ విష్ణోర్ద్వాదశ నామతః ।

షోడశైరుపచారైశ్చ యజేత్త్ర్రీతి మాప్నుయాత్ ॥

ఏవం చ సర్వదేవానాం తత్తద్ద్వాదశ నామకైః ।

ద్వాదశ బ్రహ్మ యజనం తత్త్రీతికరం భవేత్ ॥

జ్యేష్ఠ భాద్రపదమాసములలోనీ బుధవారము నాడు, శ్రవణా నక్షత్ర యుక్త ద్వాదశినాడు (35), మరియు కేవల ద్వాదశినాడు విష్ణువును ఆరాధించినచో, అభీష్టమగు సంపదలు లభించునని ఋషులు చెప్పుదురు. శ్రావణమాసములో విష్ణువును ఆరాధించినచో, కోర్కెలు ఈడేరి, ఆరోగ్యము చేకూరును (36). గోవు మొదలగు పన్నెండు వస్తువులను దానము చేయుట వలన ఏ ఫలము లభించునో, ద్వాదశి నాడు విష్ణువును ఆరాధించుట వలన అదే ఫలము లభించును (37). ద్వాదశి నాడు పన్నెండు మంది బ్రాహ్మణులను విష్ణువు యొక్క పన్నెండు నామములతో, షోడశోపచారములతో పూజించు మానవుడు విష్ణువు యొక్క ప్రీతికి పాత్రుడగును (38). ఇదే తీరున, దేవతల నందరినీ వారి వారి పన్నెండు నామములతో పన్నెండు బ్రాహ్మణుల యందు ఆరాధించినచో, ఆయా దేవతల ప్రీతికి పాత్రుడగును (39).

కర్కటే సోమవారే చ నవమ్యాం మృగశీర్షకే ।

అంబాం యజే ద్భూతి కామః సర్వభోగ ఫలప్రదామ్ ॥

ఆశ్వయుక్ చుక్ల నవమీ సర్వాభీష్ట ఫలప్రదా ।

ఆదివారే చతుర్దశ్యాం కృష్ణ పక్షే విశేషతః ॥

ఆర్ద్రాయాం చ మహార్ద్రాయాం శివపూజా విశిష్యతే ।

మాఘకృష్ణ చతుర్దశ్యాం సర్వాభీష్ట ఫలప్రదా ॥

ఆయుష్కరీ మృత్యుహరా సర్వసిద్ధికరీ నృణామ్ ।

సంపదలను కోరు వ్యక్తి కర్కట సంక్రాంతి, సోమవారము మృగశిరా నక్ష్త్ర యుక్త నవమి దినములలో సర్వభోగములను ఇచ్చే జగన్మాతను ఆరాధించవలెను (40). ఆశ్వయుజ శుక్ల నవమి కోరిన ఫలముల నన్నిటినీ ఇచ్చును. కృష్ణ పక్ష చతుర్దశీ ఆదివారము మిక్కిలి ప్రశస్తమైనది (41). ఈ తిథుల యందే గాక, ఆర్ద్ర నక్షత్రము నాడు, మహార (సూర్య సంక్రాంతితో కూడిన ఆర) నాడు శివపూజ చాల ప్రశస్తమైనది. మాఘ కృష్ణ చతుర్దశినాడు శివపూజను చేసిన మానవులకు కోరిన ఫలములన్నియు లభించును (42). మృత్యువు తొలగి, ఆయుషు పెరుగును. సర్వము సిద్ధించును.

జ్యేష్ఠ మాసే మహార్ద్రాయాం చతుర్దశీ దినేఽపి చ ॥

మార్గశీర్షార్ద్రా కాయాం వా షోడశైరుపచారకైః।

తత్తన్మూర్తిం శివం పూజ్య తస్య వై పాద దర్శనమ్ ॥

శివస్య యజనం జ్ఞేయం భోగమోక్ష ప్రదం నృణామ్ ।

వారాది దేవ యజనం కార్తికే హి విశిష్యతే ॥

కార్తికే మాసి సంప్రాప్తే సర్వాన్ దేవాన్ యజేద్బుధః ।

దానేన తపసా హోమై ర్జపేన నియమేన చ ॥

షోడశైరుపచారైశ్చ ప్రతిమా విప్రమంత్రకైః ।

బ్రాహ్మణానాం భోజనేన నిష్కామార్తికరో భవేత్ ॥

జ్యేష్ఠ మాసములో మహార్ద్రా, చతుర్దశి (43), మార్గశీర్ష మాసములో ఆర్ద్రా అను దినములలో వివిధ పదార్థములతో చేసిన శివుని మూర్తిని పూజించు వ్యక్తి యొక్క పాదములను దర్శించవలెను (44). శివుని పూజించు మానవులకు భోగమోక్షములు లభించును. కార్తీకమాసములో ఆయా వార దేవతలను పూజించుట ప్రశస్తమైనది (45). కార్తీకమాసము రాగానే వివేకి దేవతల నందరినీ పూజించవలెను. దానము, తపస్సు, హోమము, జపము, నియమము (46), షోడశోపచారములు, మరియు మంత్రములతో ప్రతిమను ఆరాధించి, బ్రాహ్మణులకు భోజనము నీయవలెను. ఈ పూజను నిష్కామముగా, శాంతమనస్కుడై చేయవలెను (47).

కార్తికే దేవయజనం సర్వభోగప్రదం భవేత్ ।

వ్యాధీనాం హరణం చైవ భవే ద్భూతగ్రహక్షయః ॥

కార్తికాదిత్య వారేషు నృణా మాదిత్య పూజనాత్ ।

తైల కార్పాసదానాత్తు భవేత్కుష్ఠాది సంక్షయః ॥

హరీతకీ మరీచీనాం వస్త్ర క్షీరాది దానతః ।

బ్రహ్మ ప్రతిష్ఠయా చైవ క్షయరోగ క్షయో భవేత్ ॥

దీప సర్షపదానాచ్చ అపస్మారక్షయో భవేత్ ।

కృత్తికా సోమవారేషు శివస్య యజనం నృణామ్ ॥

మహాదారిద్ర్య శమనం సర్వ సంపత్కరం భవేత్ ।

కార్తీకమాసములో దేవతలను పూజించినచో, సర్వభోగములు లభించును. వ్యాధులు తగ్గును. భూతములు, గ్రహములు నశించును (48). కార్తీకమాసములో ఆదివారముల యందు ఆదిత్యుని పూజించి, తైలమును, నేత వస్త్రములను దానము చేసినచో, కుష్టు మొదలగు రోగములు తొలగిపోవును (49). హరీతకి (కరక్కాయ), మిరియములు, వస్త్రములు, పాలు మొదలగు వాటిని దానము చేసి బ్రాహ్మణులకు ప్రతిష్ఠను కల్పించినచో, క్షయరోగము నశించును (50). దీపమును, ఆవాలను దానము చేసినచో, అపస్మారము తొలగును. కృత్తికా నక్షత్ర యుక్త సోమవారము నాడు శివుని పూజించు మానవులకు (51), దారిద్ర్యము పూర్తిగా తొలగి, సర్వసంపత్తులు లభించును.

గృహ క్షేత్రాది దానాచ్ఛ గృహోపకరణాదినా ॥

కృత్తికా భౌమ వారేషు స్కందస్య యజనాన్నృణామ్ ।

దీపఘంటాది దానాద్వై వాక్సిద్ధి రచిరాద్భవేత్ ॥

కృత్తికా సౌమ్యవారేషు విష్ణోర్వై యజనం నృణామ్ ।

దధ్యో దనస్య దానం చ సత్సంతాన కరం భవేత్ ॥

కృత్తికా గురువారేషు బ్రహ్మణో యజనార్ధనైః ।

మధు స్వర్ణాజ్య దానేన భోగవృద్ధిర్భవేన్నృణామ్ ॥

కృత్తికా శుక్రవారేషు గజకోమేడ యాజనాత్ ।

గంధ పుష్పాన్న దానేన భోగ్యవృద్ధిర్భవేన్నృణామ్ ॥

వంధ్యా సుపుత్రం లభతే స్వర్ణ కౌప్యాది దానతః ।

గృహము, గృహములో పనికి వచ్చు సామాను, క్షేత్రము మొదలగు వాటిని దానము ు చేయుట వలన (52), కృత్తికా నక్షత్రం యుక్త మంగళవారము లందు కుమారస్వామిని పూజించి, దీపము, ఘంట మొదలగువాటిని దానము చేయుట వలన శీఘ్రముగా వాక్సిద్ధి లభించును (53). కృత్తికా నక్షత్రయుక్త బుధవారములందు విష్ణువును ఆరాధించి, పెరుగు అన్నమును దానము చేసిన మానవులకు మంచి సంతానము కలుగును (54). కృత్తికా నక్షత్ర యుక్త గురువారము లందు ధనములతో బ్రహ్మను పూజించి, తేనెను, బంగారమును, నేయిని దానము చేసిన మానవులకు భోగములు వృద్ధి జెందును (55). కృత్తికా నక్షత్ర యుక్త శుక్రవారముల యందు గణపతిని పూజించి, గంధమును, పుష్పములను, అన్నమును దానము చేయు మానవులకు భోగములు వృద్ధి జెందును (56). బంగారము, వెండి మొదలగు వాటిని దానము చేసినచో, వంధ్యా స్త్రీకి మంచి పుత్రుడు కలుగును.

కృత్తికా శనివారేషు దిక్పాలానాం చ వందనమ్ ॥
దిగ్గజానాం చ నాగానాం సేతుపానాం చ పూజనమ్ ।
త్ర్యంబకస్య చ రుద్రస్య విష్ణోః పాపహరస్య చ ॥
జ్ఞానదం బ్రహ్మణ శ్చైవ ధన్వంతర్యశ్వినోస్తథా ।
రో గాపమృత్యు హరణం తత్కాల వ్యాధి శాంతిదమ్ ॥

కృత్తికా నక్షత్ర శనివారముల యందు దిక్పాలకులకు నమస్కరించి (57), దిగ్గజములను, సర్పములను, సేతు పాలకులను పూజించవలెను. ముక్కంటి దైవమగు రుద్రుని, పాపములను హరించు విష్ణువును (58) పూజించినచో జ్ఞానము కలుగును. బ్రహ్మను, ధన్వంతరిని, అశ్వినీ దేవతలను పూజించినచో రోగములు, అపమృత్యువు తొలగిపోవును. వ్యాధి శీఘ్రముగా శాంతించును (59).

లవణాయస తైలానాం మాషాదీనాం చ దానతః ।
త్రికటు ఫలగంధానాం జలాదీనాం చ దానతః ॥
ద్రవాణాం కఠినానాం చ ప్రస్థన ఫలమానతః ।
స్వర్గప్రాప్తి ర్ధనుర్మాసే హ్యుషః కాలే చ పూజనమ్ ॥
శివాదీనాం చ సర్వేషాం క్రమాద్వై సర్వసిద్ధయే ।
శాల్యన్నస్య హవిష్యస్య నైవేద్యం శస్తముచ్యతే ॥
వివిధాన్నస్య నైవేద్యం ధనుర్మాసే విశిష్యతే ।
మార్గశీర్షన్నదస్యైవ సర్వమిష్ట ఫలం భవేత్ ॥

ఉప్పు, ఇనుము, నూనె, మినుములు, మూడు కటు ఫలములు (శొంఠి, అల్లము, మిరప), గంధము, జలము మొదలగు వాటిని దానము చేసినచో (60), స్వర్గము లభించును. ద్రవపదార్థములను శేరు, ఘన పదార్థములను పలము (మూడు తులములు) తగ్గకుండా ఈయవలెను. ధనుర్మాసములో తెల్లవారు జామున (61), శివుడు మొదలగు దేవతల నందరిని క్రమముగా పూజించినచో, సర్వ సిద్ధులు కలుగును. నాణ్యమైన బియ్యముతో వండిన అన్నము, మరియు వెన్న నైవేద్యమునకు ప్రశస్తమని చెప్పబడినది (62). ధనుర్మాసములో అనేక రకముల అన్నములను నైవేద్యమిడుట ప్రశస్తము. మార్గశీర్ష మాసములో అన్నదానము చేయువానికి కోరిన ఫలము లన్నియు లభించును (63).

పాపక్షయం చేష్టసిద్ధిం చారోగ్యం ధర్మమేవ చ ।

సమ్యగ్వేద పరిజ్ఞానం సదనుష్ఠానమేవ చ ॥

ఇహాముత్ర మహాభోగా నంతే యోగం చ శాశ్వతమ్ ।

వేదాంత జ్ఞాన సిద్ధిం చ మార్గశీర్షాన్నదో లభేత్ ॥

మార్గశీర్షే హ్యుషః కాలే దినత్రయ మథాపి వా ।

యజేద్దేవాన్ భోగకామో నాధనుర్మాసికో భవేత్ ॥

యావత్సంగవ కాలం తు ధనుర్మాసో విధీయతే ।

పాపములు నశించుట, కోర్కెలు ఈడేరుట, ఆరోగ్యము, ధర్మము, వేదములో చక్కని పరిజ్ఞానము, సత్కర్మానుష్ఠానము (64), ఇహ పరలోకములలో మహాభోగములు, శాశ్వతముగా ఈశ్వరునిలో ఐక్యమగుట, వేదాంత జ్ఞానము సిద్ధించుట అను ఫలములు మార్గశిర మాసములో అన్నదానమును చేసిన వ్యక్తికి లభించును (65). భోగముల నాశించు మానవుడు మార్గశిర మాసములో కనీసము మూడు దినములు తెల్లవారుజామున దేవతలను పూజించ వలెను. ధనుర్మాసములో ఏనాడూ పూజచేయని వాడు కారాదు (66). తెల్లవారు జాము నుండి తెల్లవారు వరకు మాత్రమే ధనుర్మాసపూజ విధింపబడినది.

ధనుర్మాసే నిరాహారో మాసమాత్రం జితేంద్రియః ॥

ఆ మధ్యాహ్నం జపేద్విప్రో గాయత్రీం వేదమాతరమ్ ।

పంచాక్షరాదికాన్ మంత్రాన్ పశ్చాదాసుప్తికం జపేత్ ॥

జ్ఞానం లబ్ధ్వా చ దేహాంతే విప్రో ముక్తి మవాప్నుయాత్ ।

అన్యేషాం నరనారీణాం త్రిః స్నానేన జపేన చ ॥

సదా పంచాక్షరస్యైవ విశుద్ధం జ్ఞానమాప్యతే ।

ఇష్ట మంత్రాన్ సదా జప్త్వా మహా పాపక్షయం లభేత్ ॥

విప్రుడు ధనుర్మాసములో నెలదినములు మధ్యాహ్నము వరకు ఆహారమును తీసుకోకుండా, ఇంద్రియ జయము గలవాడై (67) వేదమాత యగు గాయత్రిని జపించవలెను. ఆ తరువాత రాత్రి నిద్రపోవు వరకు పంచాక్షరి మొదలగు మంత్రములను జపించవలెను (68). అట్టి విప్రుడు జ్ఞానమును పొంది, దేహత్యాగానంతరము మోక్షమును పొందును. ఇతర మానవులు, స్త్రీలు మూడు కాలముల యందు స్నానము చేసి (69), సర్వదా పంచాక్షరిని జపించినచో, విశుద్ధమగు జ్ఞానము లభించును. అన్నివేళలా ఇష్ట దేవతల మంత్రములను జపించు మానవునకు మహా పాపము లన్నియు తొలగిపోవును (70).

ధనుర్మాసే విశేషేణ మహానైవేద్య మాచరేత్ ।

శాలితండుల భారేణ మరీచ ప్రస్థకేన చ ॥

గణనాద్ద్వాదశం సర్వం మధ్వాజకుడవేన హి ।

ద్రోణ యుక్తేన ముగ్గేన ద్వాదశ వ్యంజనేన చ ॥

ఘృత పక్వైరపూ పైశ్చ మోదకైశ్శాలికాది భిః ।

ద్వాదశైశ్చ దధిక్షీరై ర్ద్వాదశ ప్రస్థకేన చ ॥

నారికేల ఫలాదీనాం తథా గణనయా సహ ।
ద్వాదశ క్రముకైర్యుక్తం షట్త్రింశత్ప త్రకైర్యుతమ్ ॥
కర్పూర ఖురచూర్ణేన పంచసౌగంధి కైర్యుతమ్ ।
తాంబూల యుక్తం తు యదా మహానైవేద్య లక్షణమ్ ॥

ధనుర్మాసములో విశేషముగా మహా నైవేద్యమును చేయవలెను. నాణ్యమైన పుట్టెడు బియ్యమును వండవలెను. శేరు మిరియాలు (71), పన్నెండు పావుల తేనె, నేయి, కుంచెడు పెసరపప్పు, పన్నెండు వ్యంజనములు (కూర, పచ్చడి ఇత్యాదులు) (72), నేతితో వేచిన అప్పములు, వరితో చేసిన మోదకములు, పన్నెండు శేర్ల పెరుగు, వక్కలు, ముప్పదియారు తమలపాకులు (74), కర్పూర సుగంధ చూర్ణము, ఐదు సుగంధ ద్రవ్యములు గల తాంబూలము ఇవన్నీ కలసి మహా నైవేద్యము అగును (75).

మహా నైవేద్యమేతద్వై దేవతార్పణ పూర్వకమ్ ।
వర్ణానుక్రమ పూర్వేణ తద్భక్తే భ్యః ప్రదాపయేత్ ॥
ఏవం చౌదననైవేద్యా ద్భూమౌ రాష్ట్రపతిర్భవేత్ ।
మహా నైవేద్య దానేన నరస్స్వర్గ మవాప్నుయాత్ ॥
మహానైవేద్య దానేన సహస్రేణ ద్విజర్ష భాః ।
సత్యలోకే చ తల్లోకే పూర్ణమాయురవాప్నుయాత్ ॥
సహస్రాణాం చ త్రింశత్యా మహానైవేద్య దానతః ।
తదూర్ధ్వలో కమాప్యైవ న పునర్జన్మ భాగ్భవేత్ ॥
సహస్రాణాం చ షట్ త్రింశజ్జన్మ నైవేద్య మీరితమ్ ।
తావనైవేద్య దానం తు మహాపూర్ణం తదుచ్యతే ॥
జన్మ నైవేద్య దానేన పునర్జన్మ న విద్యతే ।
ఊర్జే మాసి దినే పుణ్యే జన్మ నైవేద్య మాచరేత్ ॥

ఈ మహా నైవేద్యమును ఈశ్వరునకర్పించి, అన్ని వర్ణములకు చెందిన భక్తులకు ఈయవలెను (76). ఇట్లు అన్నమును నైవేద్యమిడిన వ్యక్తి ఈ లోకములో సామ్రాజ్యాధిపతి యగును. మహా నైవేద్యమును దానము చేయు నరుడు స్వర్గమును పొందును (77). ఓ బ్రాహ్మణ శ్రేష్ఠులారా! వేయి మహా నైవేద్యములను దానము చేయు వ్యక్తి సత్యలోకములో పూర్ణాయుర్దాయమును పొందును (78). ముప్పదివేల మహానైవేద్యములను దానము చేయు వ్యక్తి అంతకంటే ఊర్ధ్వలోకమును పొందును. మరియు, ఆతనికి పునర్జన్మ ఉండదు (79). ముప్పది యారువేల మహా నైవేద్యములకు జన్మ నైవేద్యమని పేరు. అన్ని మహా నైవేద్యములకు మహా పూర్ణమనియు పేరు గలదు (80). జన్మ నైవేద్యమును దానము చేయు వ్యక్తికి పునర్జన్మ లేదు. కార్తీకమాసములో శుభదినమున జన్మనైవేద్యమును చేయవలెను.

సంక్రాంతి పాత జన్మర్ క్ష పౌర్ణమాస్యాది సంయుతే ।

అబ్ద జన్మదినే కుర్యా జన్మ నైవేద్య ముత్తమమ్ ॥

మాసాంతరేషు జన్మర్ష పూర్ణ యోగ దిను పి చ ।

మేలనే చ శ నేర్వాపి తావత్సాహస్రమాచరేత్ ॥

జన్మ నైవేద్య దానేన జన్మార్పణ ఫలం లభేత్ ।

జన్మార్పణాచ్ఛివః ప్రీతః స్వసాయుజ్యం దదాతి హి ॥

ఇదం తు జన్మనైవేద్యం శివస్యైవ ప్రదాపయేత్ ।

యోనిలింగ స్వరూపేణ శివో జన్మనిరూపకః ॥

తస్మా జన్మ నివృత్త్యర్థం జన్మపూజా శివస్య హి ।

సంక్రాంతి, జన్మ నక్షత్రము, పూర్ణిమ, జన్మించిన దినము ఇత్యాది సందర్భములలో ఉత్తమమగు జన్మ నైవేద్యమును చేయవలెను (82). ఇతర మాసములలో జన్మ నక్షత్రము పూర్ణయోగములో నున్న దినమున గానీ, శనితో కూడియున్న దినమున గాని చేయవలెను (83). జన్మ నైవేద్యమును దానము చేసినచో, జన్మను అర్పించిన ఫలము లభించును. జన్మను అర్పించినచో శివుడు ప్రీతుడై తన సాయుజ్యము నిచ్చును (84). ఈ జన్మ నైవేద్యమును శివునికి మాత్రమే ఈయవలెను. స్త్రీ పురుష రూపముగ జన్మను ఇచ్చువాడు శివుడే (85). కావున మరల జన్మ కలుగకుండుట కొరకై శివునకు జన్మపూజను చేయవలెను.

బిందునాదాత్మకం సర్వం జగత్ స్థావర జంగమమ్ ॥

బిందుశ్శక్తి శివో నాదశివ శక్త్యాత్మకం జగత్ ।

నాదాధార మీదం బిందు ర్బింద్వాధార మిదం జగత్ ॥

జగదాధార భూతా హి బిందు నాదే వ్యవస్థితో ।

బిందు నాదయుతం సర్వం సకలీకరణం భవేత్ ॥

సకలీకరణా జన్మ జగత్ప్రాప్నోత్యసంశయః ।

బిందు నాదాత్మకం లింగం జగత్కారణ ముచ్యతే ॥

బిందుర్దేవీ శివో నాద శివ లింగం తు కథ్యతే ।

తస్మా జ్జన్మ నివృత్త్యర్థం శివలింగం ప్రపూజయేత్ ॥

చరాచర జగత్తు సర్వము బిందునాదాత్మకము (86). బిందువు శక్తి. శివుడు నా◌ాదము. శివశక్తి స్వరూపమే జగత్తు. బిందువునకు నాదము ఆధారము. జగత్తునకు బిందువు ఆధారము (87). బిందునాదములు జగత్తునకు ఆధారములై యున్నవి. సర్వము బిందునాదములతో కూడియున్నది. బిందువు నాదములో కలియుట సకలీకరణము అనబడును (88). సకలీకరణము నుండియే జగత్తు పుట్టుననుటలో సందియము లేదు. లింగము బిందు నాదాత్మకము గాన జగత్తునకు కారణమని చెప్పబడుచున్నది (87). బిందువు దేవి. శివుడు నాదము. ఉభయాత్మకము శివలింగమని చెప్పబడును. కావున జన్మనివృత్తి కొరకు శివలింగమును పూజించవలెను (90).

మాతా దేవీ బిందు రూపా నాదరూప శ్శివః పితా ।

పూజితా భ్యాం పితృభ్యాం తు పరమానంద ఏవ హి ॥

పరమానంద లాభార్థం శివలింగం ప్రపూజయేత్ ।

సా దేవీ జగతాం మాతా స శివో జగతః పితా ॥

పిత్రో శ్శుశ్రూషకే నిత్యం కృపాధిక్యం హి వర్ధతే ।

కృపయాంతర్గతైశ్వర్యం పూజకస్య దదాతి హి ॥

తస్మాదంతర్గతానంద లాభార్థం మునిపుంగవాః ।

పితృ మాతృ స్వరూపేణ శివలింగం ప్రపూజయేత్ ॥

బిందురూప యగు దేవి తల్లి. నాదరూపుడగు శివుడు తండ్రి. తల్లిదండ్రులను పూజించినచో పరమానందము కలుగును (91). పరమానంద ప్రాప్తికై శివలింగమును శ్రద్ధతో పూజించవలెను. జగత్తులకు తల్లి ఆ దేవి. జగత్తునకు తండ్రి ఆ శివుడు (92). తల్లి దండ్రులను నిత్యము పూజించు వాని యందు వారికి అధికమగు దయ వర్ధిల్లును. అట్లు పూజించు వానికి శివుడు దయతో అంతర్గతమగు ఐశ్వర్యమును ఇచ్చును (92). కావున, ఓ ముని శ్రేష్టులారా, అంతరంగము నందు ఆనందమును పొందుట కొరకై శివలింగమును తల్లితండ్రుల రూపముగా భావించి విశేషముగా పూజించవలెను (94).

భర్గః పురుషరూపో హి భర్గా ప్రకృతిరుచ్యతే ।

అవ్యంతరధిష్టానం గర్భః పురుష ఉచ్యతే ॥

సువ్యక్తాంతరధిష్టానం గర్భః ప్రకృతి రుచ్యతే ।

పురుషస్యాది గర్భో హి గర్భవాన్ జనకో యతః ॥

పురుషాత్రకృతే యుక్తం ప్రథమం జన్మ కథ్యతే ।

ప్రకృతే ద్వ్యక్తతా యాతం ద్వితీయం జన్మ కథ్యతే ॥

జన్మ జంతు ర్మృత్యు జన్మ పురుషోత్ప్రతిపద్యతే ।

భర్గుడు పురుషుడనియు, భర్గ ప్రకృతి అనియు చెప్పబడును. వ్యక్తము కాని అంతరధిష్టానము గల గర్భము పురుషుడనియు (95), బాగుగా వ్యక్తమయ్యే అంతరధిష్టానము గల గర్భము ప్రకృతి అనియు చెప్పబడును. మొదటి గర్భము పురుషుడే. జగత్తునకు పురుషుడు తండ్రి గనుక గర్భవాన్ అనబడును (96). పురుష ప్రకృతుల కలయిక మొదటి జన్మ అనియు, ప్రకృతి నుండి జగత్తు వ్యక్తమగుట రెండవ జన్మ అనియు చెప్పుదురు (97). జీవుడు పురుషుని నుండి యే జన్మను, మృత్యువును, మరల జన్మను పొందును.

అన్యతో భావ్యతేవశ్యం మాయయా జన్మ కథ్యతే ॥

జీర్యతే జన్మకారాదత్త స్మాజ్జీవ ఇతి స్మృతః ।

జన్మతే తన్యతే పాశ్లీవ శబ్దార్థ ఏవ పా ॥

జన్మపాశ నివృత్త్యర్థం జన్మలింగం ప్రపూజయేత్ ।

భం వృద్ధిం గచ్ఛతీ త్యర్థాద్భగః ప్రకృతిరుచ్యతే ॥

ప్రాకృతై శృబ్ద మాత్రాద్యైః ప్రాకృతేంద్రియ భోజనాత్ ।

భగస్యేదం భోగమితి శబ్దార్థ ముఖ్యతః శ్రుతః ॥

ముఖ్యో భగస్తు ప్రకృతిః భగవాన్ శివ ఉచ్యతే ।

భగవాన్ భోగదాతా హీ నాన్యో భోగప్రదాయకః ॥

మాయచే మరియొక రూపములో ప్రకటమగుటయే జన్మ యని చెప్పబడును (98). పుట్టినప్పటి నుండి జీర్ణమగు వాడుం గావున జీవుడనబడును. జీవ శబ్దమునకు 'పుట్టి, పాశములచే బంధింపబడువాడు' అను అర్థము కూడ గలదు (99). ఈ జన్మ పాశము తొలగుట కొరకై మాతా పితృరూపమగు శివలింగమును శ్రద్ధగా పూజించవలెను. భం గచ్ఛతీతి భగః భం = వృద్ధిని, గచ్ఛతి ఇతి = పొందునది గనుక 'భగః' అను పేరు ప్రకృతికి గలదు (100). ప్రకృతి జన్యములగు ఇంద్రియములు ప్రకృతి జన్యములగు శబ్దాదులను అనుభవించును. భగమునకు, అనగా ప్రకృతికి సంబంధించినది అను అర్థములో భోగ శబ్దము అన్వర్థ ప్రయోగమును కలిగియున్నది (101). భగము ప్రకృతి. భగవానుడు శివుడు. భోగముల నిచ్చునది భగవానుడే గాని ఇతరులు కాదు (102).

భగస్వామీ చ భగవాన్ భర్గ ఇత్యుచ్యతే బుధైః ।

భగేన సహితం లింగం భగం లింగేన సంయుతమ్ ॥

ఇహా ముత్ర చ భోగార్థం నిత్య భోగార్థమేవ చ।

భగవంతం మహాదేవం శివలింగం ప్రపూజయేత్ ॥

లోక ప్రసవితా సూర్యస్తచిహ్నం ప్రసవాద్భవేత్ ।

లింగే ప్రసూతి కర్తారం లింగినం పురుషం యజేత్ ॥

లింగార్థ గమకం చిహ్నం లింగ మిత్యభిధీయతే ।

లింగమర్థం హి పురుషం శివం గమయతీత్యదః ॥

ప్రకృతికి ప్రభువగు భగవానుని ఋషులు భర్గుడు అని పిలుతురు. ప్రకృతి పురుషునితో, పురుషుడు ప్రకృతితో కలిసి యుండును (103). ఇహలోక పరలోకములలో భోగము కొరకు మానవుడు శివలింగరూపములో భగవానుడగు మహాదేవుని శ్రద్ధగా పూజించవలెను (104). లోకములను ప్రకాశింపజేయు సూర్యుడు భగవానుని చిహ్నము. ప్రకృతి యందు జగత్తును సృష్టించే పురుషుని శివలింగరూపములో ఆరాధించవలెను. (105). ఒక వస్తువును బోధించే చిహ్నమునకు లింగము అని పేరు. శివలింగము పురుషుడగు శివుని బోధించే చిహ్నము (106).

శివశక్త్యాశ్చ చిహ్నస్య మేలనం లింగముచ్యతే ।

స్వచిహ్న పూజనా తీతః చిహ్న కార్యం న వీయతే ॥

చిహ్న కార్యం తు జన్మాది జన్మాద్యం వినివర్తతే ।

ప్రాకృతైః పురుషైశ్చాపి బాహ్యేభ్యంతర సంభవైః ॥

షోడశైరుపచారైశ్చ శివలింగం ప్రపూజయేత్ ।

ఏవ మాదిత్య వారే హి పూజా జన్మ నివర్తికా ॥

శివశక్తుల చిహ్నములు శివలింగము నందు మిళితమై యున్నవి. తన చిహ్నములను పూజించుటచే శివుడు ప్రీతుడగును. చిహ్న కార్యమగు జన్మ మృత్యువులు శివపూజకుని గ్రహించవు (107). పూజకునకు జన్మ మరణ రూప సంసారము తొలగును. ఇంటిలోపల, బయట లభించే ప్రాకృత, పురుష వస్తువులతో (108) శివలింగమునకు షోడశోపచార పూజ చేయవలెను. ఆదివారము నాడు అటు చేసిన వ్యక్తికి పునర్జన్మ ఉండదు (109).

ఆదివారే మహాలింగం ప్రణవేనైవ పూజయేత్ ।

ఆదివారే పంచగవ్యై రభిషేకో విశిష్యతే ॥

గోమయం గో జలం క్షీరం దధ్యాజ్యం పంచగవ్యకమ్ ।

క్షీరాద్యం చ పృథక్ చైవ మధునా చేక్షుసారకైః ॥

గవ్య క్షీరాన్న నైవేద్యం ప్రణవేనైవ కారయేత్ ।

ప్రణవం ధ్వనిలింగం తు నాదలింగం స్వయంభువః ॥

బిందులింగం తు యంత్రస్స్యాత్మకారం తు ప్రతిష్ఠితమ్ ।

ఉకారం చరలింగం స్యాదకారం గురువిగ్రహమ్ ॥

షడ్ లింగపూజయా నిత్యం జీవన్ముక్తి న సంశయః ।

ఆదివారము నాడు మహాలింగమును ఓంకారముతో మాత్రమే పూజించవలెను. ఆదివారమునాడు పంచగవ్యములతో అభిషేకము ప్రశస్తము (110). గోమయము, గోజలము, ఆవుపాలు, పెరుగు, నెయ్యి అనునవి పంచగవ్యము లనబడును. పాలు, పెరుగు, నేయిలతో వేర్వేరుగా అభిషేకించి, తేనె, చక్కెరలతో కలిపి కూడా అభిషేకమును చేయవలెను (111). ఆవుపాలతో చేసిన పాయసమును ఓంకారముతో మాత్రమే నివేదన చేయవలెను. ఓంకారమునకు ధ్వనిలింగమనియు, స్వయంభులింగమునకు నాదలింగమనియు (112), యంత్రమునకు బిందులింగమనియు, ప్రతిష్టిత లింగమునకు మకార లింగమనియు, ఉత్సవములలో ఊరేగించు లింగమునకు ఉకార లింగమనియు, గురువు యొక్క శరీరమునకు అకార లింగమనియు పేరు (113). మానవుడు ఈ ఆరు లింగములను నిత్యము పూజించినచో, జీవించి యుండగనే ముక్తుడగు ననుటలో సందేహము లేదు.

శివస్య భక్త్యా పూజా హి జన్మ ముక్తికరీ నృణామ్ ॥

రుద్రాక్ష ధారణా త్పాద మర్ధం వైభూతి ధారణాత్ ।

త్రిపాదం మంత్ర జాప్యాచ్చ పూజయా పూర్ణ భక్తి మాన్ ॥

శివలింగం చ భక్తం చ పూజ్య మోక్షం లభేన్నరః ।

య ఇమం పఠతే ధ్యాయం శృణుయాద్వా సమాహితః ॥

తస్యైవ శివభక్తిశ్చ వర్ధతే సుదృఢ ద్విజాః ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే విద్యేశ్వర సంహితాయాం షోడశోధ్యాయః॥

శివుని భక్తితో పూజించు మానవులు జన్మ బంధము నుండి విముక్తిని పొందెదరు (114). మానవుడు రుద్రాక్ష ధారణ వలన భక్తిలో నాల్గవ అంశమును, విభూతిని ధరించుట వలన సగము భక్తిని, మంత్రమును జపించినచో మూడు పాదముల భక్తిని, పూజించినచో పూర్ణ భక్తిని కలవాడగును (115). మానవుడు శివలింగమును, శివభక్తుని పూజించినచో, మోక్షమును పొందును. ఓ ద్విజులారా! ఎవరైతే ఈ అధ్యాయమును పఠించెదరో, లేక మనస్సును లగ్నము చేసి వినెదరో (116), వారికి దృఢమగు శివభక్తి పెంపొందును (117).

శ్రీ శివ మహా పురాణములోని విద్యేశ్వర సంహిత యందు పదునారవ అధ్యాయము ముగిసినది.

17 – ప్రణవ, పంచాక్షరీ మంత్రముల మహిమ – శివలోక వైభవము

ఋషయ ఊచుః ।

ప్రణవస్య చ మాహాత్మ్యం షడ్ లింగస్య మహామునే ।
శివభక్తస్య పూజాం చ క్రమ శో బ్రూహి నః ప్రభో ॥

ఋషులిట్లు పలికిరి –

ఓ మహర్షీ ! ఓ ప్రభూ! ఓంకారము యొక్క మహిమను, ఆరు లింగముల మహిమను, మరియు శివభక్తుని పూజించు విధమును మాకు క్రమముగా చెప్పుము (1).

సూత ఉవాచ ।

తపోధనైర్భవ ద్భిశ్చ సమ్యక్ ప్రశ్నస్త్వయం కృతః ।
అస్యోత్తరం మహాదేవో జానాతి స్మ న చాపరః ॥
అథాపి వక్ష్యే తమహం శివస్య కృపయైవ హి ।
శివోకస్మాకం చ యుష్మాకం రక్షాం గృహ్ణాతు భూరిశః ॥
ప్రో హి ప్రకృతి జాతస్య సంసారస్య మహోదధేః ।
నవం నావాంతరమితి ప్రణవం వై విదుర్బుధాః ॥
ప్ర ప్రపంచో న నాస్తి వోయుష్మాకం ప్రణవం విదుః ।
ప్రకర్షణ నయేద్యస్మా న్మోక్షం వః ప్రణవం విదుః ॥

సూతుడిట్లు పలికెను –

తపోధనులగు మీరు చక్కని ప్రశ్నను అడిగితిరి. దీనికి ఉత్తరమును మహాదేవుడు తక్క మరియొకడు చెప్పజాలడు (2). అయిననూ, నేను శివుని కృపతో ఉత్తరము నిచ్చెదను. శివుడు మమ్ములను, మిమ్ములను అధికముగా రక్షించు భారమును స్వీకరించుగాక! (3) ప్రకృతి నుండి పుట్టిన సంసార మహాసముద్రమునకు ఓ 'ప్రః' అని పేరు. దీనిని దాటించే నావ గనుక ఓంకారమునకు ప్రణవము (ప్ర + నవ) అని పేరు కలిగినదని పండితులు చెప్పెదరు (4). ప్రః = ప్రపంచము; న = లేదు; వః = మీకు, అను అర్థమును బట్టి కూడ ఓంకారమునకు ప్రణవమను పేరు కలిగినది. ప్ర = నిశ్చయముగా; న = (మోక్షమునకు) నడిపించును; వః = మిమ్ములను, అను అర్థములో కూడ ఓంకారము ప్రణవమనబడును (5).

స్వజాపకానాం యోగినాం స్వమంత్ర పూజకస్య చ ।
సర్వ కర్మక్షయం కృత్వా దివ్యజ్ఞానం తు నూతనమ్ ॥
తమేవ మాయారహితం నూతనం పరిచక్షతే ।
ప్రకర్షణ మహాత్మానం నవం శుద్ధ స్వరూపకమ్ ॥
నూతనం వై కరోతీతి ప్రణవం తం విదుర్బుధాః ।
ప్రణవం ద్వివిధం ప్రోక్తం సూక్ష్మ స్థూల విభేదతః ॥
సూక్ష్మమేకాక్షరం విద్యాత్ స్థూలం పంచాక్షరం విదుః ।
సూక్ష్మమవ్యక్త పంచార్ణం సువ్యక్తార్ణం తథేతరత్ ॥
జీవన్ముక్త స్య సూక్ష్మం హి సర్వసారం హి తస్య హి ।
మంత్రేణార్థాను సంధానం స్వదేహ విలయా వధి ॥

ఓంకారమును జపించి, శివుని ఓంకారముతో పూజించు వారికి సర్వ కర్మలు నశిం◌ించి, నూతనమగు దివ్యజ్ఞానము లభించును (6), మాయకు అతీతుడు, శుద్ధ చైతన్య రూపుడు నగు పరమాత్మ 'నూతనుడు' అనబడును (7). సాధకుని నూతనునిగా చేయునది గాన, ఓంకారమునకు ప్రణవమని పేరు వచ్చినదని పండితులు చెప్పుదురు. ప్రణవము సూక్ష్మము, స్థూలము అని ద్వివిధముగా నున్నది (8). ఓం అను ఏకాక్షరమునకు సూక్ష్మ ప్రణవమనియు, పంచాక్షరికి స్థూల ప్రణవమనియు పేరు. సూక్ష్మ ప్రణవములో అవ్యక్తముగ నున్న పంచవర్ణములు స్థూల ప్రణవములో బాగుగా వ్యక్తమగును (9). జీవన్ముక్తుడగు జ్ఞాని సర్వమంత్ర సారమగు సూక్ష్మ ప్రణవమును, ప్రణవ ప్రతిపాద్యమగు పరమాత్మను ధ్యానిస్తూ, దేహము పతనమగు వరకు జపించవలెను (10).

స్వదేహే గలితే పూర్ణం శివం ప్రాప్నోతి నిశ్చయః ।
కేవలం మంత్ర జాపీచు యోగం ప్రాప్నోతి నిశ్చయః ॥
షట్ త్రింశత్కోటీ జాపీ తు నిశ్చయం యోగమాప్నుయాత్ ।
సూక్ష్మం చ ద్వివిధం జ్ఞేయం హ్రస్వ దీర్ఘ విభేదతః ॥
అకారశ్చ ఉకారశ్చ మకారశ్చ తతః పరమ్ ।
బిందునాదయుతం తద్ధి శబ్దకాల కలాన్వితమ్ ॥
దీర్ఘ ప్రణవమేవం హి యోగినామేవ హృద్గతమ్ ।
మకారాంతం త్రితత్త్వం హి హ్రస్వ ప్రణవ ఉచ్యతే ॥
శివశ్శక్తి స్తయోరైక్యం మకారాంతం త్రికాత్మకమ్ ।
హ్రస్వమేవం హి జాప్యం స్యాత్ సర్వపాపక్షయైషిణామ్ ॥

అట్టి జ్ఞాని దేహపాతానంతరము పూర్ణ స్వరూపుడగు శివుని పొందుట నిశ్చయము◌ు. అర్థాను సంధానము లేకుండగా కేవల మంత్రమును జపించు వ్యక్తి యోగమును పొందుట నిశ్చయము (11). ముప్పది ఆరు కోట్ల జపమును చేసిన వ్యక్తి నిశ్చయముగా యోగమును పొందును. సూక్ష్మ ప్రణవము మరల హ్రస్వము, దీర్ఘము అని రెండు విధములుగ నున్నది (12). అకారము, ఉకారము, మకారము, బిందువు, నాదము, శబ్దము, కాలము, కళ అను వాటితో కూడిన ప్రణవము (13)

దీర్ఘ ప్రణవము. ఇది యోగుల హృదయము నందు మాత్రమే ఉండును. అకార, ఉకార, మకారములను మూడు వర్ణములతో మాత్రమే కూడిన ప్రణవము హ్రస్వ ప్రణవమనబడును (14). అకారము శివుడు. ఉకారము శక్తి. మకారము శివశక్తుల ఐక్యము. సర్వ పాపనాశమును గోరు సాధకులు ఈ దృష్టితో హ్రస్వ ప్రణవమును జపించవలెను (15).

భూవాయు కనకార్ణోద్యోః శబ్దాద్యాశ్చ తథా దశ ।

ఆశాన్వయే దశ పునః ప్రవృత్తి ఇతి కథ్యతే ॥

హ్రస్వమేవ ప్రవృత్తానాం నివృత్తానాం తు దీర్ఘకమ్ ।

వ్యాహృత్యా దౌ చ మంత్రాదౌ కామం శబ్దకలాయుతమ్ ॥

వేదాదౌ చ ప్రయోజ్యం స్యాద్వందనే సంధ్యయోరపి ।

నవకోటి జపాన్ జప్త్వా సంశుద్ధః పురుషో భవేత్ ॥

పునశ్చ నవ కోట్యా తు పృథివీ జయమాప్నుయాత్ ।

పునశ్చ నవకోట్యా తు హ్యపాం జయమవాప్నుయాత్ ॥

భూమి, వాయువు, అగ్ని, జలము, ఆకాశము అను పంచ భూతములు, గంధ స్పర్శ రూప రస శబ్దములనే అయిదు విషయములు వెరసి ఈ పదింటి యందు ఆశతో ప్రవర్తించే పది రకముల మానవులు 'ప్రవృత్తులు' అనబడుదురు (16). ప్రవృత్తులు హ్రస్వ ప్రణవమును మాత్రమే జపించవలెను. నివృత్తులు (సన్న్యాసులు) దీర్ఘ ప్రణవమును జపించవలెను. సాధకుడు వ్యాహృతులకు (భూః, భువః, సువః), మంత్రములకు ఆరంభములో తన ఇచ్ఛ ప్రకారముగా శబ్దముతో, కళతో కూడిన ప్రణవమును ఉచ్చరించవచ్చును (17). వేదపఠనమునకు ఆది యందు, ప్రాతస్సాయం సంధ్యా వందనములలో ఓంకారమును ఉచ్చరించవలెను. తొమ్మిది కోట్ల ఓంకార జపమును చేసిన పురుషుడు పూర్ణముగా శుద్ధుడగును (18). మరల తొమ్మిది కోట్లు జపించినచో పృథివీతత్త్వమును, ఇంకో తొమ్మిది కోట్లు జపించినచో జలతత్త్వమును జయించును (19).

పునశ్చ నవకోట్యా తు తేజసాం జయమాప్నుయాత్ ।

పునశ్చ నవకోట్యా తు వాయోర్జయ మవాప్నుయాత్ ॥

ఆకాశ జయ మాప్నోతి నవకోటి జపేన వై ।

గంధాదీనాం క్రమేణేవ నవకోటి జపేన వై ॥

అహంకారస్య చ పునర్నవకోటి జపేన వై ।

సహస్ర మంత్ర జప్తేన నిత్యం శుద్ధో భవేత్పుమాన్ ॥

తతః పరం స్వసిద్ధ్యర్థం జపో భవతి హి ద్విజాః ।

ఏవ మష్టోత్తర శతకోటి జప్తేన వై పునః ॥

ప్రణవేన ప్రబుద్ధస్తు శుద్ధయోగ మవాప్నుయాత్ ।

ఇంకో తొమ్మిది కోట్ల జపము చేసినచో అగ్ని తత్త్వమును, ఇంకో తొమ్మిది కోట్ల జపము చేసినచో వాయుతత్త్వమును జయించును (20). ఇంకో తొమ్మిది కోట్లు జపించినచో ఆకాశతత్త్వమును జయించును. ఇటులనే క్రమముగా తొమ్మిది కోట్ల చొప్పున జపించు వ్యక్తి గంధాదులను జయించును (21). ఇంకో

తొమ్మిది కోట్లు జపించినచో అహంకార తత్త్వమును జయించును. ప్రతి దినము వేయిసార్లు మంత్రమును జపించిన మానవుడు శుద్ధుడగును (22). ఓ ద్విజులారా! ఆ తరువాత మానవుడు ఆత్మ సాక్షాత్కారము కొరకు జపమును కొనసాగించవలెను. ఈ విధముగా నూట ఎనిమిది కోట్ల ప్రణవమును జపించిన వ్యక్తి (23) జ్ఞానియై శుద్ధ యోగమును పొందును.

శుద్ధయోగేన సంయుక్తో జీవన్ముక్తో న సంశయః ॥

సదా జపన్ సదా ధ్యాయన్ శివం ప్రణవరూపిణమ్ ।

సమాధి స్థో మహాయోగీ శివ ఏవ న సంశయః ॥

ఋషిచ్ఛందో దేవతాది న్యస్య దేహే పునర్జపేత్ ।

ప్రణవం మాతృకాయుక్తం దేహే న్యస్య ఋషిర్భవేత్ ॥

దశమాతృషడధ్వాది సర్వం న్యాసఫలం లభేత్ ।

ప్రవృత్తానాం చ మిశ్రాణాం స్థూల ప్రణవమిష్యతే ॥

శుద్ధ యోగమును పొందిన జ్ఞాని జీవన్ముక్తు డనుటలో సందేహము లేదు (24). ప్రణవ స్వరూపుడగు శివుని సదా ధ్యానిస్తూ, ప్రణవమును సదా జపిస్తూ, సమాధి యందుండు మహా యోగి శివుడే యనుటలో సందియము లేదు (25). మంత్రము యొక్క ఋషి, ఛందస్సు, దేవత ఇత్యాదులను స్మరించి, అంగన్యాస కరన్యాసములను చేసి జపమును చేయవలెను. అకారాది హకారము వరకు గల వర్ణములతో కూడిన ప్రణవమును తన దేహము నందు న్యాసము చేసిన వ్యక్తి ఋషి యగును (26). పది రకముల మంత్ర సంస్కారములు, మాతృకా న్యాసము, షడధ్వ (హోమనిధి) మొదలగు వాటితో కూడిన పూర్ణన్యాస ఫలము నాతడు పొందును. ప్రవృత్తులకు, ప్రవృత్తి నివృత్త్యు భయ విశిష్టమగు జీవనము గడుపు వారికి స్థూల ప్రణవము అభీష్టముల నిచ్చును (27).

క్రియాతపోజపైః యుక్తా స్త్రీ విధా శివయోగినః ।

ధనాది వీభవైశ్చైవ కరాద్యంగైర్నమాది భిః ॥

క్రియయా పూజయా యుక్తః క్రియాయోగీతి కథ్యతే ।

పూజా యుక్తశ్చ మితభుక్ బాహ్యేంద్రియ జయాన్వితః ॥

పరద్రోహాది రహితస్తపో యోగీతి కథ్యతే ।

ఏతైర్యుక్త స్సదా క్రుద్ధ స్సర్వ కామాదీ వర్జితః ॥

సదా జపపరశ్శాంతో జపయోగీతి తం విదుః ।

ఉపచారైః షోడశభిః పూజయా శివయోగినామ్ ॥

సాలో క్యాది క్రమేణేవ శుద్ధో ముక్తిం లభేన్నరః ।

క్రియా యోగి, తపోయోగి, జపయోగి అని శివయోగులు మూడు విధములుగా నున్నా ్నారు. సంపదను వినియోగించి పూజను చేయుచూ సాష్టాంగ నమస్కారాది (28) క్రియా తత్పరుడగు భక్తుడు క్రియా యోగి యనబడును. పూజచేయుచూ, మితముగా భుజించువాడై, బాహ్యేంద్రియములను జయించి (29), ఇతరులకు ద్రోహమును చేయుట మొదలగు వాటిని విడనాడి యుండు భక్తుడు తపోయోగి యనబడును. ఈ గుణములను కలిగి యుండి, ఏనాడూ

కోపము నెరుంగక, కామనల నన్నిటినీ విడనాడి (30), శాంత మనస్కుడై సర్వకాలముల యందు జపమును చేయు భక్తుడు జపయోగి యనబడును. శివయోగులను షోడశోపచారములతో పూజించు (31) మానవుడు శుద్ధుడై, సాలోక్యాది క్రమములో ముక్తిని పొందును.

జపయోగ మథో వక్ష్యే గదతః శృణుత ద్విజాః ॥

తపః కర్తుర్జపః ప్రోక్తో యజ్జన్మ పరిమార్జతే ।

శివనామ నమః పూర్వం చతుర్థ్యాం పంచతత్త్వకమ్ ॥

స్థూల ప్రణవరూపం హి శివపంచాక్షరం ద్విజాః ।

పంచాక్షర జపేనైవ సర్వ సిద్ధిం లభేన్నరః ॥

ప్రణవనాదీ సంయుక్తం సదా పంచాక్షరం జపేత్ ।

గురూపదేశం సంగమ సుఖవాసే సుభూతలే ॥

పూర్వ పక్షే సమారభ్య కృష్ణ భూతావధి ద్విజాః ।

మాఘం భాద్రం విశిష్టం తు సర్వకాలోత్తమోత్తమమ్ ॥

ఓ ద్విజులారా! నేనిపుడు జపయోగమును చెప్పెదను వినుడు (32). తపస్సును చేయువాని కొరకు జపము విధింపబడినది. జపము జన్మబంధమును తుడిచిపెట్టును. ముందుగా 'నమః' ఉచ్చరించి, తరువాత చతుర్థి విభక్తి లో శివనామమును చేర్చగా, 'నమశ్శివాయ' అను పంచాక్షరి యగును (33). ఓ ద్విజులారా! శివపంచాక్షరి స్థూల ప్రణవము. పంచాక్షరిని జపించు మానవుడు సర్వసిద్ధులను పొందును (34). సదా ఓంకారముతో కూడిన పంచాక్షరిని జపించవలెను. గురూపదేశమును పొంది, చక్కని నేలపై సుఖాసనముపై కూర్చుండి జపించవలెను (35). ఓ ద్విజులారా! శుక్ల పక్షములో ఆరంభించి, కృష్ణపక్షము పూర్తియగు వరకు జపించవలెను. మాఘ, భాద్రపదములు జపమునకు ఉత్తమోత్తమమగు మాసములు (36).

ఏకవారం మితాశీ తు వాగ్యతో నియతేంద్రియః ।

స్వస్య రాజపితౄణాం చ శుశ్రూషణం చ నిత్యశః ॥

సహస్ర జపమాత్రేణ భవేచ్ఛుధోనన్యథా ఋణీ ।

పంచాక్షరం పంచలక్షం జపేచ్ఛివ మనుస్మరన్ ॥

పద్మాసనస్థం శివదం గంగా చంద్ర కలాన్వితమ్ ।

వామోరు స్థితశక్త్యా చ విరాజంతం మహాగణైః ॥

మృగటంక ధరం దేవం వరదా భయపాణికమ్ ।

సదానుగ్రహ కర్తారం సదాశివ మనుస్మరన్ ॥

సంపూజ్య మనసా పూర్వం హృది వా సూర్యమండలే ।

జపేత్పంచాక్షరీం విద్యాం ప్రాఙ్ముఖ శ్శుద్ధ కర్మకృత్ ॥

సాధకుడు ఒక పూట భుజించవలెను. మితముగా భుజించవలెను. మి◌ితముగా మాటలాడవలెను. ఇంద్రియములను జయించవలెను. దేశ ప్రభువునకు, తల్లి దండ్రులకు నిత్యము సేవ చేయవలెను (37). ఇట్లు నియమముతో

వేయి జపమును చేసిన సాధకుడు శుద్ధుడగును. జపమును చేయనివాడు ఋణి యగును. శివుని స్మరిస్తూ పంచాక్షరిని ఐదు లక్షల జపము చేయవలెను (38). పద్మాసనమునందున్నట్టియు, మంగళముల నిచ్చునట్టియు, గంగతో చంద్రకళతో కూడి ఉన్నట్టియు, ఎడమతొడపై నున్న శక్తితో మరియు గొప్ప ప్రమథ గణములతో విరాజిల్లుచున్నట్టియు, (39) మృగమును, త్రిశూలమును ధరించినట్టియు, ప్రకాశస్వరూపుడైనట్టియు, చేతుల యందు వరద, అభయ ముద్రలను కలిగి ఉన్నట్టియు, భక్తులను సదా అనుగ్రహించు సదాశివుని ధ్యానించవలెను (40). పవిత్రాచరణము గల సాధకుడు ముందుగా హృదయము నందు గానీ, సూర్య మండలము నందు గాని శివుని భావన చేసి మానసిక పూజను చేసి తూర్పు ముఖముగా కూర్చుండి పంచాక్షరీ మంత్రమును జపించవలెను (41).

ప్రాతః కృష్ణ చతుర్దశ్యాం నిత్య కర్మ సమాప్య చ ।

మనోరమే శుచౌ దేశే నియత శ్శుద్ధ మానసః ॥

పంచాక్షరస్య మంత్రస్య సహస్రం ద్వాదశం జపేత్ ।

వరయేచ్చ సపత్నీకాన్ శైవాన్ వై బ్రాహ్మణోత్తమామ్ ॥

ఏకం గురువరం శిష్టం వరయేతాంబమూర్తికమ్ ।

ఈశానం చాథ పురుష మఘోరం వామమేవ చ ॥

సద్యోజాతం చ పంచైవ శివభక్తాన్ ద్విజోత్తమాన్ ।

పూజాద్రవ్యాణి సంపాద్య శివపూజాం సమారభేత్ ॥

కృష్ణపక్ష చతుర్దశి నాడు (జపము సమాప్తమైన రోజు) ఉదయమే నిత్య కర్మను పూర్తిచేసుకుని, అందముగా శుభ్రముగా నున్న స్థలములో కూర్చుండి, శుద్ధమైన ఏకాగ్రమైన మనస్సు గలవాడై (42) సాధకుడు పంచాక్షరీ మంత్రమును పన్నెండు వేలు జపించవలెను. భార్యలతో కూడియున్న శివభక్తులైన బ్రాహ్మణ శ్రేష్ఠులను వరణ చేయవలెను. శివభక్తులగు బ్రాహ్మణోత్తముల యందు ఈశాన, తత్పురుష అఘోర, వామదేవ, సద్యోజాత (44) రూపములను భావన చేయవలెను. పూజాద్రవ్యములను సంపాదించి శివపూజ నారంభించవలెను (45).

శివపూజాం చ విధివత్ కృత్వా హోమం సమారభేత్ ।

ముఖాంతం చ స్వసూ త్రేణకృత్వా హోమం సమారభేత్ ॥

దశైకం వా శత్రికం వా సహస్రకమథాపి వా ।

కాపీయేన ఘృతే నైవ జుహుయాత్స్యయమేవ హి ॥

కారయేచ్ఛివ భక్తిర్వాష్యష్టోత్తరశతం బుధః ।

హోమాంతే దక్షిణా దేయా గురో రోమిథునం తథా ॥

ఈశానాది స్వరూపాం స్తాన్ గురుం సాంబం విభావ్య చ ।

తేషాం పత్స్పక్తతో యేన స్వశిరః స్నాన మాచరేత్ ॥

యథావిధిగా శివపూజను చేసి హోమము నారంభించవలెను. అగ్నిస్థాపనము వరకు స్వీయ గృహ్య సూత్రానుసారముగా చేసి, హోమమును మొదలీడవలెను (46). సాధకుడు కపిలగోవు యొక్క నేతితో పదకొండు, లేక నూట ఒకటీ, లేక వేయి ఒకటి ఆహుతులను తానే ఈయవలెను (47), లేదా, శివభక్తులచే

నూట ఎనిమిది ఆహుతులను ఇప్పించవలెను. హోమము అయిన తరువాత గురువునకు రెండు గోవులను దక్షిణనీయవలెను (48). గురువు నందు సాంబుని, ఇతర బ్రాహ్మణుల యందు ఈశానాదులను భావన చేసి, వారి పాదజలమును తన శిరస్సుపై చల్లుకొనవలెను (49).

షట్ త్రింశత్కోటి తీర్థేషు సద్యస్స్నానఫలం లభేత్ ।

దశాంగమన్నం తేషాం వై దద్యా ద్వై భక్తిపూర్వకమ్ ॥

పరాబుద్ధ్యా గురోః పత్నీ మీశానాది క్రమేణ తు ।

పరమాన్నేన సంపూజ్య యథా విభవ విస్తరమ్ ॥

రుద్రాక్ష వస్త్ర పూర్వం చ వటకాపూప కైర్యుతమ్ ।

బలిదానం తతః కృత్వా భూరి భోజన మాచరేత్ ॥

తతస్సంప్రార్థ్య దేవేశం జపం తోవత్సమాపయేత్ ।

పురశ్చరణమేవం చ కృత్వా మంత్రీ భవేన్నరః ॥

అట్లు చేసిన సాధకుడు ముప్పది యారు కోట్ల తీర్థములలో స్నానము చేసిన ఫలమును వెంటనే పొందును. తరువాత వారికి పది అంగములతో కూడిన భోజనమును భక్తిపూర్వకముగా సమర్పించవలెను (50). గురుపత్ని యందు పరాశక్తిని, బ్రాహ్మణుల యందు ఈశానాది ఐదురూపములను భావన చేసి, వారిని వైభవమునకు అనురూపముగా పరమాన్నముతో పూజించి (51), రుద్రాక్షలను, వస్త్రములను ఈయవలెను. తరువాత వడలతో, అప్పములతో కూడిన అన్నమును కాకాది ప్రాణులకు సమర్పించి, తరువాత సాధకుడు సుష్ఠుగా భుజించవలెను (52). తరువాత శివుని ప్రార్థించి జపమును ముగించవలెను. ఈ విధముగా. మంత్ర పురశ్చరణను చేసిన వ్యక్తి మంత్రసిద్ధిని పొందును (53).

పునశ్చ పంచలక్షేణ సర్వపాపక్షయో భవేత్ ।

అతలాది సమారభ్య సత్య లోకావధి క్రమాత్ ॥

పంచలక్ష జపాత్తత్తల్లోకైశ్వర్య మవాప్నుయాత్ ।

మధ్యే మృతశ్చేద్భోగాంతే భూమౌ త జ్జాపకో భవేత్ ॥

పునశ్చ పంచలక్షేణ బ్రహ్మ సామీప్యమాప్నుయాత్ ।

పునశ్చ పంచలక్షేణ సారూప్యైశ్వర్య మాప్నుయాత్

ఆహత్య శతలక్షేణ సాక్షాద్బ్రహ్మ సమో భవేత్ ।

కార్య బ్రహ్మణ ఏవం హి సాయుజ్యం ప్రతిపద్య వై॥

యథేష్టం భోగమాప్నోతి తద్బ్రహ్మ ప్రలయావధి ।

ఆతడు మరల ఐదు లక్షలు జపించినచో పాపము లన్నియూ నశించును. అయిదేసి లక్షల చొప్పున జపించిన వ్యక్తి క్రమముగా అతలము మొదలు సత్యలోకము వరకు గల (54) ఆయా లోకముల ఐశ్వర్యమును పొందును. మధ్యలో మరణించినచో, పరలోకములో భోగముల ననుభవించి, భూమి యందు జన్మించి పంచాక్షరిని జపించును (55). మరల పంచలక్షలు జపించి బ్రహ్మలోకమును పొందును. ఇంకో అయిదు లక్షలు జపించినచో, సారూప్య ఐశ్వర్యమును పొందును (56). వెరసి కోటి జపము చేసిన వాడు

బ్రహ్మతో సమానమైన వాడగును. ఆతడు కార్య బ్రహ్మ (చతుర్ముఖ బ్రహ్మ) యొక్క సాయుజ్యమును పొంది (57), ఆ బ్రహ్మ ప్రళయమును పొందువరకు కోరిన భోగములను అనుభవించును.

పునః కల్పాంతరే వృత్తే బ్రహ్మపుత్రస్సు జాయతే ॥

పునశ్చ తపసా దీప్తః క్రమాన్ముక్తో భవిష్యతి ।

పృథ్వ్యాది కార్యభూతేభ్యో లోకా వై నిర్మితాః క్రమాత్ ॥

పాతాలాది చ సత్యాంతం బ్రహ్మలోకాశ్చతుర్దశ ।

సత్యా దూర్ధ్వం క్షమాంతం వై విష్ణులో కాశ్చతుర్దశ ॥

క్షమాలోకే కార్యవిష్ణుర్వైకుంఠే వరపత్తనే ।

కార్య లక్ష్మ్యా మహాభోగి రక్షాం కృత్వార్ధితిష్ఠతి ॥

తదూర్ధ్వగాశ్చ శుచ్యంతా లోకాష్టావింశతిః స్థితాః ।

మరియొక కల్పము ఆరంభము కాగానే ఆతడు బ్రహ్మపుత్రుడై జన్మించును (58). ఆతడు మరల తపస్సుచే ప్రకాశించి, క్రమముగా ముక్తుడగును. పృథివి మొదలగు కార్య భూతముల నుండి క్రమముగా (59) పాతాలము మొదలు సత్యలో కము వరకు గల పదునాలుగు బ్రహ్మలోకములు నిర్మింపబడినవి. సత్య లోకము పైన క్షమాలో కములో శ్రేష్ఠపట్టణమగు వైకుంఠము నందు కార్య విష్ణువు కార్య లక్ష్మితో గూడి ఆదిశేషునిపై శయనించి రక్షించుచుండును (61). దానిపైన శుచిలో కము వరకు ఇరవై ఎనిమిది లోకములు గలవు.

శుచౌ లోకే తు కైలాసే రుద్రోవై భూతహృత్ స్థితః ॥

షడుత్తరాశ్చ పంచాశదహింసాంతాస్తదూర్ధ్వగాః ।

అహింసాలో కమాస్థాయ జ్ఞానకైలాసకే పురే ॥

కార్యేశ్వరస్తి భావం సర్వాన్ కృత్వాధి తిష్ఠతి ।

తదంతే కాలచక్రం ఏ కాలాతీతస్తతః పరమ్ ॥

శివేనాధిష్ఠితస్తత్ర కాలశ్చక్రేశ్వరాహ్వయః ।

మాహిషం ధర్మమాస్థాయ సర్వాన్ కాలేన యుంజతి ॥

శుచిలోకములోని కైలాసములో ప్రాణులను సంహరించే రుద్రుడు ఉండు◌ను (62). దానిపైన అహింసాలోకము వరకు ఏబదియారు లోకములు గలవు. అహింసాలోకములోని జ్ఞాన కైలాసపురమును (63), సర్వప్రాణులను తిరోధానము చేయు కార్యేశ్వరుడు అధిష్ఠించి యుండును. అహింసా లోకమునకు అంతములో కాలచక్రము గలదు. దానిపైన కాలాతీత లోకము గలదు (64). దానిని శివుడు అధిష్ఠించి యుండును. అచట చక్రేశ్వరుడను కాలుడు మహిష వాహనారూఢుడై, ధర్మబద్ధముగా సర్వులను కాలమునకు అధీనులను చేయును (65).

తావన్మహేశ్వరః ప్రోక్తస్తిరోధాస్తావదేవ హి ।
తదర్వాక్ కర్మభో గో హి తదూర్ధ్వం జ్ఞానభోగకమ్ ॥
తదర్వాక్ కర్మ మాయా హి జ్ఞానమాయా తదూర్ధ్వకమ్ ।
మా లక్ష్మీః కర్మభోగో వై యాతి మాయేతి కథ్యతే ॥
మా లక్ష్మీర్ జ్ఞాన భోగో వై యాతి మాయేతి కథ్యతే ।
తదూర్ధ్వం నిత్యభోగో హి తదర్వాఙ్ నశ్వరం విదుః ॥
తదర్వాక్ చ తిరోధానం తదూర్ధ్వం న తిరోధనమ్ ।
తదర్వాక్ పాశబంధో హి తదూర్ధ్వం న హి బంధనమ్ ॥

మహేశ్వరుడు ఇంతవరకు మాత్రమే తిరోధానమును చేయును. దీని క్రింద కర్మజన్య భోగము ు, దీనిపైన జ్ఞాన జన్య ఆనందము గలవు (66). దీని క్రింద కర్మ మాయ, దీనిపైన జ్ఞాన మాయ గలవు. 'మా' అనగా కర్మభోగ రూపలక్ష్మి కర్మభోగమును కర్మి పొందును అను యర్థములో మాయా అనబడును (67). 'మా' అనగా జ్ఞానానందరూపమగు లక్ష్మీ జ్ఞానానందమును జ్ఞానీ పొందును అను అర్థములో మాయా అనబడును. అహింసాలోకమునకు పైన శాశ్వతానందము, దాని క్రింద నశించే భోగములు ఉండును (68). దాని క్రింద ఉండే తిరోధానము దానిపైన ఉండదు. దాని క్రింద సంసారబంధము గలదు. దానిపైన బంధము లేదు (69).

తదర్వాక్ పరివర్తంతే కామ్య కర్మాను సారిణః ।
నిష్కామ కర్మభోగస్తు తదూర్ధ్వం పరికీర్తితః ॥
తదర్వాక్ పరివర్తంతే బిందు పూజా పరాయణాః ।
తదూర్ధ్వం హి ప్రజంత్యేవ నిష్కామా లింగపూజకాః ॥
తదర్వాక్ పరివర్తంతే శివాన్య సురపూజకాః ।
శివైక నిరతా యే చ తదూర్ధ్వం సంప్రయాంతి తే ॥
తదర్వాగ్జీవ కోటి స్స్యాత్తదూర్ధ్వం పరకో టికాః ।
సాంసారికా స్తదర్వాకు ముక్తాః ఖలు తదూర్ధ్వగాః ॥
తదర్వాక్పరి వర్తంతే ప్రాకృత ద్రవ్యపూజకాః ।
తదూర్ధ్వం హి ప్రజంత్యేతే పౌరుష ద్రవ్య పూజకాః ॥

కామ్య కర్మలను చేయువారు దానికి క్రింది లోకములలో తిరుగాడుచుందు ురు. నిష్కామ కర్మానుష్టానపరులు దానిపై లోకములలో ఆనందము ననుభవింతురు (70). బిందు పూజయందు నిష్ఠ గలవారు దాని క్రింద తిరుగాడుదురు. నిష్కామముగా లింగపూజ చేయువారు దానిపై లోకములను నిశ్చయముగా పొందెదరు (71). శివుని కంటే భిన్నమైన దేవతలను పూజించువారు దాని క్రింది లోకములలో తిరుగాడుదురు. శివుని యందు మాత్రమే నిష్ఠ గలవారు దానిపై లోకములను పొందెదరు (72). దాని క్రింద జీవకోటి, దానిపైన ఈశ్వరకోటి ఉండును. సంసారబద్ధులు దాని క్రింద, ముక్తులు దానిపైన ఉందురు (73). ప్రాకృత ద్రవ్యములతో పూజించువారు దాని క్రింద తిరుగాడుదురు. పురుష ద్రవ్యములతో పూజించువారు దానిపై లోకములను పొందెదరు (74).

తదర్వాక్ శక్తి లింగం తు శివలింగం తదూర్ధ్వకమ్ ।

తదర్వాగావృతం లింగం తదూర్ధ్వం హి నిరావృతి ॥

తదర్వాక్ కల్పితం లింగం తదూర్ధ్వం వై న కల్పితమ్ ।

తదర్వాక్ బాహ్య లింగం స్యాదంతరంగం తదూర్ధ్వకమ్ ॥

తదర్వాక్ఛక్తి లోకా హి శతం వై ద్వాదశాధికమ్ ।

తదర్వాందురూపం హి నాద రూపం తదుత్తరమ్ ।

తదర్వాక్కర్మలో కస్తు తదూర్ధ్వం జ్ఞానలో కకః ।

నమస్కారస్తదూర్ధ్వం హి మదాహంకారనాశనః ॥

జనిజం తిరోధానం న నానిషిద్ధ్యాతతే ఇతి ।

జ్ఞాన శబ్దార్థ ఏవం హి తిరోధాన నివారణాత్ ॥

దానికి క్రింద శక్తి లింగము, దానిపైన శివలింగము, దాని క్రింద ఆవృత (సుడు◌ులు తిరిగిన) లింగము, దానిపైన ఆవృతిలేని లింగము (75), దాని క్రింద కల్పిత (లింగాకార వస్తువు నందు) లింగము, దానిపైన కల్పితము కాని (స్వయంభు లింగము, దాని క్రింద బాహ్య లింగము, దానిపైన ఆంతర (భావనారూపమ్మైన) లింగము ఉండును (76). దీని క్రింద నూట పన్నెండు శక్తిలోకములు గలవు. దాని క్రింద బిందురూపము, దానిపైన నాదరూపము (77), దాని క్రింద కర్మఫల రూపమగు లోకములు, దానిపైన జ్ఞాన గమ్యమగు లోకము గలవు. గర్వమును, అహంకారమును నశింపజేయు నమస్కారము దానిపై లోకములను పొందించును (78). జన్మ నుండి పుట్టిన తిరోధానము దాని యందు లేదు. తిరోధానమును నిషేధించనిదే అహింసా లోకమునకు పై స్థానమును పొంద శక్యము కాదు. జ్ఞాన శబ్దమునకు తిరోధానమును తొలగించునది అని యర్థము (79).

తదర్వాక్ పరివర్తంతే హ్యధి భౌతిక పూజకాః ।

ఆధ్యాత్మికార్చకా ఏవ తదూర్ధ్వం సంప్రయాంతి వై ॥

తావద్వై వేది భాగం తన్మహాలో కాత్మ లింగకే ।

ప్రకృత్యాద్యష్ట బంధోపి వేద్యంతే సం ప్రతిష్ఠితః ॥

అసత్యశ్చా శుచిశ్చైవ హింసా చైవాథ నిర్ఘృణా ।

అసత్యాది చతుష్పాదః సర్వాంశః కామరూపధృక్ ॥

నాస్తిక్య చక్షుర్దుస్సంగో వేద బాహ్య ధ్వని స్సదా ।

క్రోధశృంగః కృష్ణ వర్ణో మహామహిష వేషవాన్ ॥

అధర్మ మహిషారూఢం కాలచక్రం తరంతి తే ।

సత్యాది ధర్మయుక్తా యే శివపూజా పరాశ్చ యే ॥

బాహ్యమగు అర్చన చేయువారు అహింసాలోకమునకు క్రింద తిరుగాడుచుందురు. కా◌ాని హృదయము నందు శివుని అర్చించువారు దాని కంటే ఊర్ధ్వలోకములను పొందెదరు (80). మహాలోకములతో కూడిన బ్రహ్మాండము లింగాకారమున నున్నది. కార్య జగత్తులోని లోకములు ఆ లింగము యొక్క వేది (పానవట్టము) వరకు వ్యాపించియున్నవి. అంతవరకు బద్ధజీవులు ఉందురు (81).

అసత్యము, అశుచి, హింస, నిర్దయ అను నాలుగు పాదములు కల్గినట్టియు, కోరిన రూపమును ధరించునట్టియు (82), నాస్తికతయే నేత్రములుగా కల్గినట్టియు, దుష్ట సంగముతో సర్వదా వేదవిరుద్ధముగా శబ్దించునట్టియు, క్రోధమే శృంగములుగా కలిగినట్టియు, నల్లని రంగు గల విశాలమైన (83) అధర్మ మహిషమును అధిష్ఠించి యున్న కాలచక్రమును, సత్యము మొదలగు ధర్మములను పాటిస్తూ శివుని పూజించుటలో తత్పరులగు భక్తులు మాత్రమే తరించెదరు (84).

తదూర్ధ్వం వృషభో ధర్మో బ్రహ్మచర్య స్వరూపధృక్ ।

సత్యాది పాదయుక్తస్తు శివలోకాగ్రతః స్థితః ॥

క్షమా శృంగః శమః శ్రోత్రో వేద ధ్వని విభూషితః ।

ఆస్తిక్య చక్షు ర్నిశ్వాస గురు బుద్ధి మనా వృషః ॥

క్రియాది వృషభా జ్ఞేయాః కారణాదిషు సర్వదా ।

తం క్రియావృషభం ధర్మం కాలాతీతోద్ధి తిష్ఠతి ॥

బ్రహ్మ విష్ణు మహేశానాం స్వస్వాయుర్దినముచ్యతే ।

తదూర్ధ్వం న దినం రాత్రి ర్న జన్మ మరణాదికమ్ ॥

కాలచక్రమునకు పైన ధర్మవృషభము కలదు. బ్రహ్మచర్యమే దాని స్వరూపము. సత్య, శౌచ, అహింసా, దయలు అను నాలుగు పాదములు గల ఆ ధర్మ వృషభము శివలోకమునకు ఎదుట నిలబడి యుండును (85). దానికి క్షమయే కొమ్ము, శమము (ఇంద్రియ నిగ్రహము శ్రోత్రము. అది వేదధ్వనితో ప్రకాశించుచున్నది. ఆస్తిక్యమే దాని నేత్రము. గొప్ప బుద్ధియే దాని నిశ్వాసము (86). క్రియా రూపమగు వృషభములు సదా కారణముల యందు ప్రతిష్ఠితములై యుండును. ఆ క్రియా రూపమగు ధర్మవృషభమును కాలాతీతుడగు శివుడు అధిష్ఠించును (87). బ్రహ్మ విష్ణు మహేశ్వరుల (కార్య) ఆయుర్దాయములకు దినమని పేరు. ఆ కాల చక్రముపైన దినము, రాత్రి, జన్మ, మరణము మొదలైనవి లేవు (88).

పునః కారణ సత్యాంతాః కారణ బ్రహ్మణస్తథా ।

గంధాది భ్యస్తు భూతేభ్య స్తదూర్ధ్వం నిర్మితాస్సదా ॥

సూక్ష్మ గంధ స్వరూపా హి స్థితా లోకాశ్చతుర్దశ ।

పునః కారణ విష్ణోర్వై స్థితి లోకాశ్చతుర్దశ ॥

పునః కారణ రుద్రస్య లో కాష్టా వింశకా మతాః ।

పునశ్చ కారణేశస్య షట్పంచాశత్త దూర్ధ్వగాః ॥

తతః పరం బ్రహ్మచర్య లోకాఖ్యం శివసమ్మతమ్ ।

తత్రైవ జ్ఞానకైలాసే పంచావరణ సంయుతే ॥

పంచమండల సంయుక్తం పంచ బ్రహ్మ కలాన్వితమ్ ।

ఆదిశక్తి సమాయుక్త మాది లింగం తు తత్ర వై ॥

మరల కారణ సత్యలోకము వరకు కారణ బ్రహ్మ యొక్క లోకములు గలవు. ఇవి గంధాది భూత తన్మాత్రల నుండి నిర్మింపబడి కాలచక్రమునకు పైన గలవు (89). వీటి సంఖ్య పదునాలుగు. మరియు, కారణ విష్ణువు యొక్క

లోకములు పదునాలుగు (90), కారణ రుద్రుని లోకములు ఇరవై ఎనిమిది, వాటికి పైన కారణ ఈశానుని లోకములు ఏబై ఆరు గలవు (91). ఆ పైన శివునకు ప్రియమైన బ్రహ్మచర్యలోకము గలదు. అచటనే అయిదు ప్రాకారములతో కూడిన జ్ఞానకైలాసము నందు (92), అయిదు మండలములతో, అయిదు బ్రహ్మకళలతో, ఆదిశక్తితో కూడియున్న ఆదిలింగము గలదు (93).

శివాలయం మిదం ప్రోక్తం శివస్య పరమాత్మనః ।

పరశక్త్యా సమాయుక్తస్తత్రైవ పరమేశ్వరః ॥

సృష్టిః స్థితిశ్చ సంహారస్తిరో భావోఽప్యనుగ్రహః ।

పంచకృత్య ప్రవీణోఽసౌ సచ్చిదానంద విగ్రహః ॥

ధ్యానం ధర్మ స్సదా యస్య సదానుగ్రహతత్పరః ।

సమాధ్యాసన మాసీనః స్వాత్మారామో విరాజతే ॥

తస్య సందర్శనం సాధ్యం కర్మధ్యానాది భిః క్రమాత్ ।

నిత్యాది కర్మయజ నాచ్ఛివకర్మ మతిర్భవేత్ ॥

క్రియాది శివకర్మభ్యః శివజ్ఞానం ప్రసాదయేత్ ।

తద్దర్శన గతాస్సర్వే ముక్తా ఏవ న సంశయః ॥

పరమాత్మ యగు శివుడు విరాజిల్లే శివాలయము ఇదియే. పరమేశ్వరుడు పరాశక్తితో గూడి ఇచటనే యుండును (94). సచ్చిదానందరూపుడగు శివుడు సృష్టి స్థితి, సంహార, తిరోధాన, అనుగ్రహములనే ఐదు జగత్కార్యములను నిర్వహించుటలో సమర్థుడు (95). సర్వకాలములలో భక్తులను అనుగ్రహించుట యందు తత్పరుడైన ఆ శివుని నిత్య ధర్మము ధ్యానము. ఆయన సమాధి యోగ్యమగు ఆసనము నందు ఉపవిష్టుడై ఆత్మారాముడై ప్రకాశించును (96). నిత్య కర్మానుష్టానము, ధ్యానము మొదలగు వాటి అభ్యాసము వలన క్రమముగా అట్టి శివుని దర్శించుట సంభవమే. కావున, మానవుడు శివారాధనా తత్పరుడు కావలెను (97). పూజ మొదలగు శివసంబంధి కర్మల ననుష్ఠించి, మానవుడు శివజ్ఞానమును సాధించవలెను. శివుని కృపాదృష్టికి పాత్రులైన వారందరు మోక్షమును పొందెదరనుటలో సందియము లేదు (98).

ముక్తి రాత్మ స్వరూపేణ స్వాత్మారామత్వమేవ హి ।

క్రియాతపో జప జ్ఞాన ధ్యాన ధర్మేషు సుస్థితః ॥

శివస్య దర్శనం లబ్ధ్వా స్వాత్మారా మత్వమేవ హి ।

యథా రవిస్స్వ కిరణా దశుద్ధి మపనేష్యతి ॥

కృపా విచక్షణ శ్శంభురజ్ఞాన మపనేష్యతి ।

అజ్ఞాన వినివృత్తౌ తు శివజ్ఞానం ప్రవర్తతే ॥

శివజ్ఞానాత్స్వ స్వరూప మాత్మా రామత్వమేష్యతి ।

ఆత్మారామత్వ సంసిద్ధౌ కృతకృత్యో భవేన్నరః ॥

ముక్తి యనగా ఆత్మరూపుడై, ఆత్మారాముడై ఉండుటయే. కర్మలు, తపస్సు, జపము, స్వాధ్యాయము, ధ్యానము అను ధర్మములను శ్రద్ధగా ఆచరించు సాధకుడు (99) శివుని దర్శనమును, ఆత్మారామత్వమును పొందును. సూర్యుడు

తన కిరణములచే అశుచిని తొలగించు తీరున (100), శివుడు తన దయా దృష్టితో అజ్ఞానమును తొలగించును. అజ్ఞానము తొలగగానే, శివజ్ఞానము ప్రవర్తిల్లును (101). సాధకుడు శివజ్ఞానము వలన స్వస్వరూపమును, ఆత్మారామత్వమును పొందును. ఆత్మ యందు రమించు జ్ఞాని కృతార్థుడగును (102).

పునశ్చ శతలక్షేణ బ్రహ్మణః పదమాప్నుయాత్ ।

పునశ్చ శతలక్షేణ విష్ణోః పదమవాప్నుయాత్ ॥

పునశ్చ శతలక్షేణ రుద్రస్య పదమాప్నుయాత్ ।

పునశ్చ శతలక్షేణ ఐశ్వరం పదమాప్నుయాత్ ॥

పునశ్చైవం విధేనెవ జపేన సుసమాహితః ।

శివలో కాది భూతం హి కాలచక్రమవాప్నుయాత్ ॥

పంచాక్షరినీ కోటి జపము చేసిన మానవుడు బ్రహ్మలోకమును, మరియొక కోటి చేసినచో విష్ణులోకమును (103), మరియొక కోటి చేసినచో రుద్రలోకమును, ఇంకొక కోటి చేసినచో ఈశ్వరలో కమును పొందును (104). ఇదే విధముగా ఏకాగ్రమగు మనస్సుతో ఇంకనూ జపము చేసిన మానవుడు శివలోకమునకు ఆది యందుండు కాలచక్రమును పొందును (105).

కాలచక్రం పంచ చక్రమేకైకేన క్రమోత్తరే ।

సృష్టి మోహౌ బ్రహ్మచక్రం భోగమో హౌ తు వైష్ణవమ్ ॥

కోపమోహౌ రౌద్రచక్రం భ్రమణం చైశ్వరం విదుః ।

శివచక్రం జ్ఞానమోహ పంచచక్రం విదుర్బుధాః ॥

పునశ్చ దశకో ట్యా పా కారణ బ్రహ్మణః పదమ్ ।

పునశ్చ దశకో ట్యాహి తత్పదైశ్వర్య మాప్నుయాత్ ॥

ఏవం క్రమేణ విష్ణ్వాదేః పదం లబ్ధ్వా మహౌజసః ।

క్రమేణ తత్పదైశ్వర్యం లబ్ధ్వ చైవ మహాత్మనః ॥

శతకోటి మనుం జప్త్వా పంచోత్తరమతం ద్రితః ।

శివలోక మవాప్నోతి పంచమావరణాద్బహిః ॥

కాలచక్రము నందు ఒకదానిపైన మరియొకటి చొప్పున అయిదు చక్రములు గలవు. సృష్టి మోహములు బ్రహ్మచక్రము, భోగమోహములు విష్ణు చక్రము (106), కోప మోహములు రుద్రచక్రము, సంసారములో తిరుగాడుట ఈశ్వర చక్రము, జ్ఞానమోహములు శివచక్రము వెరసి అయిదు చక్రములని పండితులు చెప్పెదరు (107). పంచాక్షరిని పదికోట్లు జపించినచో కారణేశ్వర లోకమును పొందును (108). భక్తుడు ఇదే తీరున క్రమముగా మహా విష్ణు స్థానమును, మహేశానుని స్థానమును పొందును (109). పంచాక్షరీ మంత్రమును శ్రద్ధతో నూట అయిదు కోట్లు జపము చేసిన భక్తుడు శివలోకములోని అయిదవ ప్రాకారమునకు బయట నుండు స్థానమును పొందును (110).

రాజతం మండపం తత్ర నందీ సంస్థానముత్తమమ్ ।

తపో రూపశ్చ వృషభస్త త్రైవ పరిదృశ్యతే ॥

సద్యోజాతస్య తత్స్థానం పంచమావరణం పరమ్ ।

వామదేవస్య చ స్థానం చతుర్థావరణం పునః ॥

అఘోరనిలయం పశ్చాత్ తృతీయావరణం పరమ్ ।

పురుషస్యైవ సాంబస్య ద్వితీయావరణం శుభమ్ ॥

ఈశానస్య పరస్యైవ ప్రథమావరణం తతః ।

ధ్యాన ధర్మస్య చ స్థానం పంచమం మండపం తతః ॥

బలినాథస్య సంస్థానం తత్ర పూర్ణామృతప్రదమ్ ।

చతుర్థం మండపం పశ్చా చ్చంద్రశేఖర మూర్తి మత్ ॥

అచట శ్రేష్ఠమైన వెండి మండపము గలదు. అదియే నందీశ్వరుని స్థానము. తపోరూపమగు వృషభము అచటనే యుండును (111). ఆ శ్రేష్ఠమగు ఐదవ ప్రాకారము సద్యోజాతుని స్థానము. నాల్గవ ప్రాకారము వామదేవుని స్థానము (112). దాని తరువాత నుండే మూడవ ప్రాకారము సాంబునిది (113). తరువాత నుండే మొదటి ప్రాకారము ఈశానదేవునిది. అచట నుండు అయిదవ మండపము ధ్యానధర్ముని స్థానము (114). పూర్ణమగు ఆనందము నిచ్చు నాల్గవ మండపము బలినాథునిది. దాని యందు చంద్రశేఖరుని మూర్తి గలదు (115).

సోమస్కందస్య చ స్థానం తృతీయం మండపం పరమ్ ।

ద్వితీయం మండపం నృత్య మండపం ప్రాహురాస్తికాః ॥

ప్రథమం మూలమాయాయాః స్థానం తత్రైవ శోభనమ్ ।

తతః పరం గర్భగృహం లింగస్థానం పరం శుభమ్ ॥

నంది సంస్థానతః పశ్చాన్న విదుశ్శివ వైభవమ్ ।

నందీశ్వరో బహిస్తిష్ఠ న్పంచాక్షరముపాసతే ॥

ఏవం గురుక్రమాల్లబ్ధం నందీశాచ్చ మయా పునః।

తతః పరం స్వ సంవేద్యం శివేనైవాను భావితమ్ ॥

శివస్య కృపయా సాక్షా చ్ఛివలో కస్య వైభవమ్ ।

విజ్ఞాతుం శక్యతే సర్వైర్నాన్యథత్యాహురాస్తికాః ॥

మూడవ శ్రేష్ఠ మండపము సోమస్కందుని స్థానము. రెండవ మండపము నృత్యమండపమని ఆస్తికులు చెప్పుదురు (116). అచటనే ఉన్న అందమైన మొదటి మండపము మూల మాయ యొక్క స్థానము. దాని తరువాత మంగళ కరమగు గర్భగృహము గలదు. దాని యందు శివలింగము గలదు (117). నందీశ్వరుని స్థానము తరువాత ఉండే శివుని వైభవము ఎవ్వారికైననూ తెలియదు. నందీశ్వరుడు బయట కూర్చుండి పంచాక్షరిని ఉపాసన చేయును (118). ఈ జ్ఞానము నందీశ్వరుని నుండి మా గురువునకు, ఆయన నుండి నాకు సంక్రమించినది. ఈ వైభవము శివునకు మాత్రమే తెలియును. అది శివునిచే మాత్రమే అనుభవింపబడును (119). శివుని దయ ఉన్నచో శివలోకము యొక్క వైభవము ఎవరికైననూ తెలియుట సంభవమగునని ఆస్తికులు చెప్పెదరు (120).

ఏవం క్రమేణ ముక్తా స్స్యుర్బ్రహ్మణా వై జితేంద్రియాః ।
అన్యేషాం చ క్రమం వక్ష్యే గదతః శృణుతాదరాత్ ॥
గురూపదేశా జ్జాప్యం వై బ్రాహ్మణీనాం నమోతకమ్ ।
పంచాక్షరం పంచలక్ష మాయుష్యం ప్రజపేద్విధిః ॥
స్త్రీ త్వాప నయనార్థం తు పంచలక్షం జపేత్పునః ।
మంత్రేణ పురుషో భూత్వా క్రమాన్ముక్తో భవేద్బుధః ॥
క్షత్రియః పంచలక్షేణ క్షత్రత్వ మపనేష్యతి ।
పునశ్చ పంచలక్షేణ క్షత్రియో బ్రాహ్మణో భవేత్ ॥

జితేంద్రియులగు బ్రాహ్మణులు ఈ తీరున క్రమముగా మోక్షమును పొందెదరు. ఇతరులు మోక్షమును పొందు క్రమమును కూడ చెప్పెదను. శ్రద్ధతో వినుడు (121). బ్రాహ్మణ స్త్రీలు గురూపదేశమును పొంది, 'నమః' తో అంతమగు విధముగా పంచాక్షరినీ జపించవలెను అని విధి. అయిదు లక్షలు పంచాక్షరిని జపించిన యెడల ఆయుష్షు లభించును (122). మరల ఇంకో అయిదు లక్షలు జపించినచో, మరుజన్మలో స్త్రీత్వము తొలగి పురుషుడై, వివేకియై, క్రమముగా ముక్తిని పొందును (123). క్షత్రియుడు అయిదు లక్షలు జపించినచో, క్షత్రియత్వమును విడనాడి, మరల ఐదు లక్షలు జపించినచో బ్రాహ్మణుడగును (124).

మంత్ర సిద్ధి ర్జపాచ్చైవ క్రమాన్ముక్తో భవేన్నరః ।
వైశ్యస్తు పంచలక్షేణ వైశ్యత్వ మపనే ష్యతి ॥
పునశ్చ పంచలక్షేణ మంత్ర క్షత్రియ ఉచ్యతే ।
పునశ్చ పంచలక్షేణ క్షత్రత్వమపనేష్యతి ॥
పునశ్చ పంచలక్షేణ మంత్ర బ్రాహ్మణ ఉచ్యతే ।
శూద్రశ్చైవ నమోంతేన పంచవింశతి లక్షతః ॥
మంత్ర విప్రత్వ మాపద్య పశ్చాచ్ఛూద్రో భవేద్ద్విజః ।
నారీ వాథ నరో వాథ బ్రాహ్మణో వాన్య ఏవ వా ॥
నమోంతం వా నమః పూర్వమాతుర స్సర్వదా జపేత్ ।

మానవుడు జపమును చేయుట వలన మంత్రసిద్ధిని పొంది క్రమముగా ముక్తుడగును. వైశ్యుడు అయిదు లక్షల జపము చేసినచో, వైశ్యత్వము తొలగును (125). మరల అయిదు లక్షలు జపించినచో మంత్ర క్షత్రియుడనబడును. మరల ఇంకొక అయిదు లక్షలు జపించినచో క్షత్రియత్వము తొలగును (126). మరల అయిదు లక్షలు జపించినచో మంత్ర బ్రాహ్మణుడనబడును. శూద్రుడు కూడ ఇరవై అయిదు లక్షల పంచాక్షరిని 'నమః' అంతమగునట్లు జపించినచో (127), మంత్ర బ్రాహ్మణత్వమును పొంది, తరువాత బ్రాహ్మణుడగును. స్త్రీ గాని పురుషుడు గానీ బ్రాహ్మణుడు గానీ, ఇతరుడు గాని (128), 'నమః' అంతము నందు గాని, ముందు గాని ఉండునట్లు పంచాక్షరినీ శ్రద్ధతో సర్వకాలముల యందు జపించవలెను.

సాధకః పంచలక్షాంతే శివప్రీత్యర్థమేవ హి ॥
మహాభిషేకం నైవేద్యం కృత్వా భక్తాంశ్చ పూజయేత్ ।
పూజయా శివభక్తస్య శివః ప్రీతతో భవేత్ ॥
శివస్య శివభక్తస్య భేదో నాస్తి శివో హీ సః ।
శివస్వరూప మంత్రస్య ధారణాచ్ఛివ ఏవ హి ॥
శివభక్త శరీరే హి శివే తత్పరమో భవేత్ ।
శివభక్తాః క్రియాస్సర్వా వేద సర్వక్రియాం విదుః ॥
యావద్యావ చ్ఛివం మంత్రం యేన జప్తం భవేత్ క్రమాత్।
తావద్వై శివసాన్నిధ్యం తస్మిన్ దేహే న సంశయః ॥

సాధకుడు శివుని ప్రీతి కొరకు మాత్రమే అయిదు లక్షల జపమును పూర్తి చేసి (129), మహాభిషేకమును, నైవేద్యమును చేసి, భక్తులను పూజించవలెను. శివభక్తుని పూజించినచో, శివుడు మిక్కిలి సంతసించును (130). శివునకు, శివభక్తునకు తేడా లేదు. శివభక్తుడు శివుని స్వరూపమగు మంత్రమును జపించుట వలన శివుడే యగును (131). శివభక్తుని శరీరములో శివుడు ఉండును. కాన, శివభక్తుని శ్రద్ధతో ఆరాధించవలెను. శివభక్తులకు లౌకిక, వైదిక క్రియలన్నియూ జ్ఞాతములే (132). భక్తుడు ఎంత అధికముగా శివమంత్రమును జపించునో, అంత అధికముగా అతని దేహములో శివుని సన్నిధి ఉండుననుటలో సందియము లేదు (133).

దేవీలింగం భవేద్రూపం శివభక్త స్త్రియస్తథా ।
యావన్మంత్రం జపే ద్దేవ్యాస్తావత్సాన్నిధ్యమస్తి హి ॥
శివం సంపూజయేద్ధీమాన్స్వయం వై శివరూపభాక్ ।
స్వయం చైవ శివో భూత్వా పరాం శక్తిం ప్రపూజయేత్ ॥
శక్తిం బేరం చలింగం చ హ్యాలేఖ్యా మాయయా యజేత్ ।
శివలింగం శివం మత్వా స్వాత్మానం శక్తిరూపకమ్ ॥
శివలింగం నాదరూపం బిందురూపం తు శక్తికమ్ ।
ఉప ప్రధాన భావేన అన్యోన్యాసక్త లింగకమ్ ॥
పూజయేచ్చ శివం శక్తిం స శివో మూలభావనాత్ ।

శివభక్తురాలగు స్త్రీ దేవీ స్వరూప యగును. ఆమె ఎంత అధికముగా శివమం◌ంత్రమును జపించునో, ఆమె యందు దేవీసాన్నిధ్యము అంత అధికముగా నుండును (134). బుద్ధిమంతుడు స్వయముగా శివరూపుడై శివుని పూజించవలెను. భక్తుడు తనను తాను శివునిగా భావన చేసి పరాశక్తిని పూజించవలెను (135). దేవిని, శివుని మూర్తిని, లింగమును, మరియు శివుని చిత్రపటమును నిష్కపట భావనతో ఆరాధించవలెను. భక్తుడు తనను శక్తి రూపముగా భావన చేసి, శివలింగము నందు శివుని పూజించవలెను (136). శివలింగము నాదరూపము. శక్తి బిందురూపము. శివశక్తులు రెండు, పరస్పరము ప్రధాన, గుణ (అప్రధాన) భావముతో కలసి యుందురు (137). ఇట్లు శివుని, శక్తిని పూజించు భక్తుడు, మూలమును భావన చేయుట వలన, శివస్వరూపుడగును.

శివభక్తాన్ శివమంత్ర రూపకాన్ శివరూపకాన్ ॥

షోడశైరుపచారైశ్చ పూజయే దిష్టమాప్నుయాత్ ।

యేన శుశ్రూషణాద్యైశ్చ శివభక్తస్య లింగినః ॥

ఆనందం జనయే ద్విద్వాన్ శివః ప్రీతతరో భవేత్ ।

శివభక్తాన్ సపత్నీకాన్ పత్న్యా సహ సమాదరాత్ ॥

పూజయే ద్భోజనాద్యైశ్చ పంచ వా దశ వా శతమ్ ।

ధనే దేహే చ మంత్రే చ భావనాయా మవంచకః ॥

శివశక్తి స్వరూపేణ న పునర్జాయతే భువి ।

శివమంత్ర భావనచే శివస్వరూపులైన శివభక్తులను (138), షోడశోపచారములతో పూజించు భక్తుడు అభీష్టమును పొందును. విద్వాంసుడు శివస్వరూపుడగు శివభక్తునకు శుశ్రూష చేసి (139), ఆనందమును కలిగించవలెను. అట్లు చేయుట వలన శివుడు మిక్కిలి సంతసించును. భక్తుడు భార్యతో గూడి భార్యాసమేతులగు శివ భక్తులను ఆదరముతో (140), అయిదుగురిని గాని, పదిమందిని గాని, లేక వందమందిని గాని భోజనాదులతో పూజించవలెను. ధనములో గాని, కాయకష్టములో గాని, మంత్రములో గాని, భావన యందు గాని లోటు రానీయకూడదు (141). అట్టి భక్తుడు శివశక్తి స్వరూపుడై భూలోకము నందు మరల జన్మించడు.

నాభేరధో బ్రహ్మ భాగమాకంఠం విష్ణుభాగకమ్ ॥

ముఖం లింగమితి ప్రోక్తం శివ భక్త శరీరకమ్ ।

మృతాన్ దాహాది యుక్తాన్వా దాహాది రహితాన్మృతాన్ ॥

ఉద్దిశ్య పూజయే దాది పితరం శివమేవ హి ।

పూజాం కృత్వాది మాతుశ్చ శివభక్తాంశ్చ పూజయేత్ ॥

పితృలోకం సమాసాద్య క్రమాన్ముక్తో భవేన్మృతః ।

శివభక్తుని శరీరములో పాదము నుండి నాభి వరకు బ్రహ్మభాగమనియు, నాభి నుండి కంఠము వరకు విష్ణుభాగమనియు (142), ముఖము లింగమనియు చెప్పబడినది. మరణించిన వాని దేహమును దహించినా, లేక ఖననాదులను చేసినా (143), ఆది పిత యగు శివుని, ఆది మాత యగు శక్తిని, శివభక్తులను పూజించవలెను (144). అపుడు మరణించిన జీవుడు పితృలోకమును పొంది, క్రమముగా మోక్షమును పొందును.

క్రియాయుక్త దశభ్యశ్చ తపోయుక్తో విశిష్యతే ॥

తపోయుక్త శతేభ్యశ్చ జపయుక్తో విశిష్యతే ।

జపయుక్త సహస్రే భ్యః శివజ్ఞానీ విశిష్యతే ॥

శివజ్ఞానిషు లక్షేషు ధ్యానయుక్తో విశిష్యతే ।

ధ్యానయుక్తేషు కోటిభ్యః సమాధిస్థో విశిష్యతే ॥

ఉత్తరోత్తర వైశిష్ట్యా త్పూజాయా ముత్తరోత్తరమ్ ।

ఫలం వైశిష్ట్యరూపం చ దుర్విజ్ఞేయం మనీషిభిః ॥

తస్మాద్వై శివభక్తస్య మహిమానం వేత్తి కో నరః ।

మంచి కర్మలను చేయు పదిమంది కంటే తపస్సు చేయు వాడు మేలు (145). వం◌ందమంది తపోనిష్ఠుల కంటె జపము చేయువాడు మేలు; వేయి మంది జపము చేయువారి కంటే శివజ్ఞానము గలవాడు మేలు (146). లక్షమంది శివజ్ఞానుల కంటే ధ్యానము చేయువాడు మేలు. కోటి మంది ధ్యానము చేయువారి కంటే సమాధి యందుండు వాడు మేలు (147). వీరిలో క్రమముగా ఉత్తరోత్తరముగా మహిమ పెరుగును. వారిని పూజించుట వలన కలుగు మహాఫలము విద్వాంసుల బుద్ధికి కూడ అందదు (148). శివభక్తుని మహిమను తెలియగలవారెవ్వరు?

శివశక్త్యోః పూజనం చ శివభక్తస్య పూజనమ్ ॥

కురుతే యో నరో భక్త్యా స శివ శ్శివ మేధతే ।

య ఇమం పఠతే ధ్యాయ మర్థవచ్చేద సంమతమ్ ॥

శివజ్ఞానీ భవే ద్విప్రః శివేన సహ మోదతే ।

శ్రావయేచ్ఛివ భక్తాంశ్చ విశేషజ్ఞో మునీశ్వరాః ॥

శివ ప్రసాద సిద్ధి స్స్యాచ్ఛివస్య కృపయా బుధాః ॥

ఇతి శ్రీ శివమహా పురాణే విద్యేశ్వర సంహితాయాం సప్తదశోధ్యాయః ॥

శివ శక్తులను, మరియు శివ భక్తుని పూజించు (149) మానవుడు శివస్వరూపుడై మంగళములను గాంచును. వేదతుల్యమై గంభీరార్థమును కలిగియున్న ఈ అధ్యాయమును పఠించు (150) బ్రాహ్మణుడు శివజ్ఞానియై, శివునితో కూడి ఆనందించును. మునిశ్రేష్ఠులారా! ఈ అధ్యాయములోని విశేషములను యెరింగిన వ్యక్తి శివ భక్తులకు వినిపింపవలెను (151). ఓ విద్వాంసులారా! అట్టివానికి శివుని దయ కలిగి, శివుని అనుగ్రహము సిద్ధించును (152).

శ్రీ శివ మహాపురాణములోని విద్యేశ్వర సంహిత యందు పదిహేడవ అధ్యాయము ముగిసినది.

18 – శివలింగ మహిమ

ఋషయ ఊచుః ।

బంధమోక్ష స్వరూపం హి బ్రూహి సర్వార్థ విత్తమ ।

ఋషులిట్లు పలికిరి –

సర్వశాస్త్రముల నెరింగిన వారిలో శ్రేష్ఠుడవగు ఓ సూతా! బంధమోక్షముల స్వరూపమును చెప్పుము.

సూత ఉవాచ ।

బంధమోక్షం తథోపాయం వక్ష్యేహం శృణుతాదరాత్ ॥

ప్రకృత్యాద్యష్టబంధేన బద్ధో జీవస ఉచ్యతే ।

ప్రకృత్యాద్యష్ట బంధేన నిర్ముక్తి ముక్త ఉచ్యతే ॥

ప్రకృత్యాది వశీకారో మోక్ష ఇత్యుచ్యతే స్వతః ।

బద్ధ జీవస్తు నిర్ముక్తి ముక్త జీవస్స కథ్యతే ॥

ప్రకృత్య గ్రే తతో బుద్ధి రహంకారో గుణాత్మకః ।

పంచతన్మాత్ర మిత్యేతే ప్రకృత్యా ద్యష్టకం విదుః ॥

సూతుడిట్లు పలికెను –

బంధమును, మోక్షమును, మరియు మోక్షోపాయమును నేను వర్ణించెదను. మీరు శ్రద్ధతో వినుడు (1). ప్రకృతి మొదలగు ఎనిమిది బంధములచే బంధింపబడిన జీవుడు బద్ధుడనబడును. ప్రకృతి మొదలగు ఎనిమిది బంధముల నుండి విడుదల పొందిన జీవుడు ముక్తుడనబడును (2). ప్రకృతి మొదలగు వాటిని వశము చేసుకొనుటయే మోక్షమనబడును. మోక్షము స్వతస్సిద్ధము. బద్ధ జీవుడు ముక్తుడైన పిదప ముక్తజీవుడనబడును (3). ప్రకృతి, సమష్టి బుద్ధి, త్రిగుణాత్మకమగు అహంకారము, అయిదు తన్మాత్రలు (సూక్ష్మభూతములు) అను ఎనిమిది తత్త్వములకు ప్రకృత్యాద్యష్టకమని పేరు (4).

ప్రకృత్యాద్యష్టజో దేహో దేహజం కర్మ ఉచ్యతే ।

పునశ్చ కర్మజో దేహో జన్మ కర్మ పునః పునః ॥

శరీరం త్రివిధం జ్ఞేయం స్థూలం సూక్ష్మం చ కారణమ్ ।

స్థూలం వ్యాపారదం ప్రోక్తం సూక్ష్మ మింద్రియ భోగదమ్ ॥

కారణం త్వాత్మ భోగార్థం జీవకర్మానురూపతః ।

సుఖం దుఃఖం పుణ్యపాపైః కర్మభిః ఫలమశ్నుతే ॥

తస్మార్ధి కర్మరజ్జ్వా హి బద్ధో జీవః పునః పునః ।

శరీరత్రయ కర్మభ్యాం చక్రవద్భ్రామ్యతే సదా ॥

దేహము ఈ ప్రకృత్యా ద్యష్టకము నుండి పుట్టును. దేహము నుండి కర్మ పుట్టును. మరల కర్మ నుండి దేహము పుట్టును. ఇట్లు జన్మ నుండి కర్మ కర్మ నుండి జన్మ మరల మరల పుట్టుచుండును (5). శరీరము స్థూల, సూక్ష్మ కారణరూపమున మూడు విధములుగ నున్నది. స్థూలశరీరము క్రియలను నిర్వర్తించును. సూక్ష్మ

శరీరము ఇంద్రియభోగముల నిచ్చును (6). కారణశరీరము ఆత్మానందమును ఇచ్చును. జీవుడు తన కర్మల కనురూపముగా పుణ్యపాపములను, వాటి వలన సుఖదుఃఖరూప ఫలమును పొందును (7). ఇట్లు జీవుడు కర్మ యను త్రాటిచే కట్టబడి, మూడు శరీరములతో, కర్మలతో కూడి సర్వదా సంసార చక్రములో తిరుగాడుచుండును (8).

చక్రభ్రమ నివృత్త్యర్థం చక్రకర్తార మీడయేత్ ।

ప్రకృత్యాది మహా చక్రం ప్రకృతేః పరతశ్శివః ॥

చక్రకర్తా మహేశో హి ప్రకృతేః పరతో యతః ।

పిబతి వాథ వమతి జీవన్ బాలో జలం యథా ॥

శివస్తథా ప్రకృత్యాది వశీకృత్యాధి తిష్ఠతి ।

సర్వం వశీకృతం యస్మాత్తస్మాచ్ఛివ ఇతి స్మృతః ॥

శివ ఏవ హి సర్వజ్ఞః పరిపూర్ణశ్చ నిస్పృహః ॥

సర్వజ్ఞతా తృప్తిరనాది బోధః స్వతంత్రతా నిత్యమ లుప్త శక్తిః ।

అనంత శక్తిశ్చ మహేశ్వరస్య యన్మానసైశ్వర్య మవైతి వేదః ॥

ఈ సంసార చక్ర భ్రమణమును నివారించుటకై చక్రమును సృష్టించిన ఈశ్వరుని ప్రార్థించవలెను. ప్రకృత్యాద్యష్టకమే ఈ మహాచక్రము. శివుడు ప్రకృతి కంటే పైవాడు (9). ప్రకృతి కంటే ఉత్కృష్టుడగు మహేశ్వరుడు చక్రకర్త. బీజము నీటిని పీల్చి, ఉబ్బి, అంకురించును (10). అటులనే, శివుడు ప్రకృత్యాద్యష్టకమును వశపరచుకొని, సృష్టిని చేయును. సర్వము వశములో నుండుట చేతనే, ఆయనకు శివుడను పేరు వచ్చినది (11). శివుడే సర్వజ్ఞుడు. పరిపూర్ణుడు. కామనలు లేనివాడు (12). సర్వజ్ఞత్వము, తృప్తి, అనాది జ్ఞానము, స్వాతంత్ర్యము మరియు నిత్యమైన, లోపము లేని, అనంతమైన శక్తి మహేశ్వరునకు గలవు. శివుని ఈ ఐశ్వర్యములను వేదము మాత్రమే తెలియగలదు (13).

అతశ్శివ ప్రసాదేన ప్రకృత్యాది వశం భవేత్ ।

శివప్రసాదలాభార్థం శివమేవ ప్రపూజయేత్ ॥

నిస్పృహస్య చ పూర్ణస్య తస్య పూజా కథం భవేత్ ।

శివోద్దేశకృతం కర్మ ప్రసాద జనకం భవేత్ ॥

లింగే బేరే భక్తజనే శివముద్దిశ్య పూజయేత్ ।

కాయేన మనసా వాచా ధనేనాపి ప్రపూజయేత్ ॥

పూజయా తు మహేశో హీ ప్రకృతేః పరమశ్శివః ।

ప్రసాదం కురుతే సత్యం పూజకస్య విశేషతః ॥

కావున, శివుని అనుగ్రహమున్నచో ప్రకృత్యాదులు వశమగును. శివుని అనుగ్రహమును పొందుట కొరకై ఆయనను పూజించవలెను (14). కామనలు లేనివాడు, పూర్ణుడు అగు శివుని పూజించుట యెట్లు? శివుని ఉద్దేశించి చేసిన కర్మయే అనుగ్రహమును కలిగించును (15). లింగమునందు, మూర్తియందు, భక్తుని యందు శివుని భావన చేసి, శరీరముతో, మనస్సుతో, వాక్కుతో మరియు ధనముతో సాదరముగా పూజించవలెను (16). ప్రకృతి కంటే పైవాడగు శివుడు

భక్తుని పూజచే మిక్కిలి సంతసించి నిశ్చయముగా విశేషానుగ్రహమును చేయును (17).

శివ ప్రసాదాత్కర్మాద్యం క్రమేణ స్వవశం భవేత్ ।
కర్మారభ్య ప్రకృత్యంతం యదా సర్వం వశం భవేత్ ॥
తదా ముక్త ఇతి ప్రోక్తః స్వాత్మారామో విరాజతే ।
ప్రసాదాత్పరమేశస్య కర్మ దేహో యదా వశః ॥
తదా వై శివలోకే తు వాసః సాలోక్య ముచ్యతే ।
సామీప్యం యాతి సాంబస్య తన్మాత్రే చ వశం గతే ॥
తదా తు శివసాయుజ్యమాయు ధాద్యైః క్రియాదిభిః ।
మహా ప్రసాద లాభే చ బుద్ధిశ్చాపి వశా భవేత్ ॥

సాధకునకు శివుని యనుగ్రహము వలన కర్మ మొదలగునవి క్రమముగా స్వాధీనమగును. కర్మతో మొదలిడి ప్రకృతి వరకు గల సర్వము ఎవనికి స్వాధీనమగునో (18), వాడు ముక్తుడనబడును. ముక్తుడు ఆత్మారాముడై విరాజిల్లును. పరమేశ్వరుని అనుగ్రహము వలన కర్మ, దేహము వశము కాగానే (19), సాధకునకు శివలోక నివాసము లభించును. దీనికి సాలోక్యమని పేరు. తన్మాత్రలు వశము కాగానే, ఆతడు సాంబుని సామీప్యమును పొందును (20). దీని యందు ముక్తునకు శివునితో సమానమైన ఆయుధములు, క్రియలు మొదలగునవి సిద్ధించును. శివుని మహానుగ్రహము లభించిన సాధకునకు సమష్టిబుద్ధి కూడ వశమగును.

బుద్ధిస్తు కార్య ప్రకృతేస్తత్సారాష్టి రితి కథ్యతే ।
పునర్మహా ప్రసాదేన ప్రకృతిర్వశమేష్యతి ॥
శివస్య మానసైశ్వర్యం తదా యత్నం భవిష్యతి ।
సార్వజ్ఞాద్యం శివైశ్వర్యం లబ్ధ్వా స్వాత్మని రాజతే ॥
తత్సాయుజ్యమితి ప్రాహుర్వేదాగమ పరాయణాః ।
ఏవం క్రమేణ ముక్తిస్స్యాల్లింగా దౌ పూజయా స్వతః ॥
అతశివ ప్రసాదార్థం క్రియాద్యైః పూజయేచ్ఛివమ్ ।
శివ క్రియా శివతపః శివమంత్రజపః సదా ॥
శివజ్ఞానం శివధ్యాన ముత్తరోత్తరమభ్యసేత్ ।
ఆ సుప్తే రామృతేః కాలం నయే ద్వై శివ చింతయా ॥
సద్యాదిభిశ్చ కుసుమై రర్చయేచ్ఛివ మేష్యతి ॥

ప్రకృతి నుండి పుట్టిన సమష్టి బుద్ధి వశమైనచో లభించు ముక్తికి సార్ష్టి (శివునితో సమమగు శక్తిని కలిగి ఉండుట) అని పేరు. మరియు, శివుని మహానుగ్రహముచే భక్తునకు ప్రకృతి వశమగును (22). అపుడా భక్తునకు శివుని సర్వజ్ఞత్వాది మానసైశ్వర్యములు ప్రయత్నము లేకుండగనే లభించి, ఆతడు ఆత్మారాముడై ప్రకాశించును (23). వేదములు, శాస్త్రములు యెరింగిన పండితులు అట్టి ముక్తినీ సాయుజ్యము అని అందురు. ఇట్లు లింగాదులను పూజించుట వలన ముక్తి క్రమముగా లభించును (24). కావున భక్తుడు శివుని అనుగ్రహమును

పొందుటకై ఆయనను క్రియ మొదలగు వాటితో ఆరాధించవలెను. శివ క్రియ, శివతపస్సు, సర్వకాలములలో శివమంత్రజపము (25), శివ జ్ఞానము, శివధ్యానము అను వాటిని ఒక దాని తరువాత మరియొక దానిని అభ్యసించవలెను. జీవించి యున్నంతకాలము, ప్రతిదినము నిద్రించువరకు శివుని స్మరిస్తూ గడుపవలెను (26), శివుని 'సద్యోజాతం' ఇత్యాది మంత్రములతో పుష్పములతో అర్చించిన భక్తుడు శివుని పొందును.

ఋషయ ఊచుః ।

లింగాదౌ శివపూజాయా విధానం బ్రూహి సర్వతః ॥

ఋషులు ఇట్లు పలికిరి -

లింగము మొదలగు వాటి యందు శివుని పూజించు విధానమును విస్తరముగా చెప్పుము (27).

సూత ఉవాచ ।

లింగానాం చ క్రమం వక్ష్యే యథావచ్ఛృణుత ద్విజాః ।

తదేవ లింగం ప్రథమం ప్రణవం సార్వ కామికమ్ ॥

సూక్ష్మ ప్రణవరూపం హి సూక్ష్మరూపం తు నిష్కలమ్ ।

స్థూలలింగం హి సకలం తత్పంచాక్షరముచ్యతే ॥

తయోః పూజా తపః ప్రోక్తం సాక్షాన్మోక్ష ప్రదే ఉభే ।

పౌరుష ప్రకృతి భూతాని లింగాని సు బహూని చ ॥

తాని విస్తరతో వక్తుం శివో వేత్తి న చాపరః ।

సూతుడిట్లు పలికెను -

ఓ ద్విజులారా! లింగముల క్రమమును ఉన్నది ఉన్నట్లుగా చెప్పెదను. వినుడు. కోర్కెలనన్నిటిని ఈడేర్చు సూక్ష్మప్రణవము (ఓం) మొదటి లింగము (28). అది నిరాకారము. సాకారమగు స్థూలప్రణవము (పంచాక్షరి) రెండవ లింగము (29). స్థూల, సూక్ష్మ ప్రణవములను రెండింటిని జపించినచో మోక్షము లభించును. ఇవియే గాక పురుష, ప్రకృతి లింగములనేకము గలవు (30). వాటి పూర్తి వివరములు శివునకు తక్క మరియొకనికి తెలియవు.

భూవికారాణి లింగాని జ్ఞాతాని ప్రబ్రవీమి వః ॥

స్వయం భూలింగం ప్రథమం బిందులింగం ద్వితీయకమ్ ।

ప్రతిష్ఠితం చరం చైవ గురులింగం తు పంచమమ్ ॥

దేవర్షి తపసా తుష్ట సాన్నిధ్యార్థం తు తత్ర వై।

పృథివ్యంతర్గత శ్శర్వో బీజం వై నాదరూపతః ॥

స్థావరాంకురవద్భూమి ముద్భిద్య వ్యక్త ఏవ సః ।

స్వయం భూతం జాతమితి స్వయంభూరితి తం విదుః ॥

తల్లింగ పూజయా జ్ఞానం స్వయమేవ ప్రవర్ధతే ।

పృథివీ వికారములగు లింగములను నాకు తెలిసినంతవరకు మీకు చెప్పెదను (31). స్వయం భూలింగము మొదటిది. బిందులింగము రెండవది.

ప్రతిష్ఠిత లింగము మూడవది. చర లింగము నాల్గవది గురులింగము అయిదవది (32), శివుడు దేవతల, ఋషుల తపస్సునకు మెచ్చి, వారికి తన సాన్నిధ్యము నీయ తలంచి, పృథివిలోపల నాదరూపములో నున్నవాడై (33), చెట్టు యొక్క బీజము భూమిని భేదించి అంకురించిన తీరున, ప్రకటమగును. ఇట్లు తనంత తానుగా ప్రకటమైన లింగమునకు స్వయంభూలింగమని పేరు (34). అట్టి లింగమును పూజించిన వానికి జ్ఞానము తనంత తానుగా వర్ధిల్లును.

సువర్ణరజతాదౌ వా పృథివ్యాం స్థండిలేపి వా ॥
స్వహస్తాల్లిఖితం లింగం శుద్ధ ప్రణవమంత్రకమ్ ।
మంత్రలింగం సమాలిఖ్య ప్రతిష్ఠావాహనం చరేత్ ॥
బిందు నాదమయం లింగం స్థావరం జంగమం చ యత్ ।
భావనా మయ మేతద్ధి శివదృష్టం న సంశయః ॥
యత్ర విశ్వస్యతే శంభుస్తత్ర తస్మై ఫలప్రదః ।
స్వహస్తాల్లిఖితే యంత్ర స్థావరాదా వకృత్రిమే ॥
ఆవాహ్య పూజయే చ్ఛంభుం షోడశైరుపచారకైః ।
స్వయమైశ్వర్య మాప్నోతి జ్ఞానమభ్యాసతో భవేత్ ॥

బంగరురేకుపై గాని, వెండిరేకుపై గాని, భూమియందు గాని, వేది యందు గాని (35) శుద్ధమగు ప్రణవమంత్ర రూపములో నున్న లింగమును సాధకుడు తన చేతులతో వ్రాసి దాని యందు శివుని ప్రతిష్ఠించి, ఆవాహన చేయవలెను (36). బిందు లింగ, నాదలింగములు స్థిర, చర భేదముతో నుండును. వాటి యందు శివుని దర్శించుట భావనారూపము మాత్రమే అనుటలో సందియములేదు (37). సాధకునకు ఏ లింగమునందు శ్రద్ధ ఉండునో, ఆ రూపముగనే శివుడు ఫలము నిచ్చును. భక్తుడు తన చేతులతో లిఖించిన యంత్రము నందు, కృత్రిమముగాని,వృక్షాదుల యందు శివుని ఆవాహన చేసి షోడశోపచారములతో పూజించవలెను. అట్లు చేసిన భక్తుడు తాను ఈశ్వరత్వమును పొందును. పునః పునః పూజించిన భక్తుడు జ్ఞానమును పొందును (39).

దేవైశ్చ ఋషిభిశ్చాపి స్వాత్మ సిద్ధ్యర్థమేవ హి ।
సమంత్రేణాత్మహస్తేన కృతం యచ్ఛుద్ధ మండలే ॥
శుద్ధభావనయా చైవ స్థాపితం లింగముత్తమమ్ ।
తల్లింగం పౌరుషం ప్రాహుస్తత్రతిష్ఠితముచ్యతే ॥
తల్లింగ పూజయా నిత్యం పౌరుషైశ్వర్య మాప్నుయాత్ ।
మహద్భి ర్బ్రాహ్మణై శ్చాపి రాజభిశ్చ మహా ధనైః ॥
శిల్పినా కల్పితం లింగం మంత్రేణ స్థాపితం చ యత్ ।
ప్రతిష్ఠితం ప్రాకృతం హి ప్రాకృతైశ్వర్య భోగదమ్ ॥

దేవతలచే, మరియు ఋషులచే ఆత్మ సిద్ధి కొరకు మంత్రపూర్వకముగా పవి◌త్రమగు మండలము నందు తమ చేతులతో (40), పవిత్రమగు మనస్సుతో స్థాపింపబడిన శ్రేష్ఠలింగమునకు పౌరుష లింగమనియు, ప్రతిష్ఠిత లింగమనియు

పేరు (41). ఆ లింగమును నిత్యము పూజించినచో, పౌరుషైశ్వర్యము లభించును. మహాత్ములగు బ్రాహ్మణులచే, మరియు సుసంపన్నులగు రాజులచే (42) సమంత్రకముగా స్థాపింపబడిన శిల్పి నిర్మిత లింగము ప్రతిష్ఠిత లింగమనియు, ప్రాకృతలింగమనియు అనబడును. అట్టి లింగమును పూజించినచో, ప్రాకృతైశ్వర్యము, భోగములు లభించును (43).

యదూర్జితం చ నిత్యం చ తద్ధి పౌరుషముచ్యతే ।

యద్దుర్బల మని త్యం చ తద్ధి ప్రాకృతముచ్యతే ॥

లింగం నాభిస్తథా జిహ్వా నాసాగ్రం చ శిఖా క్రమాత్ ।

కట్యాదిషు త్రిలోకేషు లింగమాధ్యాత్మికం చరమ్ ॥

పర్వతం పౌరుషం ప్రోక్తం భూతలం ప్రాకృతం విదుః ।

వృక్షాది పౌరుషం జ్ఞేయం గుల్మాది ప్రాకృతం విదుః ॥

షాష్టికం ప్రాకృతం జ్ఞేయం శాలిగో ధూమ పౌరుషమ్ ।

ఐశ్వర్యం పౌరుషం విద్యాదణి మాద్యష్ట సిద్ధిదమ్ ॥

సుస్త్రీ ధనాది విషయం ప్రాకృతం ప్రాహురాస్తికాః ।

బలమైనది, నిత్యమైనది పౌరుషమనబడును. బలము లేనిది, అనిత్యమైనది ప్రాకృతమనబడును (44), నాభి, జిహ్వా, నాసికాగ్రము, శిఖా అను క్రమములో కటి, హృదయము, శిరస్సు అను మూడు స్థానములలో భావన చేయబడిన లింగము ఆధ్యాత్మిక లింగమనియు, చర లింగమనియు చెప్పబడును (45). పర్వతము పౌరుష లింగమనియు, భూతలము ప్రాకృత లింగమనియు, వృక్షాదులు పౌరుష లింగము లనియు, గుల్మాదులు ప్రాకృత లింగములనియు (46), తక్కువ నాణ్యము గల ధాన్యము ప్రాకృత మనియు, విలువైన ధాన్యము, గోధుమలు పౌరుషమనియు తెలియవలెను. అణిమా మొదలగు అష్టసిద్ధులనిచ్చు ఐశ్వర్యము పౌరుషమనియు (47), భార్య, ధనము మొదలగు ఐశ్వర్యము ప్రాకృతమనియు ఆస్తికులు చెప్పుచున్నారు.

ప్రథమం చర లింగేషు రసలింగం ప్రకథ్యతే ॥

రసలింగం బ్రాహ్మణానాం సర్వాభీష్టప్రదం భవేత్ ।

బాణలింగం క్షత్రియాణాం మహారాజ్యప్రదం శుభమ్ ॥

స్వర్ణలింగం తు వైశ్యానాం మహాధనపతిత్వదమ్ ।

శిలాలింగం తు శూద్రాణాం మహాశుద్ధికరం శుభమ్ ॥

స్ఫాటికం బాణలింగం చ సర్వేషాం సర్వకామదమ్ ।

స్వీయా భావేన్య దీయం తు పూజాయాం న నిషిధ్యతే ॥

స్త్రీణాం తు పార్థివం లింగం సభర్తృణాం విశేషతః ।

విధవానాం ప్రవృత్తానాం స్ఫాటికం పరికీర్తితమ్ ॥

చర లింగములలో రసలింగము శ్రేష్ఠమని చెప్పబడినది (48). రసలింగము పూజించిన బ్రాహ్మణులకు కోర్కెలనన్నిటినీ ఈడేర్చును. మంగళకరమగు బాణలింగము క్షత్రియులకు సామ్రాజ్యము నిచ్చును (49). బంగరు లింగము వైశ్యులకు గొప్ప ధనమును ఇచ్చును. మంగళకరమగు రాతిలింగము

శూద్రులకు గొప్ప పవిత్రతను కల్గించును (50). స్ఫటికముతో చేసిన బాణలింగము అందరికీ అన్ని కోర్కెలను ఇచ్చును. భక్తుడు తన వద్ద లింగము లేనిచో ఇతరుల లింగమును పూజించుట నిషేధము కాదు (51). భర్త గల స్త్రీలకు మట్టితో చేసిన లింగము మిక్కిలి ప్రశస్తము. ప్రవృత్తి మార్గములో నున్న భర్తృహీనలకు స్ఫటికలింగము శ్రేష్ఠము (52).

విధవానాం నివృత్తానాం రసలింగం విశిష్యతే ।

బాల్యే వా యౌవనే వాపి వార్ధకే వాపి సువ్రతాః ॥

శుద్ధ స్ఫటిక లింగం తు స్త్రీణాం తత్సర్వభోగదమ్ ।

ప్రవృత్తానాం పీఠపూజా సర్వాభీష్టప్రదా భువి ॥

పాత్రేనైవ ప్రవృత్తస్తు సర్వపూజాం సమాచరేత్ ।

అభిషేకాంతే నైవేద్యం శాల్యన్నేన సమాచరేత్ ॥

పూజాంతే స్థాపయేల్లింగం సంపుటేషు పృథక్ గృహే ।

కరపూజా నివృత్తానాం స్వభోజ్యం తు నివేదయేత్ ॥

నివృత్తి మార్గములో నున్న భర్తృహీనలకు రసలింగము శ్రేష్ఠము. గొప్ప వ్రతము గల ఓ ఋషులారా! స్త్రీలు బాల్యములో గాని, యౌవనములో గాని, వార్ధక్యములో గాని (53) శుద్ధ స్ఫటిక లింగమును పూజించినచో, సర్వభోగములు లభించును. ప్రవృత్తి మార్గము నందున్న స్త్రీలు భూతలము నందు పీఠపూజను చేసినచో, కోర్కెలన్నియూ ఈడేరును (54). ప్రవృత్తి మార్గములో నున్న మానవుడు పూజాకార్యము నంతయూ యోగ్యుడగు గురువు యొక్క సహాయముతో చేయవలెను. అభిషేకము చేసి, విలువైన బియ్యముతో వండిన అన్నమును నైవేద్యమిడవలెను (55). పూజ అయిన తరువాత లింగమును ఇంట్లో వేరుగా సంపుటము నందు ఉంచవలెను. నివృత్తి మార్గములో నున్న వారు అరచేతి యందు లింగమును పూజించి, భిక్షాన్నమును నివేదన చేయవలెను (56).

నివృత్తానాం పరం సూక్ష్మ లింగమేవ విశిష్యతే ।

విభూత్య భ్యర్చనం కుర్యా ద్విభూతిం చ నివేదయేత్ ॥

పూజాం కృత్వాథ తల్లింగం శిరసా ధారయేత్సదా ।

విభూతి స్త్రీ విధా ప్రోక్తా లో కవేద శివాగ్నిభిః ॥

లోకాగ్ని జమథో భస్మ ద్రవ్య శుద్ధ్యర్థ మావహేత్ ।

మృద్దారుహరూపాణాం ధాన్యానాం చ తథైవ చ ॥

తిలాదీనాం చ ద్రవ్యాణాం వస్త్రాదీనాం తథైవ చ ।

తథా పర్యుషితానాం చ భస్మనా శుద్ధి రిష్యతే ॥

శ్వాదిభిర్దూషితానాం చ భస్మనా శుద్ధిరిష్యతే ।

సజలం నిర్జలం భస్మ యథా యోగ్యం తు యోజయేత్ ॥

నివృత్తి మార్గములో నున్న వారికి సూక్ష్మలింగమే మిక్కిలి ప్రశస్తమైనది. వారు విభూతితో అర్చించి, విభూతిని నివేదించవలేను (57). పూజ చేసి లింగమును సర్వదా శిరస్సు నందు ధరించవలెను. లోకాగ్నిజము, వేదాగ్నిజము, శివాగ్ని జము అని విభూతి మూడు రకములుగా నున్నది (58). లౌకికాగ్ని నుండి పుట్టిన భస్మను

ద్రవ్యముల శుద్ధి కొరకు వాడవలెను. మట్టి వస్తువులను, చెక్క వస్తువులను, లోహ వస్తువులను, ధాన్యములను (59), తిలాది ద్రవ్యములను, వస్త్రాదులను, మరియు పాతబడిన ఆహారపదార్థములను భస్మతో శుద్ధి చేయవలెను (60). కుక్క మొదలగు జంతువులు స్పృశించిన వాటికి భస్మతో శుద్ధి చేయవలెను. భస్మను సందర్భానుసారముగా పొడిగా గాని, లేక నీటితో తడిపి గానీ వినియోగించవలెను (61).

వేదాగ్నిజం తథా భస్మ తత్కర్మాంతేషు ధారయేత్ ।
మంత్రేణ క్రియయా జన్యం కర్మాగ్నౌ భస్మరూపధృక్ ॥
తద్భస్మధారణాత్కర్మ స్వాత్మన్యారోపితం భవేత్ ।
అఘోరేణాత్మ మంత్రేణ బిల్వకాష్ఠం ప్రదాహయేత్ ॥
శివాగ్నిరితి సంప్రోక్తస్తేన దగ్ధం శివాగ్నిజమ్ ।
కపిలాగోమయం పూర్వం కేవలం గవ్యమేవ వా ॥
శమ్యశ్వళ పలాశానా వటారగ్వధ బిల్వకాన్ ।
శివాగ్నినా దహేచ్ఛుద్ధం తద్వై భస్మ శివాగ్నిజమ్ ॥

వేదాగ్ని హోత్రము నందు పుట్టిన భస్మను ఆ కర్మ పూర్తి కాగానే ధరించవలెను. వేద మంత్రములతో హవిస్సును సమర్పించే క్రియ నుండి పుట్టిన 'హవనము' అనే వైదిక కర్మ అగ్ని యందు భస్మరూపమును ధరించి యుండును (62). ఆ భస్మను ధరించినచో, భక్తుడు ఆ కర్మను తన యందు ఆరోపించుకున్నట్లే అగును. 'అఘోరేభ్యః' అను శివ మంత్రమునుచ్చరించి, మారేడు సమిధను అగ్నిలో వేయవలెను (63). ఆ అగ్నికి శివాగ్ని యని పేరు. దాని నుండి పుట్టిన భస్మ శివాగ్నిజము అగును. మరియు, కపిల గోమయముతో గాని, సాధారణ గోమయముతో గాని చేసిన పిడకలను (64), జమ్మి, రావి, పలాశము, మర్రి, ఆరగ్వధము, మారేడు అను వృక్షముల సమిధలను శివాగ్ని యందు దహించినచో లభించు భస్మ శివాగ్నిజమనబడును (65).

దర్భాగ్నౌ వా దహేత్కాష్ఠం శివమంత్రం సముచ్చరన్ ।
సమ్యక్ సంశోధ్య వస్త్రేణ నవకుంభే నిధాపయేత్ ॥
దీప్త్యర్థం తత్తు సంగ్రాహ్యం మన్యతే పూజ్యతేపి చ ।
భస్మ శబ్దార్థ ఏవం హి శివః పూర్వం తథాన్ కరోత్ ॥
యథా స్వవిషయే రాజా సారం గృష్ణాతి యత్కరమ్ ।
యథా మనుష్యా స్సస్యా దీన్ దగ్ధ సారం భజంతి వై ॥
యథా హా జాఠరాగ్నిశ్చ భక్ష్యాదీన్ వివిధాన్ బహూన్ ।
దగ్ధ్వ సారతరం సారాత్ స్వదేహం పరిపుష్యతి ॥

శివమంత్రము నుచ్చరించుచూ, దర్భల జ్వాల యందు సమిధను కాల్చి, ఆ భస్మను వస్త్రముతో బాగుగా శుద్ధిచేసి, కొత్తకుండలో దాచుకొనవలెను (66). దానిని ధరించిన వ్యక్తి శోభను పొంది, జనుల మాన మర్యాదలకు పాత్రుడగును. శివుడు సృష్ట్యాది యందు భస్మ శబ్దము యొక్క అర్థము నిట్లు నిర్వచించెను (67). రాజు తన రాజ్యములో సారభూతమగు పన్నును గ్రహించును. మనుష్యులు

ధాన్యాదులను వేడిచేసి వాటి సారమును గ్రహింతురు (68). మనము తినే వివిధ భక్ష్యాదులను పచనము చేసి, వాటి సారమును. స్వీకరించి, జఠరాగ్ని దేహమునకు పుష్టిని కలిగించును (69).

తథా ప్రపంచకర్తాపి స శివః పరమేశ్వరః ।
స్వాధిషేయ ప్రపంచస్య దగ్ధ సారం గృహీతవాన్ ॥
దగ్ధ్వా ప్రపంచం తద్భస్మ స్వాత్మన్యా రోపయచ్ఛివః ।
ఉదూలనైన వ్యాజేన జగత్సారం గృహీత వాన్ ॥
స్వరత్నం స్థాపయామాస స్వకీయే హి శరీరకే ।
కేశమాకాశ సారేణ వాయుసారేణ వై ముఖమ్ ॥
హృదయం చాగ్నిసారేణ త్వపాం సారేణ వై కటిమ్ ।
జాను చావని సారేణ తద్వత్సర్వం తదంగకమ్ ॥

అటులనే, ప్రపంచమును సృష్టించిన ఆ పరమశివుడు కూడ తనచే అధిష్ఠింపబడిన జగత్తును దహించి, సారమును గ్రహించి (70), భస్మరూపమున నున్న ఆ సారమును తన దేహమునందు పూసుకొనెను. శివుడు భస్మను ధరించే మిషతో జగత్సారమును స్వీకరించెను (71). తన రూపమే అయిన జగత్తు యొక్క శ్రేష్టసారమును తన శరీరము నందు స్థాపించుకొనెను. ఆకాశ సారముతో కేశములను, వాయు సారముతో ముఖమును (72), అగ్నిసారముతో హృదయమును, జలముల సారముతో నడుమును, పృథివీసారముతో మోకాళ్లను, ఇదే విధముగా ఇతర అవయవములను ధరించెను (73).

బ్రహ్మ విష్ణోశ్చ రుద్రాణాం సారం చైవ త్రిపుండ్రకమ్ ।
తథా తిలకరూపేణ లలాటాంతే మహేశ్వరః ॥
భవృద్ధ్యా సర్వమేతద్ధి మన్యతే స్వయమిత్య సౌ ।
ప్రపంచ సార సర్వస్య మనేనైవ వశీకృతమ్ ॥
తస్మాస్య వశీకర్తా నాస్తీతి స శివస్స్మృతః ।
యథా సర్వమృగాణాం చ హింసకో మృగహింసకః ॥
అస్య హింసామృగో నాస్తి తస్మాత్సింహ ఇతీరితః ।

బ్రహ్మ విష్ణు రుద్రుల సారభూతమైన భస్మను మహేశ్వరుడు లలాటము నందు త్రిపుండ్ర తిలకముగా ధరించును (74). విభూతిని ధరించినపుడు ప్రకాశము పెరిగినది. తన ఐశ్వర్యము సర్వమూ విభూతి మూలకమని శివుడు భావించును. ప్రపంచము యొక్క సారము నంతనూ శివుడు భస్మము చేత మాత్రమే వశము చేసుకొనేను (75). కావున, శివుని వశము చేసుకొనువాడు మరియొకడు లేడు. వశియగుట వలననే ఆయన శివుడైనాడు. సింహము మృగముల నన్నిటినీ హింసించును (76). కాని, సింహమును హింసించగల మృగము లేదు. అందువలననే దానికి సింహమను పేరు వచ్చినది.

శం నిత్య సుఖమానంద మీకారః పురుషః స్మృతః ॥

వకారశ్శక్తి రమృతం మేలనం శివ ఉచ్యతే ।

తస్మాదేవం స్వమాత్మానం శివం కృత్వార్చయేచ్ఛివమ్ ॥

తస్మాదుదూలనం పూర్వం త్రిపుండ్రం ధారయేత్పరమ్ ।

పూజాకాలే హి సజలం శుద్ధ్యర్థం నిర్జలం భవేత్ ॥

దివా వా యది వా రాత్రే నారీ వాథ నరోపివా ।

పూజార్థం సజలం భస్మ త్రిపుండ్రేశైవ ధారయేత్ ॥

త్రిపుండ్రం సజలం భస్మ ధృత్వా పూజాం కరోతి యః ।

శివపూజాఫలం సాంగం తస్యైవ హి సునిశ్చితమ్ ॥

శం అనగా శాశ్వతానందము. ఇకారము పురుషుని బోధించునని చెప్పబడినది (77). వకారము శక్తిని, అమృతమును బోధించును. వీటి కలయికకు శివుడనిపేరు. కావున, భక్తుడు తన ఆత్మను శివునిగా భావించి, శివుని అర్చించవలెను (78). ముందుగా భస్మను దేహావయవముల యందు ధరించి, తరువాత లలాటము నందు చక్కని త్రిపుండ్రమును ధరించవలెను. పూజాకాలము నందు విభూతిని తడిపి వాడవలెను. వస్తు శుద్ధి కొరకు పొడి విభూతిని వాడవలెను (79). పగలు గాని, రాత్రిగానీ, స్త్రీ గాని, పురుషుడు గాని, పూజాసమయములో విభూతిని నీటితో తడిపి, లలాటము నందు త్రిపుండ్రమును ధరించవలెను. ఎవడైతే నీటితో తడిపిన విభూతితో త్రిపుండ్రమును ధరించి పూజ చేయునో, వాడు మాత్రమే నిశ్చయముగా పూర్ణ శివపూజాఫలమును పొందును (81).

భస్మ వై శివమంత్రేణ ధృత్వా హ్యత్యాశ్రమీ భవేత్ ।

శివా శ్రమీతి సంప్రోక్తశ్శివైక పరమో యతః ॥

శివ వ్రతైక నిష్ఠస్య నాశౌచం న చ సూతకమ్ ।

లలాటే గ్రే సితం భస్మ తిలకం ధారయేన్ముదా ॥

స్వహస్తాదురు హస్తా ద్వా శివభక్తస్య లక్షణమ్ ।

గుణాన్ రుంధ ఇతి ప్రోక్తో గురుశబ్దస్య విగ్రహః ॥

సవికారాన్ రాజసాదీన్ గుణాన్ రుందే వ్యపోహతి ।

గుణాతీతః పరశివో గురురూపం సమాశ్రితః ॥

శివమంత్రము నుచ్చరిస్తూ భస్మను ధరించు వ్యక్తి అత్యా శ్రమి యగును. అట్టివాడు శివనిష్ఠా పరాయణుడై యుండును గాన, శివా శ్రమీ యనబడును (82). శివవ్రతమే ఏకైక నిష్ఠగా గల భక్తునకు మైల, పురుడు దోషములు అంటవు. లలాటము నందు తెల్లని భస్మను ఆనందముతో తిలకముగా ధరించవలెను (83). తిలకమును తాను స్వయముగా పెట్టుకొనవచ్చును. లేదా, గురువు చేత పెట్టించుకొనవచ్చును. ఇట్లు తిలకమును ధరించుట శివభక్తుని లక్షణము. గురుశబ్దమునకు 'గుణాన్ రుంధే (గుణములను తొలగించును)' అని విగ్రహము (84). త్రిగుణాతీతుడగు పరమశివుడు గురురూపము నాశ్రయించి, వికారములతో గూడిన రాజసాది గుణములను తొలగించివేయును (85).

గుణత్రయం వ్యపోహ్యాగ్రే శివం బోధయతీతి సః ।

విశ్వస్తానాం తు శిష్టాణాం గురురిత్య భిధీయతే ॥

తస్మాద్గురు శరీరం తు గురులింగం భవేద్బుధః ।

గురులింగస్య పూజా తు గురుశుశ్రూషణం భవేత్ ॥

శ్రుతం కరోతి శుశ్రూషా కొయేన మనసా గిరా ।

ఉక్తం యదురుణా పూర్వం శక్యం పోశక్యమేవ వా ॥

కరోత్యేవ హి పూతాత్మా ప్రాజైరపి ధనైరపి ।

తస్మా ద్వై శాసనే యోగ్యశిష్య ఇత్యభి ధీయతే ॥

ఆచార్యుడు విశ్వాసము గల శిష్యులకు ముందుగా మూడు గుణములను నిర్మూలించి, పిదప శివుని గురించి బోధించును. అందువలననే, ఆయనకు గురువు అను పేరు కలిగేను (86). కావున, గురుదేహమే గురులింగమని తెలియవలెను. గురువును శుశ్రూష చేసినచో, గురు లింగమును పూజించినట్లగును (87). శిష్యుడు గురువునకు శరీరముతో, మనస్సుతో, మరియు వాక్కుతో సేవను చేయవలెను. పవిత్రమైన మనస్సు గల శిష్యుడు గురువు యొక్క ఆజ్ఞను, శక్యమైనా, అశక్యమైనా (88), ప్రాణములను పణము పెట్టి, ధనమును వెచ్చించి, నెరవేర్చి తీరును. శాసించదగిన వాడు గనుక శిష్యుడు అను పేరు కలిగెను (89).

శరీరాద్యర్థకం సర్వం గురోర్దత్వా సుశిష్యకః ।

అగ్రపాకం నివేద్యా గ్రే భుంజీయాదుర్వనుజ్ఞయా ॥

శిష్యః పుత్ర ఇతి ప్రోక్తస్సదా శిష్యత్వ యోగతః ।

జిహ్వాలింగాన్మంత్ర శుక్రం కర్ణయానౌ నిషిద్య వై ॥

జాతః పుత్రో మంత్ర పుత్రః పితరం పూజయేద్గురుమ్ ।

నిమజ్జయతీ పుత్రం వై సంసారే జనకః పీతా ॥

సంతారయతి సంసారాదురుర్వై బోధకః పితా ।

ఉభయోరంతరం జ్ఞాత్వా పితరం గురుమర్చయేత్ ॥

యోగ్యుడగు శిష్యుడు శరీరోపయోగి యగు సర్వ పదార్థములను గురువునకు సమర్పించును. ఆహారమును ముందుగా గురువునకు సమర్పించి, వారి అనుజ్ఞతో తాను భుజించును (90). గురువునకు శిష్యుడు పుత్రుడనబడును. జిహ్వా యను లింగము నుండి మంత్రమనే రేతస్సును కర్ణమను యోని యందు సేకము చేయుట వలన (91) మంత్ర పుత్రుడగు శిష్యుడు జన్మించినాడు. కావున, శిష్యుడు గురువును తండ్రిని వలే పూజించవలెను. కన్న తండ్రి పుత్రుని సంసారములోనికి ఈడ్చును (92). కాని, ఆచార్యుడనే తండ్రి సంసారము నుండి శిష్యుని తరింపజేయును. వీరిద్దరికి గల ఈ తేడాను గుర్తించి, శిష్యుడు గురువును తండ్రిని వలే పూజించవలెను (93).

అంగ శుశ్రూషయా చాపి ధనాద్యైః స్వార్జితైర్గురుమ్ ।

పాదాదికేశపర్యంతం లింగాన్యంగాని యద్గురోః ॥

ధనరూపైః పాదుకాద్యైః పాద సంగ్రహణాదిభిః ।

స్నానాభిషేక నైవేద్యై రోజనైశ్చ ప్రపూజయేత్ ॥

గురుపూజైవ పూజా స్యాచ్ఛివస్య పరమాత్మనః ।

గురుశేషం తు యత్సర్వ మాత్మ శుద్ధికరం భవేత్ ॥

గురోశ్శేషశ్శివోచ్ఛిష్టం జలమన్నాది నిర్మితమ్ ।

శిష్యాణాం శివభక్తానాం గ్రాహ్యం భోజ్యం భవే ద్విజాః ॥

గురువు శరీరమునకు సేవ చేయవలెను. స్వార్జితమగు ధనము మొదలగు వాటిని గురువున కీయవలెను. పాదము మొదలు కేశముల వరకు గల గురువు యొక్క శరీరము శివస్వరూపమే (94). గురువును ధనముతో, పాదపూజతో, పాద సంవహనాదులతో, స్నానాభిషేక నైవేద్యములతో, భోజనముతో శ్రద్ధగా పూజించవలెను (95). గురువును పూజించినచో, పరమశివుని పూజించినట్లే యగును. గురుశేషము సర్వము శిష్యునకు అంతఃకరణశుద్ధిని కలిగించును (96). గురువు వీడిన నీరు, అన్నము మొదలగు శేషము శివోచ్ఛిష్టముతో సమానము. కావున, ఓ ద్విజులారా! శివభక్తులగు శిష్యులు వాటిని స్వీకరించి భుజించవలెను (97).

గుర్వనుజ్ఞా విరహితం చౌరవత్సకలం భవేత్ ।

గురో రవి విశేషజ్ఞం యత్నాద్గృహ్ణీత వై గురుమ్ ॥

అజ్ఞానమోచనం సాధ్యం విశేషజ్ఞో హి మోచకః ।

ఆదౌ చ విఘ్నశమనం కర్తవ్యం కర్మపూర్తయే ॥

నిర్విఘ్నేన కృతం సాంగం కర్మ వై సఫలం భవేత్ ।

తస్మాత్సకల కర్మాదౌ విఘ్నేశం పూజయద్బుధః ॥

సర్వ బాధానివృత్త్యర్థం సర్వాన్దేవాన్ యజేద్బుధః ।

గురువు యొక్క అనుజ్ఞ లేనిదే దేనినైననూ స్వీకరించినచో, అది చౌర్యమగును. గురువు కంటే గొప్ప జ్ఞానము గలవాడు తటస్థపడినచో, ఆయనను ప్రయత్నపూర్వకముగా గురువును చేసుకొనవలెను (98). అజ్ఞాన విమోచనమే జీవితలక్ష్యము. గొప్ప జ్ఞానము గలవాడు మాత్రమే అజ్ఞానము నుండి విముక్తిని కలిగించగలడు. కర్మలు నిర్విఘ్నముగా పరిసమాప్తిని చెందాలంటే, ముందుగా విఘ్నశాంతిని చేయాలి (99). అన్ని అంగములను నిర్విఘ్నముగా చేసిన కర్మ మాత్రమే ఫలము నిచ్చును. కావున, కర్మలన్నిటికీ ముందుగా వివేకి విఘ్నేశ్వరుని పూజించవలెను (100). బాధలన్నియూ తొలగుట కొరకై వివేకి దేవతల నందరినీ పూజించవలెను.

జ్వరాది గ్రంథి రోగాశ్చ బాధా హ్యాధ్యాత్మికా మతాః ॥

పిశాచ జంబుకాదీనాం వల్మీకాద్యుద్భవే తథా ।

అకస్మాదేవ గోధాది జంతూనాం పతనేపి చ ॥

గృహే కచ్ఛప సర్ప స్త్రీ దుర్జనా దర్శనేపి చ ।

వృక్ష నారీ గవాదీనాం ప్రసూతి విషయేపి చ ॥

భావి దుఃఖం సమాయతీ తస్మాత్తే భౌతిక మతా।

అమేధ్యాశని పాతశ్చ మహామారీ తథైవ చ ॥

జ్వరమారీ విషూచిశ్చ గోమారీ చ మసూరికా ।

జన్మర్ క్ష గ్రహసంక్రాంతి గ్రహ యోగా స్వరాశికే ॥

దుస్స్వప్న దర్శనాద్యాశ్చ మతా వై హ్యాధి దైవికాః ।

జ్వరము మొదలగు రోగములు, కీళ్ల నొప్పులు ఆధ్యాత్మిక బాధలనబడును (101). పిశాచ పీడ, నక్కల గోల, పుట్టలు బయలుదేరుట, మొసలి మొదలగు జంతువులు హఠాత్తుగా మరణించుట (102), ఇంట్లో తాబేలు, పాము, దుర్జనుడు దర్శనమిచ్చుట మొదలగునవి చెట్లకు, స్త్రీలకు, గోవులకు, ఇతర పశువులకు, సంతానమునకు (103) రాబోవు దుఃఖమును సూచించును. వీటికి ఆధీ భౌతిక బాధలనీ పేరు. ఆకాశము నుండి అశుచి పదార్థములు పడుట, పిడుగుపాటు, మహామారి (104), జ్వరములు, విషూచి, గోమారి, మసూచి, జన్మ నక్షత్రము నందు గ్రహముల ప్రవేశము, జన్మరాశి యందు గ్రహయోగము (105), చెడు కలలను గనుట మొదలగునవి ఆధిదైవిక బాధలనబడును.

ఏతాదృశే సముత్పన్నే భావి దుఃఖస్య సూచకే ॥

శాంతి యజ్ఞం తు మతిమాన్ కుర్యాత్తద్దోషశాంతయే ।

దేవాలయేథ గోష్ఠే వా చైత్య వాపి గృహాంగణే ॥

ప్రాక్ దేశోన్నత ధిష్ణ్యే వై ద్విహస్తేయ స్వలంకృతే ।

భార యాత్ర బ్రీహి ధాన్యం ప్రస్థాప్య పరిస్తృత్య చ ॥

మధ్యే విలిఖ్య కమలం తథా దిక్షు విలిఖ్య వై ।

తంతునా వేష్టితం కుంభం నవగుగ్గుల ధూపితమ్ ॥

మధ్యే స్థాప్య మహాకుంభం తథా దిక్ష్వపి విన్యసేత్ ।

రాబోవు దుఃఖములను సూచించు ఇట్టి ఘటన జరిగినపుడు (106), బుద్ధిమంతు ుడు ఆ దోషము శాంతించుట కొరకై శాంతి యజ్ఞమును చేయవలెను. దేవాలయములో గాని, గోశాలలో గాని, యజ్ఞ శాలలో గాని, ఇంటి వాకిలి యందు గాని (107), తూర్పున ఎత్తు ఉండే రెండు హస్తముల కొలత కలిగిన స్థానమును చక్కగా అలంకరించి, పుట్టెడు గోధుమలను అచట చతురస్రముగా చేసి (108), మధ్యలో మరియు నాలుగు మూలల పద్మమును లిఖించి దారముతో చుట్టిన, కొత్త గుగ్గుల ధూపమును వేసిన (109) మహాకుంభమును మధ్యలో ఉంచి, ఇతర కుంభములను దిక్కుల యందు ఉంచవలెను.

సనాలామ్రక కూర్చాదీన్ కలశాంశ్చ తథాష్టసు ॥

పూరయేన్మంత్ర పూతేన పంచద్రవ్యయుతేన వా ।

ప్రక్షిపేన్నవరత్నాని నీలాదీన్ క్రమశస్తథా ॥

కర్మజ్ఞం చ సపత్నీక మాచార్యం వరమేద్బుధః ।

సువర్ణ ప్రతిమాం విష్ణో రింద్రాదీనాం చ నిక్షిపేత్ ॥

సశిరస్కే మధ్య కుంభే విష్ణు మావాహ్య పూజయేత్ ।

ప్రాగాదిషు యథా మంత్రమింద్రో దీన్ క్రమశో యజేత్ ॥

తత్తన్నామ్నా చతుర్థ్యాం చ నమోంతేన యథా క్రమమ్ ।

ఆవాహనాదికం సర్వమాచార్యేణైవ కారయేత్ ॥

మామిడి ఆకుల గుత్తులను ఉంచిన కలశములను ఎనిమిది దిక్కుల యందుంచి (110), పంచామృతములు గల జలముతో సమంత్రకముగా నింపవలెను. వాటి యందు నీలము మొదలగు తొమ్మిది రత్నములను ఉంచవలెను (111). వివేకి యగువాడు కర్మజ్ఞానము కలిగిన ఆచార్యుని, ఆయన భార్యతో సహా వరణము చేయవలెను. విష్ణువు యొక్క బంగరు ప్రతిమను, ఇంద్రాది దేవతల ప్రతిమలను మంటపము నందుంచవలెను (112). మధ్య కుంభములో కొబ్బరి ఫలము నుంచి, విష్ణువును ఆవాహన చేసి పూజించవలెను. తూర్పు నందు ఇంద్రుని, ఇతర దిక్కుల యందు ఆయా దిక్పాలకులను క్రమముగా పూజించవలెను (113). ఆయా దేవతల నామముల చతుర్థి విభక్తికి 'నమః' జోడించి పూజించవలెను. ఆవాహనము మొదలు పూజను పూర్తిగా ఆచార్యుని చేతనే చేయించవలెను (114).

ఆచార్య ఋత్విజా సార్ధం తన్మంత్రాన్ ప్రజపేచ్ఛతమ్ ।

కుంభస్య పశ్చిమే భాగే జపాంతే హోమమాచరేత్ ॥

కోటిం లక్షం సహస్రం వా శతమష్టోత్తరం బుధాః ।

ఏకాహం వా నవాహం వా తథా మండలమేవ చ ॥

యథాయోగ్యం ప్రకుర్వీత కాలదేశానుసారతః ।

శమీ హోమశ్చ శాంత్యర్థ వృత్త్యర్థే చ పలాశకమ్ ॥

సమిదన్నాజ్యకే ద్రవ్యర్నామ్నా మంత్రేణ వా హువేత్ ।

ప్రారంభే యత్కృతం ద్రవ్యం తత్క్రియాంతం సమాచరేత్ ॥

యజమాని ఆచార్యునితో, ఋత్విక్కులతో కలిసి దేవతల మంత్రములను వం◌ందసార్లు జపించవలెను. జపము అయిన తరువాత, కుంభమునకు పశ్చిమ భాగములో హోమమును చేయవలెను (115). ఓ విద్వాంసులారా! కోటి గానీ, లక్ష గాని, వేయి గానీ, నూట యెనిమిది గాని పర్యాయములు హోమము చేయవలెను. ఒకటి, తొమ్మిది, లేక నలభై దినములు (116) దేశ కాలానుగుణముగా, యథాశక్తి హోమమును చేయవలెను. శాంతిని గోరినచో జమ్మి సమిధలతోను, ధనధాన్యములను గోరినచో మోదుగ సమిధలతోను హోమము చేయవలెను (117). సమిధలను, అన్నమును, నేయినీ దేవతానామముతో గానీ, మంత్రముతో గాని హోమము చేయవలెను. హోమమునకు ఆరంభములో ఉపయోగించిన ద్రవ్యమునే హోమము పూర్తి యగు వరకు వినియోగించవలెను (118).

పుణ్యాహం పోచయిత్వాంతే దినే సంప్రోక్షయేజ్జలైః ।
బ్రాహ్మణాన్ భోజయేత్పశ్చాత్ యావదాహుతి సంఖ్యయా ॥
ఆచార్యశ్చ హవిష్యాశీ ఋత్విజశ్చ భవేద్బుధాః ।
ఆదిత్యాదీన్ గ్రహానిష్ట్వా సర్వహోమాంత ఏవ హి ॥
ఋత్విగ్భ్యో దక్షిణాం దద్యాన్నవరత్నం యథాక్రమమ్ ।
దశదానం తతః కుర్యా ద్భూరదానం తతః పరమ్ ॥
బౌలానా ముపనీతానాం గృహాణాం వనినాం ధనమ్ ।
కన్యానాం చ సభర్తృణాం విధవానాం తతః పరమ్ ॥
తంత్రోపకరణం సర్వమాచార్యాయ నివేదయేత్ ।

ఆఖరు రోజున పుణ్యాహ వాచనము చేసి, ఆ జలములతో అంతటా చల్లవలెను. తరువాత, హోమము ఎన్ని పర్యాయములు చేయబడినదో, అంతమంది బ్రాహ్మణులకు భోజనమును పెట్టవలెను (119). ఓ విద్వాంసులారా! ఆచార్యుడు, ఋత్విక్కులు హవిస్సును భుజించవలెను. ఆదిత్యాది నవగ్రహ హోమమును చేయవలెను. హోమము లన్నియు పూర్తి అయిన పిదప (120), ఋత్విక్కులకు వరుసగా నవరత్నముల నీయవలెను. తరువాత దశదానములను చేసి, పిమ్మట విరివిగా ఇతర దానములను చేయవలెను (121). ఉపనయనము అయిన బాలురకు, గృహస్థులకు, వానప్రస్థులకు, కన్యలకు, ముత్తయిదువులకు, భర్తృహీనలకు (122) ధనము నీయవలెను. యజ్ఞ సామగ్రి నంతనూ ఆచార్యున కీయవలెను.

ఉత్పాతానాం చ మారీణాం దుఃఖ స్వామీ యమః స్మృతః ॥
తస్మాద్యమస్య ప్రీత్యర్థం కాలదానం ప్రదాపయేత్ ।
శతనిషేణ వా కుర్యాద్దశ నిషేణ వా పునః ॥
పాశాంకుశధరం కాలం కుర్యాత్పురుష రూపిణమ్ ।
తత్స్వర్ణ ప్రతిమాదానం కుర్యాద్దక్షిణయా సహ ॥
తిలదానం తతః కుర్యా త్పూర్ణాయుష్య ప్రసిద్ధయే ।
ఆ జ్యావేక్షణ దానం చ కుర్యాత్ వ్యాధి నివృత్తయే ॥
సహస్రం భోజయేద్విప్రాన్ దరిద్ర శ్శతమేవ వా ।
విత్తా భావే దరిద్రస్తు యథాశక్తి సమాచరేత్ ॥
భైరవస్య మహాపూజాం కుర్యాద్భూతాది శాంతయే ।
మహాభిషేకం నైవేద్యం శివస్యాంతే తు కారయేత్ ॥

ఉత్పాతములను, జ్వరములను కలిగించి, దుఃఖము నిచ్చువాడు యముడని చెప్ప్బబడినది (123). కావున, యముని ప్రీతి కొరకు కాలదానము నీయవలెను. అనగా, వంద, లేక పది పలముల బంగారముతో పాశమును, అంకుశమును ధరించిన కాలపురుషుని ప్రతిమ చేయవలెను. ఆ ప్రతిమను దక్షిణతో సహా దానమీయవలెను (125). తరువాత, పూర్ణాయుర్దాయము లభించుట కొరకై తిలలను దానమీయవలెను. వ్యాధులను పోగొట్టుకొనుట కొరకై నేతిలో ముఖమును చూచి, దానిని దానమీయవలెను (126). వేయి, లేదా

వందమంది బ్రాహ్మణులకు భోజనమీడవలెను. ధనము లేనివాడు యథాశక్తి చేయవలెను (127). భూతాది దోషములు శాంతించుట కొరకై భైరవుని పూజించవలెను. తరువాత శివునకు మహాభిషేకమును, నైవేద్యమును చేయించవలెను (128).

బ్రాహ్మణాన్ భోజయేత్పశ్చాత్ భూరిభోజనరూపతః ।

ఏవం కృతేన యజ్ఞేన దోషశాంతి మవాప్నుయాత్ ॥

శాంతి యజ్ఞమిమం కుర్యా ద్వన్దే వద్దే తు ఫాల్గునే ।

దుర్దర్శనాదౌ సద్యో వై మాసమాత్రే సమాచరేత్ ॥

మహాపాపాది సంప్రాప్తౌ కుర్యాద్భైరవ పూజనమ్ ।

మహావ్యాధి సముత్పత్తౌ సంకల్పం పునరాచరేత్ ॥

సర్వాభావే దరిద్రస్తు దీపదాన మథా చరేత్ ।

తదప్యశక్తః స్నాత్వా వై యత్కించి దాన మాచరేత్ ॥

దివాకరం నమస్కుర్యా న్మంత్రేణాష్టోత్తరం శతమ్ ।

సహస్రమయుతం లక్షం కోటిం వా కారయేద్బుధః ॥

తరువాత బ్రాహ్మణులకు విరివిగా భోజనమును పెట్టవలెను. ఇట్లు యజ్ఞమును చేయుట వలన దోషములు శాంతించును (129). ఈ శాంతి యజ్ఞమును ప్రతి సంవత్సరము ఫాల్గున మాసములో చేయవలెను. ఉత్పాతములు కనబడినపుడు వెనువెంటనే గాని, ఒక నెల రోజులలో గానీ చేయవలెను (130). మహా పాపము సంప్రాప్తమైనప్పుడు భైరవుని పూజించవలెను. మహా వ్యాధి కలిగినచో మరల సంకల్పము చేయవలెను (131). ధనము లేని దరిద్రుడు దీపదానమును చేయవలెను. అది కూడ చేయలేనివాడు స్నానము చేసి, ఏదో ఒక దానమును చేయవలెను (132). విద్వాంసుడు సూర్యమంత్రమును జపిస్తూ నూట యెనిమిది సూర్య నమస్కారములను చేయవలెను. వేయి, పదివేలు, లక్ష లేక కోటి నమస్కారములను చేయించవలెను (133).

నమస్కారాత్మ యజ్ఞైన తుష్టాస్స్యు స్సర్వదేవతాః ।

త్వత్స్వరూపేర్పితా బుద్ధిర్న తే శూన్యే చ రోచతి ॥

యా చాస్త్యస్మ దహంతేతి త్వయి దృష్టి వివర్జితా ।

నమ్రోహం హి స్వదేహేన భో మహాంస్త్వమసి ప్రభో ॥

న శూన్యో మత్స్వరూపో వై తవ దాసోస్మి సాంప్రతమ్ ।

యథాయోగ్యం స్వాత్మ యజ్ఞం నమస్కారం ప్రకల్పయేత్ ॥

నమస్కారము అనే ఆత్మ యజ్ఞము చేత దేవతలందరు సంతసించెదరు. నా బుద్ధి నీ స్వరూపము నందు అర్పింపబడినది. నీవు లేని చోట నా బుద్ధి రమించదు (134). అహంకార మమకారములు నిన్ను చూడగానే తొలగిపోవును. నేను నీకు సాష్టాంగము చేయుచున్నాను. ఓ ప్రభూ! నీ మహిమ గొప్పది (135). నా స్వరూపము శూన్యము కాదు. నేనిపుడు నీకు దాసుడను. అని ఈ విధముగా యథోచితముగా నమస్కారమనే ఆత్మ యజ్ఞము ననుష్ఠించవలెను (136).

అథాత్ర శివనైవేద్యం దత్త్వా తాంబూల మాహరేత్ ।

శివ ప్రదక్షిణం కుర్యాత్స్వయ మష్టోత్తరం శతమ్ ॥

సహస్ర మయుతం లక్షం కోటి మన్యేన కారయేత్ ।

శివ ప్రదక్షిణాత్సర్వం పాతకం నశ్యతి క్షణాత్ ॥

దుఃఖస్య మూలం వ్యాధిర్హి వ్యాధేర్మూలం హి పాతకమ్ ।

ధర్మేణైవ హి పాపానామ పనోదన మీరితమ్ ॥

శివోద్దేశకతో ధర్మః క్షమః పాపవినోదనే ।

తరువాత భక్తుడు శివునకు నైవేద్యమును చేసి, తాంబూలమును సమర్పించవలెను. భక్తుడు తాను నూట యెనిమిది సార్లు శివునకు ప్రదక్షిణము చేయవలెను (137). వేయి, పదివేలు, లక్ష, లేక కోటిసార్లు ఇతరుల చేత ప్రదక్షిణము చేయించవలెను. శివప్రదక్షిణము వలన పాపము లన్నియూ క్షణములో నశించును (138). దుఃఖమునకు మూలము వ్యాధి. వ్యాధికి మూలము పాపము. పాపములు ధర్మము చేతనే తొలగునని చెప్పబడినది (139). శివుని ఉద్దేశించి చేసిన ధర్మము పాపములను పోగొట్టుటలో సమర్థమగును.

అధ్యక్షం శివధర్మేషు ప్రదక్షిణ మితీరితమ్ ॥

క్రియయా జపరూపం హి ప్రణవం తు ప్రదక్షిణమ్ ।

జననం మరణం ద్వంద్వం మాయా చక్రమితీరితమ్ ॥

శివస్య మాయా చక్రం హి బలిపీఠం తదుచ్యతే ।

బలిపీఠం సమారభ్య ప్రాదక్షిణ్య క్రమేణ వై ॥

పదే పదాంతరం గత్వా బలిపీఠం సమావిశేత్ ।

నమస్కారం తతః కుర్యా త్తుదక్షిణ మీతీరితమ్ ॥

నిర్గమాజ్జననం ప్రాప్తం నమస్స్వాత్మ సమర్పణమ్ ।

జననం మరణం ద్వంద్వం శివమాయా సమర్పితమ్ ॥

శివధర్మములలో ప్రదక్షిణము సర్వోత్కృష్టమని చెప్పబడును (140). జపము క్రియయైనచో, ప్రదక్షిణము ప్రణవమగును. జనన మరణములనే ద్వంద్వమునకు మాయా చక్రమని పేరు (141). శివుని మాయా చక్రమునకు బలిపీఠమనియు పేరు గలదు.

బలిపీఠము వద్ద మొదలిడి ఎడమ నుండి కుడికి (142) నడిచి, మరల బలిపీఠము వద్దకు రావలెను. అపుడు నమస్కారమును చేయవలెను. అది ఒక ప్రదక్షిణమగును (143). శివ మాయ నుండి బయటకు వచ్చుటచే జన్మ కలిగినది. నమస్కారము చేసి, ఆత్మ సమర్పణ చేసినచో, జననమరణములనే ద్వంద్వము శివమాయకు సమర్పితమగును.

శివమాయార్పిత ద్వంద్వో న పునస్స్యాత్మ భాగ్భవేత్।
యావద్దేహః క్రియాధీనస్స జీవో బద్ధ ఉచ్యతే॥
దేహత్రయ వశీకారే మోక్ష ఇత్యుచ్యతే బుధైః।
మాయాచక్ర ప్రణీతా పా శివః పరమకారణమ్॥
శివమాయార్పితం ద్వంద్వం శివస్తు పరిమార్జతి।
శివేన కల్పితం ద్వంద్వం తస్మిన్నేవ సమర్పయేత్॥
శివస్యాతి ప్రియం విద్యా ప్రదక్షిణం నమో బుధాః।
ప్రదక్షిణ నమస్కారాః శివస్య పరమాత్మనః॥
షోడశై రుపచారైశ్చ కృతపూజా ఫల ప్రదా ।

ద్వంద్వమును శివమాయకు సమర్పించినచో, అది మరల బంధించదు. జీవుని దేహము కర్మాధీనముగ నున్నంతవరకు, ఆ జీవుడు బద్ధుడనబడును (145). మూడు విధముల దేహములను (స్థూల, సూక్ష్మ కారణ) వశము చేసుకొనుటయే మోక్షమని పండితులు చెప్పెదరు. మాయా చక్రమును త్రిప్పే శివుడు జగత్తునకు పరమకారణము (146). శివమాయ యందు అర్పింపబడిన ద్వంద్వమును శివుడు మాత్రమే తుడిచివేయును. శివునిచే కల్పింపబడిన ద్వంద్వమును శివుని యందు మాత్రమే.సమర్పించవలెను (147). ఓ విద్వాంసులారా! ప్రదక్షిణ నమస్కారములు శివునకు మిక్కిలి ప్రీతికరములని యెరుంగుము. పరమశివునకు ప్రదక్షిణము చేసి నమస్కరించినచో (148) షోడశోపచార పూజ చేసిన ఫలము లభించును.

ప్రదక్షిణాన్ వినినాశ్యం పా పాతకం నాస్తి భూతలే।
తస్మాత్ప్రదక్షిణే నైవ సర్వం పాపం వినాశయేత్॥
శివపూజాపరో మౌనీ సత్యాది గుణ సంయుతః।
క్రియా తపో జప జ్ఞాన ధ్యానేష్వేకైక మాచరేత్॥
ఐశ్వర్యం దివ్య దేహశ్చ జ్ఞానమజ్ఞాన సంశయః।
శివసాన్నిధ్యమిత్యేతే క్రియాదీనాం ఫలం భవేత్॥
కరణేన ఫలం యాతి తమసః పరిహాపనాత్।
జన్మనః పరిమార్జిత్వాత్ జ్ఞె బుద్ధ్యా జనితాని చ॥

ప్రదక్షిణము నశింపచేయజాలని పాపము ఈ లోకములో లేదు (149). కావున, ప్రదక్షిషిణమును చేసి పాపములన్నింటినీ పోగొట్టుకొనవలెను. శివపూజ యందు నిష్ఠగల భక్తుడు మౌనమును పాటిస్తూ, సత్యము మొదలగు గుణములను కలిగి (150), శివకర్మ తపస్సు, జపము, జ్ఞానము, ధ్యానము అను వాటిని ఒక్కొక్కటిగా ఆచరించవలెను. ఈ అయిదింటిని ఆచరించుట వలన ఐశ్వర్యము, దివ్యదేహము, జ్ఞానము, అజ్ఞాన నివృత్తి (151), శివుని సన్నిధి అను ఫలములు క్రమముగా లభించును. శివుని పూజను చేసి అజ్ఞానమును తొలగించుకొనుట వలన (152) జన్మ రాహిత్యము, జ్ఞానోదయము అను ఫలములు లభించును.

యథా దేశం యథా కాలం యథా దేహం యథా ధనమ్।

యథా యోగ్యం ప్రకుర్వీత క్రియాదీన్ శివభక్తిమాన్॥

న్యాయార్జిత సువిత్తేన వసేత్ప్రాజ్ఞశ్శివస్థలే।

జీవహింసాది రహిత మతిక్లేశ వివర్జితమ్।

పంచాక్షరేణ జప్తం చ తోయమన్నం విదుస్సుఖమ్॥

అథవాహుర్దరిద్రస్య భిక్షాన్నం జ్ఞానదం భవేత్।

శివ భక్తస్య భిక్షాన్నం శివభక్తి వివర్ధనమ్॥

శంభు సత్రమితి ప్రాహుర్భిక్షాన్నం శివయోగినః ।

శివభక్తుడు దేశకాలములకు, తన దేహమునకు, తన వద్ద నున్న ధనమునకు (153) అనురూపముగా వైన చెప్పిన క్రియాదులను యోగ్యత ననుసరించి చేయవలెను. జ్ఞాని శివక్షేత్రములో న్యాయముగా సంపాదించిన ధనముతో జీవించవలెను (154). జీవహింస చేయనివాడై, అధిక కష్టమును పరిహరించి జీవించవలెను. పంచాక్షరీ మంత్రముతో ప్రోక్షించిన నీరు, అన్నము సుఖమును కలిగించును (155). లేదా, భక్తుడు దరిద్రుడైనచో, భిక్షాన్నముతో జీవించవలెను. అట్లు చేయుట వలన జ్ఞానమును పొందును. శివభక్తునకు భిక్ష వలన లభించిన అన్నము శివభక్తిని వర్ధిల్ల జేయును (156), శివయోగి భుజించు భిక్షాన్నమునకు శంభుస్త్రమని పేరు.

యేన కేనాప్యుపాయేన యత్ర కుత్రాపి భూతలే॥

శుద్ధాన్న భుక్ సదా మౌనీ రహస్యం న ప్రకాశయేత్।

ప్రకాశయేత్తు భక్తానాం శివమాహాత్మ్యమేవ హి॥

రహస్యం శివమంత్రస్య శివో జానాతి నాపరః।

శివభక్తో వసేన్నిత్యం శివలింగం సమాశ్రితః॥

స్థాణులింగాశ్రయేచ్చైవ స్థాణుర్భవతి భూసురాః।

పూజయా చర లింగస్య క్రమాన్ముక్తో భవే ద్ధ్రువమ్॥

సాధకుడు ఏదో ఒక ఉపాయముతో ఎచ్చటో ఒక చోట నివసించుచూ, భూమిపై శయనించవలెను (157). శుద్ధమగు "అన్నమును భుజించవలెను. సదా మౌనియై ఉండవలెను. తన సాధనా రహస్యమును ప్రకటించరాదు. భక్తులకు శివుని మహిమను మాత్రమే వివరించవలెను (158). శివమంత్రము యొక్క రహస్యమును శివుడు తక్క మరియొకరు యెరుంగజాలరు. శివభక్తుడు సర్వదా శివలింగము నాశ్రయించి జీవించవలెను (159). ఓ ద్విజులారా! ప్రతిష్ఠిత లింగమును ఆశ్రయించి జీవించు వ్యక్తి మాత్రమే శివసాయుజ్యమును పొందును. చరలింగమును పూజించు భక్తుడు క్రమముగా ముక్తిని పొందును.

సర్వముక్తం సమాసేన సాధ్యసాధనముత్తమమ్।
వ్యాసేన యత్పురా ప్రోక్తం యచ్ఛ్రుతం హి మయా పురా॥
భద్రమత్తు పాహోకస్మాకం శివభక్తిర్ధృఢస్తు సా।
య ఇమం పఠతే ధ్యాయం యశ్శృణోతి నరస్సదా॥
శివజ్ఞానం స లభతే శివస్య కృపయా బుధాః॥
ఇతి శ్రీ శివ మహాపురాణే విద్యేశ్వర సంహితాయాం సాధ్యసాధన ఖండే
శివలింగ మహిమా వర్ణనం నామ అష్టాదశోక ధ్యాయః॥

ఉత్తమమగు సాధ్య సాధనములను సమగ్రముగా, సంగ్రహముగా బోధించితిని. నేను దీనిని పూర్వ్ం్వము వ్యాసుడు చెప్పగా విని యుంటిని (161). మీకు మంగళమగు గాక! మనకు దృఢమగు శివభక్తి కలుగుగాక! ఓ విద్వాంసులారా! ఏ మానవుడు ఈ అధ్యాయమును సర్వదా పఠించునో, లేక వినునో (162), అట్టివాడు శివుని కృప వలన శివజ్ఞానమును పొందును.

శ్రీ శివ మహాపురాణములో విద్యేశ్వర సంహిత యందలి సాధ్యసాధన ఖండలో శివలింగ మహిమా వర్ణనము అను పద్దెనిమిదవ అధ్యాయము ముగిసినది.

19 - పార్థివ లింగ మాహాత్మ్యము

ఋషయ ఊచుః।

సూత సూత చిరం జీవ ధన్యస్త్వం శివభక్తిమాన్।

సమ్య గుక్త స్త్వయా లింగమహిమా సత్ఫలప్రదః॥

యత్ర పార్థివ మాహేశ లింగస్య మహిమాధునా।

సర్వోత్కృష్ట శ్చ కథతో వ్యాసతో బ్రూహి తం పునః॥

ఋషులిట్లు పలికిరి -

సూతా! నీవు చిరకాలము జీవింపుము. శివభక్తి గల నీవు ధన్యుడవు. మంచి ఫలముల నిచ్చే లింగ మహిమను నీవు చక్కగా వివరించితివి (1), మహేశ్వరుని పార్థివ లింగము సర్వశ్రేష్ఠమని వ్యాసుడు చెప్పియున్నాడు. నీవు ఇపుడు పార్థివ లింగమహిమను మరల చెప్పుము.

సూత ఉవాచ।

శృణుధ్వమృషయస్సర్వే సద్భక్త్యా హరతోక ఖిలాః।

శివపార్థివ లింగస్య మహిమా ప్రోచ్యతే మయా॥

ఉక్తేష్వేతేషు లింగేషు పార్థివ లింగముత్తమమ్।

తస్య పూజనతో విప్రా బహవసిద్ధి మాగతాః॥

హరిర్బ్రహ్మా చ ఋషయస్స ప్రజాపతయస్తథా।

సంపూజ్య పార్థివం లింగం ప్రాపుస్సర్వేప్సితం ద్విజాః॥

దేవాసుర మనుష్యాశ్చ గంధర్వోరగ రాక్షసాః।

అన్యేపి బహవస్తం సంపూజ్య సిద్ధిం గతాః పరమ్॥

సూతుడిట్లు పలికెను --

ఋషులారా! మీరందరు వినుడు. జ్ఞానము సర్వము భక్తిచేత శివుని నుండి సంప్రాప్తమైనది. నేను శివుని పార్థివ లింగము యొక్క మహిమను చెప్పుచున్నాను (3). వర్ణింపబడిన లింగము లన్నింటిలో పార్థివ లింగము శ్రేష్ఠము. ఓ బ్రాహ్మణులారా! దానిని పూజించి ఎందరో సిద్ధిని పొందిరి (4). ఓ ద్విజులారా! విష్ణువు, బ్రహ్మ, ఋషులు మరియు ప్రజాపతులు పార్థివ లింగమును పూజించి కోర్కెల నన్నిటినీ బడసిరి (5). దేవతలు, అసురులు, మనుష్యులు, గంధర్వులు, పన్నగులు, రాక్షసులు మరియు అనేకులు ఇతరులు దానిని పూజించి పరమసిద్ధిని పొందిరి.

కృతే రత్నమయం లింగం త్రేతాయాం హేమసంభవమ్।

ద్వాపరే పారదం శ్రేష్ఠం పార్థివం తు కలౌయుగే ॥

అష్టమూర్తిషు సర్వాసు మూర్తిర్వై పార్థివీ వరా।

అనన్య పూజితా విప్రాస్తపస్తస్మా న్మహత్ఫలమ్॥

యథా సర్వేషు దేవేషు జ్యేష్ఠః శ్రేష్ఠో మహేశ్వరః।

ఏవం సర్వేషు లింగేషు పార్థివం శ్రేష్ఠ ముచ్యతే॥

యథా నదీషు సర్వాసు జ్యేష్ఠా శ్రేష్ఠా సురాపగా।

తథా సర్వేషు లింగేషు పార్థివం శ్రేష్ఠముచ్యతే॥

కృతయుగములో రత్నలింగము, త్రేతాయుగములో బంగరు లింగము, ద్వాపరములో రసలింగము, కలియుగములో పార్థివ లింగము శ్రేష్ఠములు (7). శివుని అష్టమూర్తులలో (పంచభూతములు, సూర్యచంద్రులు, సోమయాజి) పార్థివమూర్తి శ్రేష్ఠము. కావున, ఓ విప్రులారా! ఇతర పూజల కంటే పార్థివ లింగపూజయే గొప్ప ఫలము నిచ్చు తపస్సు అగును (8). దేవతలందరిలో మహేశ్వరుడు శ్రేష్ఠుడు (9). నదులన్నిటిలో గంగానది శ్రేష్ఠము. అటులనే, లింగము లన్నింటిలో పార్థివ లింగము శ్రేష్ఠమని చెప్పబడును.

యథా సర్వేషు మంత్రేషు ప్రణవో పా మహాన్ స్మృతః।

తథేదం పార్థివం శ్రేష్ఠమారాధ్యం పూజ్యమేవ పా॥

యథా సర్వేషు వర్ణేషు బ్రాహ్మణః శ్రేష్ఠ ఉచ్యతే।

తథా సర్వేషు లింగేషు పార్థివం శ్రేష్ఠముచ్యతే॥

యథా పురీషు సర్వాసు కాశీ శ్రేష్ఠతమా స్మృతా।

తథా సర్వేషు లింగేషు పార్థివం శ్రేష్ఠముచ్యతే॥

యథా వ్రతేషు సర్వేషు శివరాత్రి వ్రతం పరమ్।

తథా సర్వేషు లింగేషు పార్థివం శ్రేష్ఠముచ్యతే॥

యథా దేవీషు సర్వాసు శైవీ శక్తి: పరా స్మృతా।

తథా సర్వేషు లింగేషు పార్థివం శ్రేష్ఠముచ్యతే॥

మంత్రము లన్నింటిలో ఓంకారము చాల గొప్పది యని స్మృతులు చెప్పుచున్నవి. అటులనే◌ే లింగములలో పార్థివ లింగము శ్రేష్టమైనది; ఆరాధించి, పూజించదగినది (11). వర్ణము లన్నింటిలో బ్రాహ్మణుడు శ్రేష్ఠుడైనటుల (12), నగరము లన్నింటిలో కాశీనగరము వలె (13), వ్రతము లన్నింటిలో శివరాత్రి వ్రతము వలె (14), దేవీమూర్తులందరిలో శైవీ శక్తి వలె, లింగము లన్నింటిలో పార్థివ లింగము సర్వోత్కృష్టమైనది.

ప్రకృత్య పార్థివం లింగం యోన్యదేవం ప్రపూజయేత్।

వృథా భవతి సా పూజా స్నానదానాదికం వృథా॥

పార్థివారాధనం పుణ్యం ధన్యమాయుర్వివర్ధనమ్।

తుష్టిదం పుష్టిదం శ్రీదం కార్యం సాధకసత్తమైః॥

యథా లబ్ధోపచారైశ్చ భక్త్యా శ్రద్ధాసమన్వితః।

పూజయేత్పార్థివం లింగం సర్వకామార్థ సిద్ధిదమ్॥

యః కృత్వా పార్థివం లింగే పూజయేచ్ఛు భవేదికమ్।

ఇహైవ ధనవాన్ శ్రీమాన్ అంతే రుద్రాభిజాయతే॥

పార్థివ లింగమును గాక, మరియొక లింగమును పూజించినచో, ఆ పూజ వృథా యగును. ఆ పూజా సందర్భములో చేయు స్నానాదులు కూడ వ్యర్థమగును (16). పార్థివ లింగారాధన సాధకునకు పుణ్యమునిచ్చి, ఆయుష్షును పెంచి, జీవితమును ధన్యము చేయును; తుష్టిని, పుష్టిని, సంపదను ఇచ్చును; సాధకులు తప్పక చేయదగినది (17). సాధకుడు తనకు లభించిన సామగ్రితో ఉపచారములను చేసి, భక్తితో, శ్రద్ధతో కూడినవాడై, పార్థివ లింగమును ఆరాధించినచో, కోర్కెలన్నియూ ఈడేరును (18). లింగమునకు శుభకరమగు పార్థివ వేదిని చేసి పూజించు సాధకుడు ఈ లోకములో ధనముతో, శోభతో విరాజిల్లి, దేహమును వీడిన తరువాత రుద్రునిలో ఐక్యమును పొందును.

త్రిసంధ్యం యోర్చయేల్లింగం కృత్వా బిల్వేన పార్థివమ్।

దశైకాదశకం యావత్తస్య పుణ్యఫలం శృణు॥

అనేనైవ స్వదేవేన రుద్రలోకే మహీయతే।

పాపహం సర్వమర్త్యానాం దర్శనాత్స్పర్శనాదపి॥

జీవన్ముక్తస్స వై జ్ఞానీ శివ ఏవ న సంశయః।

తస్య దర్శన మాత్రేణ భుక్తి ర్ముక్తిశ్చ జాయతే॥

శివం యః పూజయేన్నిత్యం కృత్వా లింగం తు పార్థివమ్।

యావజ్జీవన పర్యంతం స యాతి శివమందిరమ్॥

పార్థివ లింగమును చేసి మూడు సంధ్యలలో మారేడు పత్రములతో పది, పదకొండు సంవత్సరములు అర్చించిన వ్యక్తికి లభించు పుణ్యఫలమును వినుడు (20). ఆతడు ఈ దేహముతోనే రుద్రలోకము నందు విరాజిల్లును. ఆతనిని చూచి, స్పృశించు మానవుల కందరికీ పాపములు తొలగును (21). ఆతడు జీవన్ముక్తుడు, జ్ఞాని, శివస్వరూపుడు అనుటలో సందియము లేదు. అట్టివానిని చూచుట చేతనే ఇహపరములు సంపన్నమగును (22). పార్థివ లింగమును చేసి నిత్యము జీవితకాలమంతా పూజ చేయు వ్యక్తి శివుని సన్నిధిని పొందును.

మృడేనా ప్రమీతాన్ వర్షాన్ శివలోకే హి తిష్ఠతి।

సకామః పునరాగత్య రాజేంద్రో భారతే భవేత్॥

నిష్కామః పూజయేన్నిత్యం పార్థివం లింగముత్తమమ్।

శివలోకే సదా తిషేత్తతస్సాయుజ్య మాప్నుయాత్॥

పార్థివం శివలింగం చ విప్రో యది న పూజయేత్।

స యాతి నరకం ఘోరం శూలప్రోతం సుదారుణమ్ ॥

యథాకథంచి ద్విధినా రమ్యం లింగం ప్రకారయేత్।

పంచసూత్ర విధానం చ పార్థివేన విచారయేత్॥

ఆతడు శివునితో గూడి లెక్క లేనన్ని సంవత్సరములు శివలోకము నందుం◌ండును. ఆతడు కామనలు గలవాడైనచో, మరల భూలోకములో జన్మించి, భారతవర్షమునకు చక్రవర్తి యగును (24). కామనలు లేనివాడు నిత్యము శ్రేష్ఠమగు పార్థివలింగమును పూజించినచో, శివలోకము నందు చిరకాలము ఉండి, పిదప శివసాయుజ్యమును పొందును (25). బ్రాహ్మణుడు పార్థివ శివలింగమును పూజించనిచో, భయంకరమగు నరకలోకములో శూలములకు కట్టబడి దారుణమగు వ్యథను పొందును (26). కావున, మానవుడు ఏదో విధముగా శ్రమించి, సుందరమగు పార్థివలింగమును యథావిధిగా రచించవలెను. పార్థివ లింగ పూజలో పంచసూత్ర విధానము గురించి చింతిల్ల బని లేదు.

అఖండం తద్ధి కర్తవ్యం న విఖండం ప్రకారయేత్।

ద్విఖండం తు ప్రకుర్వాణో నైవ పూజాఫలం లభేత్॥

రత్నజం హేమజం లింగం పారదం స్ఫాటికం తథా।

పార్థివం పుష్పరాగోత్థ మఖండం తు ప్రకారయేత్॥

అఖండం తు చరం లింగం ద్విఖండమచరం స్మృతమ్।

ఖండఖండ విచారోయం సచరాచరయోః స్మృతః॥

వేదికా తు మహావిద్యా లింగం దేవో మహేశ్వరః।

అతో ఏ స్థావరే లింగే స్మృతా శ్రేష్టా ద్విఖండితా॥

పార్థివ లింగమును అఖండముగా చేయవలెను. రెండు భాగములను అతికి చేయరాదు. అట్లు ద్విఖండముగా చేసినచో, పూజాఫలము దక్కదు (28). రత్నము, బంగారము, రసము, స్ఫటికము, మట్టి, మరియు పుష్పరాగములతో చేయు లింగము అఖండముగా నుండవలెను (29), చరలింగము అఖండముగను, ప్రతిష్ఠిత లింగము ద్విఖండముగను ఉండవలెనని స్మృతులు విచారించి నిర్ణయించినవి (30), వేదిక మహా విద్య. లింగము మహేశ్వరుడు. కావున, ప్రతిష్ఠిత లింగము ద్విఖండముగా నుండుట శ్రేష్ఠమని స్మృతులు చెప్పినవి.

ద్విఖండం స్థావరం లింగం కర్తవ్యం ఏ విధానతః।

అఖండం జంగమం ప్రోక్తం శైవసిద్ధాంత వేదిభిః॥

ద్విఖండం తు చరం లింగం కుర్వంత్య జ్ఞాన మోహితాః।

నైవ సిద్ధాంత వేత్తారో మునయ శ్శాస్త్ర కోవిదాః॥

అఖండం స్థావరం లింగం ద్విఖండం చరమేవ చ।

యే కుర్వంతి నరా మూఢ న పూజాఫల భాగినః॥

తస్మాచ్చా ప్రోక్త విధినా అఖండం చరసంజ్ఞకమ్।

ద్విఖండం స్థావరం లింగం కర్తవ్యం పరయా ముదా॥

స్థావర (ప్రతిష్ఠిత) లింగమును ద్విఖండముగను, చరలింగమును అఖండముగను◌ు నిర్మించవలెనని శైవసిద్ధాంత పండితులు చెప్పెదరు (32), సిద్ధాంతము తెలియనివారు, మునులు కానివారు, శాస్త్ర పాండిత్యము లేని అజ్ఞానులు చరలింగమును ద్విఖండముగా చేయుదురు (33). స్థావరలింగమును అఖండముగను, చరలింగమును ద్విఖండముగను చేయు మూర్ఖులకు పూజాఫలము దక్కదు (34). కావున, శాస్త్ర విధి ననుసరించి, చరలింగమును అఖండముగను, స్థావరలింగమును ద్విఖండముగను చేసి, ఆనందమును పొందవలెను.

అఖండే తు చరే పూజా సంపూర్ణ ఫలదాయినీ।

ద్విఖండే తు చరే పూజా మహాహానిప్రదా స్మృతా॥

అఖండే స్థావరే పూజా న కామఫలదాయినీ।

ప్రత్యవాయకరీ నిత్యమిత్యుక్తం శాస్త్రవేదిభిః॥

ఇతి శ్రీ శివ మహాపురాణే విద్యేశ్వర సంహితాయాం సాధ్యసాధన ఖండే పార్థివ శివలింగ పూజన మాహాత్మ్య వర్ణనం నామైకోన వింశోధ్యాయః॥

అఖండమగు చరలింగమును పూజించినచో, సంపూర్ణఫలము దక్కును. ద్విఖండ చర లింగమును పూజించినచో, గొప్ప హానీ కలుగునని స్మృతులు చెప్పుచున్నవి (36), అఖండమగు స్థావరలింగమును పూజించినచో కోర్కెలు ఈడేరక పోవుటయే గాక, నిశ్చితముగా ప్రత్యపాయము సంప్రాప్తమగునని శాస్త్రవేత్తలు చెప్పెదరు.

శ్రీ శివ మహాపురాణములోని విద్యేశ్వర సంహిత యందు సాధ్య సాధన ఖండము◌ులో పార్థివ శివలింగ పూజన మాహాత్మ్య వర్ణనము ను పంతొమ్మిదవ అధ్యాయము ముగిసినది.

20 - పార్థివ శివలింగ పూజా విధి

సూత ఉవాచ ।

అథ వైదిక భక్తానాం పార్థివార్చా నిగద్యతే।
వైదికేనైవ మార్గేణ భుక్తి ముక్తి ప్రదాయినీ॥
సూత్రోక్త విధినా స్నాత్వా సంధ్యాం కృత్వా యథావిధి।
బ్రహ్మయజ్ఞం విధాయాదౌ తతస్తరణ మాచరేత్॥
నైతికం సకలం కర్మ విధాయానంతరం పుమాన్।
శివస్మరణ పూర్వం హి భస్మరుద్రాక్షధారకః॥
వేదోక్త విధినా సమ్యక్సంపూర్ణ ఫలసిద్ధయే।
పూజయేత్పరయా భక్త్యా పార్థివ లింగముత్తమమ్॥

సూతుడిట్లు పలికెను -

ఇపుడు వైదికభక్తులు చేసే పార్థివ లింగపూజ చెప్పబడుచున్నది. వైదిక మార్గము మాత్రమే ఇహపరముల నీయగల్గును (1) గృహ్య సూత్రములో చెప్పిన తీరున స్నానము చేసి, యథావిధిగా సంధ్యావందనము నాచరించి, ముందుగా బ్రహ్మయజ్ఞమును, తరువాత తర్పణమును చేయవలెను (2). భక్తుడు నిత్య కర్మల నన్నిటినీ ఆచరించిన తరువాత, శివుని స్మరించుచూ భస్మను, రుద్రాక్షలను ధరించవలెను (3). అపుడు భక్తుడు పూర్ణ ఫలమును పొందుట కొరకై, పరాభక్తితో శ్రేష్ఠమగు పార్థివ లింగమును చక్కగా పూజించవలెను.

నదీతీరే తడాగే చ పర్వతే కానుపి చ।
శివాలయే శుచౌ దేశ పార్థివార్చా విధీయతే॥
శుద్ధ ప్రదేశ సంభూతాం మృదయాహృత్య యత్నతః।
శివలింగం ప్రకల్పేత సావధానత ద్విజాః॥
విప్రే గౌరా స్మృతా శోణా బాహుజే పీతవర్ణకా।
వైశ్య కృష్ణా పాదజాతే హ్యథవా యత్ర యా భవేత్॥
సంగృహ్య మృత్తికాం లింగ నిర్మాణార్థం ప్రయత్నతః।
అతీవ శుభదేశే చ స్థాపయేత్తాం మృదం శుభామ్॥

నదీ తీరము నందు గాని, చెరువు గట్టున గాని, పర్వతము నందు గాని, అడవిలో గాని, శివాలయము నందు గాని, లేదా ఏదేని శుద్ధ ప్రదేశము నందు పార్థివ లింగమును పూజించవలెనని విధి (5). ఓ ద్విజులారా! శుద్ధమగు ప్రదేశములోని మట్టిని శ్రద్ధతో సంగ్రహించి, సావధానముగా శివలింగమును నిర్మించవలెను (6). బ్రాహ్మణుడు తెల్లమట్టిని, క్షత్రియుడు ఎర్రమట్టిని, వైశ్యుడు పచ్చని మట్టిని, శూద్రుడు నల్లమట్టిని వాడవలెను. లేదా, లభించిన మట్టిని వాడవలెను (7). లింగమును నిర్మించుట కొరకై మట్టిని ప్రయత్నపూర్వకముగా సంగ్రహించి, ఆ పవిత్రమగు మట్టిని మిక్కిలి శుచి యగు ప్రదేశములో నుంచవలెను.

సంశోధ్య చ జలేనాపి పిండీకృత్య శనైశ్శనైః।

విధీయేత శుభం లింగం పార్థివం వేదమార్గతః॥

తతస్సంపూజయే ద్భక్త్యా భుక్తి ముక్తి ఫలాప్తయే।

తత్రకార మహం వచ్మి శృణుధ్వం సంవిధానతః॥

నమశ్శివాయ మంత్రేణార్చన ద్రవ్యం చ ప్రోక్షయేత్।

భూరసీతి చ మంత్రేణ క్షేత్రసిద్ధిం ప్రకారయేత్॥

ఆపోస్మానికి మంత్రేణ జల సంస్కారమాచరేత్ ।

నమస్తే రుద్రమంత్రేణ ఫాటికా బంధముచ్యతే॥

నీటితో దానిని శుద్ధి చేసి, మెల్ల మెల్లగా పిండమును చేసి, శుభకరమగు పార్థివ లింగమును చేయవలెను. అపుడు వేదోక్త విధానముతో (9), భక్తితో పూజించినచో ఇహ పరములు సిద్ధించును. నేనా పద్ధతిని యథావిధిగా వివరించెదను. వినుడు (10). పంచాక్షరీ మంత్రముతో పూజాద్రవ్యములను ప్రోక్షించవలెను. "భూరసి' అను మంత్రముతో పూజాస్థలమును శుద్ధి చేసి సిద్ధము చేయవలెను (11). 'ఆపోస్మాన్' అను మంత్రముతో జలమును సంస్కరించవలెను. .నమస్తే రుద్ర అను మంత్రముతో స్పటికబంధమును రచించవలెను.

శంభవాయేతి మంత్రేణ క్షేత్రశుద్ధిం ప్రకారయేత్।

నమః పూర్వేణ కుర్యాత్పంచామృతస్యాపి ప్రోక్షణమ్॥

నీలగ్రీవాయ మంత్రేణ నమః పూర్వణ భక్తిమాన్।

చరేచ్ఛంకర లింగస్య ప్రతిష్ఠాపన ముత్తమమ్॥

భక్తి తస్తత ఏతత్తే రుద్రాయేతి చ మంత్రతః।

ఆసనం రమణీయం వై దద్యా ద్వైదికమార్గ కృత్॥

మానో మహాంత మితి చ మంత్రేణా వాహనం చరేత్।

యాతే రుద్రేతి మంత్రేణ సంచలేదుపవేశనమ్॥

"నమశ్శంభవే చ' అను మంత్రముతో క్షేత్రశుద్ధిని చేసి, పంచామృతములను ప్రోరోక్షణ చేయవలెను (13). సాధకుడు భక్తితో కూడినవాడై ' నమో నీలగ్రీవాయ చ' అను మంత్రముతో ఈ ఉత్తమమగు శివలింగమును ప్రతిష్ఠించవలెను (14). తరువాత, వైదిక మార్గములో పూజను చేయు ఈ భక్తుడు భక్తితో 'ఏతత్తే రుద్ర' అను మంత్రముతో సుందరమగు ఆసనమును సమర్పించవలెను (15). 'మానో మహాంతమ్' అను మంత్రముతో శివుని ఆవాహన చేసి, 'యాతే రుద్ర' అను మంత్రముతో శివుని ఆసనముపై ఉపవిష్టుని చేయవలెను.

మంత్రేణ యామిషమీతి న్యాసం కుర్యాచ్ఛివస్య చ।

అధ్యవోచనీతి ప్రేమాధివాసం మనునా చరేత్॥

మనునో సాయ ఇతి దేవతాన్యాసమాచరేత్।

అసౌ యోనవసర్పతీతి చాచరేదుపసర్పణమ్॥

నమోస్తు నీలగ్రీవాయేతి పాద్యం మనునా హరేత్।

అర్ఘ్యం చ రుద్రగాయత్ర్యాచమనం త్ర్యంబకేణ చ॥

పయః పృథివ్యామితి చ పయసా స్నానమాచరేత్।

దధిక్రావణేతి మంత్రేణ దధిస్నానం చ కారయేత్॥

'యామిషం' అను మంత్రముతో శివునకు న్యాసమును చేయవలెను. " అధ్యవోచత్ ్ అను మంత్రముతో ప్రేమపూర్వకముగా అధివాసమును చేయవలెను (17). ' అసౌ యస్తోత్రః' అను మంత్రముతో లింగము నందు ఇష్టదైవమగు శివుని న్యాసమును ఆచరించవలెను. "అసౌ యోవసర్పతి' అను మంత్రముతో శివుని సమీపించవలేను (18). "నమో అస్తు నీలగ్రీవాయ' అను మంత్రముతో పాద్యము నీయవలెను. తత్పురుషాయ' అను రుద్ర గాయత్రీతో అర్ఘ్యమును, 'త్ర్యంబకం యజామహే' అను మంత్రముతో ఆచమనమును ఈయవలెను (19). "పయః పృథివ్యామ్' అను మంత్రముతో పాల అభిషేకమును, 'దధిక్రావ్ణో' అను మంత్రముతో పెరుగు అభిషేకమును చేయవలెను.

ఘృతం స్నానే ఖలు ఘృతం ఘృతపావేతి మంత్రతః।

మధువాతా మధునక్తం మధుమాన్న ఇతి త్ర్య చా॥

మధుఖండ స్నపనం ప్రోక్తమితి పంచామృతం స్మృతమ్।

అథవా పాద్యమంత్రేణ స్నానం పంచామృతేన చ॥

మానస్తోకే ఇతి ప్రేమ్ణా మంత్రేణ కటి బంధనమ్।

నమో ధృష్ణవే ఇతి వా ఉత్తరీయం చ ధాపయేత్॥

యాతే హే తిరీతి ప్రేమ్ణా ఋక్ చతుష్కేణ వైదికః।

శివాయ విధినా భక్తశ్చర్వస్త్ర సమర్పణమ్॥

"ఘృతం ఘృతపావా' అను మంత్రముతో నేతి అభిషేకమును చేయవలెను. 'మధు ువా, మధునక్తం, మధుమాన్న: అను మూడు మంత్రములతో (21), మధువును, చక్కెర నీటిని ఉపయోగించి అభిషేకించవలెను. ఈ అయిదు ద్రవ్యములతో చేయు అభిషేకమునకు పంచామృత స్నానమని పేరు. ఇట్లు గాక, పాద్య మంత్రముతో పంచామృత స్నానమును అర్పించవచ్చును (22). "మానస్తోకే' అను మంత్రముతో ప్రేమపూర్వకముగా శివునకు కటిబంధనమును, " నమో ధృష్ణవే' అను మంత్రముతో ఉత్తరీయమును ఈయవలెను (23). వైదిక భక్తుడు 'యా తే హేతి:' అను నాలుగు మంత్రములతో ప్రేమపూర్వకముగా శివునకు యథావిధిగా వస్త్రమును సమర్పించవలెను (24).

నమః శ్వభ్య ఇతి ప్రేమ్ణా గంధం దద్యాదృచా సుధీః।
నమస్తక్షభ్య ఇతి చాక్షతాన్ మంత్రేణ చార్పయేత్॥
నమః పార్యాయ ఇతి వా పుష్పం మంత్రేణ చార్పయేత్।
నమః పర్ణ్యాయ ఇతి వా బిల్వపత్ర సమర్పణమ్॥
నమః కపర్దినే చేతి ధూపం దద్యాద్యథావిధి।
దీపం దద్యాద్య థోక్తం తు నమ ఆశవ ఇత్యృచా॥
నమో జ్యేష్ఠాయ మంత్రేణ దద్యాన్నైవేద్యముత్తమమ్।
మనునా త్ర్యంబకమితి పునరాచమనం స్మృతమ్॥

భక్తుడు పవిత్రమగు మనస్సు గలవాడై 'నమః శ్వభ్యః' అను మంత్రముతో ప్రేమతో గంధము నీయవలెను. "నమస్తక్షభ్యః' అను మంత్రముతో అక్షతల నర్పించవలెను (25). 'నమః పార్యాయ' అను మంత్రముతో పుష్పమును, 'నమః పర్ణ్యాయ' అను మంత్రముతో మారేడు పత్రమును సమర్పించవలెను. "నమః కపర్దినే చ' అను మంత్రముతో యథావిధిగా ధూపము నీయవలెను. "నమ ఆశవే' అను మంత్రముతో యథావిధిగా దీపము నీయవలెను (27). 'నమో జ్యేష్ఠాయ' అను మంత్రముతో ఉత్తమమగు నైవేద్యమును, 'త్రంబకం' అను మంత్రముతో పునరాగమనమును అర్పించవలెనని స్మృతులు చెప్పుచున్నవి.

ఇమాం రుద్రాయేతి ఋచా కుర్యాత్ఫల సమర్పణమ్।
నమో గోష్ఠ్యాయేతి ఋచా సకలం శంభవేర్పయేత్॥
మానో మహాంతమితి చ మానస్తోకే ఇతి తతః॥
మంత్రద్వయేనైక దశాక్షతై రుద్రాన్ ప్రపూజయేత్॥
హిరణ్య గర్భ ఇతి త్ర్యృచా దక్షిణాం హి సమర్పయేత్।
దేవస్య త్వేతి మంత్రేణ హ్యాభిషేకం చరేద్బుధః॥
దీప మంత్రేణ వా శంభోర్నీ రాజన విధిం చరేత్।
పుష్పాంజలిం చరే ద్భక్త్యా ఇమాం రుద్రాయ చ త్ర్యృచా॥

'ఇమాగ్ం రుద్రాయ' అను మంత్రముతో ఫలము నర్పించవలేను. "నమో గోష్ఠ్యాయ' అను మంత్రముతో సర్వమును శివునకు అర్పించవలెను (29). "మానో మహాంతమ్, * మానస్తోకే' అను రెండు మంత్రములతో ఏకాదశరుద్రులను అక్షతలతో పూజించవలెను (30). "హిరణ్యగర్భః' అను మూడు మంత్రములతో దక్షిణ నీయవలెను. విద్వాంసుడు "దేవస్య త్వా' అను మంత్రముతో అభిషేకమును చేయవలెను (31). దీప మంత్రముతో శివునకు నీరాజనమీయవలెను. తరువాత ఓ ఇమాగ్ం రుద్రాయ' అను మూడు మంత్రములతో రుద్రునకు దోసెడు పుష్పములను భక్తితో సమర్పించవలెను (32).

మా నో మహాంతమితి చ చరేత్ప్రాజ్ఞః ప్రదక్షిణమ్।

మానస్తో కేతి మంత్రేణ సాష్టాంగం ప్రణమేత్సుధీః॥

ఏష తే ఇతి మంత్రేణ శివముద్రాం ప్రదర్శయేత్।

యతో యత ఇత్య భయాం జ్ఞానా ఖ్యాం త్ర్యంబకేణ చ॥

నమస్సే నేతి మంత్రేణ మహాముద్రాం ప్రదర్శయేత్।

దర్శయే ధేను ముద్రాం చ నమో గోభ్య ఋచానయా॥

పంచముద్రాః ప్రదర్శ్యాథ శివమంత్ర జపం చరేత్।

శత రుద్రియ మంత్రేణ జపేద్వేద విచక్షణః॥

ప్రాజ్ఞుడు 'మా నో మహాంతమ్' అను మంత్రముతో ప్రదక్షిణమును చేసి, పవిత్రమగు మనస్సుతో 'మానస్తోకే ' అను మంత్రమును పఠించి, సాష్టాంగముగా నమస్కరించవలెను (33). "ఏష తే రుద్ర' అను మంత్రముతో శివముద్రను, "యతో యతః' అను మంత్రముతో అభయముద్రను, 'త్ర్యంబకమ్' అను మంత్రముతో మహాముద్రను, 'నమో గోభ్యః' అను మంత్రముతో ధేను ముద్రను చూపవలెను (35). ఈ విధముగా పంచముద్రలను చూపి, శివమంత్రమును జపించవలెను. వేదవేత్త శతరుద్రీయము (రుద్రాధ్యాయము) ను జపించవలెను.

తతః పంచాంగ పాఠం చ కుర్యాద్వేదవిచక్షణః।

దేవా గాత్వితి మంత్రేణ కుర్యాచ్ఛంభోర్విసర్జనమ్॥

ఇత్యుక్త శివపూజాయా వ్యాసతో వైదికో విధిః।

సమాసతశ్చ శృణుత వైదికం విధిముత్తమమ్॥

ఋతో సద్యోజాతమితి మృదాహరణ మాచరేత్।

వామదేవాయ ఇతి చ జల ప్రక్షేపమాచరేత్॥

అఘోరేణ చ మంత్రేణ లింగనిర్మాణ మాచరేత్।

తత్పురుషేణ మంత్రేణాహ్వానం కుర్యాద్యథా విధి॥

తరువాత వేదవేత్త పంచాంగమును పఠించవలేను. "దేవా గాతు' అను మంత్రముతో శివునికి ఉద్వాసన చెప్పవలెను (37). ఇంతవరకు శివపూజ యొక్క వైదిక విధానము విస్తరముగా చెప్పబడినది. ఇపుడు ఉత్తమమగు ఆ వైదిక విధి యొక్క సంగ్రహరూపమును వినుడు (38). 'సద్యో జాతం' అను మంత్రముతో మట్టిని తీసుకువచ్చి, 'వామదేవాయ' అను మంత్రముతో జలమును ప్రోక్షించవలెను (39). 'అఘోరేభ్యః ' అను మంత్రముతో లింగమును నిర్మించి, "తత్పురుషాయ' అను మంత్రముతో శివుని యథావిధిగా ఆహ్వానించవలెను.

సంయోజ యేద్వేదికాయా మీశాన మనునా హరమ్।
అన్యత్సర్వం విధానం చ కుర్యాత్సంక్షేప తస్సుధీః॥
పంచాక్షరేణ మంత్రేణ గురుదత్తేన వా తథా।
కుర్యాత్పూజాం షోడశోపచారేణ విధివత్సుధీః॥
భవాయ భవనాశాయ మహాదేవాయ ధీమహి।
ఉగ్రాయ ఉగ్రనాశాయ శర్వాయ శశి మౌళినే॥
అనేన మనునా వాపి పూజయేచ్ఛంకరం సుధీః।
సుభక్త్యా చ భ్రమం త్యక్త్వా భక్త్యావ ఫలదశ్శివః॥

'ఈశానః' అను మంత్రముతో శివుని వేదికపై ప్రతిష్ఠించి, భక్తుడు శుద్ధమగు మనస్సు గలవాడై, మిగిలిన విధానము నంతనూ సంక్షేపముగా చేయవలెను (41). భక్తుడు పంచాక్షరి మంత్రముతో గాని, గురువు ఇచ్చిన ఇతర మంత్రముతో గాని షోడశోపచార పూజను యథావిధిగా చేయవలెను (42). లేదా, భవాయ ... మౌళినే' (భవుడు, సంసారమును నశింపజేయువాడు, ఉగ్రుడు, ఉగ్రదోషములను నశింపజేయువాడు, సంహారకర్త, చంద్రుని శిరస్సుపై ధరించినవాడు నగు మహాదేవుని ధ్యానించెదము) (43) అను మంత్రముతో శంకరుని, భక్తితో, భ్రమలను వీడి పూజించవలెను. శివుడు భక్తిచేత మాత్రమే ఫలముల నిచ్చును.

ఇత్యపీ ప్రోక్త మాదృత్య వైదిక క్రమపూజనమ్।
ప్రోచ్యతేన్యవిధిస్సమ్య కౌధారణ తయా ద్విజాః॥
పూజా పార్థివ లింగస్య సంప్రోక్తా శివనామభిః।
తాం శృణుధ్వం మునిశ్రేష్ఠాః సర్వకామ ప్రదాయినీ॥
హరో మహేశ్వర శ్శంభు శ్శూల పాణిః పినాకధృక్।
శివః పశుపతిశ్చైవ మహాదేవ ఇతి క్రమాత్॥
మృదాహరణ సంఘట్ట ప్రతిష్ఠాహ్వానమేవ చ।
స్నపనం పూజనం చైవ క్షమస్వేతి విసర్జనమ్॥
ఓంకారాది చతుర్థ్యంతై ర్నమోంతైర్నామభిః క్రమాత్।
కర్తవ్యా చ క్రియా సర్వా భక్త్యా పరమయా ముదా॥

వైదిక పద్ధతిలో పూజ చేయు విధము సాదరముగా వర్ణింపబడినది. ఓ ద్విజులారా! సర్వులకు, ఉపయోగపడే మరియొక పూజావిధి కూడ చెప్పబడుచున్నది (45), పార్థివ లింగమును శివుని నామములతో పూజించు విధానము గలదు. ఓ మునిపుంగవులారా! కోర్కెల నన్నిటినీ ఈడేర్చు ఆ పూజావిధిని వినుడు (46). ఓం హరాయ నమః, ఓం మహేశ్వరాయ నమః, ఓం శంభవే నమః, ఓం శూలపాణయే నమః, ఓం పినాకధృతే నమః, ఓం శివాయ నమః, ఓం పశుపతయే నమః, ఓం మహాదేవాయ నమః అను నామములతో క్రమముగా (47) మట్టిని తెచ్చుట, లింగమును చేయుట, శివుని ప్రతిష్ఠించుట, ఆహ్వానము, స్నానము, పూజ, క్షమాపణము, ఉద్వాసన అను విధులను (48) భక్తితో, ఆనందముతో చేయవలెను.

కృత్వా న్యాసవిధిం సమ్యక్ షడంగకరయోస్తథా।

షడక్షరేణ మంత్రేణ తతో ధ్యానం సమాచరేత్॥

కైలాసపీఠాసన మధ్యసంస్థం భక్తైస్సనందాదిభిరర్చ్యమానమ్।

భక్తార్తి దావానల మప్రమేయం ధ్యాయేదుమాలింగిత విశ్వభూషణమ్॥

ధ్యాయేన్నిత్యం మహేశం రజతగిరినిభం చారు చంద్రావతంసం।

రత్నాకల్పోజ్జ్వలాంగం పరశు మృగవరా భీతి హస్తం ప్రసన్నమ్॥

పద్మాసీనం సమంతాత్ స్థితమమరగణైః వ్యాఘ్రకృత్తిం వసానం।

విశ్వాద్యం విశ్వబీజం నిఖిల భయహరం పంచవక్త్రం త్రినేత్రమ్॥

షడక్షర మంత్రము (ఓం నమశ్శివాయ) తో యథావిధిగా ఆరు అంగన్యాసములను, ఆరు కరన్యాసములను చేసి, ధ్యానమును చేయవలెను (50). కైలాసము నందు సింహాసన మధ్యములో విరాజిల్లువాడు, సనందుడు మొదలగు భక్తులచే పూజింపబడువాడు, భక్తుల దు:ఖమునకు దావాగ్ని వంటివాడు, ప్రమాణములకు గోచరము కాని వాడు, ఉమాదేవితో కూడియున్నవాడు, బ్రహ్మాండమునకు అలంకారమైనవాడు అగు శివుని ధ్యానించవలెను (51). వెండి కొండవలె ప్రకాశించువాడు, సుందరమగు చంద్రుని కిరీటమునందు ధరించినవాడు, రత్నాభరణములచే ప్రకాశించు దేహము గలవాడు; పరశువు, . లేడి, వరముద్ర, అభయముద్రలను చేతియందు ధరించినవాడు; ప్రసన్నుడు, పద్మాసనము నందున్నవాడు, వ్యాఘ్రచర్మమును ధరించినవాడు, బ్రహ్మాండమునకు ఆద్యుడు, బ్రహ్మాండమునకు కారణభూతుడు, భయముల నన్నిటినీ పోగొట్టువాడు, అయిదు ముఖములు గలవాడు, ముక్కంటి యగు మహేశ్వరుని ప్రతిదినము ధ్యానించవలెను.

ఇతి ధ్యాత్వా చ సంపూజ్య పార్థివం లింగముత్తమమ।

జపేత్పంచాక్షరం మంత్రం గురుదత్తం యథావిధి॥

స్తుతిభిశ్చైవ దేవేశం సునీత ప్రణమన్ సుధీః।

నానాభిధాభీ రిపేంద్రాః పఠద్వై శతరుద్రీయమ్॥

తతస్సాక్షత పుష్పాణి గృహీత్వాం జలీనా ముదా ।

ప్రార్థయే చ్ఛంకరం భక్త్యా మంత్రిరేభిస్సు భక్తితః ।

ఈ విధముగా శ్రేష్ఠమగు పార్థివ లింగమును పూజించి, ధ్యానించి, గురువు చేత యథావిధిగా ఈయబడిన పంచాక్షర మంత్రమును జపించవలెను (53). ఓ విప్రశ్రేష్టులారా! వివేకి మహాదేవుని అనేక విధముల స్తోత్రములచే స్తుతించి, నమస్కరించవలెను. మరియు శతరుద్రీయమును పఠించవలెను (54). తరువాత, అక్షతలను, పుష్పములను దోసిలి యం.దు తీసుకుని ఆనందముతో, భక్తితో శంకరుని ఈ మంత్రములతో ప్రార్థించవలెను.

తావకస్త్వద్గత ప్రాణస్త్వచ్చితోకహం సదా మృడ।
కృపానిధ ఇతి జ్ఞాత్వా భూతనాథ ప్రసీద మే॥
అజ్ఞానోద్యది వా జ్ఞానాజ్జప పూజాదికం మయా।
కృతం తదస్తు సఫలం కృపయా తవ శంకర॥
అహం పాపీ మహానద్య పావనశ్చ భవాన్మహాన్।
ఇతి విజ్ఞాయ గౌరీశ యదిచ్ఛసి తథా కురు॥
వేదైః పురాణై సిద్ధాంతైః ఋషి భిర్వివిధైరపి।
న జ్ఞాతోకసి మహాదేవ కుతోసహం త్వం సదాశివ॥
యథా తథా త్వదీయోస్మి సర్వభావై ర్మహేశ్వర।
రక్షణీయస్త్వయాహం వై ప్రసీద పరమేశ్వర॥

హే మృడ! నేను నీ వాడను. నా జీవితము నీ అధీనములో నున్నది. నా మనస్సు(ు)లో సదా నీవే ఉన్నావు. హే కృపానిధీ! హే భూతనాథా! ఈ విషయము నెరింగి నన్ను అనుగ్రహింపుము (56). ఓ శంకరా! తెలిసి గాని, తెలియక గాని చేసిన జపపూజాదులు నీ కృపచే సఫలములగు గాక! (57), నేను గొప్ప పాపిని. నీవు గొప్ప పావనుడవు. హే గౌరీపతే! నీవీ విషయము నెరింగి, నీకు నచ్చినట్లు చేయుము (58). ఓ మహాదేవా! నిన్ను వేదములు, పురాణములు, వివిధ సిద్ధాంతములు, మరియు ఋషులు కూడ తెలియలేకపోయిరి. హే సదాశివా! నేనెక్కడ? నీవెక్కడ? (59). హే మహేశ్వరా! నేను అన్ని విధముల భావముల చేత నీవాడనై యున్నాను. హే పరమేశ్వరా! నీవు నన్ను అనుగ్రహించి రక్షించవలెను.

ఇత్యేవం చాక్షతాన్ పుష్పాన్ ఆరోప్య చ శివోపరి।
ప్రణమేద్భక్తిత శ్శంభుం సాష్టాంగం విధి వన్మునే॥
తతః ప్రదక్షిణాం కుర్యాద్యథోక్త విధినా సుధీః।
పునస్సువీత దేవేశం స్తుతిభిః శ్రద్ధయాన్వితః॥
తతో గలరవం కృత్వా ప్రణమేచ్ఛుచిన ప్రధీః।
కుర్యాద్విజ్ఞప్తి మాదృత్య విసర్జన మథాచరేత్॥
ఇత్యుక్తా మునిశార్దూలాః పార్థివార్చా విధానతః।
భుక్తిదా ముక్తిదా చైవ శివభక్తి వివర్ధినీ॥

ఓ మహర్షీ! ఇట్లు ప్రార్థించి అక్షతలను, పుష్పములను శివునిపై ఉంచి, భక్తితో శివునకు యథావిధిగా సాష్టాంగనమస్కారమును చేయవలెను (61). తరువాత, సద్బుద్ధిగల భక్తుడు యథావిధిగా ప్రదక్షిణమును చేసి, మరల మహాదేవుని శ్రద్ధతో స్తుతించవలెను (62). తరువాత బిగ్గరగా జయధ్వానమును చేసి, పవిత్రమైన, వినీతమైన మనస్సుతో నమస్కరించి, సాదరముగా విన్నవించుకొని, తరువాత ఉద్వాసనను చెప్పవలెను (63). ఓ మునిశ్రేష్ఠులారా! ఇహ పరముల నొసగు నట్టియు, శివుని యందు భక్తిని పెంపొందించు పార్థివ లింగపూజా విధానమును చెప్పితినీ.

ఇత్య ధ్యాయం సుచిత్తేన యః పఠేచ్ఛృణు యాదపి।
సర్వపాప విశుద్ధాత్మా సర్వానా మానవాప్నుయాత్॥
ఆయురారోగ్యదం చైవ యశస్యం స్వర్గ్య మేవ చ।
పుత్రపౌత్రాది సుఖద మాఖ్యాన మిదముత్తమమ్॥

ఇతి శ్రీ శివ మహాపురాణే విద్యేశ్వర సంహితాయాం సాధ్య సాధన ఖండే పార్థివ శివలింగ పూజా విధి వర్ణనం నామ వింశోక ధ్యాయః॥

ఈ అధ్యాయమును మంచి మనస్సుతో పఠించే, లేదా వినే వ్యక్తి పాపముల నన్నిం◌ంటినీ తొలగించుకొని, కోర్కెలన్నిటినీ పొందును (65.). ఈ పవిత్రమగు అధ్యాయము ఆయుర్దాయమును, ఆరోగ్యమును, కీర్తిని, స్వర్గమును, పుత్రపౌత్రాది సుఖములను ఇచ్చును.

శ్రీ శివ మహాపురాణములోని విద్యేశ్వర సంహిత యందు సాధ్య సాధన ఖండములో పార్థివ శివలింగ పూజావిధి వర్ణనము అనే ఇరువదియవ అధ్యాయము ముగిసినది.

21 - పార్థివ పూజా వర్ణనము

ఋషయ ఊచుః।

॥ సూత సూత మహాభాగ వ్యాస శిష్య నమోస్తు తే।

సమ్య గుక్తం త్వయా తాత పార్థి వార్చా విధానకమ్॥

కామనా భేదమాశ్రిత్య సంఖ్యాం బ్రూహి విధానతః।

శివ పార్థివ లింగానాం కృపయా దీనవత్సల॥

ఋషులిట్లు పలికిరి -

ఓ సూతా! మహాత్మా! వ్యాసశిష్యా! నీకు నమస్కారము. నీవు పార్థివలింగ పూజా విధానమును చక్కగా వర్ణించితివి.

దీనదయాళో! భక్తుల కామనలలోని భేదమును బట్టి పూజించవలసిన పార్థివలింగముల సంఖ్యను దయతో వర్ణింపుము.

సూత ఉవాచ ।

శృణుధ్వమృషయస్సర్వే పార్థివార్చా విధానకమ్।

యస్యానుష్టాన మాత్రేణ కృతకృత్యో భవేన్నరః॥

అకృత్వా పార్థివం లింగం యోన్య దేవం ప్రపూజయేత్।

వృథా భవతి సా పూజా దమదానదికం వృథా॥

సంఖ్యా పార్థివలింగానాం యథాక్రమం నిగద్యతే।

సంఖ్యా సద్యో మునీశ్రేష్ఠ నిశ్చయేన ఫలప్రదా॥

ప్రథమావాహనం తత్ర ప్రతిషా పూజనం పృథక్।

లింగాకారం సమం తత్ర సర్వం జ్ఞేయం పృథక్పృథక్॥

సూతుడిట్లు పలికెను.

ఓ ఋషులారా! మీరందరు వినుడు. పార్థివలింగ పూజా విధానమును చెప్పెదను. మానవుడు ఈ పూజను చేసినంత మాత్రాన కృతకృత్యుడగును (3). పార్థివలింగమును గాక, ఇతర దేవతలను పూజించినచో, ఆ పూజ, ఇంద్రియ నిగ్రహము, దానము ఇత్యాదులు వృథాయగును (4). కామనను బట్టి పూజించదగిన పార్థివలింగముల సంఖ్యను చెప్పెదను. ఓ మునిశ్రేష్ఠా !"ఈ సంఖ్యను అనుసరించి పూజను చేసినచో, ఫలము వెను వెంటనే లభించుట నిశ్చయము (5). లింగములన్నింటికీ ఆకారము సమముగా నుండవలెను. ఆవాహనము, ప్రతిష్టా ఇత్యాది పూజను లింగములన్నింటికీ వేర్వేరుగా చేయవలెను.

విద్యార్థి పురుషః ప్రీత్యా సహస్రమిత పార్థివమ్।

పూజయేచ్ఛివలింగం హి నిశ్చయాత్తత్ఫలప్రదమ్॥

నరః పార్థివలింగానాం ధనార్థీ చ తదర్ధకమ్।

పుత్రార్థీ సార్ధ సాహసం వస్త్రార్థ శతపంచకమ్॥

మోక్షార్థీ కోటి గుణితం భూకామశ్చ సహస్రకమ్।

దయార్థే చ త్రిసాహస్రం తీర్థార్థ ద్విసహస్రకమ్॥

సుహృత్కామీ త్రిసాహస్రం వశ్యార్థీ శతమష్టకమ్।

మారణార్థ సప్తశతం మోహనార్థీ శతాష్టకమ్॥

విద్యను కోరు మానవుడు ప్రీతితో వేయి పార్థివలింగములను పూజిం◌ించినచో, నిశ్చయముగా ఫలము లభించును (7), ధ నమును గోరు మానవుడు ఐదువందలు, పుత్రుని కోరువాడు పదిహేనువందలు, వస్త్రములను కోరువాడు ఐదువందలు (8), మోక్షమును కోరువాడు కోటి, భూమిని కోరువాడు వేయి, పరమేశ్వరుని దయను కోరువాడు మూడువేలు, తీర్థయాత్రను కోరువాడు రెండు వేలు (9), స్నేహితుని కోరువాడు మూడు వేలు, ఇతర వ్యక్తి తన వశము కావలెనని కోరువాడు ఎనిమిది వందలు, శత్రునాశమును కోరువాడు ఏడువందలు, ఇతరులను మోహింపజేయ గోరువాడు ఎనిమిది వందలు, పార్థివలింగములను అర్చించవలెను.

ఉచ్చాటన పరశ్చైవ సహస్రం చ యథోక్తతః।

స్తంభనార్థీ సహస్రం తు ద్వేషణార్థీ తదర్ధకమ్॥

నిగడాన్ముక్తి కామస్తు సహస్రం సార్ధముత్తమమ్।

మహారాజభయే పంచశతం జ్ఞేయం విచక్షణేః॥

చౌరాది సంకటే జ్ఞేయం పార్థివానాం శత ద్వయమ్।

డాకి న్యాది భయే పంచశత ముక్తం చ పార్థివమ్॥

దారిద్ర్య పంచసాహస్రమయుతం సర్వకామదమ్।

భూతోచ్చాటనమును చేయగోరువాడు వేయి, భూతాదుల స్తంభనమును చేయగోరువాడు వేయి, శత్రు నాశమును కోరువాడు అయిదు వందలు (11), సంకెళ్ల నుండి విడుదలను కోరువాడు పదిహేను వందలు, మహారాజ భయము కలిగినప్పుడు అయిదు వందలు (12), చోరుల వలన కష్టము కలిగినపుడు రెండు వందలు (13), దారిద్ర్యము పోవుటకు అయిదు వేలు, కోర్కెలన్నియు ఈడేరుటకు పదివేలు ఉత్తమ పార్థివలింగములను యథావిధిగా పూజించవలెనని పండితులు తెలియవలెను.

అథ నిత్యవిధిం వక్ష్యే శృణుధ్వం ముని సత్త మాః।
ఏకం పాపహరం ప్రోక్తం ద్విలింగం చార్థసిద్ధిదమ్॥
త్రిలింగం సర్వకామానాం కారణం పరమీరితమ్।
మతాంతరమథో వక్ష్యే సంఖ్యాయాం ముని భేదతః॥
లింగానామయుతం కృత్వా పార్థివానాం సుబుద్ధిమాన్।
నిర్భయో హి భవేన్నూనం మహారాజభయం హరేత్॥
కారాగృహాది యుక్త్వర్థ మయుతం కారయ్లేద్బుధః।
డాకిన్యాది భయే సప్తసహస్రం కారయేత్తథా॥
సహస్రాణి పంచ పంచాశదపుత్రః ప్రకారయేత్।
లింగానామయుతేనైవ కన్య కాసంతతిం లభేత్॥

ఓ ముని శ్రేష్ఠులారా! ఇపుడు నిత్యవిధి గురించి చెప్పెదను. వినుడు (14). ఒక లింగమును పూజించిన, పాపములు తొలగును. రెండు లింగములను అర్చించినచో, కార్యసిద్ధి కలుగును. మూడు లింగములను అర్చించిన, కోర్కెలన్నియూ ఈడేరునని చెప్పబడినది (15). ఈ సంఖ్య విషయములో మునుల అభిప్రాయమునందు భేదము గలదు. అట్టి సంఖ్యా భేదమునొక దానిని చేప్పెదను. బుద్ధిమంతుడు పదివేల లింగములను పూజించినచో (16), మహారాజ భయమేగాక, అన్ని భయములు తొలగును. చెరసాల నుండి విముక్తిని కోరు విద్వాంసుడు పదివేల లింగముల పూజను చేయించవలెను (17). డాకినీ మొదలగు పిశాచముల వలన భయము కలిగినచో, ఏడు వేల లింగముల పూజను చేయించవలెను. పుత్ర సంతానము లేనివాడు ఏభై అయిదు వేల లింగములను పూజించవలెను (18). పదివేల లింగములను పూజించినచో పుత్రిక జన్మించును.

లింగానామయుతేనైవ విష్ణ్వా ద్యైశ్వర్యమాప్నుయాత్ ॥
లింగానాం ప్రయుతేనైవ హ్యతులాం శ్రియ మాప్నుయాత్ ।
కోటిమేకాం తు లింగానాం యః కరోతి నరో భువి ॥
శివ ఏవ భవేత్సోపి నాత్ర కార్యా విచారాణా ।
అర్చా పార్థివలింగానాం కోటి యజ్ఞఫలప్రదా ॥
భుక్తిదా ముక్తిదా నిత్యం తతః కామార్థినాం నృణామ్ ।
వినా లింగార్చనం యస్య కాలో గచ్ఛతి నిత్యశః ॥
మహా హానిర్భవేత్తస్య దుర్వృత్తస్య దురాత్మనః ।

పదివేల లింగముల నర్చించుట వలన విష్ణువు మొదలగు దేవతల ఐశ్వర్యముతో సమమగు ఐశ్వర్యము లభించను (19). లక్షలింగములను అర్చించిన వ్యక్తి సాటిలేని సంపదను పొందును. ఈ లోకములో కోటిలింగములను అర్చించు మానవుడు (20) శివస్వరూపుడగుననుటలో సందేహము లేదు. పార్థివలింగార్చన వలన కోటి యజ్ఞముల ఫలము లభించును (21). ఈ అర్చన మానవులకు భుక్తిని, ముక్తిని ఇచ్చుట మాత్రమే గాక, కోర్కెల నీడేర్చును. ఏనాడూ లింగార్చన లేకుండగా కాలమును గడుపు (22) దురాత్మునకు గొప్ప హాని కలుగును.

ఏకతస్సర్వదానాని వ్రతాని వివిధాని చ ॥

తీర్థాని నియమా యజ్ఞా లింగార్చా వైకత స్మృతా ।

కలౌ లింగార్చనం శ్రేష్ఠం తథా లోకే ప్రదృశ్యతే ॥

తథా నాస్తీతి శాస్త్రాణా మేష సిద్ధాంత నిశ్చయః ।

భుక్తి ముక్తి ప్రదం లింగం వివిధా పన్నివారణమ్ ॥

పూజయిత్వా నరో నిత్యం శివసాయుజ్యమాప్నుయాత్ ।

శివనామమయం లింగం నిత్యం పూజ్యం మహర్షిభిః ॥

యతశ్చ సర్వలింగేషు తస్మాత్పూజ్యం విధానతః ।

అన్ని దానములు, వివిధ వ్రతములు (23), తీర్థములు, నియమములు, మరియు యజ్ఞములు ఒకవైపు, లింగార్చన మరియొక వైపు అని స్మృతులు చెప్పుచున్నవి. కలియుగములో లింగార్చన లోకములో ఎట్లు శ్రేష్ఠమై యున్నదో (24), అట్టి శ్రేష్టమైనది మరియొకటి లేదని శాస్త్రములు నిరయించినవి. భుక్తిని, ముక్తిని ఇచ్చి, విభిన్న ఆపదలను తొలగించే లింగమును (2 5) నిత్యము అర్చించు మానవుడు శివసాయుజ్యమును పొందును. పంచాక్షరీ మంత్రరూపమగు లింగము లింగములన్నింటిలో శ్రేష్టమైనది గావున, మహర్షులు (26) నిత్యము దానిని యథావిధిగా ఉపాసించవలెను.

ఉత్తమం మధ్యమం నీచం త్రి విధం లింగమీరితమ్ ॥

మానతో మునిశార్దూలాస్తచ్ఛృణుధ్వం వదామ్యహమ్ ।

చతురంగుల ముచ్ఛ్రాయం రమ్యం వేదికయా యుతమ్ ॥

ఉత్తమం లింగమాఖ్యాతం మునిభిశ్శాస్త్ర కోవిదైః ।

తదర్ధం మధ్యమం ప్రోక్తం తదర్ధ మధమం స్మృతమ్ ॥

ఇత్థం త్రివిధమా ఖ్యాతముత్తరోత్తరతః పరమ్ ।

అనేక లింగం యో నిత్యం భక్తి శ్రద్ధా సమన్వితః ॥

పూజయేత్స లభేత్కా మాన్మనసా మానసేప్సితాన్ ।

న లింగారాధనాదన్యత్పుణ్యం వేద చతుష్టయే ॥

విద్యతే సర్వశాస్త్రాణామేష ఏవ వినిశ్చయః ।

లింగములు మహిమను బట్టి ఉత్తమ మధ్యమ, నీచములని మూడు విధములుగా నున్నవి (27). ఓ మునిశ్రేష్ఠులారా! వీటి వివరములను నేను చెప్పెదను. వినుడు. నాల్గు అంగుళములు ఎత్తు కలిగి పీఠమును కలిగియున్న సుందరమగు (28) లింగము ఉత్తమమని శాస్త్ర పండితులగు మునులు చెప్పియున్నారు. దానిలో సగము ఎత్తు ఉన్నది మధ్యమమని, నాల్గవవంతు ఉన్నది అధమమని చెప్పబడినది (29). ఈ విధముగా ఈ మూడు లింగములు ఉత్తరోత్తరము అధిక మహిమ గలవియని చెప్పబడినది. అనేక లింగములను నిత్యము భక్తి శ్రద్ధలతో గూడి (30) పూజించు నరుని మనోరథములన్నియు ఈడేరును. నాలుగు వేదములలో లింగారాధనము కంటె అధికపుణ్యమగు కర్మ లేదని (31) సర్వశాస్త్రముల నిశ్చయమై యున్నది.

సర్వమేతత్పరిత్యజ్య కర్మజాల మశేషతః ॥

భక్త్యా పరమయా విద్వాన్ లింగమేకం ప్రపూజయేత్ ।

లింగే కార్చితేర్చితం సర్వం జగత్ స్థావరజంగమమ్ ॥

సంసారాం బుధి మగ్నానాం నాన్యత్తారణ సాధనమ్ ।

అజ్ఞానతిమిరాం ధానాం విషయాసక్త చేతసామ్ ॥

ప్లవో నానోస్తి జగతి లింగారాధన మంతరా ।

విద్వాంసుడు ఈ కర్మ సముదాయమునంతను వీడి (32), పూర్ణ భక్తితో లింగపూజను మాత్రమే చేయవలెను. లింగము నర్చించినచో, చరాచర జగత్తు నంతనూ అర్చించినట్లే యగును (33). అజ్ఞానము అనే చీకటిచే అంధులై, ఇంద్రియ భోగముల యందు నిమగ్నమైన మనస్సు గలిగిన వారికి (34), ఈ లోకములో లింగార్చన తక్క మరియొక్క నావ లేదు.

హరి బ్రహ్మాదయో దేవా మునయో యక్షరాక్షసాః ॥

గంధర్వాశ్చారణాస్సిద్ధా దైతేయా దానవాస్తథా ।

నాగాశ్శేష ప్రభృతయో గరుడాద్యాః ఖగాస్తథా ॥

సప్రజాపతయ శ్చాన్యే మనవః కిన్నరా నరాః ।

పూజయిత్వా మహాభక్త్యా లింగం సర్వార్థ సిద్ధిదమ్ ॥

ప్రాప్తాః కామానభీష్టాంశ్చ తాంస్తాన్సర్వాన్ హృది స్థితామ్ ।

విష్ణువు, బ్రహ్మ మొదలగు దేవతలు, మునులు, యక్షులు, రాక్షసులు (35), గంధర్వులు, చారణులు, సిద్ధులు, దైత్యులు, దానవులు మరియు శేషుడు మొదలగు నాగులు, గరుడుడు మొదలగు పక్షులు (36), ప్రజాపతులు, మనువులు, కిన్నరులు, మరియు నరులు సర్వకార్యములను సిద్ధింపజేయు లింగమును మహాభక్తితో పూజించి (37), తమ తమ మనోరథములనన్నింటినీ పొందిరి.

బ్రాహ్మణః క్షత్రియో వైశ్య శూద్రో వా ప్రతిలోమజః ॥

పూజయేత్సతతం లింగం తత్తన్మంత్రేణ సాదరమ్ ।

కిం బహూక్తేన మునయః స్త్రీణామపి తథాన్యతః ॥

అధికారోకస్తి సర్వేషాం శివలింగార్చనే ద్విజాః ।

ద్విజానాం వైదికేనాపి మార్గేణారాధనం వరమ్ ॥

అన్యేషా మపీ జంతూనాం వైదికేన న సంమతమ్ ।

వైదికానాం ద్విజానాం చ పూజా వైదిక మార్గతః ॥

కర్తవ్యా నాన్యమార్గేణ ఇత్యాహ భగవాన్ శివః ।

దధీచి గౌతమాదీనాం శాపేనాదగ్ధచేతసామ్ ॥

ద్విజానాం జాయతే శ్రద్ధా నైవ వైదిక కర్మణి ।

బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులే గాక సర్వులు (38) లింగమును ఆయా మంత్రములతో శ్రద్ధగా నిత్యము పూజించవలెను. ఓ మునులారా! ఇన్ని మాటలేల? ఓ ద్విజులారా! స్త్రీలకు, ఇతరులకు అందరికీ కూడ (39) శివలింగమును అర్చించుట యందు అధికారము గలదు. ద్విజులు వైదిక పద్ధతిలో ఆరాధించుటయే శ్రేష్ఠము

(40). ఇతరులకు వైదిక పద్ధతి అను కూలము కాదు. వేదవేత్తలగు ద్విజులు వైదిక పద్ధతిలోనే పూజించవలెననియు (41), ఇతర పద్ధతిలో కాదనియు పరమేశ్వరుడు చెప్పెను. దధీచి, గౌతముడు మొదలగు ఋషుల శాపముచే భ్రష్టమైన అంతః కరణము గల ద్విజులకు (42) వైదిక కర్మల యందు శ్రద్ధ కలుగనే కలుగదు.

యో వైదిక మనాదృత్య కర్మ స్మార్త మథాపి వా ॥

అన్యత్స మాచరేన్మర్త్యో న సంకల్పఫలం లభేత్ ।

ఇత్థం కృత్వార్చనం శంభోర్నై వేద్యాంతం విధానతః ॥

పూజయేదష్ట మూర్తీశ్చ తత్రైవ త్రిజగన్మయీః ।

క్షితిరాపోఽగ్నిలో వాయురాకాశ సూర్య సోమకే ॥

యజమాన ఇతి త్వష్టా మూర్తయః పరికీర్తితాః ।

శర్వో భవశ్చ రుద్రశ్చ ఉగ్రో భీమ ఇతీశ్వరః ॥

మహాదేవః పశుపతి రేతాన్మూర్తిభిరర్చయేత్ ।

వైదిక కర్మలను, స్మార్తకర్మలను అశ్రద్ధచేసి (43) ఇతర కర్మల నాచరించు మానవుడు తాను కోరిన ఫలమును పొందడు. ఈ విధముగా నైవేద్యము వరకు యథావిధిగా అర్చించి (44), ఆ లింగమునందే, త్రిలోకములను వ్యాపించియున్న అష్టమూర్తులను పూజించవలెను. భూమి, నీరు, అగ్ని, వాయువు, ఆకాశము, సూర్యుడు, చంద్రుడు, (45), సోమయాజి అనునవి అష్టమూర్తులు అని కీర్తింపబడినవి. శర్వుడు, భవుడు, రుద్రుడు, ఉగ్రుడు, భీముడు, ఈశ్వరుడు (46) మహాదేవుడు, పశుపతి అను నామములను అష్టమూర్తులతో బాటు భావించి అర్చించవలెను.

పూజయేత్పరివారం చ తతశ్శంభోస్సు భక్తితః ॥

ఈశానాది క్రమాత్తత్ర చందనాక్షత పత్రకైః ।

ఈశానం నందినం చండం మహాకాలం చ భృంగిణమ్ ॥

వృషం స్కందం కపర్దేశం సోమం శుక్రం చ తత్క్రమాత్ ।

అగ్రతో వీరభద్రం చ పృష్ఠే కీర్తిముఖం తథా ॥

తత ఏకాదశాన్ రుద్రాన్ పూజయేద్విధినా తతః।

తతః పంచాక్షరం జప్త్వా శతరుద్రీయ మేవ చ ॥

స్తుతీర్నానావిధాః కృత్వా పంచాంగ పఠనం తథా ।

తతః ప్రదక్షిణాం కృత్వా నత్వా లింగం విసర్జయేత్ ॥

తరువాత శివుని పరివారమును భక్తితో పూజించవలెను (47). ఈశానునితో మొదలిడి, క్రమముగా నంది, చండ, మహాకాల, భృంగి (48), వృష, స్కంద, కపర్దశ, సోమ, శుక్రులను, అగ్రము నందు వీరభద్రుని, వెనుక కీర్తి ముఖుని గంధ, అక్షత, బిల్వపత్రములతో పూజించవలెను (49). తరువాత పదకొండు రుద్రులను యథావిధిగా పూజించి, పంచాక్షరిని జపించి, రుద్రాధ్యాయమును పఠించవలెను (50). పిమ్మట వివిధ స్తుతులను, పంచాంగమును పఠించి, ప్రదక్షిణము చేసి, నమస్కరించి లింగమునకు ఉద్వాసన చెప్పవలెను (51).

ఇతి ప్రోక్తమశేషం చ శివపూజన మాదరాత్ ।
రాత్రావు దఙ్ముఖః కుర్యాద్దేవకార్యం సదైవ హి ॥
శివార్చనం సదాప్యేవం శుచిః కుర్యాదుదఙ్ముఖః ।
న ప్రాచీమగ్రత శ్శంభో రోదీచీం శక్తి సంపాతామ్ ॥
న ప్రతీచీం యతః పృష్ఠ మతో గ్రాహ్యం సమాశ్రయేత్ ।
వినా భస్మ త్రిపుండ్రేణ వినా రుద్రాక్ష మాలయా ॥
బిల్వపత్రం వినా నైవ పూజయేచ్ఛంకరం బుధః ।
భస్మా ప్రాప్తౌ మునిశ్రేష్ఠాః ప్రవృత్తే శివపూజనే ॥
తస్మాన్మృదాపి కర్తవ్యం లలాటే చ త్రి పుండ్రకమ్ ॥
ఇతి శ్రీ శివ మహాపురాణే ప్రథమాయాం విద్యేశ్వర సంహితాయాం
సాధ్యసాధనఖండే పార్థివ పూజన వర్ణనం నామైక వింశోధ్యాయః॥

ఈవిధముగా శివపూజను నిశ్శేషముగా శ్రద్ధతో చెప్పితిని. దేవకార్యమును రాత్రి ీ యందు ఎప్పుడైననూ ఉత్తరము వైపు కూర్చుండి మాత్రమే చేయవలెను (52). భక్తుడు శుచియై, ఉత్తరాభిముఖుడుగనే శివుని అర్చించవలేను. శివలింగమునకు ఎదురుగా తూర్పునందు గాని, శక్తి ఉండే ఉత్తరభాగమునందు గాని (53), వెనుక పశ్చిమము నందుగానీ అర్చనకు కూర్చుండరాదు. కావున మిగిలిన దక్షిణము నందు కూర్చుండవలెను. భస్మ యొక్క త్రిపుండ్రము లేకుండా, రుద్రాక్షమాల లేకుండా (54), మారేడు దళములు లేకుండా ద్విజుడు శంకరుని అర్చించరాదు. ఓ ముని వరులారా! శివపూజ ఆరంభమైనప్పుడు భస్మ లభించనిచో (55), మట్టితో నైననూ లలాటము నందు త్రిపుండ్రమును ధరించవలెను (56).

శ్రీ శివ మహాపురాణములోని విద్యేశ్వర సంహితయందు సాధ్య సాధన ఖండములో పార్థివ పూజన వర్ణనము అనే ఇరువది యొకటవ అధ్యాయము ముగిసినది

22 - శివనైవేద్యము

ఋషయ ఊచుః ।

అగ్రాహ్యం శివనైవేద్యమితి పూర్వం శ్రుతం వచః ।
బ్రూహి తన్నిర్ణయం బిల్వమాహాత్మ్యమపి సన్మునే ॥

ఋషులిట్లు పలికిరి -

శివనైవేద్యమును స్వీకరించరాదని పూర్వము వినియుంటిమి. దాని నిర్ణయమును చెప్పుము. ఓ గొప్ప మహర్షీ! బిల్వమహిమను కూడ చెప్పుము (1).

సూత ఉవాచ ।

శృణుధ్వం మునయస్సర్వే సావధానతయాధునా ।
సర్వం వదామి సంప్రీత్యా ధన్యా యూయం శివవ్రతాః ॥
శివ భక్త శుచి శ్శుద్ధ స్సద్వ్రతీ దృఢనిశ్చయః ।
భక్షయేచ్ఛివనైవేద్యం త్యజేదగ్రాహ్య భావనామ్ ॥
దృష్ట్వాపి శివనైవేద్యం యాంతి పాపాని దూరతః ।
భుక్తే తు శివనైవేద్యే పుణ్యాన్యాయంతి కోటిశః ॥
అలం యాగసహస్రాణాప్యలం యాగార్బుదైరపి ।
భక్షితే శివనైవేద్యే శివసాయుజ్యమాప్నుయాత్ ॥

సూతుడిట్లు పలికెను -

ఓ మునులారా! మీరందరు ఇపుడు సావధానముగా వినుడు. సర్వమును ప్రేమతో చెప్పెదను. శివవ్రతులగు మీరు ధన్యులు (2). బాహ్యమందు, ఆంతరమందు శుచి గలవాడు, దృఢనిశ్చయము, దృఢవ్రతము గలవాడు నగు శివభక్తుడు 'తీసుకోరాదేమో' అను భావనను వీడి శివనై వేద్యమును భక్షించవలెను (3). శివ నైవేద్యమును చూచినంతనే పాపములు దూరముగా తొలగును. శివ నైవేద్యమును భక్షించినచో కోటి పుణ్యములు లభించును (4). వేలాది, లక్షలాది యాగములను చేయబనిలేదు. శివ నైవేద్యమును భక్షించిన వ్యక్తి శివసాయుజ్యమును పొందును (5).

యద్గృహే శివనైవేద్య ప్రచారోపి ప్రజాయతే ।

తద్గృహం పావనం సర్వ మన్యపావన కారణమ్ ॥

ఆగతం శివనైవేద్యం గృహీత్వా శిరసా ముదా ।

భక్షణీయం ప్రయత్నేన శివస్మరణ పూర్వకమ్ ॥

ఆగతం శివనైవేద్యమన్యదా గ్రాహ్యమిత్యపి ।

విలంబే పాపసంబంధో భవత్యేవ హి మానవే॥

న యస్య శివనైవేద్య గ్రహణేచ్ఛా ప్రజాయతే ।

స పాపిష్ఠో గరిష్ఠ స్సాన్నరకం యాత్యపి ధ్రువమ్ ॥

ఏ గృహములో శివనైవేద్యమును భక్షించి, ఇతరులకు ఇచ్చెదరో, ఆ ఇల్లు పవిత్రమగును. ఇంట్లోని వారిని, ఇంటికి వచ్చిన వారిని పవిత్రముచేయును (16). భక్తుడు తనకు లభించిన శివనైవేద్యమును ఆనందముతో వినయముగా స్వీకరించి, శివుని స్మరిస్తూ శ్రద్ధగా భక్షించవలెను (17). శివనైవేద్యము లభించినప్పుడు, మరియొకప్పుడు తీసుకొనవచ్చుననే భావనతో ఆలస్యము చేసిన మానవుడు తప్పక పాపమును పొందును (8). శివనైవేద్యమును తీసుకొనవలెననే కోరిక ఎవనికి కలుగదో, వాడు మహాపాపియై, నిశ్చయముగా నరకమును పొందును (9).

హృదయే చంద్రకాంతే చ స్వర్ణరూప్యాది నిర్మితే ।

శివదీక్షావతా భక్తే నేదం భక్ష్యమితీర్యతే ॥

శివదీక్షాన్వితో భక్తో మహా ప్రసాద సంజ్ఞకమ్ ।

సర్వేషామపి లింగానాం నైవేద్యం భక్షయేచ్ఛు భమ్ ॥

అన్యదీక్షాయుజాం నృణాం శివభక్తి రతాత్మనామ్ ।

శృణుధ్వం నిర్ణయం ప్రీత్యా శివనైవేద్య భక్షణే ॥

శాలగ్రామోద్భవే లింగే రస లింగే తథా ద్విజాః ।

పాషాణే రాజతే స్వర్ణే సుర సిద్ధ ప్రతిష్ఠితే ॥

కేసరే స్ఫాటికే రాత్నే జ్యోతిర్లింగేషు సర్వశః ।

చాంద్రాయణ సమం ప్రోక్తం శంభోర్నైవేద్య భక్షణమ్ ॥

హృదయమునందు గాని, లేక చంద్రకాంతమాణిక్యము, బంగారము, వెండి మొదలగు వాటితో నిర్మించిన లింగముల యందుగాని విరాజిల్లే శివునకు నైవేద్యమిడి ఆ భక్ష్యమును శివదీక్షలో నున్న భక్తుడు భక్షించవలెనని ఋషులు చెప్పిరి (10). శివదీక్షను పొందిన భక్తుడు మహాప్రసాదము అనబడే, శుభకరమగు, అన్ని లింగముల నైవేద్యమును భక్షించవలెను (11). ఇతరదీక్షలు గల మానవులు శివభక్తి యందు లగ్నమైన మనస్సు గల వారైనచో, వారు ప్రీతితో శివనైవేద్యమును భక్షించుట అను విషయములో గల నిర్ణయమును వినుడు (12). ఓ ద్విజులారా! శాలగ్రామము నందు ఉద్భవించిన లింగము, రసలింగము, శిలాలింగము, వెండి లింగము, బంగరు లింగము, దేవతలచే మరియు సిద్ధులచే ప్రతిష్ఠింప చేసిన లింగములు, అన్ని జ్యోతిర్లింగములు అను వాటి యందు విరాజిల్లే శివుని నైవేద్యమును భక్షించిన భక్తునకు చాంద్రాయణ వ్రతము చేసిన ఫలము లభించును.

బ్రహ్మహాపి శుచిర్భూత్వా నిర్మాల్యం యస్తు ధారయేత్ ।

భక్షయిత్వా ద్రుతం తస్య సర్వపాపం ప్రణశ్యతి ॥

చండాధికార యత్రాస్తి తద్భోక్తవ్యం న మానవైః ।

చండాధికారో నో యత్ర భోక్తవ్యం తచ్చ భక్తితః ॥

బాణ లింగే చ లౌహే చ సిద్ధే లింగే స్వయంభువి ।

ప్రతిమాసు చ సర్వాసు న చండోధికృతో భవేత్ ॥

స్నాపయిత్వా విధానేన యో లింగస్నపనోదకమ్ ।

త్రిః పిబేత్ త్రివిధం పాపం తస్యేహాశు వినశ్యతి ॥

ఎవరైతే శుచియై శివుని నిర్మాల్యమును ధరించి, ప్రసాదమును భక్షించునో, వాడు బ్రహ్మహత్యను చేసిన వాడైననూ, వాని పాపమంతయూ వెంటనే పూర్తిగా నశించును (15). చండీశ్వరుని అధికారము గల ప్రతిష్ఠలో మానవులు నైవేద్యమును భక్షించరాదు. చండీశ్వరాధి కారము లేని దేవళములో నైవేద్యమును భక్తితో భక్షించవలెను (16). బాణలింగము, లోహనిర్మితలింగము, సిద్ధప్రతిష్ఠిత లింగము, స్వయం భూలింగము, మరియు అన్ని రకముల శివప్రతిమల విషయములో చండీశ్వరునకు అధికారము ఉండదు (17). ఎవరైతే లింగమునకు యథావిధిగా అభిషేకమును చేసి, ఆ తీర్థమును మూడుసార్లు స్వీకరించునో, వాని మూడు విధముల పాపములు వెనువెంటనే నశించును.

అగ్రాహ్యం శివనైవేద్యం పత్రం పుష్పం ఫలం జలమ్ ।

శాలగ్రామ శిలా సంగాత్సర్వం యాతి పవిత్రతామ్ ॥

లింగోపరి చ యద్ద్రవ్యం తదగ్రాహ్యం మునీశ్వరాః ।

సుపవిత్రం తద్ జేయం యల్లింగ స్పర్శ బాహ్యతః ॥

నైవేద్య నిర్ణయః ప్రోక్త ఇత్థం వో ముని సత్తమాః ।

శృణుధ్వం బిల్వ మాహాత్మ్యం సావధానతయాదరాత్ ॥

గ్రహింపదగని శివనైవేద్యము, పత్రము, పుష్పము, ఫలము, జలము ఇత్యాది సర్వము శాలగ్రామ శిల యొక్క స్పర్శ చేత పవిత్రతను పొందును (19). ఓ ముని శ్రేష్ఠులారా! లింగముపైన ఉంచబడిన ద్రవ్యమును గ్రహించరాదు. కానీ, లింగస్పర్శకు బయట నున్న శివనైవేద్యము మిక్కిలి పవిత్రమని తెలియవలెను (20). ఓ ముని శ్రేష్ఠులారా! మీకింతవరకు నైవేద్యనిర్ణయమును చెప్పితిని. ఇపుడు సావధానముగా బిల్వమహిమను శ్రద్ధతో వినుడు (21).

మహాదేవ స్వరూపోయం బిల్వో దేవైరపి స్తుతః ।
యథాకథంచిదేతస్య మహిమా జ్ఞాయతే కథమ్ ॥
పుణ్యతీర్థాని యావంతి లోకేషు ప్రథితాన్యపి ।
తాని సర్వాణి తీర్థాని బిల్వమూలే వసంతి హి ॥
బిల్వమూలే మహాదేవం లింగరూపిణ మవ్యయమ్ ।
యః పూజయతి పుణ్యాత్మా స శివం ప్రాప్నుయాద్ధ్రువమ్ ॥
బిల్వమూలే జలైర్యస్తు మూర్ధానమ భిషించతి ।
స సర్వతీర్థ స్నాతస్స్యాత్ స ఏవ భువి పావనః ॥

మారేడు చెట్టు మహాదేవుని స్వరూపము. దీనిని దేవతలు కూడ స్తుతించెదరు. దీని మహిమను యెరుంగుట మిక్కిలి కష్టము (22). లోకములో ప్రసిద్ధి చెందిన పుణ్యతీర్థములు ఎన్ని గలవో, అవి అన్నియూ మారేడు చెట్టు మూలములో నివసించి యుండును (23). మారేడు చెట్టు మూలమునందు లింగరూపముగా నున్న వ్యయరహితుడగు మహాదేవుని పూజించు పుణ్యాత్ముడు నిశ్చయముగా శివుని పొందును (24). మారేడు చెట్టు మొదట్లో స్నానము చేసినవాడు సర్వతీర్థములలో స్నానము చేసిన ఫలమును పొందును. అట్టివాడు మాత్రమే ఈ లోకములో పవిత్రుడు (25).

ఏతస్య బిల్వ మూలస్యాథాలవాలమనుత్తమమ్ ।
జలాకులం మహాదేవో దృష్ట్వా తుష్టో భవత్యలమ్ ॥
పూజయేద్బిల్వమూలం యో గంధపుష్పాదిభిర్నరః ।
శివలోకమవాప్నోతి సంతతిర్వర్ధతే సుఖమ్ ॥
బిల్వమూలే దీపమాలాం యః కల్పయతి సాదరమ్ ।
స తత్త్వజ్ఞాన సంపన్నో మహేశాంతర్గతో భవేత్ ॥
బిల్వశాఖాం సమాదాయ హస్తేన నవపల్లవమ్ ।
గృహీత్వా పూజయేద్బిల్వం స చ పాపైః ప్రముచ్యతే ॥

మారేడు చెట్టు మూలములో కట్టిన కుదురు సర్వోత్కృష్టమైనది. అది నీటితో తడిసియున్నచో, మహాదేవుడు చూచి సంతోషించును. శివుని అనుగ్రహమునకు అది చాలును (26). ఏ మానవుడు గంధము, పుష్పములు మొదలగు వాటితో మారేడు చెట్టు మూలమును పూజించునో, ఆతడు శివలోకమును పొందును. అట్టి వారికి సంతానము, సుఖము వర్ధిల్లును (27). మారేడు చెట్టు మొదట్లో శ్రద్ధతో వరుసగా దీపములను పెట్టిన మానవుడు తత్త్వ జ్ఞానమును పొంది, మహేశ్వరునిలో ఐక్యమగును (28). కొత్త చిగుళ్ల తో నున్న మారేడు కొమ్మను చేతితో పట్టుకుని, మారేడు చెట్టును పూజించు మానవుడు పాపములనుండి విముక్తుడగును (29).

బిల్వమూలే శివరతం భోజయేద్యస్తు భక్తితః ।

ఏకం వా కోటిగుణితం తస్య పుణ్యం ప్రజాయతే ॥

బిల్వ మూలే క్షీరయుక్తమన్న మాజ్యేన సంయుతమ్ ।

యో దద్యాచ్ఛివ భక్తాయ స దరిద్రో న జాయతే ॥

సాంగో పాంగమితి ప్రోక్తం శివలింగ ప్రపూజనమ్ ।

ప్రవృత్తానాం నివృత్తానాం భేదతో ద్వివిధం ద్విజాః ॥

ప్రవృత్తానాం పీఠపూజా సర్వపూజా సమా భవేత్ ।

అభిషేకాంతే నైవేద్యం శాల్యన్నేన సమాచరేత్ ॥

మారేడు చెట్టు క్రింద శివభక్తునికి ఒక్కనికి భోజనము పెట్టిననూ, కోటి రెట్లులు పుణ్యము లభించును (30). మారేడు చెట్టు క్రింద పాలు, నేయితో కూడిన అన్నము ను శివభక్తునకు పెట్టినచో, అట్టివాడు దరిద్రుడై పుట్టడు (31). ఓ ద్విజులారా! ఈ విధముగా శివలింగ పూజను, దానిలోని వివిధ అంగములను, చిన్న వివరములతో సహా చెప్పితిని. ప్రవృత్తి, నివృత్తి అనే ద్వివిధ మార్గములలో నున్న భక్తులు చేయు పూజ వేర్వేరుగా నుండును (32), ప్రవృత్తులు పీఠపూజను చేయవలెను. దానివలన వారికి సర్వదేవతలను పూజించిన ఫలము లభించును. వారు అభిషేకమును చేసి, నాణ్యమైన బియ్యముతో వండిన అన్నమును నైవేద్యమిడవలెను (33).

పూజాంతే స్థాపయేల్లింగం పుటే శుద్ధే పృథక్ గృహే ।

కరపూజా నివృత్తానాం స్వభోజ్యం తు నివేదయేత్ ॥

నివృత్తానాం పరం సూక్ష్మం లింగమేవ విశిష్యతే ।

విభూత్య భ్యర్చనం కుర్యాద్విభూతిం చ నివేదయేత్ ॥

పూజాం కృత్వా తథా లింగం శిరసా ధారయేత్సదా ॥

ఇతి శ్రీ శివమహాపురాణే విద్యేశ్వర సంహితాయాం సాధ్యసాధన ఖండే

శివనైవేద్య వర్ణనం నామ ద్వావింశోధ్యాయః ॥

పూజ అయిన తరువాత లింగమును శుద్ధమగు సంపుటిలో పెట్టి గృహములో ప్రత్యేకము ంగా భద్రము చేయవలెను. నివృత్తి మార్గములో నున్నవారు చేతియందు లింగము నుంచుకొని పూజించి, భిక్షాటనచే లభించిన ఆహారమునే నైవేద్యమిడవలెను (34). నివృత్తి పరులు సూక్ష్మలింగము (ఓం) ను ఉపాసించుటయే పరమశ్రేష్ఠము. వారు లింగమును విభూతితో అర్చించి, విభూతిని నైవేద్యమిడవలెను (3 5). పూజ అయిన పిమ్మట లింగమును సర్వదా శిరస్సుపై ధరింపవలెను (36).

శ్రీ శివ మహాపురాణములోని విద్యేశ్వర సంహిత యందు సాధ్యసాధన ఖండములో శివనైవేద్య వర్ణనము అనే ఇరువది రెండవ అధ్యాయము సమాప్తము.

23 - శివనామ మహిమ

ఋషయ ఊచుః ।

సూత సూత మహాభాగ వ్యాసశిష్య నమోస్తు తే ।
తదేవ వ్యాసతో బ్రూహి భస్మ మాహాత్మ్య ముత్తమమ్ ॥
తథా రుద్రాక్ష మాహాత్మ్యం నామ మాహాత్మ్య ముత్తమమ్ ।
త్రితయం బ్రూహి సుప్రీత్యా మమానందయ చేతసమ్ ॥

ఋషులిట్లు పలికిరి -

ఓ సూతా! మహాత్మా! వ్యాస శిష్యుడవగు నీకు నమస్కారము. ఉత్తమమగు భస్మమహిమ (1), రుద్రాక్ష మహిమ, మరియు ఉత్తమమగు నామ మహిమ అను మూడింటిని మిక్కిలి ప్రేమతో సంగ్రహముగా చెప్పి, నా మనస్సును అలరింపజేయుము (2).

సూత ఉవాచ ।

సాధు పృష్టం భవద్భిశ్చ లోకానాం హితకారకమ్ ।
భవంతో వై మహాధన్యాః పవిత్రాః కులభూషణాః ॥
యేషాం చైవ శివస్సాక్షాద్దైవతం పరమం శుభమ్ ।
సదాశివకథా లోకే వల్లభా భవతాం సదా ॥
తే ధన్యాశ్చ కృతార్థాశ్చ సఫలం దేహధారణమ్ ।
ఉద్ధృతం చ కులం తేషాం యే శివం సముపాసతే ॥
ముఖే యస్య శివనామ సదాశివ శివేతి చ ।
పాపాని న స్పృశంత్యేవ ఖదిరంగారకం యథా ॥

సూతుడిట్లు పలికెను -

మీరు లోకములకు హితమును చేయు ప్రశ్నను చక్కగా అడిగితిరి. మీరు గొప్ప ధన్యులు, పవిత్రులు, వంశమునకు అలంకారము వంటి వారు (3). మీరు పరమదైవమగు శివుని కొలుచుచున్నారు. మీకు సదా శివుని గాథ ఈ లోకములో సర్వదా మిక్కిలి ప్రీతికరమై యున్నది (4). శివుని ఉపాసించువారు ధన్యులు, కృతకృత్యులు. వారి జన్మ సఫలమగును. వారి కులము ఉద్ధరింపబడును (5). సదాశివ, శివ అంటూ శివనామమును జపించు వానిని, చెదలు నిప్పునువలే, పాపములు స్పృశించజాలవు (6).

శ్రీ శివాయ నమస్తుభ్యం ముఖం వ్యాహరతే యదా ।

తన్ముఖం పావనం తీర్థం సర్వపాప వినాశనమ్ ॥

తన్ముఖం చ తథా యో వై పశ్యతి ప్రీతిమాన్నరః ।

తీర్థ జన్యం ఫలం తస్య భవతీతి సునిశ్చితమ్ ॥

యత్ర త్రయం సదా తిష్ఠేదేతచ్ఛు భతరం ద్విజాః ।

తస్య దర్శన మాత్రేణ వేణీస్నాన ఫలం లభేత్ ॥

శివనామ విభూతిశ్చ తథా రుద్రాక్ష ఏవ చ ।

ఏతత్త్రయం మహాపుణ్యం త్రివేణీ సదృశం స్మృతమ్ ॥

ఓ శివా! నీకు నమస్కారము అని పలికే నోరు పాపములనన్నిటినీ పోగొట్టే పవిత్ర తీర్థము (7). అట్టి భక్తుని ముఖమును ప్రీతితో, తీర్థ భావనతో చూచువానికి కూడా తీర్థ దర్శనఫలము నిశ్చయముగా లభించును (8). ఓ ద్విజులారా! ఎవనియందు అత్యంత శుభకరములగు శివనామము, విభూతి, రుద్రాక్షలు అనే మూడు ఉండునో, అట్టివాని దర్శన మాత్రము చేత త్రివేణి సంగమములో స్నానము చేసిన ఫలము లభించును (9), ఈ మూడు పరమ పవిత్రమైనవి, త్రివేణీ అను మూడు నదులతో సమానమైనవి అని ఋషులు చెప్పిరి (10).

ఏతత్త్రయం శరీరే చ యస్య తిష్ఠతి నిత్యశః ।

తస్యైవ దర్శనం లోకే దుర్లభం పాపహారకమ్ ॥

తద్దర్శనం యథా వేణీ నోభయోరంతరం మనాక్ ।

ఏవం యో న విజానాతి స పాపిష్ఠో న సంశయః ।

విభూతిర్యస్య నో భాలే నాంగే రుద్రాక్ష ధారణమ్ ।

నాస్యే శివమయీ వాణీ తం త్యజేదధమం యథా ॥

శైవం నామ యథా గంగా విభూతిర్యమునా మతి ।

రుద్రాక్షం విధిజా ప్రోక్తా సర్వపాపవినాశినీ ॥

ఈ మూడు ఎవని శరీరమునందు నిత్యము ఉండునో, అట్టివాని దర్శనము లోకములో దుర్లభము. వాని దర్శనము పాపములను పోగొట్టును (11). వాని దర్శనమునకు, త్రివేణీ సంగమ దర్శనమునకు భేదమేమీయూ లేదు. ఈ సత్యము నెరుంగని వాడు పాపాత్ముడనుటలో సందియము లేదు (12). ఎవని లలాటముపై విభూతి లేదో, ఎవని శరీరమునందు రుద్రాక్ష ధరింపబడదో, ఎవని పలుకులు శివనామ భరితములు కావో, అట్టి వానిని అధముని వలె త్యజించవలెను (13). శివనామము గంగ వంటిది. విభూతి యమున వంటిది. రుద్రాక్ష సర్వపాపములను పోగొట్టే సరస్వతీనది వంటిది (14).

శరీరే చ త్రయం యస్య తత్ఫలం చేకతస్స్థితమ్ ।
ఏకతో వణికాయా శ్చ స్నానజం తు ఫలం బుధైః ॥
తదేవం తులితం పూర్వం బ్రహ్మణా హితకారిణా ।
సమానం చైవ తజ్జాతం తస్మాద్ధార్యం సదా బుధైః ॥
తద్దినం హి సమారభ్య బ్రహ్మవిష్ణ్వా దిభిసురైః ।
ధార్యతే త్రితయం తచ్చ దర్శనాతాపహారకమ్ ॥

ఈ మూడు ఎవని శరీరమునందు గలవో, వాని పుణ్యమును ఒకవైపు, త్రివేణి సంగమ స్నానము వలన లభించు పుణ్యమును మరియొకవైపు ఉంచి, విద్వాంసులే గాక (15), పూర్వము బ్రహ్మ కూడ లోకహితమును కోరి పోల్చి చూచెను. రెండింటి ఫలము సమానముగ నుండెను. కావున, విద్వాంసులు వీటిని అన్ని వేళలా ధరించవలెను (16). ఆనాటి నుండియూ బ్రహ్మ, విష్ణువు మొదలగు దేవతలీ మూడింటిని ధరించుచుండిరి. వీటి దర్శనము పాపములను పోగొట్టును (17).

ఋషయ ఊచుః ।

ఈ దృశం హి ఫలం ప్రోక్తం నామాది త్రితయోద్భవమ్ ।
తన్మాహాత్మ్యం విశేషేణ వక్తు మర్హసి సువ్రత ॥

ఋషులు ఇట్లు పలికిరి –

నామము మొదలగు మూడింటికి గల ఫలము ఇంత గొప్పది గదా! గొప్ప వ్రతము గల ఓ సూతా! వాటి మాహాత్మ్యమును నీవు విచారించి చెప్పదగుదువు (18).

సూత ఉవాచ ।

ఋషయో హి మహాప్రాజ్ఞాః సచ్ఛైవా జ్ఞానినాం వరః ।
తన్మాహాత్మ్యం హి సద్భక్త్యా శృణుతా దరతో ద్విజాః ॥
సుగూఢమపి శాస్త్రేషు పురాణేషు శ్రుతిష్వపి ।
భవత్స్నేహాన్మయా విప్రాః ప్రకాశః క్రియతే ధునా ॥
కస్త్రిత్రితయ మాహాత్మ్యం సంజానాతి ద్విజోత్తమాః ।
మహేశ్వరం వినా సర్వం బ్రహ్మాండే సదసత్పరమ్ ॥
వచ్మ్యహం నామమాహాత్మ్యం యథా భక్తి సమాసతః ।
శృణుత ప్రీతితో విప్రాః సర్వపాపహరం పరమ్ ॥

సూతుడిట్లు పలికెను –

ఋషులారా! మీరు గొప్ప బుద్ధిశాలురు, మంచి శైవులు, జ్ఞానులలో శ్రేష్ఠులు. కావున, ఓ ద్విజులారా! వాటి మాహాత్మ్యమును మంచి భక్తి శ్రద్ధలతో వినుడు (19). ఓ విప్రులారా! ఇది శాస్త్రములలో, పురాణములలో, మరియు వేదములలో మిక్కిలి రహస్యముగా నున్నది. అయిననూ, మీయందలి ప్రీతిచే దీనిని నేను ఇప్పుడు బయటపెట్టుచున్నాను (20). ఓ ద్విజశ్రేష్ఠులారా! బ్రహ్మాండములోని వ్యక్తి వ్యక్తముల కంటే పరుడైన మహేశ్వరుడు తక్క, ఈ మూడింటి మహిమను మరి యెవ్వాడు తెలియగలుగు? (21). ఓ విప్రులారా! నేను నామ మహిమను భక్తితో సంగ్రహముగా చెప్పెదను. సర్వ పాపములను హరించే ఉత్తమమగు ఈ మహిమను మీరు ప్రేమతో వినుడు (22).

శివేతి నామ దావాగ్నే ర్మహాపాతక పర్వతాః ।

భస్మీ భవంత్యనాయాసాత్సత్యం సత్యం న సంశయః ॥

పాపమూలానీ దుఃఖానీ వివిధాన్యపి శౌనక ।

శివనామైక నశ్యాని నాన్యనశ్యాని సర్వథా ॥

స వైదికస్స పుణ్యాత్మా స ధన్యస్స బుధో మతః ।

శివనామ జపాస క్తో యో నిత్యం భువి మానవః ॥

భవంతి వివిధ ధర్మాస్తే షాం సద్యః ఫలోన్ముఖాః ।

యేషాం భవతి విశ్వాసశ్శివనామజపే మునే ॥

శివనామమనే దావాగ్ని యెదుట మహాపాపములనే పర్వతములు తేలికగా బూడిదయగునను మాట ముమ్మాటికీ సత్యము (23). ఓ శౌనకా! పాపము వలన కలిగే వివిధ దుఃఖములు కూడ కేవల శివనామము చేతనే నశించును గానీ, మరియొక విధముగా నశించవు (24). ఈ లోకములో ఏ మానవుడు నిత్యము శివనామమును జపించుటలో ఆసక్తిని కలిగియుండునో, ఆతడే వైదికుడు. ఆతడే పుణ్యాత్ముడు. అతడే ధన్యుడు. ఆతడే పండితుడు (25). ఓ మహర్షి! శివనామమును జపించుట యందు విశ్వాసము గల మానవులు ఆచరించే వివిధ ధర్మములు వెనువెంటనే ఫలమునీయ సమర్థములగును (26).

పాతకాని వినశ్యంతి యావంతి శివనామతః ।

భువి ఆవంతి పాపాని క్రియనే న నరైర్మునే ॥

బ్రహ్మ హత్యాది పాపానాం రాశీన ప్రతిమన్మునే ।

శివనామ ద్రుతం ప్రోక్తం నాశయత్యఖిలాన్నరైః ॥

శివనామ తరీం ప్రాప్య సంసారాబ్ధిం తరంతి యే ।

సంసారమూల పాపాని తానీ నశ్యంత్య సంశయమ్ ॥

సంసారమూల భూతోనోం పాతకోనోం మహామునే ।

శివనామ కుఠారేణ వినాశో జాయతే ధ్రువమ్ ॥

ఓ మహర్షి! శివనామము వలన ఎన్ని పాపములు నశించునో, అన్ని పాపములను భూలోకములోని మానవులు చేయరు (27). ఓ మహర్షి! మానవులు శివనామమును ఉచ్చరించిన వెంటనే బ్రహ్మహత్య మొదలగు పాపముల సాటిలేని రాశులు నశించి పోవును (28). శివనామము అనే పడవతో సంసార సముద్రమును దాటే వారియొక్క, సంసార కారణములైన పాపములు నశించుననుటలో సందేహము లేదు (29). ఓ మహర్షి! సంసారమునకు మూలమైన పాపములు శివనామము అనే గొడ్డలితో నిశ్చయముగా నాశమును పొందును (30).

శివనామామృతం పేయం పాపదావానలార్దితైః ।
పాపదావాగ్ని తప్తానాం శాంతిస్తేన వినా నహి ॥
శివేతి నామ పీయాష వర్షధారాపరిప్లుతాః ।
సంసార దవమధ్యేపి న శోచంతి కదా చన ॥
శివనామ్ని మహద్భక్తి ర్జాతా యేషాం మహాత్మనామ్ ।
తద్విధానం తు సహసా ముక్తిర్భవతి సర్వథా ॥
అనేక జన్మభిర్యేన తపస్తప్తం మునీశ్వర ।
శివనామ్నీ భవేద్భక్తి స్సర్వ పాపాపహారిణీ ॥

పాపమనే దావాగ్నిచే పీడితులైన మానవులు శివనామమనే అమృతమును పానము చేయవలెను. పాపమనే దావాగ్నిచే సంతప్తులైన వారికి శివనామము లేనిచో శాంతి లేదు (31), శివనామమనే అమృత వర్షధారలచే తడిసిన మానవులు సంసారమనే దావాగ్ని మధ్యలో నైననూ ఏనాడూ దుఃఖించరు (32). శివనామము నందు గొప్ప భక్తి కలిగిన మహాత్ములకు ముక్తి శీఘ్రముగా లభించును (33). ఓ ముని శ్రేష్ఠా! అనేక జన్మలు తపస్సు చేసిన వానికి పాపములనన్నిటినీ పోగొట్టే శివనామమునందు భక్తి కుదురును (34).

యస్యా సాధారణా శంభునామ్ని భక్తి ర ఖండితా ।
తస్యైవ మోక్షసులభో నాన్యస్యేతి మతిర్మమ ॥
కృత్వాద్యనేక పాపాని శివనామ జపాదరః ।
సర్వ పాపవినిర్ముక్తో భవత్యేవ న సంశయః ॥
భవంతి భస్మసాద్వృక్షా దవదగ్ధా యథా వనే ।
తథా తావంతి దగ్ధాని పాపాని శివనామతః ॥
యో నిత్యం భస్మ పూతాంగ శివనామ జపాదరః ।
సంతరత్యేవ సంసారం సుఘోరమపి శౌనక ॥

ఎవనికీ శివనామమునందు అతిశయించిన నిరంతరభక్తి కుదురునో, వానికి మాత్రమే మోక్షము సులభమగుననియు, ఇతరులకు దుర్లభమనియు సో అభిప్రాయము (35), అనేక పాపములను చేసిన వాడైననూ, శివనామ జపమునందాదరము కలవాడైనచో, ఆతడు పాపములన్నింటి నుండియూ విముక్తుడగుటలో సందేహము లేదు (36). అడవిలోని వృక్షములు దావాగ్నిలో భస్మమగు తీరున, పాపములన్నియూ శివనోమము వలన దగ్గమగును (37). ఓ శౌనకా! నిత్యము వీభూతినీ ధరించి, ఆదరముతో శివనామమును జపించు వ్యక్తి ఘోరమగు సంసార సముద్రమును నిశ్చితముగా దాటివేయును (38).

బ్రహ్మస్వహరణం కృత్వా హత్వాపి బ్రాహ్మణాన్ బహూన్ ।

న లిప్యతే నరః పాపై శివనామజపాదరః ॥

విలోక్య వేదానఖిలాన్ శివనామజపః పరమ్ ।

సంసార తారణే పాయ ఇతి పూర్వైరి నిశ్చితః ॥

కిం బహూక్త్యా మునిశ్రేష్ఠాః శ్లోకేనైకేన వచ్మ్యహమ్ ।

శివనామ్నో మహిమానం సర్వపాపాపహారిణమ్ ॥

పాపానాం హరణే శంభోర్నామ్న శక్తిర్హి పావనీ ।

శక్నోతి పాతకం తావత్కర్తుం నాపి నరః క్వచిత్ ॥

బ్రాహ్మణుల సొమ్మును అపహరించుట, అనేక బ్రాహ్మణులను సంహరించుట ఇత్యాది పాపములు శివనామమును ఆదరముతో జపించువానిని స్పృశించవు (39). పూర్వ విద్వాంసులు వేదములనన్నిటినీ పరిశీలించి, శివనామజపము సంసారమును తరింపజేయు గొప్ప ఉపాయమని తేల్చి చెప్పిరి (40). ఓ మునిశ్రేష్ఠులారా! ఎక్కువ మాటల వలన నేమి లాభము? పాపములనన్నిటినీ హరించు శివనామము యొక్క మహిమను ఒకే శ్లోకములో నేను చెప్పెదను (41). శివనామమునకు ఎన్ని పాపములను హరించి పావనము చేయు శక్తి గలదో అన్ని పాపములను నరుడు ఎక్కడైననూ చేయజాలడు (42).

శివనామ ప్రభావేన లేభే సద్గతిముత్తమామ్ ।

ఇంద్రద్యుమ్నన్నృపః పూర్వం మహాపాపః పురా మునే ॥

తథా కాచిత్ ద్విజాయోషా సౌమునే బహుపాపినీ ।

శివనామ ప్రభావేణ లేభే సద్గతి ముత్తమామ్ ॥

ఇత్యుక్తం వో ద్విజశ్రేష్ఠా నామ మాహాత్మ్యముత్తమమ్ ।

శృణుధ్వం భస్మ మాహాత్మ్యం సర్వపావన పావనమ్ ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే విద్యేశ్వర సంహితాయాం సాధ్యసాధన ఖండే

శివనామమాహాత్మ్య వర్ణనం నామ త్రయో వింశోధ్యాయః ॥

ఓ మహర్షీ ! పూర్వము మహాపాపియగు ఇంద్రద్యుమ్న మహారాజు శివనామము ు యొక్క ప్రభావము చేత ఉత్తమమగు పుణ్యలోకమును పొందెను (43). మరియు, ఓ మహర్షీ ! అనేక పాపములను చేసిన ఒకానొక బ్రాహ్మణస్త్రీ శివనామ మహిమ చేత ఉత్తమ గతిని పొందెను (44). ఓ ద్విజశ్రేష్ఠులారా! ఇంత వరకు మీకు నామ మహిమను చెప్పితిని. పవిత్రము చేయువాటిని కూడ పవిత్రము చేసే భస్మ మహిమను వినుడు (45).

శ్రీ శివ మహాపురాణములోని విద్యేశ్వర సంహిత యందు సాధ్యసాధన ఖండములో శివనామ మాహాత్మ్యా వర్ణనము అనే ఇరువది మూడవ అధ్యాయము ముగిసినది.

24 - భస్మధారణ వర్ణనము

సూత ఉవాచ ।

ద్వివిధం భస్మ సంప్రోక్తం సర్వ మంగలదం పరమ్ ।
తత్ప్ర కారమహం వక్ష్యే సావధానతయా శృణు ॥
ఏకం జ్ఞేయం మహాభస్మ ద్వితీయం స్వల్పసంజ్ఞకమ్ ।
మహాభస్మ ఇతి ప్రోక్తం భస్మ నానా విధం పరమ్ ॥
తద్భస్మ త్రివిధం ప్రోక్తం శ్రౌతం స్మార్తం చ లౌకికమ్ ।
భస్మైవ స్వల్ప సంజ్ఞో వై బహుధా పరికీర్తితమ్ ॥
శైతం భస్మ తథా స్మార్తం ద్విజానామేవ కీర్తితమ్ ।
అన్యేషా మపి సర్వేషా మపరం భస్మ లౌకికమ్ ॥

సూతుడిట్లు పలికెను -

భస్మ మంగళములనన్నిటినీ కలిగించును, ఉత్తమమైనది. అది రెండు విధములుగానున్నది. ఆ వివరములను చెప్పెదను. శ్రద్ధగా వినుము (1). భస్మ మహాభస్మ, స్వల్ప భస్మ అని రెండు రకములుగా నున్నది. మహాభస్మ యందు మరల భేదములు గలవు (2). మహాభస్మ త్రైతము, స్మార్తము, లౌకికము అని మూడు విధములుగా నున్నది. స్వల్ప భస్మయందు కూడ అనేక భేదములు గలవు (3). శ్రోత, స్మార్త, భస్మలను ద్విజులు మాత్రమే ధరించవలెననియు, ఇతరులందరు లౌకిక భస్మను ధరించవలెననియు చెప్పబడినది (4). ధారణం మంత్రతః ప్రోక్తం ద్విజానాం మునిపుంగవైః ।

కేవలం ధారణం జ్ఞేయమన్యేషాం మంత్రివర్జితమ్ ॥
ఆగ్నేయ ముచ్యతే భస్మ దగ్ధ గోమయ సంభవమ్ ।
తదపి ద్రవ్యమిత్యుక్తం త్రిపుండ్రస్య మహామునే ॥
అగ్ని హోత్రోత్థితం భస్మ సంగ్రాహ్యం వా మనీషిభిః ।
అన్య యజ్ఞాత్థితం వాపీ త్రిపుండ్రస్య చ ధారణే ॥
అగ్నిరిత్యాదిభిర్మంత్రై ర్జాబాలో పనిషద్గతైః ।
సప్త భిర్ధూలనం కార్యం భస్మనా సజలేన చ ॥
వర్ణానామాశ్రమాణాం చ మంత్రతోక మంత్రతోకపి చ ।
త్రిపుండ్రోద్ధూలనం ప్రోక్తం జాబాలై రాదరేణ చ ॥
భస్మనోద్ధూలనం చైవ యథా తిర్యక్ త్రిపుండ్రకమ్ ।
ప్రమాదాదపి మోక్షార్థీ న త్యజేదితి విశ్రుతిః ॥

ద్విజులు మంత్ర పూర్వకముగను, ఇతరులు మంత్రము లేకుండా భస్మను ధరించవలెనని మహర్షులు చెప్పిరి (5). ఓ మహర్షి! గోమయమును కాల్చగా లభించిన భస్మకు ఆగ్నేయ భస్మయని పేరు. అది త్రిపుండ్రమునకు యోగ్యమగు భస్మయని చెప్పబడినది (6). విద్వాంసులు అగ్ని హోత్రములోని భస్మను గాని, ఇతర యజ్ఞములలో లభించు భస్మను గాని భద్రము చేసుకొని, దానిని త్రిపుండ్ర ధారణమునకు వినియోగించవలెను (7). జాబాలో పనిషత్తు నందలి 'అగ్నిః' ఇత్యాది ఏడు మంత్రములను ఉచ్చరిస్తూ, భస్మను నీటితో కలిపి, శరీరావయవములయందు ధరించవలెను (8). అన్ని వర్ణముల వారు, ఆశ్రమముల వారు మంత్రముతో గాని, మంత్రము లేకుండగా గానీ, భస్మను శరీరావయవముల యందు, త్రిపుండ్రముగా లలాటమునందు శ్రద్ధతో ధరించవలెనని జాబాల ఋషి యొక్క అనుయాయులు చెప్పిరి (9). మోక్షమును కోరువాడు శరీరావయములయందు భస్మధారణమును, లలాటము నందు అడ్డముగా భస్మతో త్రిపుండధారణమును పొరపాటుననైననూ విడువరాదని వేదములు చెప్పుచున్నవి (10).

శివేన విష్ణునా చైవ తథా తిర్యక్ త్రిపుండ్రకమ్ ।

ఉమా దేవీ చ లక్ష్మీశ్చ వోచాన్యాభిశ్చ నిత్యశః ॥

బ్రాహ్మణోః క్షత్రియైర్వైశ్యై శ్శూద్రైరపి చ సంకరైః ।

అపభ్రంశైధృతం భస్మ త్రిపుండ్రో దూలనాత్మనా ॥

ఉదూలనం త్రిపుండ్రం చ శ్రద్ధయా నాచరన్తి యే ।

తేషాం నాస్తి సమాచారో వర్ణాశ్రమ సమన్వితః ॥

ఉద్ధూలనం త్రిపుండ్రం చ శ్రద్ధయా నాచరంతి యే ।

తేషాం నాస్తి వినిర్ముక్తి స్సంసారాజ్జన్మ కోటి భిః ॥

ఉద్ధూలనం త్రిపుండ్ర చ శ్రద్దయా నాచరంతి యే ।

తేషాం నాస్తి శివజ్ఞానం కల్పకోటి శతైరపీ ॥

శివుడు, విష్ణువు, ఉమాదేవి, లక్ష్మీ, సరస్వతి మరియు ఇతర దేవతలు నిత్యము◌ు లలాటమునందు అడ్డముగా త్రిపుండ్రమును ధరింతురు (11). బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులే గాక, సర్వ మానవులు భస్మను శరీరావయవముల యందు, లలాటమునందు త్రిపుండ్రముగను ధరించవలెను (12). ఉదూలన (శరీరావయవముల యందు భస్మను ధరించుట), త్రిపుండ్రములను శ్రద్ధగా ధరించని వారికి వర్ణాశ్రమధర్మములు సిద్ధించవు (13). అట్టివారికి కోటి జన్మలెత్తిననూ సంసారమునుండి విముక్తి కలుగదు (14). వందల కోట్ల కల్పముల తరువాత కూడా వారికి శివజ్ఞానము కలుగదు (15).

ఉద్ధూలనం త్రిపుండ్రం చ శ్రద్ధయా నా చరంతీ యే ।
తే మహాపాతకైర్యుక్తా ఇతి శాస్త్రీయ నిర్ణయః ॥
ఉద్ధూలనం త్రిపుండ్రం చ శ్రద్ధయా నాచరంతి యే ।
తేషామా చరితం సర్వం విపరీత ఫలాయ హే ॥
మహా పాతకయుక్తానాం జంతూనాం శర్వ విద్విషామ్ ।
త్రిపుండ్రోదూలన ద్వేషో జాయతే సుదృఢం మునే ॥
శివాగ్ని కార్యం యః కృత్వా కుర్యాత్త్రియాయుషాత్మ విత్ ।
ముచ్యతే సర్వపాపైస్తు స్పృష్టేన భస్మనా నరః ॥

ఉద్ధూలన త్రిపుండ్రములను ఎవరైతే శ్రద్ధతో ఆచరించరో, వారు మహా పాపులని శాస్త్రముల నిర్ణయము (16). వారు చేయు కర్మలన్నియు విపరీత ఫలముల నిచ్చును (17). ఓ మహర్షీ! శివుని ద్వేషించే మహా పాపులకు భస్మతో ఉదూలన, త్రిపుండ్రముల ననుష్ఠించుటయందు దృఢమగు ద్వేషము కలుగును (18). ఆత్మవేత్తయగు భక్తుడు త్రియాయుషాది మంత్రములతో శివాగ్ని కార్యమును చేసి సర్వపాపముల నుండి విముక్తుడగుటయేగాక, ఆ అగ్ని యొక్క భస్మను స్పృశించిన మానవుడు పాపవిముక్తుడగును (19).

సితేన భస్మనా కుర్యాత్ త్రిసంధ్యం యస్త్రిపుండ్రకమ్ ।
సర్వపాప వినిర్ముక్తః శివేన సహ మోదతే ॥
సితేన భస్మనా కుర్యాల్లలాటే తు త్రిపుండ్రకమ్ ।
యోసావనాది భూతాన్ హి లోకానాప్తో మృతో భవేత్ ॥
అకృత్వా భస్మనా స్నానం న జపేద్వై షడక్షరమ్ ।
త్రిపుండ్రం చ రచిత్వా తు విధినా భస్మనా జపేత్ ॥
అదయో వాధమో వాపి సర్వపాపాన్వితో పి వా ।
ఉషః పాపాన్వితో వాపి మూర్ఖో వా పతితోపివా ॥
యస్మిన్ దేశే వసేన్నిత్యం భూతి శాసన సంయుతః ।
సర్వతీర్థైశ్చ క్రతుభిః సాన్నిధ్యం క్రియతే సదా ॥

త్రిసంధ్యల యందు తెల్లని భస్మతో త్రిపుండ్రమును ధరించు భక్తుడు పాపములన్నింటి నుండి విముక్తుడై, శివునితో కూడి యానందించును (20). తెల్లని భస్మతో లలాటమునందు త్రిపుండ్రమును ధరించు భక్తుడు మరణించిన తరువాత శాశ్వత లోకములను పొందును (21). భస్మ స్నానము (భస్మను ధరించుట) చేయకుండగా 'ఓం నమశ్శివాయ' మంత్రమును జపించరాదు. భస్మతో త్రిపుండ్రమును యథావిధిగా ధరించి, మంత్రమును జపించవలెను (22). దయలేని వాడు, అధముడు, పాపములనన్నిటినీ చేసిన వాడు, సూర్యోదయ కాలమునందు నిద్రించువాడు, మూర్ఖుడు, పతితుడు అయిననూ (23), విభూతిని ధరించి ఏ స్థానములో నివసించునో, అచట అన్ని తీర్థములు, క్రతువులు అతనీ సన్నిధిలో నుండును (24).

త్రిపుండ్ర సహితో జీవః పూజ్యస్సర్వై స్సురాసురైః ।
పాపాన్వితోపి శుద్ధాత్మా కిం పునః శ్రద్ధయా యుతః ॥
యస్మిన్ దేశే శివజ్ఞానీ భూతిశాసన సంయుతః ।
గతో యదృచ్ఛయాద్యాపి తస్మింస్తీర్ధాస్సమాగతాః ॥
బహునోత్ర కిముక్తేన ధార్యం భస్మ సదా బుధైః ।
లింగార్చనం సదా కార్యం జప్యో మంత్రః షడక్షరః ॥
బ్రహ్మణా విష్ణునా వాపీ రుద్రేణ మునిభిస్సురైః ।
భస్మధారణ మాహాత్మ్యం న శక్యం పరిభాషితుమ్ ॥

త్రిపుండ్రమును ధరించు జీవుడు పాపాత్ముడైననూ, దేవతలచే, రాక్షసులచే, సర్వ్యు◌్యులచే పూజనీయుడు. శ్రద్ధతో గూడిన ధర్మాత్ముని గురించి చెప్పునదేమున్నది? (25). విభూతిని ధరించు శివజ్ఞాని అనుకోకుండానైననూ ఏ స్థానమునకు వెళ్ళునో, అచట తీర్థములన్నియూ సమకూడును (26). ఈ విషయములో అధికముగా చెప్పనేల? విద్వాంసులు సదా భస్మను ధరించవలెను. లింగార్చనను చేయవలెను. 'ఓం నమశ్శివాయ' మంత్రమును జపించవలెను (27). బ్రహ్మ, విష్ణువు, రుద్రుడు, మునులు మరియు దేవతలు కూడా భస్మధారణ మహిమను వర్ణింపజాలరు (28).

ఇతి వర్ణాశ్రమాచారో లుప్త వర్ణ క్రియోపీచ ।
పాపాత్స కృత్త్రిపుండ్రస్య ధారణా తోపి ముచ్యతే ॥
యే భస్మధారణం త్యక్త్వా కర్మ కుర్వన్తి మానవాః ।
తేషాం నాస్తి వినిర్మోక్ష స్సంసారాజ్జన్మ కోటి భిః ॥
తేనాధీతం గురోస్సర్వం తేన సర్వమనుష్ఠితమ్ ।
యేన విపేణ శిరసి త్రిపుండ్రం భస్మ నా కృతమ్ ॥
యే భస్మధారిణం దృష్ట్వా నరాః కుర్వంతి తాడనమ్ ।
తేషాం చండాలతో జన్మ బ్రహ్మన్నూహ్యం విపశ్చితా ॥

వర్ణాశ్రమాచారములను పాటించువాడు. గానీ, పాటించని వాడు గాని ఒక్కసారి త్రిపుండ్రమును ధరించినచో, పాపము నుండి విముక్తుడగును (29). భస్మ ధారణను వీడి కర్మను చేయు మానవులకు కోటి జన్మలెత్తిననూ సంసారము నుండి విముక్తి లభించదు (30). ఏ విప్రుడైతే లలాటము నందు భస్మతో త్రిపుండ్రమును ధరించునో, ఆతడే గురువు వద్ద సర్వమును అధ్యయనము చేసినట్లు, సర్వకర్మలను అనుష్ఠించినట్లు అగును (31). ఓ మహర్షీ! భస్మమును ధరించు వ్యక్తిని అవమానించు మానవులకు అతి నీచమగు జన్మ లభించునని తెలియవలెను (32).

మానస్తోకేన మంత్రేణ మంత్రితం భస్మ ధారయేత్ ।

బ్రాహ్మణః క్షత్రియశ్చైవ ప్రోకేష్వంగేషు భక్తిమాన్ ॥

వైశ్య స్త్రీయంబకేనైవ శూద్రః పంచాక్ష రేణ తు ।

అన్యేషాం విధవాస్త్రీణాం విధిః ప్రోక్తశ్చ శూద్రవత్ ॥

పంచ బ్రహ్మాది మనుభిర్గృహస్థస్య విధీయతే ।

త్రియంబకేన మనునా విధిర్వై బ్రహ్మ చారిణః ॥

అఘోరేణాథ మనునా విపీనస్థవిధిః స్మృతః ।

యతిస్తు ప్రణవేనైవ త్రిపుండ్రా దీని కారయేత్ ॥

బ్రాహ్మణ క్షత్రియులు 'మానస్తోకే తనయే' అను మంత్రముతో భస్మను మంత్రించి, భక్తితో, నిర్దిష్టములైన అవయవముల యందు ధరించవలెను (33). వైశ్యుడు త్ర్యంబక మంత్రముతోను, శూద్రుడు పంచాక్షర మంత్రముతోను, భస్మను ధరించవలెను. ఇతరులు, భర్తృహీనలగు స్త్రీలు పంచాక్షరితో ధరించవలెనని విధింపబడినది (34). గృహసుడు బ్రహ్మాది అయిదు మంత్రములతో, బ్రహ్మచారి త్ర్యంబక మంత్రముతో (35), వానప్రస్థుడు అఘోరమంత్రముతో, సన్న్యాసి ఓంకారముతో త్రిపుండ్రమును ధరించవలెనని ఋషులు వాక్రుచ్చిరి (36).

అతి వర్ణాశ్రమీ నిత్యం శివోహం భావనాత్పరాత్ ।

శివయోగీ చ నీయత మీ శానేనాపి ధారయేత్॥

న త్యాజ్యం సర్వ వర్ణాశ్చ భస్మధారణ ముత్తమమ్ ।

అన్యైరపి యథా జీవైస్సదేతి శివశాసనమ్ ॥

భస్మస్నానేన యావంతః కథాస్యాంగే ప్రతిష్ఠితాః ।

తావంతి శివలింగాని తనౌ ధత్తే హి ధారకః ॥

బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యా శ్శూ ద్రాశ్చాపి చ సంకరాః ।

స్త్రియోథ విధవా బాలాః ప్రాప్తాః పాఖండిన స్తథా ॥

బ్రహ్మచారీ గృహే వన్యః సన్న్యాసీ వా ప్రతీ తథా ।

నార్యో భస్మ త్రిపుండ్రాం ముక్తా ఏవ న సంశయః ॥

సర్వకాలములయందు 'శివుడను నేనే' అను పరమభావన వలన వర్ణాశ్రమములకు అతీతుడైన శివయోగి తప్పనిసరిగా ఈశానమంత్రముతో భస్మను ధరించవలెను (37). సర్వ వర్ణముల వారేగాక, సర్వ మానవులు ఏనాడూ ఉత్తమమగు భస్మధారణను మానరాదని శివుని యాజ్ఞ (38). భస్మస్నానముచే ఎన్ని భస్మకణములు దేహమునందు ధరింపబడునో, అన్ని శివలింగములను ఆ భక్తుడు తన దేహమునందు ధరించుచున్నట్లు అగును (39). బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులు, ఇతరులు, స్త్రీలు, భర్తృహీనలు, కన్యలు, పాపాత్ములు (40), మరియు బ్రహ్మచారి, గృహస్థుడు, వానప్రస్థుడు, సన్న్యాసి, వ్రతదీక్షయందున్నవాడు మొదలగు వారందరు భస్మతో త్రిపుండ్రమును ధరించినచో, ముక్తులగుదురనుటలో సంశయము లేదు (41).

జ్ఞానతోక జ్ఞానతో వాపి వహ్నిదౌహసమం యథా ।
జ్ఞానా జోనద్ధృతం భస్మ పావయేత్సకలం నరమ్ ॥
నాశ్నీ యాజ్జలమన్న మల్ప మపి వా భస్మాక్ష ధృత్యా వినా
భుక్త్వా వాథ గృహీ వనీ పతి యతిర్వర్ణీ తథా సంకరః ।
ఏనో భుజ్ నరకం ప్రయాతి స తదా గాయత్రి జాపేన తత్
వర్ణానాం తు యతేస్తు ముఖ్య ప్రణవో జాపేన ముక్తం భవేత్ ॥
త్రిపుండ్రం యే వినిందంతి నీదంతి శివమేవ తే ।
ధారయంతి చ యే భక్త్యా ధారయంతి తమేవ తే ॥
ధీగ్భస్మ రహితం భాలం ధిగ్రామమ శివాలయమ్ ।
ధీగనీశార్చనం జన్మ ధిగ్విద్యా మశివాశ్రయామ్ ॥

తెలిసి స్పృశించినా, తెలియక స్పృశించినా, నిప్పు సమానముగా కాల్చును. అటులనే, తెలిసి గాని, తెలియకుండా గాని, భస్మను ధరించినచో, అది ఆ వ్యక్తిని పూర్ణ పవిత్రుని చేయును (42). భస్మను, రుద్రాక్షలను ధరించకుండా నీరు త్రాగరాదు. కొద్దిగానైననూ భుజించరాదు. గృహస్థుడు, వాన ప్రస్థుడు, సన్యాసి, చతుర్వర్ణముల వారు, లేక ఇతరులు ఎవరైనా గాని, అట్లు చేసినచో పాపమును భుజించినట్లగును. అట్టి పోడు నరకమును పొందును. గాయత్రీ జపముచే ఆ పాపము తొలగును. సన్యాసియైనచో ప్రణవమును జపించవలెను (43). త్రిపుండ్రమును నిందించువారు శివుని నిందించినట్లగును. దానిని భక్తితో ధరించువారు శివుని ధరించినట్లగును (44). భస్మలేని లలాటము, శివాలయములేని గ్రామము, శివుని పూజించని జన్మ మరియు శివ సంబంధములేని విద్య నిందనీయములు (45).

యే నిందంతీ మహేశ్వరం త్రిజగతా మాధారభూతం హరం యే
నిందంతి త్రిపుండ్రధారణకరం దోషస్తు తద్దర్శనే ।
తే వై సంకర సూకరా సుర ఖరశ్వక్రోష్టు కీటోపమా జాతా ఏవ భవంతి
పాపపరమాస్తే నారకాః కేవలమ్ ॥
తే దృష్ట్వా శశిభాస్కరో నిశి దినే స్వప్నేది నో కేవలం పశ్యంతు శ్రుతి
రుద్రసూక్త జపతో ముచ్యత తేనాదృతాః ।
సత్సం భాషణతో భవేద్ధి నరకం నీస్తారవానాస్థితం యే భస్మాది
విధారణం హి పురుషం నిందంతి మందా హి తే ॥
న తాంత్రికస్త్వధికృతో నోర్ధ్వపుండ్రధరో మునే ।
సంతప్త చక్ర చిహోత్ర శివయల్లే బహిష్కృతః ॥
తత్రైతే బహవో లోకా బృహజ్జాబాల చోదితాః ।
తే విచార్యాః ప్రయత్నేన తతో భస్మరతో భవేత్ ॥

ముల్లోకములకు ఆధారమైన, పాపహరుడగు మహేశ్వరునీ, త్రిపుండ్రమును ధరించు వా◌ానిని ఎవరు దూషిస్తారో, అట్టి వారిని చూచినచో దోషము కలుగును, ఆ పాపాత్ములు నరకము ననుభవించి, పంది, రాక్షసుడు, గాడిద, కుక్క, నక్క, కీటకము మొదలగు జన్మలను పొందెదరు (46). వారు పగలు

సూర్యుని, రాత్రి చంద్రుని చూడలేని అంధుల వంటివారు. వారు స్వప్నములో నైననూ వేదమునందలి రుద్రసూక్తమును జపించినచో అది వానిని రక్షించి మోక్షమునొసంగును. సత్పురుషులతో సంభాషించు మానవుడు నరకమును దాటివేయును. భస్మను ధరించు వ్యక్తిని నిందించువారు మూర్ఖులు (47). ఓ మహర్షీ! తాంత్రికునకు, ఊర్ధ్వ పుండ్రమును ధరించువానికి, కాల్చిన ఇనుముతో శరీరముపై చక్రాంకితము వేసుకున్న వారికి శివయజ్ఞము నందు అధికారము లేదుగాన, వారు బహిష్కరింపబడుదురు (48). మానవుడు బృహజ్జాబాలో పనిషత్లోని వివిధ మంత్రములను శ్రద్ధతో విచారణ చేసినచో, భస్మధారణ యందు అనురక్తి కలుగును (49).

యచ్చందనైశ్చందనకుపి మిశ్రం ధార్యం హి భస్మైవ త్రిపుండ్ర భస్మనా ।
విభూతి భాలోపరి కించ నాపి ధార్యం సదా నో యది సంతి బుద్ధయః ॥
స్త్రీ బిస్త్రీ పుండ్ర మలకావధి ధారణీయం భస్మ ద్విజాదిభిరథో విధవాభిరేవమ్ ।
తద్వృత్సదాశ్రమవతాం విశదా విభూతిః ధార్యాపవర్గ ఫలదా సకలాఘహంత్రీ ॥
త్రిపుండ్రం కురుతే యస్తు భస్మనా విధిపూర్వకమ్ ।
మహాపాతక సంఘాతైర్ముచ్యతే చోపపాతకై ॥
బ్రహ్మచారీ గృహస్థో వా వానప్రస్థా థవా యతిః ।
బ్రహ్మక్షత్రాశ్చ వీట్ శూద్రాస్తథాన్యే పతితాధమాః ॥
ఉద్ధూలనం త్రిపుండ్రం చ ధృత్వా శుద్ధా భవంతి చ ।
భస్మనో విధినా సమ్యక్ పాపరాశిం విహాయ చ ॥

గంధమును ధరించ గోరువారు దానిని భస్మయందు కలిపి త్రిపుండ్రమును ధరించవలెను. విభూతిని లలాటమునందు ధరించి, దానిపైన మరియొక పదార్థమును ధరించరాదు. అట్లు ధరించువారు మూర్ఖులు (50). స్త్రీలు ముంగురులు ఉండు స్థానము వరకు లలాటము నందు త్రిపుండ్రమును ధరించవలెను. ద్విజులు, ఇతరులు, మరియు భర్తృహీనలగు స్త్రీలు ఇదే తీరున భస్మను ధరించవలెను. భస్మ పాపములనన్నిటినీ పోగొట్టి, మోక్షఫలమునిచ్చును (51). భస్మతో యథావిధిగా త్రిపుండ్రమును ధరించు మానవుడు మహా పాతకముల సమూహముల నుండియు, మరియు ఉపపాతకముల నుండియు విముక్తిని పొందును (52). బ్రహ్మచారి, గృహస్థుడు, వానప్రస్థుడు, మరియు యతి, బ్రాహ్మణ క్షత్రియ వైశ్యశూద్రులు, మరియు పతితులు, అధములు (53) భస్మతో శరీరావయవముల యందు లేపమును, లలాటము నందు త్రిపుండ్రమును ధరించినచో, పరిశుద్ధులగుదురు. భస్మధారణ విధి పాపరాశులను పూర్తిగా తొలగించును (54).

భస్మధారీ విశేషేణ స్త్రీ గోహత్యాదిపాతకైః ।
వీరహత్యాశ్వహత్యాభ్యాం ముచ్యతే నాత్ర సంశయః ॥
పరద్రవ్యాపహరణం పరదారాభి మర్శనమ్ ।
పరనిందా పరక్షేత్రహరణం పరపీడనమ్ ॥
సస్యారామాదిహరణం గృహదాహాది కర్మ చ ।
గో హిరణ్య మహిష్యాది తిలకంబల వాససామ్ ॥
అన్నధాన్య జలాదీనాం నీ చేభ్యశ్చ పరిగ్రహః ।
దశవేశ్యా మతంగీషు వృషలీషు నటీషు చ ॥
రజస్వలాసు కన్యాసు విధవాసు చ మైథునమ్ ।
మాంస చర్మరసాదీనాం లవణస్య చ విక్రయః ॥
పైశున్యం కూటవాదశ్చ సాక్షి మిథ్యా ఖిలాషిణామ్ ।
ఏవమాదీన్య సంఖ్యాని పాపాని వివిధాని చ ॥
సద్య ఏవ వినశ్యంతి త్రిపుండ్రస్య చ ధారణాత్ ।

భస్మమును ధరించు భక్తుడు స్త్రీహత్య, గోహత్య, వీరపురుష హత్య, అశ్వహత్య ఇత్యాది పాతకముల నుండి విముక్తుడగును. సందేహము లేదు (55). ఇతరుల ధనమును అపహరించుట, పరునీ భార్యను కామించుట, ఇతరులను నిందించుట, ఇతరుల భూమిని అపహరించుట, ఇతరులను పీడించుట (56), పంట, గృహము ఇత్యాదుల నపహరించుట, ఇళ్లను తగులబెట్టుట, నీచుల నుండి గోవు, బంగారము, గేదె, నువ్వులు, కంబళీ, వస్త్రము (57), అన్నము, ధాన్యము, నీరు మొదలగు వాటిని స్వీకరించుట, వేశ్యలు, అవివాహితలు, నాట్యకత్తెలు (58), రజస్వలలు, భర్తృహీనలు అగు స్త్రీలతో సంభోగించుట, మాంసము, చర్మము, పాదరసము, ఉప్పు మొదలగు వాటిని అమ్ముట (59), కొండెములను చెప్పుట, కూట సాక్ష్యమును చెప్పుట, చెప్పించుట మొదలగు వివిధములైన లెక్కలేనన్ని పాపములు (60) త్రిపుండ్రమును ధరించినచో వెనువెంటనే నశించును.

శివద్రవ్యాపహరణం శివనిందా చ కుత్రచిత్ ॥
నిందా చ శివభక్తానాం ప్రాయశ్చిత్తై ర్న శుధ్యతి ।
రుద్రాక్షం యస్య గాత్రేషు లలాటే చ త్రిపుండ్రకమ్ ॥
స చాండాలోకపి సంపూజ్య స్సర్వ వర్ణో త్తమోత్తమః ।
యాని తీర్థాని లో కే కస్మిన్ గంగాద్యా స్సరితశ్చ యాః ॥
స్నాతో భవతి సర్వత్ర లలాటే యస్త్రి పుండ్రకమ్ ।
సప్తకోటి మహామంత్రాః పంచాక్షర పురస్సరాః ॥
తథాన్యే కోటిశో మంత్రాశ్శైవ కైవల్య హేతవః ।
అన్యే మంత్రి శ్చ దేవానాం సర్వ సౌఖ్య కరా మునే ॥
తే సర్వే తస్య వశ్యాస్స్యు ర్యో బిభర్తి త్రిపుండ్రకమ్ ।

శివ ధనమును అపహరించుట, శివుని నిందించుట (61), శివభక్తులను నిందించుట అను పాపములకు ప్రాయశ్చిత్తము లేదు. ఎవని లలాటమునందు త్రిపుండ్రము ఉండునో (62), వానిని, ఏ వర్ణమువాడైననూ, అన్ని వర్ణములలో శ్రేష్ఠమైన వానినిగా పూజింపవలెను. లలాటమునందు త్రిపుండ్రమును ధరించు భక్తుడు ఈ లోకములో గల గంగాది తీర్థములన్నిటియందు (63) స్నానము చేసిన ఫలమును పొందును. ఓ మహర్షీ! పంచాక్షరి ఇత్యాది ఏడు కోట్ల మహామంత్రములు (64), మోక్షదాయకములగు కోట్లాది ఇతర మంత్రములు, మరియు సుఖములనన్నిటినీ ఒసంగు ఇతర దేవతా మంత్రములు (65), త్రిపుండ్రమును ధరించువానికి వశమగును.

సహస్రం పూర్వజాతానాం సహస్రం జనయిష్యతామ్ ॥

స్వ వంశ జానాం జ్ఞాతీనా ముద్ధరేద్యి పుండ్రకృతి ।

ఇహ భుక్త్వా ఖిలాన్ భోగాన్ దీర్ఘాయుర్వ్యాధివర్జితః ॥

జీవితాంతే చ మరణం సుఖేనైవ ప్రపద్యతే ।

అష్టైశ్వర్య గుణోపేతం ప్రాప్య దివ్యవపుశ్శివమ్ ॥

దివ్యం విమానమారుహ్య దివ్య త్రిదశసేవితమ్ ।

విద్యాధరాణాం సర్వేషాం గంధర్వాణాం మహౌజసామ్ ॥

ఇంద్రాదిలోకపాలానాం లోకేషు చ యథాక్రమమ్ ।

భుక్త్వా భోగాన్ సువిపులాన్ ప్రజేశానాం పదేషు చ ॥

త్రిపుండ్రమును ధరించువాడు తన వంశములో వేయి పూర్వ తరములకు, వేయి రా◌ాబోవు తరములకు చెందు (66) జ్ఞాతులను ఉద్ధరించును, అట్టివాడు ఈ లోకములో దీర్ఘాయుర్దాయమును కలిగి, వ్యాధులు లేనివాడై, భోగములనన్నిటినీ అనుభవించి (67), ఆయుర్దాయము పూర్తి అయిన తరువాత అనాయాస మరణమును పొందును. తరువాత ఆ భక్తుడు అష్టైశ్వర్యములతో, గుణములతో కూడిన మంగళకరమగు దివ్యదేహమును పొంది (68), దేవతా విమానమునధిరోహించి, దేవతలచే సేవింపబడుచున్నవాడై, విద్యాధరులు, తేజశ్శాలురగు గంధర్వులు, ఇంద్రుడు మొదలగు దిక్పాలకులు మొదలగు దేవతల లోకములలో వరుసగా విస్తృతమగు భోగములననుభవించి, ప్రజాపతుల లోకములను పొందును (70).

బ్రహ్మణః పదమాసాద్య తత్ర కన్యాశతం రమేత్ ।

తత్ర బ్రహ్మాయుషో మానం భుక్త్వా భోగాననేకశః ॥

విష్ణోః లోకే లభేద్భోగం యావద్బ్రహ్మ శతాత్యయః ।

శివలోకం తతః ప్రాప్య లభేష్టం కామమక్షయమ్ ॥

శివసాయుజ్యమాప్నోతి సంశయో నాత్ర జాయతే ।

సర్వోప నిషదాం సారం సమాలోక్య ముహుర్ముహుః ॥

ఇద మేవ హి నిర్ణీతం పరం శ్రేయస్త్రి పుండ్రకమ్ ।

ఆతడు బ్రహ్మలోకమును పొంది వందమంది కన్యలతో రమించును. అచట బ్రహ్మ యొక్క ఆయుర్దాయమునకు సమమగు కాలము అనేక భోగములననుభవించి (71), విష్ణులోకమును పొంది, వంద బ్రహ్మలు గతించు వరకు భోగములను పొందును. తరువాత శివలోకమును పొంది, క్షయము లేని అభీష్టములననుభవించి (72), శివసాయుజ్యమును పొందును. దీనిలో సందేహము లేదు. ఉపనిషత్తులనన్నింటినీ అనేక పర్యాయములు పరిశీలించగా (73), త్రిపుండ్రము సర్వ శ్రేష్ఠమగు శ్రేయస్సాధనమని వాటి సారముగా నిర్ణయింపబడినది.

విభూతిం నిందతే యో వై బ్రాహ్మణస్సోన్య జాతకః ॥

యాతి చ నరకే ఘోరే యావద్బ్రహ్మా చతుర్ముఖః ।

శ్రాద్ధే యజ్ఞే జపే హోమే వైశ్వదేవే సురార్చనే ॥

ధృత త్రిపుండ్రః పూతాత్మా మృత్యుం జయతి మానవః ।

జలస్నానం మలత్యాగే భస్మ స్నానం సదా శుచి ॥

మంత్ర స్నానం హరేత్పాపం జ్ఞానస్నానే పరం పదమ్ ।

సర్వ తీర్థేషు యత్పుణ్యం సర్వతీర్థేషు యత్ ఫలమ్ ॥

తత్ఫలం సమవాప్నోతి భస్మస్నానకరో నరః ।

భస్మస్నానం పరం తీర్థం గంగాస్నానం దినే దినే ॥

భస్మరూపీ శివస్సాక్షాద్భస్మ త్రైలోక్య పావనమ్ ।

బ్రాహ్మణుడు గానీ, ఇతరుడు గాని విభూతిని నిందించినచో (74), చతుర్ముఖ బ్రహ్మ ఉన్నంత వరకు ఘోరనరకములో నుండును. శ్రాద్ధము, యజ్ఞము, జపము, హోమము, వైశ్వదేవము, దేవపూజ అను వాటియందు (75) త్రిపుండ్రమును ధరించు మానవుడు పవిత్రమగు అంతఃకరణము గలవాడై, మృత్యువును జయించును.. కాలకృత్యముల తరువాత నీటితో స్నానమును చేయవలెను. భస్మస్నానము (భస్మను ధరించుట) ను చేయు వ్యక్తి సదా శుచి గలవాడగును (76), మంత్రస్నానము (మంత్రజపము) పాపమును పోగొట్టును. జ్ఞాన స్నానము (జ్ఞాన ప్రాప్తి) వలన మోక్షము లభించును. భస్మ స్నానమును చేయు వ్యక్తి సర్వ తీర్థముల యందు గల పుణ్యమును, ఫలమును (77) పొందగలును. భస్మ స్నానము పవిత్ర తీర్థస్నానముతో సమానమైనది. నిత్యము భస్మను ధరించుట వలన నిత్యము గంగా స్నానమును చేసిన ఫలము లభించును (78). శివుడు స్వయముగా భస్మరూపమును ధరించి యుండును. భస్మ ముల్లోకములను పవిత్రము జేయును.

న తత్ స్నానం న తద్ధ్యానం తద్దానం జపో న సః ॥

త్రిపుండ్రేణ వినా యేన విప్రేణ యదనుష్ఠితమ్ ।

వానప్రస్థస్య కన్యానాం దీక్షాహీన నృణాం తథా ॥

మధ్యాహ్నే త్రార్ఘ్లైర్యుక్తం పరతో జలవర్జితమ్ ।

ఏవం త్రిపుండ్రం యః కుర్యాన్నిత్యం నియత మానసః ॥

శివభక్తస్స విజ్ఞేయో భుక్తిం ముక్తిం చ విందతి ।

యస్యాంగే నైవ రుద్రాక్ష ఏకోకపి బహుపుణ్యదః ॥

తస్య జన్మ నిరర్థ స్స్యాత్ త్రిపుండ్రరహితో యది ।

త్రిపుండ్రమును ధరించకుండగా విప్రుడు చేయు తీర్థ స్నానము స్నానము కాదు, ధ్యానము ధ్యానము కాదు, దానము దానము కాదు, జపము జపము కాదు (79). వానప్రస్థుడు, కన్యలు, దీక్షలేని మానవులు (80) మధ్యాహ్నమునకు ముందు జలముతో కలిపి, తరువాత జలము లేకుండగా భస్మను ధరించవలెను. ఈ విధముగా మనస్సును నియమించి నిత్యము త్రిపుండ్రమును ధరించు మానవుడే (81) శివభక్తుడని తెలియవలెను. ఆతడు భుక్తిని, ముక్తిని పొందును. గొప్ప పుణ్యమునిచ్చే రుద్రాక్ష ఒక్కటియైననూ దేహము నందు లేని వానికి (82), త్రిపుండ్రమును ధరించని వానికి జన్మ వ్యర్థము.

ఏవం త్రిపుండ్రమాహాత్మ్యం సమాసాత్కథితం మయా ॥

రహస్యం సర్వజంతూనాం గో పనీయమిదం త్వయా ।

తిసో రేఖా భవంత్యేవ స్థానేషు ముని పుంగవాః ॥

లలాటాదిషు సర్వేషు యథోక్తేషు బుధైర్మునే ।

భ్రువోర్మధ్యం సమారభ్య యావదంతో భవేద్భ్రువోః ॥

తావత్ప్రమాణం సంధర్యం లలాటే చ త్రిపుండ్రకమ్ ।

మధ్య మానామీలాంగుల్యా మధ్యే తు ప్రతిలోమతః ॥

అంగుష్ఠేన కృతా రేఖా త్రిపుండ్రఖ్యాభిధీయతే ।

మధ్యేం గులిభిరాదాయ తిస్సృభిర్భస్మ యత్నతః ॥

త్రిపుండ్రం ధారయేద్భక్త్యా భుక్తి ముక్తి ప్రదం పరమ్ ।

ఇంతవరకు నేను త్రిపుండ్ర మహిమను సంగ్రహముగా చెప్పితిని (83). ఇది అందరికీ తెలిసేది కాదు. దీనిని నీవు రహస్యముగా నుంచవలెను. ఓ మునిశ్రేష్ఠులారా! మహర్షులచే నిర్దిష్టమైన లలాటము మొదలగు స్థానములన్నింటిలో మూడు రేఖలు ఉండునట్లు భస్మను ధరించవలెను (84). లలాటమునందు కనుబొమల మధ్య నుండి కనుబొమల అంతము వరకు త్రిపుండ్రమును ధరించవలెను. మధ్య వ్రేలు, మరియు అనామికతో భస్మమును ధరించి, ఆ రేఖల మధ్యలో విలోమముగా (86) బొటన వేలితో మరియొక రేఖను ధరించినచో, దానికి త్రిపుండ్రమని పేరు. లేదా, మూడు వేళ్ళతో భస్మను త్రిపుండ్ర రూపముగా ధరించవచ్చును (87). భక్తితో త్రిపుండ్రమును ధరించు వానికి భుక్తి, ముక్తి లభించును.

తిసృణామపి రేఖానాం ప్రత్యేకం నవ దేవతాః ॥
సర్వత్రాంగేషు తా వక్ష్యే సావధానతయా శృణు ।
అకారో గార్హపత్యాగ్ని ర్భూ ధర్మశ్చ రజో గుణః ॥
ఋగ్వేదశ్చ క్రియాశక్తిః ప్రాతస్సవనమేవ చ ।
మహాదేవశ్చ రేఖాయాః ప్రథమాయాశ్చ దేవతాః ।
విజ్ఞేయా ముని శార్దూలాశివ దీక్షా పరాయణ్ణైః ॥
ఉకారో దక్షిణాగ్నిశ్చ నభస్తత్వం యజుస్తథా ।
మధ్యందినం చ సవనమిచ్ఛా శక్త్యంతరాత్మ కౌ ॥
మహేశ్వరశ్చ రేఖాయా ద్వితీయాయాశ్చ దేవతా ।
విజ్ఞేయా ముని శార్దూల శివదీక్షాపరాయణైః ॥

శరీరమంతటా ఉండే ఈ మూడు రేఖలలో ప్రతి రేఖకు తొమ్మిది దేవతలు గలరు (88). ఆ వివరములను చెప్పెదను. శ్రద్ధగా వినుడు. ఓ మునిశ్రేష్ఠులారా! అకారము, గార్హపత్యాగ్ని, భూమి, ధర్మము, రజోగుణము (89), ఋగ్వేదము, క్రియాశక్తి, ప్రాతస్సవనము, మరియు మహా దేవుడు మొదటి రేఖకు దేవతలు అని శివదీక్షా పరాయణులు తెలియవలెను (90). ఓ మునిశ్రేష్ఠా! ఉకారము, దక్షిణాగ్ని, ఆకాశతత్త్వము, యజుర్వేదము, మాధ్యందిన సవనము, ఇచ్ఛాశక్తి, అంతరాత్మ (91) మరియు మహేశ్వరుడు రెండవ రేఖకు దేవతలనీ శివదీక్షా పరాయణులు తెలియవలెను (92).

మకారాహవనీయౌ చ పరమాత్మా తమోదివౌ ।
జ్ఞానశక్తి స్సామవేద స్తృతీయం సవనం తథా ॥
శివశ్చైవ చ రేఖాయాస్తృతీయాయాశ్చ దేవతా ।
విజ్ఞేయా మునీశార్దూల శివదీక్షా పరాయణ్ణైః ॥
ఏవం నిత్యం నమస్కృత్య సద్భక్త్యా స్థానదేవతాః ।
త్రిపుండ్రం ధారయేచ్ఛుచ్ భుక్తిం ముక్తిం చ విందతి ॥
ఇత్యుక్తాః స్థానదేవాశ్చ సర్వాంగేషు మునీశ్వర ।
తేషాం సంబంధితో భక్త్యా స్థానానీ శృణు సాంప్రతమ్ ॥

ఓ మునిశ్రేష్ఠా! మకారము, ఆహవనీయము, పరమాత్మ తమోగుణము, ద్యులోకము, జ్ఞానశక్తి, సామవేదము, తృతీయ సవనము (93), మరియు శివుడు మూడవ రేఖకు దేవతలని శివ దీక్షా పరాయణులు తెలుసుకొనవలెను (94). ఈ విధముగా స్థాన దేవతలకు నిత్యము భక్తితో నమస్కరించి, శుద్ధుడై త్రిపుండ్రమును ధరించు భక్తుడు భుక్తిని, ముక్తిని కూడ పొందును (95). ఓ మునిశ్రేష్ఠా! నేను ఇంతవరకు వివిధ అవయవముల స్థాన దేవతలను గురించి చెప్పితిని. ఆ స్థానముల వివరముల నిప్పుడు చెప్పెదను. భక్తితో వినుము (96).

ద్వాత్రింశత్ స్థానకే వార్ధం షోడశస్థానకేపి చ ।

అష్టస్థానే తథా చైవ పంచస్థానేపి వా న్యసేత్ ॥

ఉత్తమాంగే లలాటే చ కర్ణయోర్నేత్రయోస్తథా ।

నాసా వక్త్ర గ లేష్వేవం హస్తద్వయ అతః పరమ్ ॥

కూర్పరే మణిబంధే చ హృదయే పార్శ్వయోర్ద్వయోః ।

నా భౌ ముష్కద్వయే చైవ మూర్వో ర్థులే చ జానుని ॥

జంఘాద్వయే పదద్వంద్వే ద్వాత్రింశత్ స్థానముత్తమమ్ ।

ముప్పది రెండు, పదునారు, ఎనిమిది, లేదా ఐదు స్థానములలో భస్మను ధరించవలెను (97). శిరస్సు, లలాటము, చెవులు, కన్నులు, ముక్కు, నోరు, కంఠము, రెండు చేతులు (98), మోచేతులు, మణికట్టు, హృదయము, రెండు పార్శ్వములు, నాభి, గుహ్యము, ఊరువులు, మోకాళ్ళు, పిక్కలు (99) మోకాలి క్రింది భాగము, రెండు పాదములు వెరసి ముప్పది రెండు ఉత్తమ స్థానములలో భస్మను ధరించవలెను.

అగ్న్యబ్ భూవాయుదిద్దేశ దిక్పాలాన్ వసుభిస్సహ ॥

ధరా ధ్రువశ్చ సోమశ్చ ఆప్ప వానిలోకనలః ।

ప్రత్యూషశ్చ ప్రభాసశ్చ వసవోకష్ట ప్రకీర్తితాః ॥

ఏతేషాం నామమాత్రేణ త్రిపుండ్రం ధారయేద్బుధః ।

కుర్యాద్వా షోడశస్థానే త్రిపుండ్రం తు సమాహితః ॥

అగ్ని, జలము, భూమి, వాయువు, దిక్కులు, దిక్పాలకులు మరియు ఎనమండుగురు వస్తువులను (100) ఆయా నామములతో స్మరించి, విద్వాంసులు త్రిపుండ్రమును ధరించవలెను. ధర, ధ్రువుడు, సోముడు, జలాధిష్టాన దేవత, అగ్ని, వాయువు, ప్రత్యూషుడు, ప్రభాసుడు అనువారు అష్టవసువులనబడుదురు (101). భక్తుడు శ్రద్ధతో త్రిపుండ్రమును పదునారు స్థానములలో ధరించవలెను (102).

శీర్షకే చ లలాటే చ కంఠే చాంసద్వయే భుజే ।

కూర్పరే మణి బంధే చ హృదయే నాభిపార్శ్వకే ॥

పృణే చైవం ప్రతిష్టాయ యజేత్త త్రాశ్వి దైవతే ।

శివం శక్తిం తథా రుద్రమీశం నారదమేవ చ ॥

వామాదినవశక్తీశ్చ ఏతాః షోడశదేవతాః ।

నాసత్యో దస్రకశ్చైవ అశ్వినౌ ద్వౌ ప్రకీర్తితే ॥

తల, లలాటము, కంఠము, రెండు భుజస్కంధములు, రెండు భుజములు, రెండు మోచేతులు, రెండు మణికట్టులు, హృదయము, నాభి, రెండు పార్శ్వములు (103), వెనుక భాగము అను స్థానములలో భస్మను ధరించవలెను. ఆ స్థానములలో అశ్వినీ దేవతలు, శివుడు, శక్తి, రుద్రుడు, ఈశుడు, నారదుడు (104), వామా మొదలగు నవశక్తులు వెరసి పదునారు దేవతలను భావన చేయవలెను. నాసత్యుడు, దస్రుడు అను దేవతలకు అశ్వినీ దేవతలని పేరు (105).

అథవా మూర్ధ్ని కేశే చ కర్ణయోర్వదనే తథా ।

బాహుద్వయే చ హృదయే నాభ్యామూరుయగే తథా ॥

జానుద్వయే చ పదయోః పృష్ఠభాగే చ షోడశ ।

శివశ్చంద్రశ్చ రుద్రః కో విఘ్నేశో విష్ణురేవ వా ॥

శ్రీశ్చైవ హృదయే శంభు స్తథా నాభౌ ప్రజాపతిః ।

నాగశ్చ నాగకన్యాశ్చ ఉభయోర్ ఋషి కన్యకాః ॥

పాదయోశ్చ సముద్రాశ్చ తీర్థాః పృష్ఠ విశాలతః ।

ఇత్యేవ షోడశస్థాన మథోచ్యతే ॥

పదునారు స్థానములను, దేవతలను మరియొక విధముగా చెప్పవచ్చును. శిరస్సు, కేశములు, రెండు చెవులు, ముఖము, రెండు బాహువులు, హృదయము, నాభి, రెండు ఊరువులు (106), రెండు మోకాళ్లు, రెండు పాదములు, వెనుక భాగము అను పదునారు స్థానములలో భస్మను ధరించవలెను. ఈ స్థానముల యందు క్రమముగా శివుడు, చంద్రుడు, రుద్రుడు, బ్రహ్మ, విఘ్నేశ్వరుడు, విష్ణువు (107), లక్ష్మి, శంభువు, ప్రజాపతి, నాగదేవత, ఇద్దరు నాగకన్యలు, ఇద్దరు ఋషికన్యలు (108), సముద్రము, తీర్థములు గలవు (109).

గుహ్యస్థానం లలాటశ్చ కర్ణద్వయమనుత్తమమ్ ।

అంసయుగ్మం చ హృదయం నా భిరిత్యేవమష్టకమ్ ॥

బ్రహ్మా చ ఋషయస్సప్త దేవతాశ్చ ప్రకీర్తితాః ।

ఇత్యేవం తు సముద్దిష్టం భస్మవిద్భిర్మునీశ్వరాః ॥

అథవా మస్తకం బాహూ హృదయం నాభిరేవ చ ।

పంచస్థానాన్యమూస్యాహుర్ధారణే భస్మజ్ఞినాః ॥

యథా సంభవనం కుర్యాద్దేశ కాలాద్య పేక్షయా ।

ఉద్ధూలనే ప్యశక్తశ్చ త్రిపుండ్రా దీని కారయేత్ ॥

గుహ్యము, లలాటము, రెండు చెవులు, రెండు భుజములు, హృదయము, నాభి అనే ఎనిమిది స్థానములలో భస్మను ధరించవలెను (110). ఓ మహర్షులారా! ఆ స్థానములకు బ్రహ్మ, సప్తర్షులు దేవతలని భస్మజ్ఞానము గల ఋషులు చెప్పియున్నారు (111). లేదా, శిరస్సు, రెండు బాహువులు, హృదయము, నాభి అను అయిదు స్థానములలో భస్మను ధరించవచ్చును (112). దేశకాలముల ననుసరించి భక్తుడు యథాసంభవముగా భస్మను ధరించవచ్చును. భస్మతో అంగలేపనము చేయుటలో అశక్తుడైన భక్తుడు త్రిపుండ్రమును ధరించవలెను (113).

త్రినేత్రం త్రిగుణాధారం త్రిదేవ జనకం శివమ్ ।
స్మరన్నమశ్శివాయేతి లలాటే తు త్రిపుండ్రకమ్ ॥ ।
ఈ శాభ్యాం నమ ఇత్యుక్త్వా పార్శ్వయోశ్చ త్రిపుండ్రకమ్ ।
బీజాభ్యాం నమ ఇత్యుక్త్వా ధారయేత్తు ప్రకోష్ఠయోః ॥
కుర్యాదధః పితృభ్యాం చ ఉమేశాభ్యాం తథోపరి ।
భీమాయేతి తతః పృష్ఠే శిరసః పశ్చిమే తథా ॥
ఇతి శ్రీ శివ మహాపురాణే విద్యేశ్వర సంహితాయాం భస్మధారణవర్ణనం నామ చతుర్వింశోధ్యాయః ॥

ముక్కంటి, త్రిగుణాత్మక ప్రకృతికి ఆశ్రయము, బ్రహ్మ విష్ణు రుద్రులకు తండ్రిరి యగు శివుని 'నమశ్శివాయ' అని స్మరించి, లలాటమునందు త్రిపుండ్రమును ధరించవలెను (114). 'ఈశాభ్యాం నమః' అని ఉచ్చరించి పార్శ్వములయందు, 'బీజాభ్యాం నమః' అని ముంజేతులయందు (115), 'పితృభ్యాం నమ' అని శరీరములోని క్రింది అవయవముల యందు, 'ఉమేశాభ్యాం నమః' అని శరీరము యొక్క పై భాగము నందు, 'భీమాయ నమః' అని పలికి శిరస్సునకు వెనుక భాగమునందు భస్మను ధరించవలెను (116).

శ్రీ శివ మహాపురాణములోని విద్యేశ్వర సంహిత యందు భస్మధారణ వర్ణనము అనే ఇరువది నాలుగవ అధ్యాయము సమాప్తము.

25 - రుద్రాక్ష మాహాత్మ్యము

సూత ఉవాచ ।

శౌనకర్షే మహాప్రాజ్ఞ శివరూప మహాపతే ।

శృణు రుద్రాక్ష మాహాత్మ్యం సమాసాత్కథయామ్యహమ్ ॥

శివప్రియతమో జ్ఞేయో రుద్రాక్షః పరపావనః ।

దర్శనాత్ స్పర్శనా జ్జాప్యాత్సర్వ పాపహరస్స్మృతః ॥

పురా రుద్రాక్ష మహిమా దేవ్య గ్రే కథతో మునే ।

లోకోపకరణార్థాయ శివేన పరమాత్మనా ॥

సూతుడిట్లు పలికెను -

శౌనక మహర్షీ! నీవు గొప్ప జ్ఞానివి. శివ స్వరూపుడవు. గొప్పవారిలో గొప్పవాడివి. నేను రుద్రాక్ష మహిమను సంగ్రహముగా చెప్పెదను. వినుము (1), మిక్కిలి పవిత్రమగు రుద్రాక్ష శివునకు ఎంతయూ ప్రియమైనది. రుద్రాక్షను చూచినో, స్పృశించినా, మాలతో జపము చేసినా పాపములన్నియు తొలగునని ఋషులు చెప్పిరి (2). ఓ మహర్షీ! పూర్వము శివపరమాత్మ లోకోపకారము కొరకై పార్వతి దేవికి రుద్రాక్ష మహిమను చెప్పియున్నాడు (3).

శృణు దేవి మహేశాని రుద్రాక్ష మహిమాం శివే ।

కథయామి తవ ప్రీత్యా భక్తానాం హితకామ్య యా ॥

దివ్య వర్ష సహస్రాణి మహేశాని పునః పురా ।

తపః ప్రకుర్వతస్త్రస్తం మనస్సంయమ్య వై మమ ॥

స్వతంత్రేణ పరేశేన లోకోపకృతి కారణా ।

లీలయా పరమేశాని చక్షురున్మీలితం మయా ॥

పుటాభ్యాం చారు చక్షుర్భ్యాం పతితా జలబిందవః ।

తత్రా శ్రు బిందవో జాతా వృక్షా రుద్రాక్ష సంజ్ఞ కాః ॥

ఓ మహేశానీ! దేవీ! శివే! భక్తుల హితమును గోరి, నేను నీకు ప్రీతితో రుద్రాక్షష మహిమను చేప్పెదను వినుము (4). ఓ మహేశ్వరీ! పూర్వము నేను వేలాది దివ్య సంవత్సరములు సంయమముతో తపస్సు చేయుచుండగా, నా మనస్సు భయపడినది (5) హే పరమేశ్వరి! పరమేశ్వరుడు, స్వతంత్రుడు, లోకములకు ఉపకారమును చేయువాడునగు నేను లీలగా నేత్రములను తెరచితిని (6). సు ఆ నేత్ర పుటముల నుండి నీటి బిందువులు జారినవి. ఆ కన్నీటి బిందువులే రుద్రాక్ష అను పేరు గల వృక్షములైనవి (7).

స్థావరత్వమను ప్రాప్య భక్తానుగ్రహకారణాత్ ।
తే దత్తా విష్ణు భక్తీ భ్యశ్చతుర్వర్ణేభ్య ఏవ చ ॥
భూమౌ గౌండో ధ్భవాంశ్చక్రే రుద్రాక్షాన్ శివవల్లభాన్ ।
మథురాయామయోధ్యాయాం లంకాయాం మలయే తథా ॥
సహ్యాద్రౌ చ తథా కాశ్యాం దశేష్వన్యేషు వా తథా ।
పరానసహ్యాపాపౌఘభేదనాన్ శ్రుతినో దనాన్ ॥
బ్రాహ్మణాః క్షత్రియా వైశ్యా శ్శూ ద్రా జాతా మమాజ్ఞయా ।
రుద్రాక్షాస్తా పృథివ్యాం తు తజ్జాతీయాశ్శుభాక్ష కాః ॥

ఆ కన్నీటి బిందువులు భక్తుల అనుగ్రహము కొరకై వృక్షరూపమును పొందినవి. ఆ రుద్రాక్షలను శివుడు విష్ణు భక్తులకే గాక సర్వవర్ణముల వారికి ఇచ్చెను (8). శివునకు ప్రీతికరములగు రుద్రాక్షలు భూలోకములో గౌడ దేశమునందు పుట్టినవి. శివుడు వాటిని మథుర, అయోధ్య, లంక, మలయ (9) సహ్య పర్వతములు, కాశీ మాత్రమే గాక, ఇంకనూ పది స్థానములలో లభ్యమగునట్లు చేసెను. వేద సమ్మతములగు రుద్రాక్షలు శ్రేష్ఠమైనవి, సహింప శక్యము కాని పాప సమూహములను నశింపజేయును (10). నా ఆజ్ఞచే ఈ శుభకరములగు రుద్రాక్షలు భూలోకములో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అనే నాల్గు భేదములతో ప్రవర్తిల్లుచున్నవి (11).

శ్వేతరక్తాః పీతకృష్ణా వర్ణాజ్ఞేయాః క్రమాద్బుధైః ।
స్వజాతీయం నృభిర్ధార్యం రుద్రాక్షం వర్ణతః క్రమాత్ ॥
వర్ణిస్తు తత్ఫలం ధార్యం భుక్తిముక్తి ఫలేపు భిః ।
శివ భక్తిర్విశేషేణ శివయోః ప్రీతయే సదా ॥
ధాత్రీఫల ప్రమాణం యచ్ఛేష్టమేతదుదాహృతమ్ ।
బదరీఫల మాత్రం తు మధ్యమం సం ప్రకీర్తితమ్ ॥
అధమం చణమాత్రం స్యాత్ర క్రియేషా పరో చ్యతే ।
శృణు పార్వతి సుప్రీత్యా భక్తానాం హితకామ్యయా ॥

రుద్రాక్షలలో తెలుపు, ఎరుపు, పసుపు, నలుపు అను నాలుగు రంగులు గలవు. మానవులు తమకు యోగ్యమైన రంగు గల రుద్రాక్షలను స్వీకరించి ధరించవలెను (12). భుక్తిని, ముక్తిని గోరు శివభక్తులు పార్వతీ పరమేశ్వరుల ప్రీతి కొరకై ఆయా వర్ణముల రుద్రాక్షలను ధరించవలెను (13). పెద్ద ఉసిరికాయ ప్రమాణము గల రుద్రాక్ష ఉత్తమమనియు, రేగిపండు ప్రమాణము గలది మధ్యమమనియు (14), సెనగగింజ ప్రమాణముగలది అధమమనియు వ్యవస్థ గలదు. ఓ పార్వతీ! భక్తుల హితమును గోరి నేను చెప్పే విషయమును ప్రీతితో వినుము (15).

బదరీఫల మాత్రం చ యత్ స్యాత్ కిల మహేశ్వరి ।
తథాపి ఫలదం లోకే సుఖసౌభాగ్య వర్ధనమ్ ॥
ధాత్రీఫలసమం యత్ స్యాత్ సర్వారిష్ట వినాశనమ్ ।
గుంజయా సదృశం యత్ స్యాత్సర్వార్థ ఫలసాధనమ్ ॥
యథా యథా లఘుస్స్యాద్వై తథాధిక ఫలప్రదమ్ ।
ఏకైకతః ఫలం ప్రోక్తం దశాంశై రధికం బుధైః ॥
రుద్రాక్ష ధారణం ప్రోక్తం పాపనాశనహేతవే ।
తస్మాచ్చ ధారణీయో వై సర్వార్థ సాధనో ధ్రువమ్ ॥

ఓ మహేశ్వరీ! రేగిపండు ప్రమాణము గల రుద్రాక్ష ఈ లోకములో సుఖసౌభాగ్యములను పెంపొందించుటయే గాక, ఇతర ఫలములను గూడ ఇచ్చును (16). ఉసిరికాయ ప్రమాణము గల రుద్రాక్ష కష్టములనన్నిటినీ తొలగించును. గురివింద ప్రమాణము గల రుద్రాక్ష సర్వకార్యములను సిద్ధింపజేయును (17). రుద్రాక్ష ఎంత చిన్నదో, అంత అధిక ఫలము నిచ్చును. పై మూడింటిలో అల్ప ప్రమాణము గల రుద్రాక్ష క్రమముగా అధిక ప్రమాణము గల దానికంటే పదిరెట్లు అధిక ఫలమునిచ్చునని పండితులు చెప్పెదరు (18). రుద్రాక్షను ధరించినచో పాపములన్నియు దూరమగును. కావున, సర్వకార్యములను సిద్ధింపజేయు రుద్రాక్షను తప్పక ధరించవలెను (19).

యథా చ దృశ్యతే లోకే రుద్రాక్షః ఫలదశ్శుభః ।
న తథా దృశ్యతేన్యా చ మాలికా పరమేశ్వరి ॥
సమాస్స్నిగ్ధ దృఢస్స్థూలాః కంటకైస్సంయుతాశ్శుభాః ।
రుద్రాక్షాః కామదా దేవి భుక్తిముక్తి ప్రదాస్సదా ॥
క్రిమిదుష్టం ఛిన్న భిన్నం కంటకైర్హీనమేవ చ ।
వ్రణయుక్త మవృత్తం చ రుద్రాక్షాన్ షడ్వివర్జయేత్ ॥
స్వయమేవ కృతద్వారం రుద్రాక్షం స్యాదిహోత్తమమ్ ।
యత్తు పౌరుషయత్నేన కృతం తన్మధ్యమం భవేత్ ॥

ఓ పరమేశ్వరీ! లోకములో శుభమగు రుద్రాక్ష ఫలములనిచ్చినట్లుగా, ఇతర మాలలు ఫలమునిచ్చినట్లు కనబడుట లేదు (20). ఓ దేవీ! సమాన పరిమాణము గలవి, మృదుస్పర్శ గలవి, దృఢమైనవి, పెద్దవి, కంటకములతో కూడినవియగు రుద్రాక్షలు అన్ని వేళలా శుభములను కలిగించి, కోర్కెలనీడేర్చి, భుక్తినీ, ముక్తిని ఇచ్చును (21). పురుగు పట్టినది, పగిలినది, విరిగినది, కంటకములు లేనిది, వ్రణము కలది, వృత్తాకారముగా లేనిది అనే ఆరు రకముల రుద్రాక్షలు పనికిరావు (22). సహజముగా రంధ్రములు గల రుద్రాక్ష శ్రేష్ఠమైనది. పురుషుడు రంధ్రము చేసినది మధ్యమము (23).

రుద్రాక్ష ధారణం ప్రాప్తం మహాపాతకనాశనమ్ ।

రుద్ర సంఖ్యా శతం ధృత్వా రుద్ర రూపో భవేన్నరః ॥

ఏకాదశ శతానీహ ధృత్వా యత్ఫల మాప్యతే ।

తత్ఫలం శక్యతే నైవ వక్తుం వర్ష శతైరపి ॥

శతార్ధేన యుతైః పంచశతైర్వై ముకుటం మతమ్ ।

రుద్రాక్షై ర్విరచేత్సమ్యగ్భక్తి మాన్ పురుషో వరః ॥

త్రిభిశ్శతైః షష్టి యుక్తి శ్రీ రావృత్త్యా తథా పునః ।

రుద్రాక్షౌరు పవీతం చ నిర్మీయాద్భక్తి తత్పరః ॥

రుద్రాక్షలను ధరించినచో మహా పాపములు నశించును. పదకొండు వందల రుద్రా◌ాక్షలను ధరించు మానవుడు రుద్ర రూపుడగును (24). పదకొండు వందల రుద్రాక్షలను ధరించుట వలన లభించే ఫలమును వర్ణించుటకు వందలాది సంవత్సరముల కాలమైననూ సరిపడదు (25). అయిదు వందల ఏ భై రుద్రాక్షలతో కిరీటమును చేసి భక్తుడు ధరించవలెను. అట్టి భక్తుడు శ్రేష్ఠుడు (26). భక్తుడు మూడు వందల అరవై రుద్రాక్షలను మూడు పేటలుగా చేసి యజ్ఞోపవీతాకారముగా ధరించవలెను (27).

శిఖాయాం చ త్రయం ప్రోక్తం రుద్రాక్షాణాం మహేశ్వరి ।

కర్ణయోః షట్ చ షట్ చైవ వామదక్షిణయోస్తథా ॥

శతమేకోత్తరం కంఠే బాహ్వోర్వై రుద్రసంఖ్యయా ।

కూర్పరద్వారయోస్తత్ర మణి బంధే తథా పునః ॥

ఉపవీతే త్రయం ధార్యం శివభక్తిరతైర్నరైః ।

శేషానుర్వరితాన్ పంచ సమ్మితాన్ ధారయేత్కటే ॥

ఏతత్సంఖ్యా ధృతా యేన రుద్రాక్షాః పరమేశ్వరి ।

తద్రూపం తు ప్రణమ్యం హి స్తుత్యం సర్వైర్మహేశవత్ ॥

ఓ మహేశ్వరీ! శిఖలో మూడు, చెవులకు ఒక దానికి ఆరు చొప్పున (28), కంఠమునందు నూట ఒకటి, బాహువులకు, మో చేతులకు, మణికట్టులకు ఒక్కింటికి పదకొండు (29), యజ్ఞోపవీతమునందు మూడు రుద్రాక్షలను శివభక్తులు ధరించవలెను. మరియు, నడుమునకు సమాన ప్రమాణము గల అయిదు పెద్ద రుద్రాక్షలను ధరించవలెను (30). ఓ పరమేశ్వరీ! ఈ సంఖ్యలో రుద్రాక్షలను ధరించిన భక్తుడు ఈశ్వరుని వలే అందరికీ, నమస్కరించి స్తుతింపదగినవాడగును (31).

ఏవం భూతం స్థితం ధ్యానే యదా కృత్వాసనైర్జపమ్ ।
శివేతి వ్యాపారంశ్చైవ దృష్ట్వా పాపైః ప్రముచ్యతే ॥
శతాధిక సహస్రస్య విధిరేష ప్రకీర్తితః ।
తదభావే ప్రకారోనన్యః శుభస్సంప్రోచ్యతే మయా ॥
శిఖాయామేక రుద్రాక్షం శిరసా త్రిశతం వహేత్ ।
పంచాశచ్ఛ గలే దధ్యాద్బాహ్వోః షోడశ షోడశ ॥
మణిబంధే ద్వాదశ ద్విస్కంధే పంచశతం వహేత్ ।
అష్టోత్తరశతైర్మాల్య ముపవీతం ప్రకల్పయేత్ ॥
ఏవం సహస్ర రుద్రాక్షాన్ ధారయేద్యో దృఢవ్రతః ।
తం నమంత్రి సురాస్సర్వే యథా రుద్రస్తథైవ సః ॥

ఈ విధముగా రుద్రాక్షలను ధరించి, ధ్యానము నందు శివనామమును జపించు ు భక్తుని చూచినచో, పాపములు నశించును (32). పదకొండు వందల రుద్రాక్షలను ధరించు విధానమును ఇంత వరకు చెప్పితిని. ఇపుడు నేను రుద్రాక్షలను ధరించే మరియొక శుభ పద్ధతిని చెప్పుచున్నాను (33). శిఖయందు ఒకటి, శిరసుపై మూడు వందలు, కంఠమునందు ఏభై, ఒక్కొక్క బాహువునందు పదహారు (34), మణికట్టునందు పన్నెండు, భుజస్కంధములు రెండింటి యందు అయిదు వందల చొప్పున రుద్రాక్షలను ధరించవలెను. నూట ఎనిమిది రుద్రాక్షలతో యజ్ఞోపవీతమును తయారు చేసుకొనవలెను (35). ఈ విధముగా దృఢముగా వ్రతము కలిగి, రుద్రాక్షలను ధరించు భక్తునకు దేవతలందరు నమస్కరింతురు. అట్టివాడు సాక్షాత్తుగా రుద్రుడే (36).

ఏకం శిఖాయాం రుద్రాక్షం చత్వారింశత్తు మస్తకే ।
ద్వాత్రింశత్కంఠ దేశే తు వక్షస్యష్టోత్తరం శతమ్ ॥
ఏకైకం కర్ణయోః షట్ షట్ బాహ్వోః షోడశ షోడశ ।
కరయో రవిమానేన ద్విగుణేన మునీశ్వర ॥
సంఖ్యా ప్రీతిర్ధృతా యేన సోకపి శైవజనః పరః ।
శివవత్పూజనీ పా వంద్యస్సర్వైర భీక్షశః ॥
శిరసీ శానమంత్రేణ కర్ణీ తత్పురుషేణ చ ।
అఘోరేణ గవే ధైర్యం తేనైవ హృదయేపి చ ।

శిఖయందు ఒకటి, శిరస్సునందు నలభై, కంఠమునందు ముప్పది రెండు, వక్ష స్థలము ు నందు నూట ఎనిమీది. (37), చెవులకు ఒక్కింటికి ఆరు, బాహువులకు ఒక్కింటికి పదహారు, చేతులకు ఒక్కింటికి ఇరువై నాలుగు చొప్పున (38) రుద్రాక్షలను ప్రీతితో ధరించువాడు శ్రేష్ఠుడగు శైవుడగును. అతనిని అందరు శివునివలె నమస్కరించి పూజింతురు (39), శిరస్సునందు ఈ శానమంత్రముతో, చెవులయందు తత్పురుషమంత్రముతో, కంఠమునందు అఘోరమంత్రముతో, హృదయమునందు కూడ అదే మంత్రముతో రుద్రాక్షలను ధరించవలెను (40).

అఘోర బీజమంత్రేణ కరయోర్ధారయే త్సుధీః ।
పంచదశాక్షగ్రథితాం వామదేవేన చోదరే ॥
పంచ బ్రహ్మభిరంగైశ్చ త్రిమాలాం పంచ సప్త చ ।
అథవా మూల మంత్రేణ సర్వా నక్షాంస్తు ధారయేత్ ॥
మద్యం మాంసం తు లశునం పలాండుం శిగ్రుమేవ చ ।
శ్లేష్మాంతకం విడ్వరాహం భక్షణే వర్జయేత్తతః ॥
వలక్షం రుద్రాక్షం ద్విజతనుభిరేవేహ విహితం సురక్తం క్షత్రాణాం
ప్రముదిత ముమ్ హీ తమసకృత్ ।
తతో వైశ్యర్ధార్యం ప్రతిదివస మావశ్యకమహో తథా కృష్ణం శూద్రః
శ్రుతిగదిత మార్గో యమగజే ॥

వివేకి అఘోర బీజ మంత్రముతో రెండు చేతులయందు రుద్రాక్షలను ధరించవలెను. ఉదరమునందు పదిహేను రుద్రాక్షల మాలను వామదేవ మంత్రముతో ధరించవలెను (41). అంగ సహిత. ఓం కారమును అయిదు సార్లు జపించి, మూడు, అయిదు, లేదా ఏడు మాలలను ధరించవలెను. లేదా, పంచాక్షరీ మంత్రముతోనే రుద్రాక్షలనన్నిటినీ ధరించవలెను (42). రుద్రాక్షలను ధరించిన భక్తుడు మద్యమును, మాంసమును, వెల్లుల్లిని, నీరుల్లిని, మునగ కూరను, విరిగిచెట్టు కూరను, పందిమాంసమును భక్షించరాదు (43). తెల్లని రుద్రాక్షలను బ్రాహ్మణులు మాత్రమే ధరించవలెను. ఉమే! క్షత్రియులు ఎర్రని రుద్రాక్షలను ఆనందముతో ధరించవలెను. వైశ్యులు పచ్చని రుద్రాక్షలను నిత్యము ధరించవలెను. శూద్రులు నల్లని రుద్రాక్షలను ధరించవలెను. ఓ పార్వతీ! ఇది వేద విహితమైన మార్గము (44).

వర్ణీ వనీ గృహీ యతీ నియమేన దధ్యాత్ ఏతద్రహస్యపరమో న హి జాతు
తిష్ఠేత్ ।
రుద్రాక్ష ధారణమిదం సుకృతైశ్చ లభ్యం త్యక్త్వేదమే తదఖిలాన్నరకాన్
ప్రయాంతి ॥
ఆదా వామలకాస్తతో లఘు తరా రుణ్ణస్తతః కంటకైస్సందష్టాః
క్రిమిభిస్తనూపకరణచ్ఛి ద్రేణ హీనాస్తథా ।
ధార్యా నైవ శుభప్సుభిశ్చణకవ ద్రుద్రాక్ష మప్యంతతో రుద్రాక్ష మమ లింగ
మంగలముమే సూక్ష్మం ప్రశస్తం సదా ॥
సర్వాశ్రమాణాం వర్ణానాం స్త్రీ శూద్రాణాం శివాజ్ఞయా ।
ధార్యాస్సదైవ రుద్రాక్షా యతీనాం ప్రణవేన హి ॥
దివా బిభ్రద్రాత్రికృతే రాత్రి బిభ్రద్దివాకృతైః ।
ప్రాతర్మధ్యాహ్న సాయాహ్నే ముచ్యతే సర్వపాతకైః ॥

బ్రహ్మచారి, గృహస్తుడు, వానప్రస్థుడు మరియు సన్న్యాసి నియమపూర్వకము ంగా రుద్రాక్షలను ధరించవలెను. రుద్రాక్షలు లేకుండా ఒక క్షణమైననూ ఉండరాదు. రుద్రాక్షలను ధరించు భాగ్యము పుణ్యము చేత మాత్రమే లభించును. రుద్రాక్షలను వీడిన మానవులు సమస్త నరకములను పొందెదరు (45).

ముందుగా ఉసిరి కాయ ప్రమాణము గల రుద్రాక్షలను, తరువాత వాటికంటే తేలికయైన వాటిని ధరించవలెను. రోగము గలవి, కంటకములు తొలగిపోయినవీ, పురుగు పట్టినవి, సూది గుచ్చుటకు తగినంత రంధ్రము లేనివియగు రుద్రాక్షలను, శుభములను కోరు భక్తుడు ధరించరాదు. చిక్కుడు గింజ ప్రమాణము గల రుద్రాక్ష ప్రశస్తమైనది. ఉమాదేవీ! రుద్రాక్ష నా యొక్క మంగళకరమగు చిహ్నము (46). అన్ని వర్ణముల వారు, ఆశ్రమముల వారు, స్త్రీలు, శూద్రులు సర్వదా రుద్రాక్షలను ధరించవలెనని శివుని యాజ్ఞ, యతులు ఓం కారముతో రుద్రాక్షలను ధరించవలెను (47). పగలు ధరించినచో రాత్రియందు చేసిన పాపములు, రాత్రి ధరించినచో పగటి యందు చేసిన పాపములు, సర్వకాలములలో ధరించినచో సర్వపాపములు తొలగిపోవును (48).

యే త్రిపుండ్ర ధరా లోకే జటాధారిణ ఏవ యే ।

యే రుద్రాక్ష ధరాస్తే వై యమలోకం ప్రయాంతి న ॥

రుద్రాక్ష మేకం శిరసా బిభర్తి తథా త్రిపుండ్రం చ లలాట మధ్యే ।

పంచాక్షరం యే హి జపంతి మంత్రం పూజ్యా భవద్భిః ఖలు తే హి

సాధవః ॥ యస్యాంగే నాస్తి రుద్రాక్ష గ్రిపుండ్రం భాలపట్టకే ।

ముఖే పంచాక్షరం నాస్తి తమానయ యమాలయమ్ ॥

జ్ఞాత్వా జ్ఞాత్వా తత్ప్రభావం భస్మ రుద్రాక్ష ధారిణః ।

తే పూజ్యా స్సర్వదాస్మాకం నానేతవ్యాః కదాచన ॥

ఏవ మాజ్ఞాపయామాస కాలోపి నిజకింకరాన్ ।

తథేతి మత్వా తే సర్వే తూష్ణీమాసన్ సువిస్మితాః ॥

ఈ లోకములో త్రిపుండ్రమును ధరించువారు, జటలను ధరించువారు, రుద్రాక్ష్లలను ధరించువారు యమలోకమును పొందరు (49). ఒక రుద్రాక్షను శిరస్సుపై ధరించి, లలాటమునందు త్రిపుండ్రమును ధరించి, పంచాక్షరీ మంత్రమును జపించు మానవులు సాధువులు. వారిని మీరు పూజించవలెను (50). ఎవని శరీరము నందు రుద్రాక్ష లేదో, లలాటమునందు త్రిపుండ్రము లేదో, నోటిలో పంచాక్షరి లేదో అట్టి వానిని యమనగరికి తీసుకుని రండు (51). భస్మను, రుద్రాక్షలను ధరించు మానవుల మహిమ నిశ్చితముగా తెలుసుకొనుడు. వారు మనకు అన్ని కాలములలో పూజింపదగిన వారు. వారినెన్నడూ తీసుకుని రావలదు (52). అని యముడు తన కింకరుల నాదేశించెను. అపుడు వారందరు ఆశ్చర్యముతో చకితులై మాటలాడక ఊరకుండిరి (53).

అత ఏవ మహాదేవి రుద్రాక్షో త్యఘనాశనః ।

తద్ధరో మత్త్వయశ్శుదో త్యఘవానపి పార్వతి ॥

హస్తే బాహౌ తథా మూర్ధ్ని రుద్రాక్షం ధారయేత్తు యః ।

అవధ్యస్సర్వ భూతానాం రుద్రరూపీ చరేద్భువి ॥

సురాసురాణాం సర్వేషాం వందనీయస్సదా స వై ।

పూజనీయో హి దృష్టస్య పాపహా చ యథా శివః ॥

ధ్యాన జ్ఞానావముక్తాకపి రుద్రాక్షం ధారయేత్తు యః ।

సర్వపాపవినిర్ముక్తస్స యాతి పరమాం గతిమ్ ॥

ఓ మహాదేవీ! రుద్రాక్ష పాపములను పోగొట్టుటలో మిక్కిలి గొప్పది. ఓ పార్వతీ! పాపియైనను రుద్రాక్షలను ధరించువాడు శుద్ధుడై, నాకు ప్రియుడగును (54). చేతుల యందు, బాహువుల యందు, మరియు శిరస్సునందు రుద్రాక్షలను ధరించు వ్యక్తి సర్వప్రాణులకు అవధ్యుడై, రుద్రరూపుడై భూలోకమునందు సంచరించును (55). అట్టివాడు దేవతలకు, రాక్షసులకు, సర్వమానవులకు సర్వకాలముల యందు నమస్కరింపదగిన వాడు. పూజింపదగిన వాడు. ఆతని దర్శనము శివుని దర్శనము వలె పాపములను పోగొట్టును (56). ధ్యాన, జ్ఞానములు లేనివాడైనను, రుద్రాక్షను ధరించు మానవుడు పాపములన్నిటి నుండి విముక్తిని పొంది, మోక్షమును పొందును (57).

రుద్రాక్షేణ జపన్మంత్రం పుణ్యం కోటి గుణం భవేత్ ।

దశకోటి గుణం పుణ్యం ధారణాల్లభతే నరః ॥

యావత్కాలం హి జీవస్య శరీరసో భవేత్స వై।

తావత్కాలం స్వల్పమృత్యుర్న తం దేవి విబాధతే ॥

త్రిపుండ్రేణ చ సంయుక్తం రుద్రాక్ష వీలసాంగకమ్ ।

మృత్యుంజయం జపంతం చ దృష్ట్వా రుద్రఫలం లభేత్ ॥

పంచదేవ ప్రియశ్చైవ సర్వదేవ ప్రియస్తథా ।

సర్వమంత్రాన్ జపేద్భక్తో రుద్రాక్ష మాలయా ప్రియే ॥

రుద్రాక్ష మాలతో మంత్రమును జపించినచో, కోటి రేట్లు పుణ్యము లభించును. రుద్రారాక్షలను ధరించి జపించు మానవుడు పదికోట్ల రెట్లు పుణ్యమును పొందును (58). ఓ దేవీ! జీవుని శరీరము నందు రుద్రాక్ష ఉన్నంత వరకు, అకాల మృత్యువు ఆ జీవుని బాధించదు (59). త్రిపుండ్రమును ధరించి, రుద్రాక్షలతో ప్రకాశించు అవయవములు గలవాడై, మృత్యుంజయ మంత్రమును జపించు వ్యక్తిని చూచినచో, శివదర్శన ఫలము లభించును (60). ఓ పార్వతీ! రుద్రాక్ష మాలతో మంత్రములనన్నిటినీ జపించు భక్తుడు బ్రహ్మ విష్ణు, రుద్ర, ఈశాన, సదాశివులకు మాత్రమే గాక, సర్వదేవతలకు ప్రియుడగును (61).

విష్ణ్వాది దేవ భక్తాశ్చ ధారయేయుర్న సంశయమ్ ।

రుద్ర భక్తో విశేషణ రుద్రాక్షాన్ ధారయేత్సదా ॥

రుద్రాక్షా వివిధాః ప్రోక్తాస్తేషాం భేదాన్ వదామ్యహమ్ ।

శృణు పార్వతి సద్భక్త్యా భుక్తిముక్తి ఫల ప్రదాన్ ॥

ఏక వక్త్ర శ్శివస్సాక్షాత్ భుక్తిముక్తి ఫలప్రదః ।

తస్య దర్శన మాత్రేణ బ్రహ్మహత్యా వ్యపోహతి ॥

యత్ర సంపూజితస్తత్ర లక్ష్మీర్దూరతరా న హి ।

నశ్యంత్యు పద్రవాస్సర్వే సర్వకామా భవంతి హి ॥

విష్ణువు మొదలగు ఇతర దేవతల భక్తులు కూడా రుద్రాక్షలను ధరించవలెననుటలో సందియము లేదు. రుద్ర భక్తులు ప్రత్యేక శ్రద్ధతో సర్వకాలముల యందు రుద్రాక్షలను ధరించవలెను (62). రుద్రాక్షలు అనేక రకములుగా నున్నవి. వాటిలోని భేదములను చెప్పెదను. ఓ పార్వతీ! భుక్తిని, ముక్తిని ఇచ్చే ఈ రుద్రాక్షల వివరములను భక్తితో వినుము (63). ఏకముఖి రుద్రాక్ష సాక్షాత్తుగా శివస్వరూపమే. అది భుక్తిని, ముక్తిని, ఇతర ఫలములను ఇచ్చును. దాని దర్శన మాత్రము చేతనే బ్రహ్మ హత్యోదోషము తొలగును (64). దానిని పూజించు స్థలములో సంపదలు విలసిల్లును. ఉపద్రవములు తొలగిపోయి, కోర్కెలు ఈడేరును (65).

ద్వివక్త్రో దేవదేవేశ స్సర్వ కామఫల ప్రదః ।

విశేషతస్స రుద్రాక్ష గోవధం నాశయేద్రుతమ్ ॥

త్రివ క్త్రో యో పా రుద్రాక్ష సాక్షాత్సాధన దస్సదా ।

తత్ర భావా ద్భవేయుర్వై విద్యాస్సర్వాః ప్రతిష్ఠితాః ॥

చతుర్వక్షస్స్వయం బ్రహ్మా నరహత్యాం వ్యపోహతీ ।

దర్శనాత్సర్శనాత్సద్యశ్చ తుర్వర్గఫలప్రదః ॥

పంచవక్త్ర స్స్వయం రుద్రః కాలాగ్నిర్నామతః ప్రభుః ।

సర్వముక్తి ప్రదశ్చైవ సర్వకామఫలప్రదః ॥

రెండు ముఖములు గల రుద్రాక్ష సర్వశ్రేష్ఠమైనది. అది కోర్కెలనన్నిటినీ ఈడేర్చును. అది గోహత్యా పాపమును వెనువెంటనే పోగొట్టును (66). మూడు ముఖములు గల రుద్రాక్ష సాధన సంపత్తిని కలిగించును. దాని ప్రభావముచే సాధకుని యందు విద్యలన్ని యూ స్థిరమగును (67). నాలుగు ముఖములు గల రుద్రాక్ష సాక్షాత్తుగా బ్రహ్మ స్వరూపము. అది నరహత్యా దోషమును పోగొట్టును. దానిని దర్శించి, స్పృశించుట వలన నాలుగు పురుషార్థములు సిద్ధించును (68). అయిదు ముఖములు గల రుద్రాక్ష సాక్షాత్తు రుద్ర స్వరూపము. సర్వ సమర్థమగు ఈ రుద్రాక్షకు కాలాగ్ని యని పేరు. ఇది సర్వ విధముల ముక్తిని, సర్వకామములను ఇచ్చును (69).

అగమ్య గమనం పాపమభక్ష్యస్య చ భక్షణమ్ ।

ఇత్యాది సర్వపాపాని పంచవక్త్రో వ్యపోహతి ॥

షడ్వక్త్రః కార్తికేయస్తు ధారణాద్దక్షిణే భుజే ।

బ్రహ్మహత్యాదికైః పాపైర్ముచ్యతే నాత్ర సంశయః ॥

సప్తవ క్త్రో మహేశాని హ్యనంగో నామ నామతః ।

ధారణాత్తస్య దేవేశి దరిద్రేకపీశ్వరో భవేత్ ॥

రుద్రాక్షశ్చాష్టవక్త్రశ్చ వసుమూర్తిశ్చ భైరవః ।

ధారణాత్తస్య పూర్ణాయుర్మృతో భవతి శూలభృత్ ॥

అగమ్యగమనము, తినకూడని దానిని తినుట మొదలగు పాపములనన్నింటిని అయిదు ముఖముల రుద్రాక్ష పోగొట్టును (70). ఆరు ముఖముల రుద్రాక్ష సాక్షాత్తుగా కుమారస్వామి స్వరూపము. దానిని కుడి భుజము నందు ధరించు మానవుడు బ్రహ్మ హత్యాది పాపములన్నింటి నుండి విముక్తుడగుననుటలో సందేహము లేదు (71). ఓ పార్వతీ! ఏడు ముఖముల రుద్రాక్షకు అనంగమని పేరు. దానిని ధరించు వ్యక్తి దరిద్రుడైననూ సర్వసమర్థుడగును (72). ఎనిమిది ముఖముల రుద్రాక్ష వసువుల స్వరూపమై యున్నది. దానికి భైరవమని పేరు. దానిని ధరించు మానవుడు పూర్ణాయుర్దాయమును పొంది, మరణించిన తరువాత శివసాయుజ్యమును పొందును (73).

భైరవో నవవక్త్రశ్చ కపిలశ్చ మునిస్స్మృతః ।

దుర్గా వా తదధిష్ఠాత్రీ నవరూపా మహేశ్వరీ ॥

తం ధారయేద్వామహస్తే రుద్రాక్షం భక్తి తత్పరః ।

సర్వేశ్వరో భవేన్నూనం మమ తుల్యో న సంశయః ॥

దశవ క్త్రో మహేశాని స్వయం దేవో జనార్దనః ।

ధారణాత్తస్య దేవేశి సర్వాన్ కామానవాప్నుయాత్ ॥

ఏకాదశముఖో యస్తు రుద్రాక్షః పరమేశ్వరి ।

స రుద్రో ధారణాత్తస్య సర్వత్ర విజయీ భవేత్ ॥

తొమ్మిది ముఖముల రుద్రాక్ష భైరవుని స్వరూపమనియు, కపిలమహర్షి యొక్క స్వవరూపమనియు చెప్పబడినది. తొమ్మిది రూపములతో విలసిల్లు దుర్గా మహేశ్వరి దానికి అధిష్టాన దేవత (74). అట్టి రుద్రాక్షను భక్తితో ఎడమ చేతియందు ధరించు మానవుడు సర్వ సమర్థుడగుటయే గాక, నాతో సమానుడగుననుటలో సందేహము లేదు (75). ఓ మహేశ్వరీ! పదీ ముఖముల రుద్రాక్ష సాక్షాత్తుగా జనార్ధనుని స్వరూపము. ఓ దేవీ! దానిని ధరించు మానవునకు కోర్కెలన్నియూ ఈడేరును (76). ఓ పరమేశ్వరీ! పదకొండు ముఖములు గల రుద్రాక్ష రుద్రుని స్వరూపము. దానిని ధరించు వ్యక్తి అంతటా విజయమును పొందును (77).

ద్వాదశాస్యం తు రుద్రాక్షం ధారయేత్కే శదేశకే ।

ఆదిత్యాశ్చైవ తే సర్వే ద్వాదశైవ స్థితాస్తథా ॥

త్రయోదశముఖో విశ్వ దేవాస్తద్ధారణాన్నరః ।

సర్వాన్ కామానవాప్నోతి సౌభాగ్యం మంగలం లభేత్ ॥

చతుర్దశముఖో యో హి రుద్రాక్షః పరమశ్శివః ।

ధారయేన్మూర్ధి తం భక్త్యా సర్వ పాపం ప్రణశ్యతి ॥

ఇతి రుద్రాక్ష భేదా హి ప్రోక్తా వై ముఖభేదతః ।

తత్తన్మంత్రాన్ శృణు ప్రీత్యా క్రమాచ్ఛైలేశ్వరాత్మజే ॥

పన్నెండు ముఖముల రుద్రాక్షను కేశముల యందు ధరించవలెను. ద్వాదశాది◌త్యులు దాని యందు ప్రతిష్ఠితులై ఉందురు (78). పదమూడు ముఖముల రుద్రాక్షలు విశ్వేదేవతల స్వరూపము. వాటిని ధరించు మానవునకు కోర్కెలన్నియూ ఈడేరి, సౌభాగ్యము, మంగళములు కలుగును (79). పదునాలుగు ముఖముల రుద్రాక్ష పరమశివుని స్వరూపము. దానిని భక్తితో శిరస్సుపై ధరించినచో, పాపములన్నియూ నశించును (80). ఓ పార్వతీ! ముఖముల సంఖ్యను బట్టి రుద్రాక్షలలో గల భేదములను నీకు వివరించితిని. ఆయా రుద్రాక్షలకు సంబంధించిన మంత్రములను భక్తితో క్రమముగా వినుము (81).

ఓం హ్రీం నమః (1), ఓం నమః (2), ఓం క్లీం నమః (3),
ఓం హ్రీం నమః (4), ఓం హ్రీం నమః (5), ఓం హ్రీం హుం నమః (6),
ఓం హుం నమః (7), ఓం హుం నమః (8), ఓం హ్రీం హుం నమః (9),
ఓం హ్రీం నమః నమః (10), ఓం హ్రీం హుం నమః (11),
ఓం క్రోం క్షాం రౌం నమః (12), ఓం హ్రీం నమః (13), ఓం నమః (14).
అనునవి పదునాలుగు మంత్రములు.

భక్తి శ్రద్ధాయుత్తశ్చైవ సర్వకామార్థ సిద్ధయే ।

రుద్రాక్షన్ ధారయేన్మంత్రై ర్దేవనాలస్య వర్జితః ॥

వినా మంత్రేణ యో ధత్తే రుద్రాక్షం భువి మానవః ।

స యాతి నరకం ఘోరం యావదింద్రాశ్చతుర్దశ ॥

రుద్రాక్ష మాలినం దృష్ట్వా భూతప్రేత పిశాచకా ।

డాకినీ శాకినీ చైవ యే చాన్యే ద్రోహకారకాః ॥

కృత్రిమం చైవ యత్కించి దభిచారాదికం చ యత్ ।

తత్సర్వం దూరతో యాతి దృష్ట్వా శంకిత విగ్రహమ్ ॥

సాధకుడు భక్తి శ్రద్ధలతో గూడినవాడై, సర్వకామనలు సిద్ధించుట కొరకై, జూదము మొదలగు వ్యసనములను, సోమరితనమును వీడి, మంత్ర పూర్వకముగా రుద్రాక్షలను ధరించవలెను (82). మంత్రము లేకుండా రుద్రాక్షలను ధరించు మానవుడు పదునాలుగు ఇంద్రుల కాలమును నరకములో గడుపును (83). రుద్రాక్ష మాలను ధరించిన వ్యక్తిని చూచినచో, భూత ప్రేత పిశాచ డాకినీ శాకినీ మొదలగు, ద్రోహమును చేయు ప్రాణులు తొలగిపోవును (84). చేతబడి మొదలగునవి కూడా రుద్రాక్షలను ధరించువానికి దూరముగా పోవును (85).

రుద్రాక్ష మాలినం దృష్ట్వా శివో విష్ణుః ప్రసీదతి ।

దేవీ గణపతి సూర్య స్సురా శ్చాన్యేస్ పి పార్వతి ॥

ఏవం జ్ఞాత్వా తు మాహాత్మ్యం రుద్రాక్షస్య మహేశ్వరి ।

సమ్య గ్ధార్యాస్సమంత్రాశ్చ భక్త్యా ధర్మ వివృద్ధయే ॥

ఇత్యుక్తం గిరిజాగ్రే హి శివేన పరమాత్మనా ।

భస్మ రుద్రాక్ష మాహాత్మ్యం భుక్తిముక్తి ఫలప్రదమ్ ॥

శివస్యాతి ప్రియా జ్ఞేయౌ భస్మ రుద్రాక్ష ధారిణే ।

తద్ధారణ ప్రభావాద్ధి భుక్తిర్ముక్తిర్న సంశయః ॥

ఓ పార్వతీ! రుద్రాక్ష మాలను ధరించు వ్యక్తి శివునకు, విష్ణువునకు, దేవికి, గణపతికి, సూర్యునకు, ఇతర దేవతలకు కూడ ప్రీతిపాత్రుడగును (86). ఓ మహేశ్వరీ! భక్తుడు ఈ తీరున రుద్రాక్ష యొక్క మహిమను యెరింగీ, ధర్మ వృద్ధి కోరకే భక్తితో రుద్రాక్షలను సమంత్రకముగా ధరించవలెను (87). పరమాత్మ యగు శివుడు పార్వతి యెదుట ఈ విధముగా భుక్తినీ, ముక్తినీ ఒసంగు భస్మ రుద్రాక్షల మహిమను వర్ణించెను (88). భస్మధారి, మరియు గుద్రాక్ష ధారి శివునకు మిక్కిలి ప్రీతిపాత్రులు. వాటిని ధరించినచో, పోటీ మహిమ వలన భుక్తి, ముక్తి లభించుననుటలో సందియము లేదు (89).

భస్మరుద్రాక్ష ధారీ యశ్శివ భక్తస్స ఉచ్యతే ।

పంచాక్షర జపాసక్తః పరిపూర్ణశ్చ సన్ముఖే ॥

వినా భస్మత్రిపుండ్రేణ వినా రుద్రాక్ష మాలయా ।

పూజితోపి మహాదేవో నాభీష్టఫలదాయకః ॥

తత్సర్వం చ సమాఖ్యాతం యత్పృష్టం హి మునీశ్వర ।

భస్మ రుద్రాక్ష మాహాత్మ్యం సర్వకామ సమృద్ధిదమ్ ॥

ఓ పార్వతీ! భస్మను, రుద్రాక్షలను ధరించి పంచాక్షర జపమునందు ఆసక్తి గల వ్యక్తి పరి◌ిపూర్ణుడగు శివభక్తుడని చెప్పబడును (90). భస్మయొక్క త్రిపుండ్రము, రుద్రాక్షమాల లేకుండగా మహాదేవుని పూజించినప్పటికీ, ఆయన కోర్కెల నీడేర్చడు (91). ఓ మునిశ్రేష్టా! నీవు కోరిన విషయమునంతనూ చెప్పితిని. కోర్కెల నన్నిటినీ ఈడేర్చు భస్మ రుద్రాక్షల మహిమను చెప్పితిని (92).

ఏ తద్యః శృణుయాన్నిత్యం మాహాత్మ్యం పరమం శుభమ్ ।

రుద్రాక్ష భస్మనోర్భక్త్యా సర్వాన్ కామానవాప్నుయాత్ ॥

ఇహ సర్వసుఖం భుక్త్వా పుత్రపౌత్రాది సంయుతః ।

లభేత్పరత్ర సన్మోక్షం శివస్యాతి ప్రియో భవేత్ ॥

విద్యేశ్వర సంహిత్యం కథతో వో మునీశ్వరాః ।

సర్వసిద్ధి ప్రదా నిత్యం ముక్తిదా శివశాసనాత్ ॥

ఇతి శ్రీ శివ మహాపురాణే ప్రథమాయాం విద్యేశ్వర సంహితాయాం సాధ్య సాధన ఖండే రుద్రాక్ష మాహాత్మ్య వర్ణనం నామ పంచ వింశోధ్యాయః ॥

రుద్రాక్ష భస్మల ఈ పరమ పవిత్రమగు మాహాత్మ్యమును భక్తితో విను మానవుడు కోర్కెలనన్నిటినీ పొందును (93). అట్టి మానవుడు ఇహ లోకములో పుత్ర పౌత్రులతో కూడి సర్వసుఖముల ననుభవించి, పరలోకములో ఉత్తమమగు మోక్షమును పొంది, శివునకు మిక్కిలి ప్రీతి పాత్రుడగును (94). ఓ మునిశ్రేష్ఠులారా! ఎల్లవేళలా సిద్ధులనన్నిటినీ ఇచ్చే ఈ విద్యేశ్వరసంహితను మీకు చెప్పితిని. శివుని యాన వలన ఈ విద్యేశ్వర సంహిత మోక్షము నిచ్చును.

శ్రీ శివ మహాపురాణములో మొదటిదియగు విద్యేశ్వర సంహితలోని సాధ్య సాధన ఖండములో రుద్రాక్ష మాహాత్మ్య వర్ణనము అనే ఇరువది అయిదవ అధ్యాయము సమాప్తము.

విద్యేశ్వర సంహిత సమాప్తము.

హరిః ఓం తత్సత్